# మార్క్సిస్టు తత్వశాస్త్రం : ప్రాథమిక పాఠాలు

(సవరించినది)

## స్టడీ నోట్సు
(1999)



సెంట్రల్ పొలిటికల్ స్కూల్
**సిపిఐ(ఎం-ఎల్) (పీపుల్స్‌వార్)**

పునాదిగా మన ప్రాపంచిక దృక్పథాన్ని మలచుకోవాలి, సరిదిద్దుకోవాలి. అప్పుడే మనం ప్రపంచాన్ని, సమాజాన్ని సక్రమంగా అర్ధం చేసుకోగలుగుతాం, మార్చగలుగుతాం. అప్పుడే మన విప్లవాచరణ విజయవంతం కాగలుగుతుంది.

ఉత్పత్తి సాధనాలపైన యాజమాన్యాన్ని కలిగివుండి సామాజిక జీవితాన్ని శాసించే పాలకవర్గాలే ఆ సమాజపు బౌద్ధిక జీవితాన్ని కూడా శాసిస్తాయి. పాలకవర్గాలు తమ ప్రయోజనాలను కాపాడే తాత్విక సిద్ధాంతాలనూ, ప్రాపంచిక దృక్పథాన్నీ పీడిత ప్రజలపైన రుద్దుతుంటాయి. మతం, సాంప్రదాయాలు, ఆచారాలు, కట్టుబాట్లు, విద్యావిధానం, ప్రచార సాధనాలు తదితర సాధనాల సహాయంతో దోపిడీ పాలకవర్గాలు తమ ప్రాపంచిక దృక్పథాన్ని పీడిత ప్రజల మనస్సులలో నాటుతాయి. సమాజంలోని ధనిక పేద తేడాలకు మూల కారణం దైవ నిర్ణయమేననీ, గతజన్మ కర్మఫలమేననీ అనే అభిప్రాయాలు శ్రామిక ప్రజానీకంలో బలంగా వుండడం మనం చూస్తూనేవున్నాం. పాలకవర్గ భావజాలం శ్రామిక ప్రజల ప్రాపంచిక దృక్పథంపైన బలమైన ప్రభావాన్ని నెరపుతుంటుంది. శ్రామిక ప్రజలు దోపిడీ పీడనలను అంతంగావించడానికి పూనుకోకుండా అది అడ్డుకుంటుంది. నిజమైన సమస్యల నుండి వారి దృష్టిని కాల్పనికమైన పరలోకం వైపు మరలుస్తుంది. అందువలన శ్రామిక ప్రజల ప్రాపంచిక దృక్పథంపైన పాలకవర్గ భావజాలపు పట్టును నిర్మూలించడమనేది శ్రామిక ప్రజలను విప్లవానికి సన్నద్ధం చేసే కృషిలో ఒక ముఖ్యమైన అంశంగా వుంటుంది. ఈ కృషిని మనం సక్రమంగానూ సమర్ధవంతంగానూ నిర్వహించాలంటే మార్క్సిస్టు తత్వశాస్త్రాన్ని శ్రద్ధగా అధ్యయనం చేయడం అవసరం.

నేడు మన పార్టీలో ఉదారవాదం, యాదృచ్ఛికత, స్వీయాత్మకత, ఆర్ధికవాదం, పెత్తందారీతనం వంటి చెడులు తలెత్తుతుండడం మనం చూస్తున్నాం. కొన్ని రాష్ట్రాలలో యీ చెడులకు వ్యతిరేకంగా దిద్దుబాటు ఉద్యమాలు కూడా సాగుతున్నాయి. మన ప్రాపంచిక దృక్పథంలో వున్న కార్మికవర్గేతరమైన ధోరణులు యిలాంటి చెడులు తలెత్తడానికి, పెరగడానికి ఒక ముఖ్యకారణం. అందువలన ఖచ్చితమైన కార్మికవర్గ ప్రాపంచిక దృక్పథాన్ని అలవరచుకోవడం పైన నేడు మనం కేంద్రీకరించవలసి వుంది. అలా చేయడం ద్వారా మాత్రమే నేడు మనం యీ చెడులకు వ్యతిరేకంగా సాగిస్తున్న పోరాటం విజయం సాధించగలుగుతుంది. కార్మికవర్గ ప్రాపంచిక దృక్పథానికి పునాది మార్క్సిస్టు తత్వశాస్త్రమే. కాబట్టి మార్క్సిస్టు తత్వశాస్త్రాన్ని అధ్యయనం చేయడం, దానికనుగుణంగా మన ప్రాపంచిక దృక్పథాన్ని సరిదిద్దుకోవడం నేడు మన ముందున్న కర్తవ్యం.

మార్క్సిస్టు తత్వశాస్త్రం లేదా గతితార్కిక చారిత్రక భౌతికవాదం కార్మికవర్గపు తత్వశాస్త్రమని చెప్పుకున్నాం. మార్క్స్, ఎంగెల్స్‌లు దానిని రూపొందించారు. లెనిన్, మావోలు దానిని సృజనాత్మకంగా అభివృద్ధి చేసారు. అయితే మార్క్సిస్టు తత్వశాస్త్రం హఠాత్తుగా ఆవిర్భవించింది కాదు. దాదాపు మూడువేల సంవత్సరాల చరిత్ర కలిగిన తత్వశాస్త్ర అభివృద్ధి క్రమంలోని అత్యున్నత దశగా రూపొందింది. సుదీర్ఘమైన యీ తత్వశాస్త్ర అభివృద్ధి క్రమం మొత్తంగా మానవ సమాజాభివృద్ధి క్రమంలో విడదీయరాని భాగం.



# విషయ సూచిక

## ఒకటవ భాగం


I. తత్వశాస్త్రాన్ని అధ్యయనం చేద్దాం ! మన ప్రాపంచిక దృక్పథంలోని లోటుపాట్లను సరిద్దుకుందాం ! 3

II. తత్వశాస్త్రం అంటే ఏమిటి? 5

III. రెండు దృక్పథాలు : రెండు పద్ధతులు 9


## రెండవ భాగం

## గతితార్కిక భౌతికవాదం


IV. మార్క్సిస్టు తాత్విక భౌతికవాదం 23

V. భావవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం! 41

VI. మార్క్సిస్టు గతితర్కం 48

VII. జడతార్కిక పద్ధతులను వదుల్చుకుందాం ! 81

VIII. మార్క్సిస్టు జ్ఞాన సిద్ధాంతం 86

## మూడవ భాగం

## చారిత్రక భౌతికవాదం


| | | |
|---|---|---|
| IX. | చారిత్రక భౌతికవాదం అంటే? | 97 |
| X. | సామాజ చారిత్రకాభివృద్ధి దశలు | 106 |
| XI. | ప్రజలే చరిత్ర నిర్మాతలు | 119 |
| XII. | చరిత్ర పట్ల భావవాద ధోరణులకు వ్యతిరేకంగా పోరాడుదాం ! | 124 |


ఒకటవ అధ్యాయం

# తత్వశాస్త్రాన్ని అధ్యయనం చేద్దాం ! మన ప్రాపంచిక దృక్పథంలోని లోటుపాట్లను సరిదిద్దుకుందాం !!

మార్క్సిస్టు తత్వశాస్త్రం కార్మికవర్గపు తత్వశాస్త్రం, కార్మికవర్గ ప్రయోజనాలను ప్రతిబింబించే తత్వశాస్త్రం. అది, కార్మికవర్గపు అగ్రగామి దళమైన కమ్యూనిస్టు పార్టీ యొక్క ప్రాపంచిక దృక్పథం, కమ్యూనిస్టు పార్టీ ప్రపంచాన్ని పరిశీలించి అర్థం చేసుకునే పద్ధతి. సామాజిక విప్లవాచరణను అది కమ్యూనిస్టు పార్టీకీ శ్రామిక ప్రజానీకానికీ మార్గదర్శి. వర్గాలను అంతం చేసేందుకై కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన సాగే వర్గపోరులో అది పదునైన తాత్విక ఆయుధం. మార్క్సిస్టు తత్వశాస్త్రాన్ని గతితార్కిక చారిత్రక భౌతికవాదమని పిలుస్తాం.

వర్గాలనూ వర్గదోపిడీనీ, స్వంత ఆస్తినీ రద్దుచేసి, ఎలాంటి దోపిడీ పీడనాలేని, వర్గరహిత సమాజాన్ని అంటే కమ్యూనిజాన్ని సాధించడం ద్వారానే కార్మికవర్గం విముక్తిని సాధించగలుగుతుంది. అదే కార్మికవర్గపు చారిత్రక కర్తవ్యం. కార్మికవర్గం తన యీ చారిత్రక కర్తవ్యాన్ని నెరవేర్చగలగాలంటే, దానికి తన వర్గ ప్రయోజనాలను ప్రతిబింబించే శాస్త్రీయమైన విప్లవ సిద్ధాంతం, ఆచరణ అవసరం. ఆ కార్మికవర్గ విప్లవ సిద్ధాంత, ఆచరణలకు పునాదిగా వుండేది గతితార్కిక చారిత్రక భౌతికవాదమే. అందువలన మనం మార్క్సిస్టు తత్వశాస్త్ర అధ్యయనం పట్ల శ్రద్ధ వహించాలి. గతితార్కిక చారిత్రక భౌతికవాదం

### *ప్రాపంచిక దృక్పథం అంటే?*

తత్వశాస్త్రం ప్రాపంచిక దృక్పథాన్ని నిర్ణయిస్తుంటుందనీ లేదా ప్రభావితం చేస్తుంటుందనీ మనం యింతవరకూ చెబుతూ వచ్చాం. ఇంతకూ ప్రాపంచిక దృక్పథం అంటే ఏమిటి? ఒక వ్యక్తి లేదా వర్గం లేదా బృందం తన చుట్టూ వుండే ప్రపంచం పట్ల ఏవిధమైన సాధారణ వైఖరిని కలిగివుంటారు, ఎలా వ్యవహరిస్తారు అనేదానికి ప్రాతిపదికగా వుండే నియమాలు, సూత్రాలు, అభిప్రాయాలు, విశ్వాసాల సముదాయమే ప్రాపంచిక దృక్పథం. మరోవిధంగా చెప్పాలంటే ఒక వ్యక్తి లేదా వర్గం ప్రకృతినీ, సామాజిక, ఆర్థిక, రాజకీయ, వైజ్ఞానిక, కళాసాంస్కృతికాది సకల రంగాలకు సంబంధించిన విషయాలనూ పరిశీలించి అర్థం చేసుకునే సాధారణమైన తీరుకు ప్రాతిపదికగా వుండే సాధారణ సూత్రాల సముదాయాన్నే ప్రాపంచిక దృక్పథం అంటాం. ఎవరైనాగానీ తమకున్న ప్రాపంచిక దృక్పథానికి అనుగుణంగానే ప్రవర్తిస్తారు. ఉదాహరణకు, జనం తరచుగా వాడే 'శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు' అనే సూక్తినే తీసుకుందాం. ఇది ఒక అభిప్రాయం, విశ్వాసం, అంతేకాదు ఒక తాత్విక సూత్రీకరణ కూడా. ప్రకృతి, సమాజం, వర్గ దోపిడీ పీడనలు, రాజకీయాలు, సాహిత్యం, కళలు యిలా సకల విషయాలూ భగవంతుని అభీష్టానికి అనుగుణంగానే జరుగుతాయనేది దీని సారాంశం. ఈ విశ్వాసం తలకెక్కిన మనిషి, యీ ప్రపంచంలో ఏది ఎలావుందో అలాగే వుంటుంది తప్ప దేనినీ మానవుడు మార్చజాలడన్న సాధారణ వైఖరిని చేపడతాడు. దానికనుగుణంగానే వ్యవహరిస్తాడు. అంటే ఆ విశ్వాసం అతడి ప్రాపంచిక దృక్పథంగా లేదా ప్రాపంచిక దృక్పథంలో భాగంగా పని చేస్తుంది. ఒక వ్యక్తి ప్రాపంచిక దృక్పథంగా వుండే విశ్వాసాలూ, అభిప్రాయాలూ, సూత్రాలూ అతడి ప్రవర్తనను శాసిస్తుంటాయి. వ్యక్తికే కాదు, వర్గానికీ, సమాజానికీ కూడా ప్రాపంచిక దృక్పథం వుంటుంది.

పైన చెప్పిన సూక్తే కాదు, "కర్మ", "తలరాత' వంటి విశ్వాసాలు పీడిత ప్రజల ప్రాపంచిక దృక్పథంలో భాగంగా వుండడం మనం చూస్తూనే వున్నాం. ఈ విశ్వాసాలన్నీ వర్తమాన సామాజిక వ్యవస్థను శాశ్వతం చేయాలన్న పాలకవర్గాల ప్రయోజనాలను ప్రతిబింబించేవే. కానీ అవి యీ సామాజిక వ్యవస్థను మార్చడం ద్వారా మాత్రమే విముక్తిని సాధించగలిగే పీడిత ప్రజల ప్రాపంచిక దృక్పథంలో భాగంగా ఎలా మారుతున్నాయి? పాలకవర్గాలు తమ స్వంత తాత్విక భావాలను సమాజంలోని అందరి భావాలుగా చెలామణీ చేయడానికి ప్రయత్నిస్తాయని యింతకుముందే చెప్పుకున్నాం. ఇలా దోపిడీవర్గాల తాత్విక సిద్ధాంతాలు పీడిత ప్రజల ప్రాపంచిక దృక్పథాన్ని కూడా శాసిస్తుంటాయి. అందువలన వారిని యీ తాత్విక దాస్యం నుండి విముక్తం చేసి వారి ప్రాపంచిక దృక్పథాన్ని విప్లవీకరించవలసి వుంటుంది. అది కూడా ప్రజలను విప్లవానికి సన్నద్ధం చేసే కృషిలో భాగమేనని మనం గుర్తుంచుకోవాలి.

శ్రామిక ప్రజల విప్లవానికి నాయకత్వం వహించే కమ్యూనిస్టు పార్టీ, పార్టీ నాయకత్వం, కాడర్లు కూడా తమ ప్రాపంచిక దృక్పథాన్ని సరిదిద్దుకునే కృషిని నిరంతరమూ చేపట్టవలసి వుంటుంది. పార్టీలోని అన్యవర్గ భావజాలానికి, ధోరణులకు వ్యతిరేకంగా నిరంతరమూ





అందువలన మార్క్సిస్టు తత్వశాస్త్రాన్ని మొత్తంగా మానవ సమాజపు అభివృద్ధి ఫలితంగానూ, ఆ క్రమంలో జరిగిన మానవ మేథోవికాసపు ఫలితంగానూ అర్థం చేసుకోవాలి. మార్క్సిస్టు తత్వశాస్త్ర అధ్యయనానికి ముందుగా, అసలు తత్వశాస్త్రమంటే ఏమిటో అది ఏ విషయాన్ని అధ్యయనం చేస్తుందో చూద్దాం.

## రెండవ అధ్యాయం

# తత్వశాస్త్రం అంటే ఏమిటి?

జీవశాస్త్రం జీవ పదార్థాన్ని గురించి, అంటే వృక్షాలు, జంతువులు తదితర సమస్త జీవజాలం గురించి అధ్యయనం చేస్తుంది. ఇక రాజకీయ అర్థశాస్త్రం సమాజ ఆర్థిక చలన నియమాలను అధ్యయనం చేస్తుంది. అలాగే యంత్రశాస్త్రం, రసాయనికశాస్త్రం, చరిత్ర, రాజనీతిశాస్త్రం, సామాజికశాస్త్రం మొదలైన శాస్త్రాలన్నీ ప్రకృతి లేదా సమాజంలోని ఒక్కొక్క రంగాన్ని లేదా విభాగాన్ని అధ్యయనం చేస్తాయి. మరి తత్వశాస్త్రం ఏ విషయాన్ని అధ్యయనం చేస్తుంది? తత్వశాస్త్రం అధ్యయనం చేసేది ప్రపంచంలోని ఏదో ఒక భాగాన్నిగానీ రంగాన్నిగానీ కాదు. మొత్తంగా ప్రపంచమే దాని అధ్యయనాంశం. మొత్తంగా ప్రపంచపు అంటే ప్రకృతి, సమాజం, మానవుని ఆలోచనా క్రమాల అత్యంత సాధారణ స్వభావాన్ని అది అధ్యయనం చేస్తుంది.

అనంత వైవిధ్యంతో కూడిన యీ ప్రపంచానికి మూలం ఏమిటి? ఈ ప్రపంచం నిజంగానే అస్తిత్వంలో వుందా? మానవులు తమ పంచేంద్రియాల (కన్ను, ముక్కు, చెవి, నోరు, చర్మం) ద్వారా ప్రపంచాన్ని గురించి తెలుసుకోగలుగుతారా? అసలు పంచేంద్రియాల ద్వారా లభించే జ్ఞానం విశ్వసనీయమైనదేనా? మనస్సు అంటే ఏమిటి? అభౌతికమైన మనస్సుకు భౌతికమైన ప్రపంచానికీ మధ్య సంబంధం వుందా? వాటి మధ్య సంబంధం వుంటే అది ఏవిధమైనది? ఏ తత్వశాస్త్రమైనా గానీ యిలాంటి ప్రశ్నలనే చర్చిస్తుంది. ఈ ప్రశ్నలుగానీ, యీ ప్రశ్నలకు తత్వవేత్తలు చెప్పే జవాబులుగానీ ప్రపంచంలోని ఏ ఒక్క

భాగానికో, రంగానికో మాత్రమే సంబంధించినవి కానే కావు. అవి మొత్తంగా ప్రపంచానికంతటికీ వర్తించే అత్యంత సాధారణ సమస్యలు. ఉదాహరణకు, యీ ప్రపంచం నిజంగానే అస్థిత్వంలో వున్నదా? అనే ప్రశ్నకు శంకరాచార్యుడు 'మిథ్య' అని సమాధానం చెప్పాడు. అంటే భౌతికంగా అస్థిత్వంలో వున్న ప్రతి ఒక్కటీ - ఆ జగన్మిథ్యావాదాన్ని చెప్పిన శంకరాచార్యునితో సహా - మిథ్యేననీ, అవాస్తవమేనని దీని అర్థం. మరొక ఉదాహరణను చూద్దాం, భౌతిక ప్రపంచం నిరంతరమూ చలనంలో వుంటుందనీ, నిరంతరమూ మార్పు చెందుతుంటుందనీ మార్క్సిస్టు తత్వశాస్త్రం చెబుతుంది. అంటే యీ ప్రపంచంలో ఏదీ వీటికి అతీతంగా వుండజాలదు. ఇలా తత్వశాస్త్రం చర్చించే విషయాలు లేదా తాత్విక సమస్యలు మొత్తంగా భౌతిక ప్రపంచపు అత్యంత సాధారణ స్వభావానికి సంబంధించినవిగా వుంటాయి.

తత్వవేత్తలు పై ప్రశ్నలకు రకరకాలుగా సమాధానాలు చెబుతుంటారు. ఆ సమాధానాలననుసరించి రకరకాల తత్వశాస్త్రాలూ, తాత్విక ధోరణులూ తలెత్తుతుంటాయి. అసలు తత్వశాస్త్రమంటే ఏమిటి? అనే విషయంలోనే తత్వవేత్తల మధ్య ఏకాభిప్రాయం లేదు. ఈ భౌతిక ప్రపంచమంతా అవాస్తవమేననీ, 'బ్రహ్మ' మాత్రమే సత్యమనీ నిరూపించడమే తత్వశాస్త్రం పనిగా శంకరాచార్యుడు భావించాడు. కాగా, ఒక ఆధునిక తత్వవేత్త "ఆత్మహత్య అనేదే, వున్నఒకే ఒక్క ముఖ్యమైన తాత్విక సమస్య. జీవితం, జీవించడమనే యిబ్బంది పడతగినంత విలువైనదేనా, కాదా, అని తేల్చుకోవడమంటే తత్వశాస్త్రంలోని మౌలిక ప్రశ్నకు సమాధానం చెప్పడమే" అని పేర్కొన్నాడు. ఇలా తత్వవేత్తలు తత్వశాస్త్రం అంటే ఏమిటి అన్న ప్రశ్నకు చెప్పే సమాధానాలు రకరకాలుగా వుంటాయి. ఇక మరి తత్వశాస్త్రం అంటే యిదీ అని నిర్దిష్టంగా నిర్వచించడం ఎలా సాధ్యమౌతుంది?

ఈ ప్రపంచం లేదా ప్రకృతి అనాదిగా అస్థిత్వంలో వుంది. ప్రకృతి నిరంతరమూ మార్పు చెందుతూ వుంది. అంటే అది నిరంతర పరిణామశీలమైనది. ప్రకృతి పరిణామం అత్యంత సుదీర్ఘకాలంలో సాగుతుంటుంది. ఈ సుదీర్ఘ పరిణామ క్రమంలో అది ఉన్నత దశకు అభివృద్ధి చెందుతూ వుంటుంది. ప్రకృతి పరిణామంలోని నిరంతరాయమైన అభివృద్ధి కారణంగానే నిర్జీవ పదార్థం నుండి జీవపదార్థం ఆవిర్భవించింది. ఆ జీవపదార్థ పరిణామంలోని నిరంతరాయమైన అభివృద్ధి కారణంగానే అత్యున్నతంగా అభివృద్ధి చెందిన మానవజాతి ఆవిర్భవించింది. అలాగే ప్రకృతిలో విడదీయరాని భాగంగా వుండే మానవ సమాజం కూడా అభివృద్ధి చెందుతూ వస్తోంది. తొలుత ఆటవిక దశలో జంతు సమానులుగా వుండిన మానవులు యీ సామాజికాభివృద్ధి క్రమంలోనే నేటి ఆధునిక మానవులుగా మారారు. అదే క్రమంలో, ప్రాథమిక స్థాయిలోని జంతు చైతన్యంగా మొదలైన మానవుని చైతన్యం అత్యంత అనిర్దిష్ట సైద్ధాంతిక చింతన స్థాయికి అభివృద్ధి చెందగలిగింది. ప్రకృతిలోనైనాగానీ, సమాజంలోనైనాగానీ, మానవుని ఆలోచనా క్రమంలోనైనాగానీ జరిగే అభివృద్ధి కొన్ని నియమాలను అనుసరించే జరుగుతుంది. ఆ అభివృద్ధిని శాసించే నియమాలు వస్తుగతమైనవి. అంటే, అవి మానవుల యిష్టాయిష్టాలకు పూర్తిగా అతీతమైనవి. ప్రకృతి, మానవ సమాజం, ఆలోచనా క్రమాలన్నింటి అభివృద్ధికి సంబంధించిన అత్యంత సాధారణ నియమాలు కొన్ని వుంటాయి.





అలాగే ఒక్కొక్క ప్రత్యేక రంగంలోని అభివృద్ధికి మాత్రమే వర్తించే ప్రత్యేక నియమాలు కూడా వుంటాయి. జంతుశాస్త్రం, వృక్షశాస్త్రం, రాజకీయ అర్థశాస్త్రం, రాజనీతిశాస్త్రం, సామాజికశాస్త్రం వంటివి ఆయా రంగాలకు సంబంధించిన ప్రత్యేక నియమాలను అధ్యయనం చేస్తాయి. కాగా ప్రపంచంలోని సార్వత్రికమైన అత్యంత సాధారణమైన అభివృద్ధి నియమాలను తత్వశాస్త్రం మాత్రమే చర్చిస్తుంది. పైన మనం పేర్కొన్న తాత్విక సమస్యలన్నీ ప్రత్యక్షంగానో పరోక్షంగానో ఆ సాధారణ నియమాలతో ముడిపడినవే. అందువలన అన్ని తాత్విక ధోరణులూ, తత్వశాస్త్రాలూ చర్చించే ప్రధాన సమస్యలను దృష్టిలో వుంచుకుని, మనం తత్వశాస్త్రాన్ని యిలా నిర్వచించవచ్చు: **ప్రకృతి, మానవ సమాజం, మానవుని ఆలోచనాక్రమాల అభివృద్ధికి సంబంధించిన అత్యంత సాధారణమైన నియమాలను వివరించే శాస్త్రమే తత్వశాస్త్రం.**

తత్వశాస్త్రం యితర విజ్ఞాన శాస్త్రాలు సమకూర్చే జ్ఞానంపైన ఆధారపడి మాత్రమే ఆ అత్యంత సాధారణ నియమాలను వివరించగలుగుతుందని విస్మరించరాదు. సామాజికాభివృద్ధితో పాటూ వివిధ విజ్ఞాన శాస్త్రాలు వికసించే క్రమంలోనే తత్వశాస్త్రం కూడా అభివృద్ధి చెందింది, అభివృద్ధి చెందుతుంది. కాగా, తత్వశాస్త్రం, మొత్తం ప్రపంచానికి సంబంధించిన అత్యంత సాధారణ అభివృద్ధి నియమాలను విశదపరుస్తుంది. అలా అది విజ్ఞానశాస్త్రాలకు ప్రాపంచిక దృక్పథాన్ని సమకూర్చడం ద్వారా వివిధ విజ్ఞాన శాస్త్రాలు అభివృద్ధి చెందడానికి దోహదపడుతుంది.

## *తత్వశాస్త్రం - వర్గ స్వభావం*

ఒక శాస్త్రంగా తత్వశాస్త్రం పుట్టిందీ అభివృద్ధి చెందిందీ వర్గ సమాజంలోనే. సమాజంలోని విరుద్ధ వర్గాల ప్రయోజనాలూ, ఘర్షణా తాత్విక రంగంలో ప్రతిఫలిస్తాయి. అందువలన ఏ తత్వశాస్త్రమైనాగానీ, తాత్విక ధోరణైనాగానీ సమాజంలోని ఒకటి లేదా కొన్ని వర్గాల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించేదిగానే వుంటుంది. అంతేగానీ వర్గాలకూ వర్గప్రయోజనాలకూ అతీతమైన తత్వశాస్త్రంగానీ, తాత్విక ధోరణిగానీ వుండదు. ప్రధాన తాత్విక సమస్యలన్నింటిపైనా తత్త్వవేత్తల మధ్య వుండే విబేధాలు, ప్రత్యక్షంగాగానీ పరోక్షంగాగానీ తాత్విక రంగంలోని వర్గ సంఘర్షణను వ్యక్తం చేస్తాయి. అయితే ఎప్పుడైనాగానీ అధికారంలో వుండే పాలకవర్గాలు, తమ స్వంత ప్రయోజనాలను ప్రతిబింబించే తాత్విక భావాలనే, మొత్తంగా సమాజపు తాత్విక భావాలుగానూ, వర్గాలకతీతమైన సత్యాలుగానూ ప్రచారం చేస్తాయి. తద్వారా పాలకవర్గాలు పీడిత వర్గాల ప్రాపంచిక దృక్పథాన్ని తమకు అనుకూలంగా మలచుకోవాలని ప్రయత్నిస్తాయి. నిర్దిష్ట సామాజిక దశలో సమాజ అభివృద్ధికి చోదక శక్తిగా వుండే వర్గం లేదా వర్గాలు పాత, కాలంచెల్లిన అభివృద్ధి నిరోధక పాలకవర్గాలను కూలదోయడం కోసం పోరాడేటప్పుడు తాత్విక రంగంలో కూడా పోరాడవలసి వుంటుంది. అందువల్లనే సమాజం విప్లవ దశలోకి అడుగుపెట్టిన ప్రతి సందర్భంలోనూ ప్రజల ప్రాపంచిక దృక్పథంలో గొప్ప మార్పులు రావడం కనబడుతుంది. మార్క్సిజానికి ముందటి తత్వశాస్త్రాలన్నీ ప్రధానంగా ఏదో ఒక దోపిడీవర్గ ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించినవే. మార్క్సిస్టు తత్వశాస్త్రం మొట్టమొదటిసారిగా కార్మికవర్గానికి తనదైన స్వంత తత్వశాస్త్రాన్ని సమకూర్చింది.

ఒకమేరకు వస్తుగత భావవాద వైఖరిని తీసుకుంటారు.

మహాయన బౌద్ధంలోని ఒక శాఖయైన విజ్ఞానవాదులు యిలాంటి స్వీయాత్మక భావవాదులే (వసుబంధు, దిజ్ఞాగుడు, ధర్మకీర్తి తదితరులు). భావాలు తప్ప మరేదీ వాస్తవం కాదని వారు భావించారు. భావాలకు ఆధారంగా వుండే బాహ్య భౌతిక వస్తువుల అస్థిత్వాన్ని వారు పూర్తిగా నిరాకరించారు. తమ ఆలోచనలకు బయట భౌతిక వస్తువులకు అస్థిత్వం లేనే లేదన్నారు. ఎవరైనాగానీ తన సొంత భావాల వలయంలో నుండి బయటపడి సూటిగా బాహ్య భౌతిక వస్తువులను చేరనేలేరని ధర్మకీర్తి వాదించాడు. అంటే మనిషి తెలుసుకునేది, గ్రహించేది తన సొంత భావాలనేగానీ, మనసుకు బయట వుండే భౌతిక వస్తువులను లేదా భౌతిక ప్రపంచాన్ని కాదు.

భావవాదం భౌతిక ప్రపంచం నిజంగా అస్థిత్వంలో లేదంటుంది. ఆవిధంగా అది, వర్గాలూ, వర్గదోపిడీ పీడనలూ, శ్రామికప్రజల దుర్భర జీవన పరిస్థితులూ, దోపిడీవర్గాల విలాసమయ జీవితమూ అన్నీకూడా భ్రమేననీ నమ్మించజూస్తుంది. ఆత్మ, పరమాత్మ (బ్రహ్మ) లే అసలు సిసలైన అస్థిత్వమనీ, వాటిని గురించిన జ్ఞానమే నిజమైన జ్ఞానమనీ భావవాదం చెబుతుంది. అలా అది ప్రజలను శాశ్వతంగా అజ్ఞానంలో వుంచేయాలని ప్రయత్నిస్తుంది. భావవాదం మతభావజాలాని కంతటికీ పునాదిగా వుంటుంది. ఇహలోకాన్ని గురించి విస్మరించి, పరలోకం గురించి ఆలోచించమనే అన్నిమతాలూ ప్రబోధిస్తాయి. ముక్తి, నిర్యాణం, సమాధి యిలాంటి పేర్లతో మతాలు సూచించే విముక్తి మార్గాలన్నింటి సారాంశమూ మరణమే. ఇహలోకంలో దొరకని సుఖసౌఖ్యాలు పరలోకంలో పొందగలుగుతారంటూ మతం ప్రజలను మభ్యపుచ్చుతుంది. ఈ విధంగా శ్రామిక ప్రజానీకంపై దోపిడీ పీడనలను అమలు చేయడానికి తోడ్పడే శక్తివంతమైన ఆయుధాలుగా మతం, భావవాదం పాలకవర్గాలకు తోడ్పడతాయి. దుర్భరమైన జీవితాన్ని గడిపే పీడిత ప్రజలకు మతం ఒక ఊరటగానూ మత్తుమందుగానూ కూడా పని చేస్తుంది.

## భౌతికవాదం

భౌతిక ప్రపంచం లేదా ప్రకృతి, మానవుని చైతన్యానికి లేదా బౌద్ధిక ప్రపంచానికి వెలుపల స్వతంత్రమైన అస్థిత్వాన్ని కలిగి వుంటుందని భౌతికవాదం భావిస్తుంది. చైతన్యం భౌతిక ప్రపంచ అస్థిత్వం పైన ఆధారపడి వుంటుందనీ, పదార్థం నుండే చైతన్యం ఉత్పన్నమవుతుందనీ భౌతికవాదం చెబుతుంది. భౌతిక ప్రపంచం ఏ సృష్టికర్త ప్రమేయమూ లేకుండానే తనంతట తానుగానే అస్థిత్వంలో వుందని అది భావిస్తుంది. అందువలన భౌతికవాదం మతంపైనా, మతవిశ్వాసాలపైనా, భావవాదంపైనా పోరాడేదిగా వుంటుంది.

భౌతికవాదం చారిత్రకంగా మూడు ప్రధాన రూపాలు ధరించింది. అవి : 1. యాదృచ్ఛిక భౌతికవాదం లేదా ప్రాచీన భౌతికవాదం (క్రీ.పూ. 7 - 1 శతాబ్దాలు). 2. జడతార్కిక భౌతికవాదం (క్రీ.శ. 17-18 శతాబ్దాలు). 3. గతితార్కిక చారిత్రక భౌతికవాదం లేదా





పోరాడడం ద్వారా మాత్రమే కమ్యూనిస్టు పార్టీ తన జీవ చైతన్యాన్ని, విప్లవ తత్వాన్ని నిలబెట్టుకోగలుగుతుంది. **మార్క్సిస్టు తత్వశాస్త్రాన్ని అధయ్యనం చేసి సృజనాత్మకంగా అన్వయించడం ద్వారానూ, ఆచరణ గీటురాయిగా సత్యాన్ని గుర్తించడం ద్వారానూ మాత్రమే మనం మన ప్రాపంచిక దృక్పథాన్ని సరిదిద్దుకోగలుగుతాం.**

మూడవ అధ్యాయం

# రెండు తాత్విక దృక్పథాలు : రెండు తాత్విక పద్ధతులు

## తత్వశాస్త్రంలోని మౌలిక ప్రశ్న : రెండు తాత్విక దృక్పథాలు

తత్వవేత్తలందరి మధ్యా ఏ తాత్విక సమస్యపైనైనా గానీ ఏకాభిప్రాయం వుండడం అసాధ్యం. అసలు తత్వశాస్త్రమంటే ఏమిటని నిర్వచించే విషయంలోనే వారిమధ్య ఏకాభిప్రాయం లేదని ముందే చెప్పుకున్నాం. అయితే ఏ తత్వవేత్త అయినాగానీ తన వైఖరిని స్పష్టంచేసి తీరవలసిన ముఖ్య తాత్విక సమస్య ఒకటి వుంది. ఆ సమస్యపట్ల అతడు తీసుకునే వైఖరిపైనే అతడి తాత్విక సిద్ధాంతాలు, లేదా వ్యవస్థలు ఆధారపడి వుంటాయి. **మనిషిచుట్టూ ఆవరించి వుండే భౌతికమైన ప్రపంచానికీ, మనిషి మనోగతమూ, అభౌతికమూ అయిన బౌద్ధిక ప్రపంచానికీ మధ్య వుండే సంబంధం ఏమిటి?** అనేదే ఆ కీలకమైన సమస్య. దీనినే తత్వశాస్త్రంలోని మౌలిక సమస్య అంటాం.

మనిషి భౌతిక ప్రపంచంలో అంటే ప్రకృతిలో, సమాజంలో విడదీయరాని భాగం.

మనిషి ఆలోచించగల జీవి, చైతన్యంగల జీవి. భౌతిక ప్రపంచం పాదార్థికమైనది(material) కాగా, మనిషి చైతన్యం బౌద్ధికమైనది (spiritual). మానవుల అనుభూతులు, ఉద్వేగాలు, అభిప్రాయాలు, భావనలు, సిద్ధాంతాలు మొదలైనవి బౌద్ధిక ప్రపంచం అవుతాయి. ఈ పాదార్థిక, బౌద్ధిక ప్రపంచాల మధ్య సంబంధం ఏమిటి అనేదే తత్వశాస్త్రంలోని కేంద్ర సమస్య.

మనిషిని ఆవరించివున్న భౌతిక ప్రపంచం అస్థిత్వంలో వుండడానికీ, మనిషికి కలిగే చైతన్యానికీ మధ్య వుండే సంబంధం ఎలాంటిదనేదే యీ సమస్య సారాంశం. అందువలన యీ మౌలిక ప్రశ్నను, అస్థిత్వానికీ ఆలోచనకూ మధ్య సంబంధం ఏమిటి? అనేవిధంగా కూడా చెప్పవచ్చు. భౌతిక ప్రపంచమంతా పదార్థమే కాబట్టి యీ ప్రశ్నను పదార్థ చైతన్యాల మధ్య సంబంధం ఏమిటి? అని కూడా పేర్కోవచ్చు. కావున **అస్థిత్వానికీ ఆలోచనకూ మధ్య సంబంధం అన్నా, పదార్థ చైతన్యాల మధ్య సంబంధం అన్నా, పాదార్థిక బౌద్ధిక ప్రపంచాల మధ్య సంబంధం అన్నా ఒక్కటే.**

**మౌలిక ప్రశ్నలోని రెండు అంశాలు:** పదార్థ చైతన్యాల మధ్య సంబంధం ఏమిటి? అనే యీ ప్రశ్నలో రెండు అంశాలు యిమిడి వున్నాయి:

1. భౌతిక ప్రపంచపు అస్థిత్వం, ఆలోచన యీ రెండింటిలో ఏది ప్రాథమికమైనది? అంటే, భౌతిక ప్రపంచం అస్థిత్వంలో వుండడం వలన ఆలోచనలు కలుగుతున్నాయా లేక ఆలోచనలపై భౌతిక ప్రపంచ అస్థిత్వం ఆధారపడి వున్నదా?

2. అస్థిత్వంలో వున్న భౌతిక ప్రపంచాన్ని వున్నదాన్ని వున్నట్లుగా సక్రమంగా మానవుని ఆలోచనలు ప్రతిబింబించగలుగుతాయా? మరో విధంగా చెప్పాలంటే మానవుడు యీ భౌతిక ప్రపంచాన్ని గురించి తెలుసుకోగలుగుతాడా?

ఈ రెండు అంశాలను ఒక్కొక్కదాన్నే తీసుకుని చూద్దాం.

## పదార్థమా చైతన్యమా ఏది ప్రాథమికమైనది?

పదార్థ, చైతన్యాలలో ఏది ప్రాథమికమైనది? దేనిపైన ఏది ఆధారపడి వుంటుంది? దేని నుండి ఏది పుడుతుంది? ఈ ప్రశ్నకు చెప్పే సమాధానాన్నిబట్టి తత్వవేత్తలంతా రెండు గొప్ప శిబిరాలుగా చీలిపోతారు.

పదార్థంకంటే లేదా ప్రకృతికంటే చైతన్యం లేదా భావం ప్రధానమైనది అని చెప్పే వారంతా భావవాద శిబిరానికి చెందుతారు. అలా కాక, ప్రకృతిని లేదా పదార్థాన్ని ప్రాథమికమైనదిగా భావించే వారంతా భౌతికవాద శిబిరానికి చెందుతారు. ఇలా తత్వశాస్త్రంలోని మౌలిక ప్రశ్న పట్ల తీసుకునే వైఖరిపై ఆధారపడి భావవాదం, భౌతికవాదం అనే రెండు పరస్పర విరుద్ధ తాత్విక దృక్పథాలు ఏర్పడ్డాయి. ఈ భావవాద, భౌతికవాదాలు రెండు పరస్పర విరుద్ధ ప్రాపంచిక దృక్పథాలకు జన్మనిచ్చాయి.





## భావవాదం

**చైతన్యం లేదా ఆలోచనే భౌతిక ప్రపంచ అస్థిత్వానికి మూలకారణమని భావవాదం చెబుతుంది.** భావ వాదులు సాధారణంగా భౌతిక ప్రపంచానికి లేదా ప్రకృతికి అతీతమైన బాహ్యశక్తి భౌతిక ప్రపంచ అస్థిత్వానికి కారణమని పేర్కొంటారు. భౌతిక ప్రపంచానికి బాహ్యమైనదిగా చెప్పబడే ఆ శక్తిని వాళ్ళు అభౌతికమైనదిగానూ, శుద్ధ చైతన్యంగానూ చెబుతారు. ప్రకృతికి అతీతమైన ఒక శక్తి యీ భౌతిక ప్రపంచం అస్థిత్వానికి మూలమని చెప్పడం ద్వారా భావవాదం భగవంతునికి, మతానికి తాత్విక పునాదిని సమకూరుస్తుంది. అందువల్లనే ఏ రూపంలోని భావవాదమైనాగానీ మతంతో సన్నిహిత సంబంధాలు కలిగి వుండడమూ, మత విశ్వాసాలకు తాత్విక సమర్ధనగా వుండడమూ కనబడుతుంది.

**భావవాదం ప్రధాన రూపాలు:** భావవాదులందరూ భౌతిక ప్రపంచం అస్థిత్వానికి మూలకారణం చైతన్యమనే భావిస్తారు. కానీ రకరకాల భావవాద ధోరణులున్నాయి. మొత్తంగా చూస్తే భావవాదం ప్రధానంగా 1. వస్తుగత భావవాదం (objective idealism), 2. స్వీయాత్మక భావవాదం (subjective idealism) అనే రెండు రూపాలలో వుంటుంది.

### *వస్తుగత భావవాదం*

భౌతిక ప్రపంచ అస్థిత్వానికి లేదా పదార్థపు అస్థిత్వానికి మూల కారణంగా చెప్పబడే చైతన్యం మానవ చైతన్యం కాదని వస్తుగత భావవాదం భావిస్తుంది. మానవునికీ, మానవ చైతన్యానికీ, భౌతిక ప్రపంచానికీ వెలుపల వుండే మరో ప్రపంచానికి చెందిన చైతన్యం – బ్రహ్మ, పరమాత్మ, అఖండ భావం, విశ్వహేతువు – భౌతిక ప్రపంచ అస్థిత్వానికి కారణమని వస్తుగత భావవాదం చెబుతుంది.

మన వేదాంత ధోరణులన్నీ వస్తుగత భావవాద ధోరణులే. అవి భౌతిక ప్రపంచానికి అతీతంగా వుండే పరబ్రహ్మ లేదా బ్రహ్మను భౌతిక ప్రపంచానికి మూలంగా చెబుతాయి. ఆ బ్రహ్మను నిర్గుణ, నిరాకార జ్ఞాన స్వరూపంగా అంటే శుద్ధ చైతన్యంగా అవి వర్ణిస్తాయి. వస్తుగత భావవాదం మతానికీ, మత విశ్వాసాలకూ నేరుగా పునాదిని సమకూర్చుతుంది. ఈ ధోరణే తాత్విక భావవాదపు ప్రధాన రూపం.

### *స్వీయాత్మక భావవాదం*

స్వీయాత్మక భావవాదం, మానవ చైతన్యానికి వెలుపల భౌతిక ప్రపంచపు అస్థిత్వాన్నే నిరాకరిస్తుంది. మానవుని అనుభూతుల్లో, అనుభవాల్లో, ఆలోచనల్లో తప్ప భౌతిక ప్రపంచానికి వేరే అస్థిత్వమే లేదని ఈ ధోరణి భావిస్తుంది.

ఈ స్వీయాత్మక భావవాదానికి నిలకడగా అంటిపెట్టుకుని వుండేట్లయితే, తోటి మనుషులతో సహా ప్రపంచమంతా వ్యక్తి చైతన్యమే తప్ప వేరేమీ కాదనే నిర్ధారణకి చేరుకోక తప్పదు. అందువలన స్వీయాత్మక భావవాదులందరూ కూడా చివరకు ఏదో

వాస్తవాన్ని అతడు కప్పిపుచ్చాడు. అందువలన జడతార్కిక పద్ధతి భూస్వామ్య, బూర్జువావర్గ ప్రయోజనాలను పరిరక్షించే తాత్విక పద్ధతి.

అంతేకాదు, **జడతర్కం భౌతిక ప్రపంచంలోని నిరంతర చలనాన్ని, పరిణామశీలతనూ గుర్తించ నిరాకరించే పద్ధతి, గుణాత్మక మార్పుద్వారా జరిగే అభివృద్ధిని కూడా అది గుర్తించదు.** ఉదాహరణకు, మానవ సమాజం ఆటవిక దశ నుండి నేటి వరకు క్రమక్రమంగా ఎదుగుతూ వచ్చిందని జడాత్మకవాదులు భావిస్తారు. వారు అభివృద్ధి అంటే ఎదుగుదలగానే గుర్తిస్తారు. కానీ సమాజం గుణాత్మకంగా భిన్నమైన ఆదిమ, బానిస, భూస్వామ్య, పెట్టుబడిదారీ సమాజాలగుండా అభివృద్ధి చెందుతూ వచ్చింది. గుడ్డు నుండి పిల్ల రావడం కేవలం ఎదుగుదలగా భావించడం హాస్యాస్పదం. అలాగే ఎదుగుదల ద్వారానే సమాజం ఎలాంటి గుణాత్మకమైన మార్పులు లేదా విప్లవాలు లేకుండా అభివృద్ధి చెందుతుందనడం కూడా అంతే హాస్యాస్పదం.

జడాత్మకవాదులు అభివృద్ధిని ఎదుగుదలగా కుదించడం ద్వారా సమాజంలో విప్లవాలు లేకుండానే సమాజం అభివృద్ధి చెందుతుందని వాదిస్తారు. పైగా విప్లవాలు సమాజాభివృద్ధికి ఆటంకమని చెబుతుంటారు. ఇదంతా పాలకవర్గాలు తమ ఆధిపత్యాన్ని కాపాడుకోవడం కోసం చేసే ప్రయత్నమే.

## గతితర్కం

'డైలెక్టిక్స్' అంటే ప్రాచీన గ్రీకు భాషలో వాదనా పద్ధతి అని అర్థం. కానీ తత్వశాస్త్రంలో డైలెక్టిక్స్ లేదా గతితర్కం, జడతర్కానికి సరిగ్గా వ్యతిరేకమైన తాత్విక పద్ధతిని సూచిస్తుంది. గతితర్కం ప్రకృతిలోని విడివిడి దృగ్విషయాలన్నింటి మధ్య వుండే పరస్పర సంబంధాలను, అంటే ఐక్యతను గుర్తిస్తుంది. భౌతిక ప్రపంచాన్ని అది, నిరంతర చలనశీలమైనదిగా, మార్పు చెందేదిగా, అభివృద్ధి చెందేదిగా భావిస్తుంది. విరుద్ధాంశాల ఘర్షణ ద్వారా, పాతది నశించిపోతూ, కొత్తది పుట్టి పెరిగే క్రమంలో ప్రపంచం నిమ్నస్థితి నుండి ఉన్నతస్థితికి అభివృద్ధి చెందుతుంటుందని భావిస్తుంది.

ప్రాచీన భౌతికవాదులు యాదృచ్ఛికంగానే యీ గతితార్కిక పద్ధతిని అనుసరించారు. అలా అని అది ఒక సమగ్రమైన తాత్విక పద్ధతిగా ఆనాటినుండే వుందని కాదు. ప్రాథమిక రూపంలోని గతితర్కం వారి రచనలలో వ్యక్తమౌతుంది. అది ప్రధానంగా వారి సునిశిత పరిశీలనా శక్తిపైనా, తార్కిక శక్తిపైనా ఆధారపడినదేగానీ, విజ్ఞానశాస్త్ర పునాదులపైన ఆవిష్కరింపబడినది కాదు. ఆనాడు అది అసాధ్యం. ప్రాచీన భారతదేశంలో సాంఖ్యులు, బుద్ధుడు అలాంటి గతితార్కిక పద్ధతిని అనుసరించినవారే. ప్రాచీన భౌతికవాదులలో అగ్రగణ్యుడైన గ్రీకు తత్వవేత్త హెరాక్లిటస్ వలెనే వారు కూడా ప్రపంచం నిరంతర పరిణామశీలమైనదనీ, యీ ప్రపంచంలో శాశ్వతమైనది ఏదీలేనే లేదనీ భావించారు. అందువలననే వీరు కూడా ప్రపంచపు యీ పరిణామశీలతను నిరంతరం జ్వలించే అగ్నితోనూ, ప్రవహించే





శాస్త్రీయ భౌతికవాదం.

**1. ప్రాచీన భౌతికవాదం:** క్రీ.పూ. 7-1 శతాబ్దాల మధ్యకాలంలో భారత దేశం, చైనా, గ్రీసులలో యాదృచ్ఛికంగానే భౌతికవాద తాత్విక ధోరణులు అభివృద్ధి చెందాయి. ఆనాడు ప్రకృతి విజ్ఞానశాస్త్రాలు అత్యంత ప్రాథమిక స్థాయిలో వుండేవి. అయినప్పటికీ ఆనాటి ప్రాచీన భౌతికవాదులు గొప్ప ప్రతిభతో ప్రపంచాన్ని భౌతికవాద దృక్పథంతో వివరించే ప్రయత్నం చేసారు. లోకాయతులు లేదా చార్వాకులు మన దేశంలోని ప్రాచీన భౌతికవాదులలో ప్రముఖులు. వర్ణ వ్యవస్థ రూపంలోని ఆనాటి వర్గ వ్యవస్థను సవాలుచేసిన వీరు ఆనాటి పీడిత ప్రజల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించారు.

**2. జడతార్కిక భౌతికవాదం:** క్రీ.శ. 17-18 శతాబ్దాల కాలంలో పాశ్చాత్య దేశాలలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధితోపాటే పెంపొందిన భౌతికవాద ధోరణి యిది. విజ్ఞాన శాస్త్రాలపై ఆధారపడి యీ భౌతికవాదం జడతార్కిక, యాంత్రిక పద్ధతులను అనుసరించింది. ఆనాడు అభివృద్ధి చెందుతూ విప్లవకర వర్గంగా వుండిన పెట్టుబడిదారీ వర్గపు ప్రయోజనాలను ప్రతిబింబించిన భౌతికవాదమిది.

**3. గతితార్కిక చారిత్రక భౌతికవాదం:** దృఢమైన విజ్ఞానశాస్త్రాల పునాదులపై నిలిచి విప్లవకరమైన గతితార్కిక పద్ధతిలో రూపొందిన అత్యంత నిలకడైన, శాస్త్రీయమైన భౌతికవాదమిది. మార్క్స్, ఎంగెల్స్‌లు దీనిని 19వ శతాబ్దం మధ్యలో రూపొందించారు. నూతన చారిత్రక చోదక శక్తిగా ముందుకొచ్చిన ఆధునిక పారిశ్రామిక కార్మికవర్గపు ప్రయోజనాలకు యిది ప్రాతినిధ్యం వహిస్తుంది.

## మానవుడు యీ ప్రపంచాన్ని గురించి తెలుసుకోగలుగుతాడా ?

తత్వశాస్త్రంలోని మౌలిక ప్రశ్నలో యిమిడివున్న రెండవ అంశాన్ని పరిశీలిద్దాం.

మానవుని ఆలోచనలో లేదా చైతన్యంలో భౌతిక ప్రపంచం వున్నదున్నట్లుగా ప్రతిబింబించ గలుగుతుందా? అనే యీ ప్రశ్నకు కూడా రెండు రకాలైన సమాధానాలు లభిస్తాయి. చాలామంది తత్వవేత్తలు మానవ చైతన్యం భౌతిక ప్రపంచాన్ని లేదా పదార్థాన్ని సరిగా ప్రతిబింబించ గలుగుతుందని భావిస్తారు. అంటే, ప్రపంచాన్ని గురించి మానవుడు తెలుసుకోగలుగుతాడని భావిస్తారు.

అయితే కొందరు మాత్రం భౌతిక ప్రపంచపు వాస్తవికతను మానవ చైతన్యం సరిగ్గా ప్రతిబింబించలేదని వాదిస్తారు. ఈ ప్రపంచం మానవునికి ఎన్నటికీ అర్థం కానిదని వారు భావిస్తారు. భౌతిక ప్రపంచం మానవ చైతన్యానికి అందనిదిగా లేక ప్రపంచాన్ని గురించి తెలుసుకోవడం అసాధ్యంగా భావించే వారిని అజ్ఞేయవాదులని పిలుస్తారు. ఈ తాత్విక ధోరణిని అజ్ఞేయవాదం అని అంటారు( జ్ఞేయం అంటే తెలిసేది. జ్ఞేయం అంటే తెలిసేది. అజ్ఞేయం అంటే తెలియనిది).

ఈ ప్రపంచాన్ని గురించిన సత్యాన్ని మానవుడు తెలుసుకోలేడని చెప్పే అజ్ఞేయవాదం వర్గదోపిడీ, పీడనలనూ, వాటిని నిర్మూలించే మార్గాలనూ కప్పిపుచ్చేస్తుంది. ప్రపంచాన్ని మనిషికి అంతుబట్టనిదిగా భావించడం ద్వారా అజ్ఞేయవాదులు దైవిక శక్తి పట్ల విశ్వాసాన్ని ప్రాతిపదికను సమకూరుస్తారు. అందువలన అజ్ఞేయవాద ధోరణులన్నీ సూటిగా దోపిడీవర్గాల పాలనను కాపాడడానికి దోహదపడతాయి.

మౌలిక ప్రశ్నలోని యీ అంశాన్ని, అంటే మానవ చైతన్యం భౌతిక వాస్తవాన్ని తెలుసుకోగలదా అనే అంశాన్ని చర్చించే తత్వశాస్త్ర విభాగాన్ని జ్ఞానసిద్ధాంతం అని అంటారు. మౌలిక ప్రశ్నలోని మొదటి అంశాన్ని అంటే అస్థిత్వాన్ని గురించి చర్చించే తత్వశాస్త్ర విభాగాన్ని సత్తాశాస్త్రం అని అంటారు (సత్తా అంటే అస్థిత్వం లేదా ఉనికి).

## రెండు తాత్విక పద్ధతులు

ఏ శాస్త్రానికైనా సరే, విషయ పరిశీలన చేసే, అధ్యయనం చేసే పద్ధతి ఒకటుంటుంది. ఆ పద్ధతిననుసరించే ఆ శాస్త్రం తాను అధ్యయనం చేసే విషయాన్ని ఒక క్రమ పద్ధతిలో పరిశీలిస్తుంది, అధ్యయనం చేస్తుంది. ఒక ఖచ్చితమైన, సరైన పద్ధతిననుసరించనిదే ఏ విజ్ఞానశాస్త్ర సమస్యగానీ, ఏ ఆచరణాత్మక సమస్యగానీ పరిష్కారం కాదు.

ఇంతకూ పద్ధతి అంటే ఏమిటి? జ్ఞాన సముపార్జనాక్రమంలోగానీ ప్రత్యక్ష కార్యాచరణలోగానీ, నిర్దేశించుకున్న లక్ష్యాన్ని లేదా కర్తవ్యాన్ని సాధించడానికి అనుసరించవలసిన సరయిన మార్గమే పద్ధతి అని చెప్పవచ్చును. లక్ష్యసాధనకు చేపట్టే మార్గాలూ, సిద్ధాంత అధ్యయనానికి సంబంధించిన ఖచ్చితమైన సూత్రాల పద్ధతుల సముదాయమూ, ఆచరణాత్మక కార్యకలాపాలూ కలసి పద్ధతి అవుతాయి. ఒక శాస్త్రం అనుసరించే పద్ధతి చాలావరకూ ఆ శాస్త్రం పరిశీలించే విషయ స్వభావంపైన ఆధారపడి వుంటుంది. అందువలన వివిధ శాస్త్రాలు భిన్నమైన పద్ధతులు అవలంబిస్తాయి.

మరి తత్వవేత్తలు తాత్విక చింతనకు ఏ పద్ధతిననుసరిస్తారు?

భౌతికవాదిగానీ, భావవాదిగానీ తాను పరిశీలించే, అధ్యయనంచేసే, వ్యాఖ్యానించే ప్రపంచాన్ని జడమైనదిగా (చలనం, మార్పు లేనిదిగా) చూస్తాడా లేక చలనశీలమైనదిగా చూస్తాడా? ఈ ప్రపంచంలో వున్న చరాచర వస్తు, జీవజాలమంతా దేనికది విడివిడిగా, స్వతంత్రంగా అస్థిత్వంలో వున్నాయా? లేక అవన్నీ పరస్పరం ఆధారపడి వున్నాయా? ఇలాంటి అంశాలపైన అతడు చేపట్టే వైఖరి అతడు అనుసరించే తాత్విక పద్ధతిని నిర్ణయిస్తుంది. అంటే అతడు యీ ప్రపంచాన్ని ఏ పద్ధతిలో పరిశీలిస్తాడు, అర్థం చేసుకుంటాడు అనేదానిని అది నిర్ణయిస్తుంది. ఈ ప్రపంచం జడమైనదిగా భావించే వారు ప్రపంచంలోని మార్పును అభివృద్ధిని గుర్తించలేరు. అందుకు భిన్నంగా ప్రపంచం నిరంతర చలనశీలమైనదని భావించేవారు. ప్రపంచంలోని మార్పును, అభివృద్ధిని గుర్తిస్తారు, వాటిని





వివరించడానికి పూనుకుంటారు. ప్రపంచంలోని దృగంశాలన్నీ వేటికవి విడివిడిగా సర్వ స్వతంత్రంగా వున్నాయని భావించేవారు భౌతిక ప్రపంచంలోని ఐక్యతను గుర్తించలేరు. వారు "చెట్లనే గానీ అడవిని చూడలేరు." (సమాజంలో అత్యధికులు పేదరికంలో మగ్గుతున్నది కొందరు అతి సంపన్నులుగా వుండడం వల్లనేనని అంటే, ఆ రెంటికీ సంబంధమేమిటని కోపగించే పెద్దమనుషులను నిత్యమూ చూస్తూనే వున్నాం కదా!) ప్రపంచంలోని దృగంశాలన్నీ పరస్పర సంబంధం కలిగి, పరస్పరం ఆధారపడి వున్నాయని భావించేవారు, ఆ సంబంధాలను విశ్లేషించడానికి పూనుకుంటారు. బుద్ధుని వంటివారు కార్యకారణ సంబంధాన్ని గుర్తించారు. ఈ ప్రపంచంలో ప్రతి దానికి కారణం వుంటుందని, కారణంలేని కార్యమేదీ వుండదని వారు చెప్పారు. ఒక కార్యం మరో దానికి కారణంగా వుంటుంది. ఇలా ప్రపంచంలోనిసార్వత్రిక సంబంధాన్ని వారు వివరించే ప్రయత్నం చేసారు. అందుకు విరుద్ధమైన పద్ధతిననుసరించిన శంకరుడు కార్యకారణ సిద్ధాంతాన్ని పూర్తిగా తిరస్కరించాడు. కారణమే (బ్రహ్మ) తప్ప కార్యమనేదేదీ వుండనే వుండదు పొమ్మన్నాడు. అలా శంకరుడు బుద్ధుడు పరస్పర విరుద్ధ తాత్విక పద్ధతులను అనుసరించారు.

అంటే తత్వశాస్త్రంలో రెండు పరస్పర విరుద్ధ తాత్విక దృక్పథాలున్నట్లే, రెండు పరస్పర విరుద్ధ తాత్విక పద్ధతులు కూడా వున్నాయి. అవి 1. జడతర్కం. 2. గతితర్కం.

## జడతర్కం

పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందేక్రమంలో విజ్ఞాన శాస్త్రాలు అభివృద్ధి చెందే క్రమంలో యీ జడతార్కిక పద్ధతి (17-18 శతాబ్దాలలో) తత్వశాస్త్రంలో ప్రవేశించింది. 19 వ శతాబ్దంలో అది విస్తృతంగా వ్యాప్తి చెందింది. నేటికీ అది బూర్జువా వర్గపు ప్రధాన తాత్విక పద్ధతిగానే వుంది.

**ఈ జడతార్కిక పద్ధతి భౌతిక ప్రపంచంలోని వివిధ దృగ్విషయాల మధ్య వుండే పరస్పర సంబంధ బాంధవ్యాలను గుర్తించ నిరాకరిస్తుంది. దేనినైనా గానీ విడివిడిగా, ఏకాంతంగా పరిశీలించే పద్ధతి యిది.** అంటే అనంత వైవిధ్యం కలిగిన యీ ప్రపంచంలోని భౌతిక ఐక్యతను అది గుర్తించ నిరాకరిస్తుంది. అది"చెట్లనే గాని అడవిని చూడలేని" పద్ధతి. విడివిడిగా కనిపించే వివిధ సామాజిక దృగంశాల మధ్య వుండే పరస్పర సంబంధ బాంధవ్యాలను కూడా అది గుర్తించ నిరాకరిస్తుంది. తద్వారా అది, మొత్తంగా సమాజానికి సంబంధించిన సమస్యలను వ్యక్తిగత సమస్యలుగానూ, విడివిడి వర్గాల, బృందాల స్వంత సమస్యలుగానూ, పరిగణిస్తుంది.

ఒకప్పుడు గాంధీ పేద రైతులు, వ్యవసాయ కూలీల జీవితాలు బాగుపడాలంటూ ఎన్నో కబుర్లు చెప్పాడు. అయితే అదే సమయంలో జమీందార్లకు, భూస్వాములకు ఎలాంటి నష్టము కలుగకుండా ఆ పని జరగాలని చెప్పాడు. భూస్వాముల చేతుల్లో భూములుండడం వలననే పేద రైతాంగం, వ్యవసాయ కూలీలు పేదరికంలో మగ్గుతున్నారన్న

శతాబ్దం మొదటి భాగానికల్లా విజ్ఞానశాస్త్ర ప్రగతి గతితార్కిక భౌతికవాద సూత్రాలను రూపొందించడాన్నీ, రుజువుచేయడాన్నీ సుసాధ్యం చేసింది.

**తత్వశాస్త్రాభివృద్ధి:** ప్రకృతి శాస్త్రం సాధించిన విజయాలతోపాటు ఆ కాలంలో తాత్విక ఆలోచన సాధించిన విజయాలు కూడా మార్క్సిస్టు ప్రాపంచిక దృక్పథాన్ని రూపొందించటంలో ప్రముఖ పాత్రను వహించాయి. గతితార్కిక భౌతికవాదాన్ని చారిత్రాత్మక భౌతికవాదాన్ని అభివృద్ధిచేసే కృషిలో మార్క్స్, ఎంగెల్స్‌లు తత్వశాస్త్ర చరిత్రను కూలంకషంగా అధ్యయనం చేసి, అనేక శతాబ్దాలుగా తాత్విక చింతన సృష్టించిన ఉత్తమమైన దాన్నంతటినీ వినియోగించారు. వాస్తవానికి మార్క్సిస్టు తత్వశాస్త్రానికి 19వ శతాబ్దపు జర్మన్ సాంప్రదాయిక తత్వశాస్త్రం, ముఖ్యంగా హెగెల్, ఫ్యూయర్‌బాల తత్వశాస్త్రం ప్రత్యక్ష సిద్ధాంత మూలంగా పనిచేసింది.

మార్క్స్, ఎంగెల్స్‌లు మొదట వామపక్ష హెగెలియన్లుగా వుండేవారు. హెగెల్ ప్రాచీన భౌతికవాదంలోని గతితార్కిక పద్ధతిని స్వీకరించాడు. విజ్ఞానశాస్త్రాలు, సామాజికశాస్త్రాలు అందించిన జ్ఞానం సహాయంతో హెగెల్ గతితార్కిక నియమాలను రూపొందించాడు. 1.పరిమాణాత్మక మార్పు-గుణాత్మక మార్పు 2. వైరుధ్యం 3. అభావం అభావం చెందడం అనే మూడు గతితార్కిక నియమాలను హెగెల్ అభివృద్ధి చేసాడు. ప్రపంచం యీ గతితార్కిక నియమాలకు అనుగుణంగా నిరంతరం చలనంలో మార్పులో వుందని, భివృద్ధి చెందుతున్నదని హెగెల్ భావించాడు. అయితే హెగెల్ వస్తుగత భావవాది. అందువలన ప్రకృతిలోని యీ గతితార్కిక చలనం, అభివృద్ధి నిజానికి అఖండ భావం (శుద్ధ చైతన్యం) లోని చలనం అభివృద్ధుల ప్రతిఫలనం మాత్రమేనని అతడు భావించాడు.

వామపక్ష హెగెలియన్లుగా వుండిన మార్క్స్-ఎంగెల్స్‌లు ఫ్యూయర్ బా రచనల ప్రభావంతో భౌతికవాదులుగా మారారు. విజ్ఞాన శాస్త్రాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసారు. వర్గపోరాట కార్యాచరణ వారిని నూతన తత్వశాస్త్ర రూపకల్పనకు ప్రేరేపించింది. ఫ్యూయర్ బా భౌతికవాదంలోని భావవాద పూరితమైన అంశాలను విసర్జించి వారు ప్రకృతి, సమాజం, ఆలోచనాక్రమాల పట్ల నిలకడైన భౌతికవాద దృక్పథాన్ని చేపట్టారు.

హెగెల్ రూపొందించిన తాత్విక వ్యవస్థలో గతితర్కం అత్యంత విప్లవకరమైంది. అయితే అది భావవాద దృక్పథంతో రూపొందించబడినది. మార్క్స్-ఎంగెల్స్‌లు హెగెల్ తత్వశాస్త్రంలోని ఆ విప్లవకరమైన గతితర్కాన్ని స్వీకరించారు. అతడి భావవాద దృక్పథాన్ని తిరస్కరించారు. శాస్త్రీయ విజ్ఞానం పునాదులపై భౌతికవాద దృక్పథంతో ప్రపంచంలోని గతితార్కిక చలనాన్ని అభివృద్ధిని వారు వివరించారు. అంటే శాస్త్రీయ భౌతికవాద పునాదులపై గతితర్కాన్ని పునర్నిర్మించారు. అలా రూపొందినదే గతితార్కిక భౌతికవాదం.





నదితోనూ పోల్చారు. కార్య-కారణ సంబంధం సహాయంతో వారు భౌతిక ప్రపంచంలోని ఐక్యతను, నిరంతర పరిణామశీలతను వివరించ ప్రయత్నించారు.

ప్రాచీన భౌతికవాదులలో యాదృచ్ఛికంగానే వున్న యీ గతితార్కిక పద్ధతి అటుపిమ్మట అంతరించిపోలేదుగానీ, అది ప్రముఖమైన తాత్విక పద్ధతిగా అభివృద్ధి చెందలేదు. 18-19 శతాబ్దాలలో జర్మన్ భావవాద తత్వవేత్తలు యీ గతితార్కిక పద్ధతిని గొప్పగా అభివృద్ధి పరచారు. సామాజికంగా, తాత్వికంగా, విజ్ఞానశాస్త్ర పరంగా అత్యంత పరిణత దశలో రూపొందిన యీ భావవాద గతితర్కం, గతితార్కిక భౌతికవాదం రూపకల్పనకు గణనీయంగా తోడ్పడింది. ప్రత్యేకించి హెగెల్ భావవాద గతితర్కం మార్క్సిజం రూపకల్పనకు విశేషంగా దోహద పడింది. మార్క్స్, ఎంగెల్స్‌లు యీ భావవాద గతితర్కాన్ని భౌతికవాద గతితర్కంగా పునర్నిర్మించి అభివృద్ధి చేసారు. శాస్త్రీయ భౌతికవాద దృక్పథాన్ని, శాస్త్రీయ గతితర్కాన్ని ఒకే శాస్త్రీయ ప్రాపంచిక దృక్పథంగా వారు ఐక్యం చేసారు. అలా గతితార్కిక పద్ధతి మార్క్సిస్టు తత్వశాస్త్రంలో, శాస్త్రీయమైన ప్రాపంచిక దృక్పథంలో భాగంగా మారింది.

తత్వశాస్త్రంలోని రెండు ప్రాపంచిక దృక్పథాలనూ, రెండు పద్ధతులనూ ఇక్కడ మనం స్థూలంగానే చర్చించాము. మార్క్సిస్టు తాత్విక భౌతికవాదాన్ని, మార్క్సిస్టు గతితర్కాన్ని అధ్యయనం చేసే సందర్భంలో వాటిని మరింత వివరంగా చర్చిద్దాం.

## మార్క్సిస్టు తత్వశాస్త్రం

ఒక శాస్త్రంగా తత్వశాస్త్రం వర్గసమాజంలోనే పుట్టింది. భౌతికవాద, భావవాదాలు రెండూ ప్రాచీనకాలం నుండే ఘర్షిస్తూనే వున్నాయి. ఆ క్రమంలోనే తత్వశాస్త్రం అభివృద్ధి చెందింది. తత్వశాస్త్ర అభివృద్ధి సమాజ అభివృద్ధితో ముడిపడే సాగింది. సమాజం వర్గాలుగా చీలి పోవడం వలన వర్గ పోరాటం తత్వశాస్త్రంలో తరచుగా భౌతికవాద, భావవాదాల మధ్య పోరాటంగా వ్యక్తమయింది. ఉదాహరణకు, ప్రాచీన భారత దేశంలో భౌతికవాదులైన లోకాయతులు వర్ణ వ్యవస్థను అంటే, తొలి వర్గ సమాజాన్ని సవాలు చేసారు. కాగా భావవాదులైన వేదాంతులు తదితరులు బ్రాహ్మణ మతాన్ని, వర్ణ వ్యవస్థను సమర్ధించారు. అలా తాత్విక రంగంలోని ఘర్షణ వర్గ సంఘర్షణకు అద్దం పట్టింది. అలాగే బ్రాహ్మణ, క్షత్రియ వర్ణాల మధ్య వైరుధ్యం బ్రాహ్మణ, బౌద్ధ మతాల మధ్య, తాత్విక భావాల మధ్య సంఘర్షణగా వ్యక్తమయింది. అందువల్ల తత్వశాస్త్ర అభివృద్ధిని సమాజ అభివృద్ధితోగానీ, వర్గ పోరాటంతోగానీ విడదీసి చూడడం పూర్తిగా తప్పు. మన మార్క్సిస్టు తత్వశాస్త్రం కూడా అలాగే సమాజాభివృద్ధిలో భాగంగా, వర్గ పోరాటంలో భాగంగా అభివృద్ధి చెందిందని మనం విస్మరించరాదు.

కారల్ మార్క్స్ (1818-1883), ఫ్రెడరిక్ ఎంగెల్స్ (1820-1895)లు గతితార్కిక చారిత్రక భౌతికవాదాన్ని రూపొందించారు. మార్క్సిస్టు తత్వశాస్త్రం యాదృచ్ఛికంగా రూపొందినది కాదు. మానవ సమాజం, తత్వశాస్త్రం, ప్రకృతి శాస్త్రాలు, సామాజిక శాస్త్రాల సుదీర్ఘ చారిత్రకాభివృద్ధి ఫలితం. గతితార్కిక చారిత్రక భౌతికవాదాన్ని రూపొందించడంలో

మార్క్స్-ఎంగెల్స్‌లకు 1. సామాజిక ఆర్ధిక పరిస్థితులు 2. ప్రకృతి శాస్త్రాల అభివృద్ధి 3. తత్వశాస్త్రాభివృద్ధి చేసిన దోహదాన్ని గుర్తుంచుకోవాలి.

**సామాజిక ఆర్ధిక పరిస్థితులు:** 19వ శతాబ్ది మధ్యకల్లా పెక్కు యూరోపియన్ దేశాలలో పెట్టుబడిదారీ విధానం ఫ్యూడలిజంపై విజయం సాధించింది. బూర్జువా వర్గం, కార్మికవర్గం సమాజంలోని రెండు పెద్ద వర్గాలుగా చీలిపోసాగాయి. ఆ రెండు వర్గాలమధ్య వర్గ వైషమ్యం తీవ్రం కాసాగింది.

మొదట యాదృచ్ఛికంగానే వుండిన వర్గ పోరాటం క్రమంగా సంఘటిత పోరాటంగా మారసాగింది. 1840 ల మొదట్లో కార్మికవర్గ పోరాటాలు ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్‌లను కుదిపివేసాయి. మార్క్స్-ఎంగెల్స్‌లు ఆ వర్గ పోరాటాల ప్రభావంతోనే కార్మికవర్గ దృక్పథాన్ని చేపట్టారు. కార్మికవర్గం నేటి చరిత్ర చోదకశక్తని వారు గుర్తించారు. అంతేకాదు, పెట్టుబడిదారీ విధానాన్ని కూలదోసి తన విముక్తిని సాధించుకునే క్రమంలో కార్మికవర్గం మొత్తంగా వర్గాలను రద్దు చేస్తుందని వారు గుర్తించారు. బానిస సమాజంతో ప్రారంభమైన వర్గ సమాజం పెట్టుబడిదారీ విధానంతో ముగింపుకు వచ్చిందని వారు గ్రహించారు. వారు కార్మికవర్గ పక్షం వహించి కార్మికవర్గ విప్లవ నాయకులుగా మారారు. అయితే ఆనాడు కార్మికవర్గంపైన దోపిడీవర్గాల భావజాలం పట్టును కలిగి వుంది. సొంత ఆస్థి ప్రాతిపదికపైన ఏర్పడిన ప్రాపంచిక దృక్పథాలేవీ, సొంత ఆస్థి రద్దు ద్వారానే వేతన బానిసత్వం నుండి విముక్తిని కలిగించలేవని వారు గుర్తించారు. అందువలన కార్మికవర్గపు ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించె శాస్త్రీయ ప్రాపంచిక దృక్పథం రూపకల్పనకు పూనుకున్నారు. కార్మికవర్గం తనదైన శాస్త్రీయ ప్రాపంచిక దృక్పథాన్ని రూపొందించుకోవడం ఒక చారిత్రక ఆవశ్యకతగా ఆనాడు ముందుకు వచ్చింది. మార్క్స్, ఎంగెల్స్‌లు ఆ చారిత్రక కర్తవ్యాన్ని అత్యంత ప్రతిభావంతంగా నెరవేర్చారు. అలా మార్క్సిజమూ, మార్క్సిస్టు తత్వశాస్త్రమూ ఒక చారిత్రక ఆవశ్యకతగా రూపొందాయి.

**ప్రకృతి శాస్త్రాల అభివృద్ధి:** కార్మికవర్గానికి శాస్త్రీయమైన ప్రాపంచిక దృక్పథం అవసరం కావడమనేది గతితార్కిక చారిత్రక భౌతికవాదం అభివృద్ధిని ప్రేరేపించిందనడంలో ఎలాంటి అనుమానమూ లేదు. అయితే, విజ్ఞాన శాస్త్రాలు ఒక స్థాయివరకూ అభివృద్ధి చెందివుండడమనేది శాస్త్రీయ ప్రాపంచిక దృక్పథ రూపకల్పనకు అవసరమని గుర్తుంచుకోవాలి.

19వ శతాబ్ది ప్రారంభంలో విజ్ఞాన శాస్త్రాలు వేగంగా పురోగమించాయి. గతితార్కిక భౌతికవాద సూత్రాల సైద్ధాంతిక సమర్ధనకు అవసరమైన మేరకు విజ్ఞాన శాస్త్రాలు అభివృద్ధి చెందాయి. అన్నిటికీ మించి మూడు గొప్ప ఆవిష్కరణలు జరిగాయి. అవి:

1. శక్తి మార్పిడి, శక్తి నిత్యత్వ సూత్రం.
2. జీవపదార్ధ నిర్మాణానికి సంబంధించిన జీవకణ సిద్ధాంతం.
3. డార్విన్ పరిణామ వాదం.

**1. శక్తి మార్పిడి, శక్తి నిత్యత్వ సూత్రం:** శక్తి ఒక రూపంలో నుండి మరో రూపంలోకి





మారుతుంది కానీ, కొత్తగా శక్తి సృష్టించబడదనీ, నాశనంకాదనీ చెప్పే భౌతికశాస్త్ర నియమం. ఇది, 19వ శతాబ్దపు విజ్ఞానశాస్త్ర విజయాలలో అత్యంత ప్రాధాన్యతగల నియమమని ఎంగెల్స్ భావించాడు. భౌతిక ప్రపంచపు (పదార్ధ) ఐక్యతను భౌతికశాస్త్ర పరిభాషలో వ్యక్తపరచే విశ్వజనీన నియమంగా ఎంగెల్స్ యీ నియమాన్ని వర్ణించాడు : ***"ప్రకృతిలోని చలనమంతటి యొక్క ఐక్యత యికనెంత మాత్రమూ ఒక తాత్విక పరమైన ఉద్ఘాటన కాదు, అదొక శాస్త్రీయమైన ప్రాకృతిక యదార్ధం"***, అని ఆయన అన్నాడు.రాబర్ట్ మేయర్ (జర్మనీ), జేమ్స్ జౌల్(బ్రిటన్), గెర్మన్ హెల్మనోవ్ లు యీ నియమాన్ని 19వ శతాబ్దంలో కనుగొన్నారు.

**2. జీవకణ సిద్ధాంతం:** జీవుల శరీర నిర్మాణానికి సంబంధించిన యీ జీవకణ సిద్ధాంతం, భౌతిక పదార్ధమైన జీవకణం, సకల జీవపదార్ధానికీ జీవజాలానికీ మూలపదార్ధమని రుజువు పరచింది. జీవకణం మార్పు చెందగలదని రుజువు చేసింది. జీవపదార్ధాల అభివృద్ధిని సరియైన పద్ధతిలో అధ్యయనం చెయడానికి యిది దారితీసింది. గొర్యా నినావ్ (రష్యా), వర్‌నైన్ (చెకొస్లవేకియా), షిడెన్, ష్వాన్‌లు (జర్మనీ) యీ సిద్ధాంతాన్ని రూపొందించినవారు.

భగవంతుడు రకరకాల జీవులను సృష్టించాడని అన్ని మతాలు చెబుతాయి. నాటి నుండి నేటి వరకు జీవులు మార్పు లేకుండా అలాగే వున్నాయని అవి ప్రచారం చేస్తుంటాయి. జీవకణం గురించిన యీ సిద్ధాంతం జీవ రహస్యాన్ని కనుగొనడానికి దారులు తెరిచింది. దీనితో మత ప్రబోధకుల సృ,ఠి సిద్ధాంతాలు పునాదుల నుండి కదిలిపోయాయి.

**3. డార్విన్ పరిణామవాదం:** ఛార్లెస్ రాబర్ట్ డార్విన్ (1809-1882) అనే ఇంగ్లీషు ప్రకృతి శాస్త్రజ్ఞుడు రూపొందించిన యీ జీవపరిణామ సిద్ధాంతం మతపరమైన సృష్టి సిద్ధాంతాలనూ, ప్రకృతి పట్ల జడతార్కిక వైఖరినీ చావుదెబ్బ తీసింది, జీవరాశి భగవంతుని సృష్టి కాదనీ, జీవపదార్ధపు అభివృద్ధి ఫలితమనీ ఆయన తిరుగులేని విధంగా రుజువుచేసాడు. జీవులు తమ చుట్టూవున్న ప్రపంచంతో నిరంతరాయమైన సంబంధబాంధవ్యాలను కలిగి జీవించే క్రమంలో జీవజాతులు గుణాత్మకంగా భిన్నమైన లక్షణాలు సంతరించుకున్నాయని డార్విన్ కనుగొన్నాడు. మతం బోధించేట్లు నేడున్న జీవులన్నీ సృష్టి ప్రారంభం నుండి యిలాగే వున్నాయనేది అవాస్తవమని రుజువైంది. డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం గతితార్కిక అభివృద్ధి భావనకు శాస్త్రీయ పునాదులను సమకూర్చింది. జీవపదార్ధం మరింత ఎక్కువ సంక్లిష్టమైన, ఉన్నత రూపంకు అభివృద్ధి చెందుతున్న క్రమంలో మానవుడు ఆవిర్భవించాడని రుజువు కావడం మతాన్ని, భావవాదాన్ని, జడతార్కిక పద్ధతిని చావుదెబ్బ తీసాయి.

ఈ మూడు పరిశోధనలు మొత్తంగా ప్రపంచంలోని ఐక్యతను, ప్రకృతిలోని పరిణామశీలతను, అభివృద్ధి దిశగా సాగే పరిణామాన్ని తిరుగులేని విధంగా రుజువు చేసాయి. అంతవరకు విజ్ఞానశాస్త్రాలలో రాజ్యం చేస్తున్న జడతార్కిక పద్ధతికి కాలం చెల్లిందని స్పష్టం చేసాయి. అందువల్లనే ఎంగెల్స్ ప్రకృతిశాస్త్రం గతితార్కిక పద్ధతి నుండి తప్పుకోలేని స్థితికి చేరుకుందని వ్యాఖ్యానించాడు. మరోవిధంగా చెప్పాలంటే, 19వ

మార్క్సిస్టు తాత్విక భౌతికవాదం భావవాదాన్ని సమూలంగా నిరాకరించేటటువంటి అత్యంత శాస్త్రీయమైన, నిలకడైన భౌతికవాదం. అందువలన **ఖచ్చితంగా చెప్పాలంటే నేడు భౌతికవాదం అంటే మార్క్సిస్టు తాత్విక భౌతికవాదమే.**

నేడు, భావవాదం, మతవిశ్వాసవాదం ఆధునిక విజ్ఞానశాస్త్రాల రంగు పులుముకుని "శాస్త్రీయ" తాత్విక ధోరణులుగా ముందుకొస్తున్నాయి. మార్క్సిజం పేరిట, మార్క్సిజంలోని ఖాళీలను పూరించడం పేరిట మరికొన్ని పచ్చి భావవాద సిద్ధాంతాలు చెలామణీలోకి వస్తున్నాయి. విప్లవోద్యమంపైన తాత్విక రంగంలో జరుగుతున్న యీ భావవాద దాడులను తిప్పి కొట్టడానికి మార్క్సిస్టు తాత్విక భౌతికవాదమే శక్తివంతమైన సాధనం. అంతేకాదు, మార్క్సిస్టు తాత్విక భౌతికవాద అధ్యయనం మన పార్టీలోనే పొడసూపగల స్వీయాత్మకతవంటి భావవాద ధోరణులకు వ్యతిరేకంగా పోరాడడానికి కూడా తోడ్పడుతుంది.

**మార్క్సిస్టు తాత్విక భౌతికవాదం - ముఖ్యాంశాలు:** మార్క్సిస్టు తాత్విక భౌతికవాదాన్ని అంటే తత్వశాస్త్ర మౌలిక ప్రశ్నకు మార్క్సిస్టులు యిచ్చే సమాధానాన్ని, వివరణను నాలుగు ముఖ్య అంశాలుగా పేర్కొనవచ్చు:

1. ఈ ప్రపంచం వాస్తవమైనది, వస్తుగతమైనది.
2. ఈ ప్రపంచం పదార్థమయం.
3. మానవుని ఆలోచనలో ప్రతిఫలించే భౌతిక వాస్తవికతే చైతన్యం.
4. భౌతికమైన యీ ప్రపంచాన్ని మానవ చైతన్యం సరిగ్గా ప్రతిఫలించగలుగుతుంది.

## ఈ ప్రపంచం వాస్తవమైనది వస్తుగతమైనది

మనకు కనిపిస్తున్న, వినిపిస్తున్న, తెలుస్తున్న యీ ప్రపంచం - మనతోసహా - నిజంగానే అస్థిత్వంలో వుందా లేక యిదంతా మన భ్రమేనా? వెర్రిమొర్రిది లాగా కమిపించే యీ ప్రశ్న, ఒక ముఖ్య తాత్విక సమస్యను వ్యక్తం చేస్తుంది. దాదాపుగా భావవాద తత్వవేత్తలందరూ యీ ప్రపంచం నిజంగా లేదనీ, మన భ్రమ మాత్రమేననీ లేదా నామమాత్రంగా మాత్రమే వుందనీ చెబుతారు. ఈ ప్రపంచమూ, దానితోపాటూ శ్రామిక ప్రజానీకంపై అమలు జరుగుతున్న వర్గదోపిడీ, పీడనలూ కూడా అవాస్తవమేననీ, వాటి గురించి పట్టించుకోనవసరంలేదనీ శ్రామిక ప్రజలను నమ్మింపజేయడం పాలకవర్గాలకు చాలా అవసరం. ఆ ప్రయోజనాన్ని ఆశించే వేల సంవత్సరాలుగా భావవాద తత్వవేత్తలు నిజంగా వున్న యీ ప్రపంచాన్ని నిజంగా లేదనీ, భ్రమ మాత్రమేననీ, వట్టి మాయేననీ రుజువు చేయాలని ప్రయత్నిస్తూనే వున్నారు.

నిజంగానే యీ ప్రపంచం అనుక్షణమూ మనకు కనబడుతోంది, వినబడుతోంది, అనుభూతిలోకి వస్తుంది కదా! మరి యిదంతా భ్రమేననీ మాయేననీ భావవాదులు ఎలా వాదిస్తారు? ఈ ప్రపంచానికి నిజమైన అస్థిత్వం లేదని రుజువు చేయడంపైన భారతీయ





*రెండవ భాగం*

# *గతితార్కిక భౌతికవాదం*

మార్క్సిస్టు తత్వశాస్త్రం కార్మికవర్గపు తత్వశాస్త్రం. అంటే అది, కార్మికవర్గం యొక్క ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. కార్మికవర్గపు అగ్రగామిదళమైన కమ్యూనిస్టు పార్టీ ప్రాపంచిక దృక్పథం అదే. గతితార్కిక భౌతికవాద తత్వశాస్త్రాన్ని రూపొందించిన మార్క్స్, ఎంగెల్స్‌లు దానిని సామాజిక చరిత్రకు కూడా విస్తరించి అన్వయించారు. గతితార్కిక భౌతికవాద దృక్పథంతో వారు సమాజాన్నీ, సమాజ చరిత్రనూ విశ్లేషించారు. అందువలన మార్క్సిస్టు తత్వశాస్త్రాన్ని గతితార్కిక చారిత్రక భౌతికవాదమని అంటాం.

గతితార్కిక భౌతికవాదం మన ప్రాపంచిక దృక్పథమని అంటున్నామంటే అర్థం ఏమిటి? కమ్యూనిస్టు పార్టీ మొత్తంగా ప్రపంచాన్ని భౌతికవాద దృక్పథంతో అర్థం చేసుకుంటుంది, వ్యాఖ్యానిస్తుంది, సిద్ధాంతీకరిస్తుంది అని అర్థం. ఆ పనిని అది, గతితార్కిక పద్ధతిలో యీ ప్రపంచాన్ని పరిశీలించడం ద్వారానూ, అధ్యయనం చేయడం ద్వారానూ,

అర్థం చేసుకోవడం ద్వారానూ చేస్తుందని అర్థం. అందువలన మనది భౌతికవాద దృక్పథం, గతితార్కిక పద్ధతి. ఇతర భౌతికవాదులందరికంటే భిన్నంగా మనది గతితార్కిక తాత్విక పద్ధతిని అనుసరించే శాస్త్రీయ భౌతికవాద దృక్పథం. అత్యంత విప్లవకరమైన భౌతికవాద గతితర్కం మన తాత్విక పద్ధతి. మార్క్సిస్టు తత్వశాస్త్రంలో భౌతికవాద దృక్పథమూ, గతితర్కమూ విడదీయరానివిగా కలగలసి వుంటాయి.

గతితార్కిక భౌతికవాదం యితర భౌతికవాదాల వలే ప్రకృతిపట్ల భౌతికవాద భావనకు పరిమితం కాదు. సమాజం పట్ల కూడా అది అత్యంత నిలకడైన భౌతికవాద దృక్పథాన్ని చేపడుతుంది. **సామాజిక విషయాలకూ, సామాజిక చరిత్రకూ గతితార్కిక భౌతికవాదాన్ని అన్వయించడమే చారిత్రక భౌతికవాదం.** మార్క్సిస్టు తత్వశాస్త్రం లక్ష్యం ప్రపంచాన్ని కేవలం వ్యాఖ్యానించడం కాదు, ప్రపంచాన్ని మార్చడమే. ప్రపంచాన్ని చైతన్యయుతంగా మార్చే క్రమంలో కార్మికవర్గపు తక్షణ కార్యక్షేత్రం సమాజమే. అందువలన కమ్యూనిస్టు పార్టీ ఆచరణకూ, సిద్ధాంతానికీ, అది సాగించే రాజకీయ పోరాటానికీ ప్రాతిపదికగా వుండేది చారిత్రక భౌతికవాదమే.

**మార్క్సిస్టు తత్వశాస్త్రంలో గతితార్కిక భౌతికవాదం, చారిత్రక భౌతికవాదం విడదీయరాని, సజీవమైన అంగాలుగా వుంటాయి.** ఆ గతితార్కిక చారిత్రక భౌతికవాదాన్ని శ్రద్ధగా అధ్యయనం చేయడం ద్వారానూ, సృజనాత్మకంగా అన్వయించడం ద్వారానూ మాత్రమే మనం మన ప్రాపంచిక దృక్పథంలోని లోపాలను సరిదిద్దుకోగలుగుతాం. మన సిద్ధాంత ఆచరణలను లోపరహితమైనవిగా మార్చుకోగలుగుతాం. కార్మికవర్గ అగ్రగామిదళంగా కమ్యూనిస్టు పార్టీ పీడిత ప్రజలను విజయ పథంలో నడపగలుగుతుంది.

సామాజికాభివృద్ధితో పాటూ సాగిన తత్వశాస్త్ర వికాసంలో భాగంగా ఆధునికమైన, శాస్త్రీయమైన భౌతికవాదంగా గతితార్కిక భౌతికవాదం రూపొందిందని మనం చూసాం. వర్గాలేర్పడిన నాటినుండీ వేరు పడిపోయిన సిద్ధాంత ఆచరణలనది విప్లవకరంగా ఐక్యం చేసింది. అది, తత్వశాస్త్రానికి ప్రపంచాన్ని చైతన్యయుతంగా మార్చడమనే విప్లవకర లక్ష్యాన్ని నిర్దేశించింది. ప్రపంచాన్ని మార్చడంకోసమై, మరీ ముఖ్యంగా సమాజాన్ని మార్చడంకోసమై కార్మికవర్గం చేపట్టే సైద్ధాంతిక ఆయుధమది. అంతేకాదు, ఆధునిక విజ్ఞానశాస్త్ర విజయాల పునాదులపైన నిలిచిన అత్యంత శాస్త్రీయమైన ప్రాపంచిక దృక్పథమది. అందువలన అది విప్లవకర కార్మికవర్గపు ప్రాపంచిక దృక్పథం మాత్రమే కాదు, మొత్తంగా మానవాళి యొక్క అత్యంత శక్తివంతమైన జ్ఞాన సముపార్జనా సాధన సంపత్తి కూడా. ఆ గతితార్కిక భౌతికవాదాన్ని ముందుగా అధ్యయనం చేద్దాం. అటు పిమ్మట చారిత్రక భౌతికవాదాన్ని అధ్యయనం చేద్దాం.

గతితార్కిక భౌతికవాదాన్ని అధ్యయనం చేసేటప్పుడు భౌతికవాద దృక్పథాన్ని, దాని గతితార్కిక పద్ధతిని విడి విడిగా చూద్దాం. అయితే భౌతికవాద దృక్పథం, గతితార్కిక పద్ధతి అంటూ మనం చేస్తున్న యీ విభజన అధ్యయన సౌలభ్యం కోసం మాత్రమేనని విస్మరించరాదు. **నిజానికి కమ్యూనిస్టు పార్టీ ఏక కాలంలో భౌతికవాద దృక్పథంతో గతితార్కిక పద్ధతిలో ఏ విషయాన్నయినాగానీ పరిశీలిస్తుంది, అర్థం చేసుకుంటుందని గుర్తుంచుకోవాలి.**





మన మార్క్సిస్టు తత్వశాస్త్రపు భౌతికవాదాన్ని మార్క్సిస్టు తాత్విక భౌతికవాదం అని కూడా వ్యవహరిస్తుంటాం. మొత్తంగా ప్రపంచం పట్ల లేదా ప్రకృతి పట్ల మార్క్సిస్టుల భౌతికవాద దృక్పథమనే అర్థంలో, అలా మన భౌతికవాదాన్ని మార్క్సిస్టు తాత్విక భౌతికవాదం అంటాం. ఇక మన గతితర్కాన్ని భౌతికవాద గతితర్కమని వ్యవహరిస్తుంటాం. మార్క్సిస్టు తాత్విక భౌతికవాదాన్నీ, భౌతికవాద గతితర్కాన్నీ అధ్యయనం చేసిన పిమ్మట గతితార్కిక భౌతికవాద జ్ఞానసిద్ధాంతాన్ని అధ్యయనం చేద్దాం.

నాలుగవ అధ్యాయం

# మార్క్సిస్టు తాత్విక భౌతికవాదం

పదార్థ చైతన్యాల మధ్య సంబంధం ఏమిటి? అనే తత్వశాస్త్ర మౌలిక ప్రశ్నకు చెప్పే సమాధానాన్నిబట్టి తత్వవేత్తలంతా రెండు శిబిరాలుగా చీలి వున్నారని చెప్పుకున్నాం. భౌతికవాదులంతా పదార్థమే ప్రాథమికమైనదని భావిస్తారని మనకు తెలుసు. మరి అలాంటప్పుడు మార్క్సిస్టు భౌతికవాదానికీ యితర భౌతికవాదాలకూ మధ్య తేడా ఏమిటి? మార్క్సిస్టు భౌతికవాదపు విశిష్టత అది గతితార్కిక పద్ధతిని అనుసరిస్తుందనేది మాత్రమేనా?

మార్క్సిస్టులు కూడా మిగతా భౌతికవాదులందరివలెనే పదార్థం ప్రాథమికమైనదనీ, చైతన్యం పదార్థం నుండే వుత్పన్నమౌతుందనీ చెప్పేమాట నిజమే. అయితే మార్క్సిస్టేతర భౌతికవాద తాత్విక ధోరణులన్నీ తరతమ స్థాయిలలో భావవాదానికి చోటిచ్చాయి లేదా ఏదో ఒక మేరకు స్పెక్యులేటివ్ (వ్యూహాత్మక) స్వభావాన్ని కలిగినవి. వీటికి భిన్నంగా

భౌతిక ప్రపంచంలోని సకల వస్తువులూ, జీవులూ, క్రమాలూ అన్నీ పదార్థ నిర్మితమైనవేనని భౌతికవాదులు అందరూ చెబుతారు. అయితే పదార్థం అంటే ఏమిటి? అనే ప్రశ్నకు తత్వవేత్తలూ, విజ్ఞాన శాస్త్రవేత్తలూ యిచ్చిన సమాధానాలు మారుతూ వచ్చాయి. ప్రాచీన భౌతికవాదులు నీరు, నిప్పు వంటి మూల పదార్థాలుగా పదార్థాన్ని భావిస్తూ వచ్చారు. కాగా భౌతికశాస్త్రం 19 వ శతాబ్దం చివరివరకూ విభజించవీలులేని అతిచిన్న రేణువులైన పరమాణువులే పదార్థంగా భావించింది.

ఇంతకూ మార్క్సిస్టు తాత్విక భౌతికవాదం పదార్థాన్ని ఎలా నిర్వచిస్తుంది? మార్క్సిస్టు తాత్విక భౌతికవాదం కూడా వస్తుగతంగా అస్థిత్వంలో వున్న యీ ప్రపంచం పదార్థ నిర్మితమని భావిస్తుంది. అయితే అది, పదార్థమనే భావనను ప్రత్యేక పదార్థాలతో, పదార్థపు ప్రత్యేక రూపాలతో ముడిపెట్టదు. ఉదాహరణకు, లోకాయతులు తమ పదార్థ భావనను లేదా మూలపదార్థాన్ని భూమి, నీరు, గాలి, నిప్పు అనే నాలుగు ప్రత్యేక పదార్థాలతో ముడిపెట్టారు. ఆధునిక కాలంలోని భౌతికవాదులు తమ పదార్థ భావనను పరమాణువు అనే పదార్థ రూపంతో ముడిపెట్టారు. వీరందరికీ భిన్నంగా మార్క్సిస్టు తాత్విక భౌతికవాదం, పదార్థం అనే భావనను యీ ప్రపంచంలో అస్థిత్వంలో వున్న ప్రతి ఒక్క దృగ్విషయంలోనూ వుండే సార్వత్రిక సారంగా చూస్తుంది. అంటే పదార్థం అనే భావన, చాలా విశాలమైన, అత్యంత సర్వసాధారణమైన అర్థాన్ని గలిగిన భావన.

**పదార్థం అన్న భావన వ్యక్తంచేసేది ప్రత్యేక వస్తువులను, వాటి ప్రత్యేక ధర్మాలను, లక్షణాలను కాదు. అంటే పదార్థం సూచించేది ప్రకృతిలోని ప్రత్యేక వస్తువులను కాదు, ఆ ప్రత్యేక వస్తువులన్నింటిలోనూ వున్న అత్యంత సాధారణమైన, సార్వత్రికమైన సారాన్ని. పరమాణువు మొదలు పాలపుంతవరకూ, అమీబానుండి మానవునివరకూ గల సకల రూపాలలోని పదార్థంలోనూ వుండే సాధారణమైన సార్వత్రికమైన సారాన్ని.**

ఇంతకూ సకల రూపాలలోని పదార్థంలోనూ వుండే సాధారణ, సార్వత్రిక సారం ఏమిటి?

1) అనంత వైవిధ్యం గలిగిన వస్తువులుగా, క్రమాలుగా వ్యక్తమయ్యే భౌతిక ప్రపంచం (ప్రకృతి లేదా పదార్థం) చైతన్యానికి వెలుపల స్వతంత్ర అస్థిత్వాన్ని కలిగి వుంటుంది. అసంఖ్యాకమైనన్ని రకాలుగా వ్యక్తమయ్యే వస్తువులు, క్రమాలన్నీ వస్తుగతమైనవి.

2) వస్తుగతమైన యీ ప్రపంచం పంచేంద్రియాల పైన పనిచేసి చైతన్యంలో ప్రతిబింబిస్తుంది.

ఈ రెండు అంశాలే సమస్త ప్రపంచంలోనూ వున్న సార్వత్రికమైన సాధారణ సారం. పదార్థం అన్న భావన తెలియజేసేది భౌతిక ప్రపంచపు యీ సాధారణ సారాన్నే. అందువలన పదార్థం అన్న భావనను ఒక ప్రత్యేక రూపంలోని పదార్థంతోనో, పదార్థపు ఒక అస్థిత్వ రూపంతోనో, ఒక ప్రత్యేక పదార్థపు ధర్మాలతోనో ముడిపెట్టరాదు. పదార్థమంటే సమస్త ప్రకృతికి సంబంధించిన సాధారణ సారాన్ని వ్యక్తంచేసే అనిర్దిష్ట భావన అని ఎంత





భావవాద తత్వవేత్తలు ప్రత్యేకించి కేంద్రీకరించారు. ఈ ప్రపంచం భ్రమ లేదా మిథ్య అనీ, శూన్యమనీ, కలలో కనిపించే వస్తువులెలా అవాస్తవమో అవీ అంతే అవాస్తమనీ వారు వాదాలు చేసారు. "క్షణికమైన", "బుద్బుద ప్రాయమైన" (బుడగవంటి), "లౌకికమైన"(పాదార్థికమైన) భౌతిక జీవితం గురించి విస్మరించి అలౌకికమూ శాశ్వతమూ అయిన "బ్రహ్మ"ను చేరుకోవాలనేదే మన వేదాంత సారం.

ఈ ప్రపంచం భ్రమామాత్రంగానే లేదా నామమాత్రంగానే అస్థిత్వంలో వుంది తప్ప నిజంగా అస్థిత్వంలో లేదనే విషయంలో భావవాదులందరి మధ్యా ఏకాభిప్రాయమే వుంటుంది. అయితే యీ నామమాత్రమైన, భ్రమాజనితమైన ప్రపంచానికి మూలం ఏమిటి? అనే విషయంపై వస్తుగత, స్వీయాత్మక భావవాదులు యిచ్చే వివరణ భిన్నంగా వుంటుంది. వస్తుగత భావవాదులు, యీ ప్రపంచానికి బాహిరంగా, అతీతంగా ఒక శుద్ధ చైతన్యం వుందనీ, దాని కారణంగానే, యీ ప్రపంచం అస్థిత్వంలో వుందనీ చెబుతారు. ఏ భౌతిక వస్తువుతోనూ ఎలాంటి సంబంధమూ లేని ఆ శుద్ధ చైతన్యాన్నే మతం దేవుడంటుంది. శుద్ధచైతన్యం లేదా దైవమే యీ ప్రపంచానికి సృష్టికర్త, యీ ప్రపంచంలో ప్రతిదీ దాని అభీష్టానుసారమే జరుగుతుంది. "శివుడి ఆజ్ఞలేనిదే చీమైనా కుట్టదు" అంటే అర్థం యిదే.

ఇక స్వీయాత్మక భావవాదులు అనుభూతులలో తప్ప ప్రపంచానికి వేరే అస్థిత్వమే లేదంటారు. వారి దృష్టిలో "అస్థిత్వమంటే అనుభూతి చెందడమే." అంటే భౌతికంగా అస్థిత్వం కలిగినట్లుగా కనిపించేదేదైనా గానీ అనుభూతి చెందే వ్యక్తి (సబ్జెక్ట్) అనుభూతులలో, ఆలోచనలలో తప్ప విడిగా అస్థిత్వంలో వుండదు. ప్రపంచం నుండి మనం గుర్తిస్తున్న రంగులు, రుచులు, వాసనలు, చల్లదనం, వేడి వంటివన్నీ మన అనుభూతులే తప్ప భౌతిక వస్తువుల లక్షణాలు కావు. అసలు భౌతిక వస్తువులనేవి లేనేలేవు. అంతా మనం అనుభూతి చెందడంలోనే వుంది. అంటే స్వీయాత్మక భావవాది దృష్టిలో యీ ప్రపంచమంతా, యీ ప్రపంచంలోని ప్రతిదీ స్వీయ చైతన్యం తప్ప వేరేమీ కాదు.

ఈవిధంగా వస్తుగత, స్వీయాత్మక భావవాదాలు రెండూ కూడా ప్రపంచపు వస్తుగతత్వాన్ని(objectivity) నిరాకరిస్తాయి. బాహిరమైన లేదా స్వీయాత్మకమైన చైతన్యపు యిష్టాయిష్టాల ప్రకారమే యీ ప్రపంచం అస్థిత్వంలో వుందని, నడుస్తోందని చెబుతారు. అంటే భావవాదులు యీ ప్రపంచపు వాస్తవిక అస్థిత్వంతోపాటూ, దాని వస్తుగతత్వాన్ని కూడా నిరాకరిస్తారు.

భావవాదుల యీ వాదనలన్నింటినీ మార్క్సిస్టు తాత్విక భౌతికవాదం పూర్తిగా తిరస్కరిస్తుంది. అనుక్షణమూ మనలో అనుభూతులను రేకెత్తిస్తున్న, మన అనుభవంలోకి వస్తున్న యీ ప్రపంచం పూర్తిగా నిజం; ఈ ప్రపంచం నిజంగా అస్థిత్వంలో వుంది; ఈ ప్రపంచంలోని ప్రతి అంశమూ - వర్గాలూ, వర్గదోపిడీ పీడనలతో సహా - నిజంగానే అస్థిత్వంలో వుంది అని అది విస్పష్టంగా చెబుతుంది. అంతేకాదు, యీ ప్రపంచం వస్తుగత భావవాదులు

చెప్పే విధంగా ఏదో బాహ్యాత్మక చైతన్యం లేదా అతీతశక్తి అభీష్టానుసారమూ అస్థిత్వంలో లేదు; ఎవరి యిష్టాయిష్టాల ప్రమేయం లేకుండానే, ఏ సృష్టికర్త అవసరమూ లేకుండానే తనంత తానుగానే యీ ప్రపంచం అస్థిత్వంలో వుంది; ఈ ప్రపంచానికీ ఆదీ లేదు అంతమూ లేదు అని అది భావిస్తుంది. సకల మతాలూ చెప్పే భగవంతుని అస్థిత్వాన్నీ, సృష్టి సిద్ధాంతాలన్నింటినీ, మత విశ్వాసాలన్నింటినీ మార్క్సిస్టు తాత్విక భౌతికవాదం పూర్తిగా తిరస్కరిస్తుంది. అంటే మన తాత్విక భౌతికవాదం అన్ని మతాలకూ మత విశ్వాసాలకూ, మత భావజాలానికీ పూర్తిగా వ్యతిరేకమైనది.

వాస్తవంగానూ వస్తుగతంగానూ అస్థిత్వంలో వున్న యీ భౌతిక ప్రపంచం ఏ నియమాలకు అనుగుణంగా నడుస్తున్నదో గుర్తించడం ద్వారానూ, ఆ వస్తుగత నియమాలకనుగుణంగా చేసే ఆచరణ ద్వారానూ మాత్రమే మానవుడు ప్రకృతిని లేదా ప్రపంచాన్ని తనకు అనుకూలంగా మలచుకోగలుగుతాడు. అలా మలచుకోగలగడాన్నే మానవుడు ప్రకృతిని శాసించడమని మనం అంటుంటాం. అంతేగానీ మానవుడు తన యిష్టానుసారంగా ప్రపంచాన్ని మార్చేయగలడనిగానీ, యిష్టానుసారంగా  ప్రకృతిని శాసించగలడనిగానీ ఎంత మాత్రమూ కాదు.

## ప్రపంచం పదార్థమయం

మన చుట్టూవున్న యీ ప్రపంచంలోని చరాచర వస్తువులనూ, జీవజాలాన్నీ ఒక్కసారి పరికించి చూస్తే యీ ప్రకృతిలోని వైవిధ్యం అనంతమైనదని స్పష్టమౌతుంది. ఎంతో భిన్నభిన్నమైనవిగా కనిపించే యీ ప్రపంచంలోని సకల చరాచర వస్తు, జీవజాలమంతటికీ మధ్య సారూప్యత ఏదైనా వుందా? ఎంత భిన్నమైనవిగా వున్నప్పటికీ యివన్నీ ఏదో ఒకమూల పదార్థంతోనే లేదా కొన్ని మూల పదార్థాలతోనే నిర్మితమయ్యాయా? అదే నిజమైతే ఆ మూలపదార్థం లేదా మూలపదార్థాలు ఏవి? ప్రాచీనకాలం నుండీ తత్వవేత్తలు యీ ప్రశ్నలకు సమాధానాలను శోధిస్తూనే వున్నారు.

ఈ ప్రపంచమంతా భగవంతుని సృష్టేనని చెప్పే మతమూ, భావవాదులూ సహజంగానే ప్రపంచంలోని అణువు అణువునా నిండివున్నది, అభౌతికమూ చైతన్య స్వరూపమూ అయిన భగవంతుడేనని చెబుతూ వచ్చారు. ఇలా భావవాదులు అనంత వైవిధ్యంతో కూడిన యీ భౌతిక ప్రపంచంలోని ఏకత్వాన్ని భగవంతునిగా లేదా బాహ్య చైతన్యంగా గుర్తించారు. ఏదైనా భౌతికమైన మూలపదార్థం, అంటే పంచేంద్రియాల ద్వారా అనుభూతిలోకి వచ్చే మూలపదార్థంతో ప్రపంచం నిర్మించబడింది అనే భావన భావవాదపు పునాదులనే కుళ్ళగించి వేస్తుంది. దైవమనే అభౌతిక అతీతశక్తి అస్థిత్వాన్నే అది నిరాకరిస్తుంది. అందువలన భావవాదులు యీ ప్రపంచం అంతా భౌతికమైన మూల పదార్థాలతో నిర్మితమైందనే భావననుగానీ, అసలు పదార్థమనే భావననుగానీ ఎంతమాత్రమూ అంగీకరించరు.

ఇక భౌతికవాదులు ప్రాచీనకాలం నుండీ యీ ప్రపంచమంతటికీ మూల పదార్థం





భౌతికమైనదేనని విశ్వసిస్తూ వచ్చారు. ప్రాచీనకాలపు భారత భౌతికవాదులలో అగ్రగణ్యులైన లోకాయతులు యీ ప్రపంచమంతా భూమి, నీరు, గాలి, నిప్పు అనే నాలుగు మూల భూతాలతోనే (మూల పదార్థాలతోనే) నిర్మితమైందని భావించారు. బలమైన భౌతికవాద అంశను కలిగిన వైశేషిక దర్శనకర్త కణాదుడు, భౌతికశాస్త్రంలోని పరమాణు సిద్ధాంతానికి దగ్గరగా వుండే కణ సిద్ధాంతం చెప్పాడు. ఈ ప్రపంచం భూమి, నీరు, కాంతి, గాలి అనే నాలుగు మూల పదార్థ కణాలతో నిర్మితమైందని అతడు చెప్పాడు. వైశేషికులు చెప్పిన యీ కణాలు, 19వ శతాబ్దం చివరినాటి భౌతికశాస్త్ర పరమాణు సిద్ధాంతం భావించినట్లుగా విభజింపశక్యంకాని అతిచిన్న కణాలు (ప్రాచీన గ్రీసు భౌతికవాది డెమోక్రిటస్ కూడా దాదాపుగా యిలాంటి పరమాణు సిద్ధాంతాన్నే చెప్పాడు). ఇక సాంఖ్య దర్శనకారులు ఆ మూలపదార్థాన్ని 'ప్రకృతి'గా పేర్కొన్నారు. అయితే వీరు చెప్పిన ప్రకృతి భౌతికమైనదేగానీ, అది 'అవ్యక్తం'. అంటే దానిని ఊహించి తెలుసుకోగలమేగానీ నిప్పు, నీరు, గాలి వంటి వాటివలే అనుభూతి చెందలేం. ఇలా ప్రాచీన భౌతికవాదులు మూల పదార్థం అనే భావనను వివరించడానికి ప్రయత్నించారు. అయితే ఆ కాలంలో విజ్ఞానశాస్త్రాలు అభివృద్ధి చెందలేదు. అందువలన ప్రాచీన భౌతికవాదుల పదార్థ భావన ప్రధానంగా ప్రకృతిని పరిశీలించి చేసిన గొప్ప వూహలుగానే వుండడం అనివార్యమైంది.

పెట్టుబడిదారీ విధానంతో పాటే విజ్ఞానశాస్త్రాలు అభివృద్ధి చెందాయి. ఆధునిక కాలంలోని భౌతికవాదులు శాస్త్రవిజ్ఞానం పునాదులపైన పదార్థమనే భావనను వివరించే అవకాశం ఏర్పడింది. ప్రపంచంలోని సకల వస్తువులూ విభజించ వీలులేని అతి చిన్న కణాలైన పరమాణువులతో నిర్మితమయ్యాయని 19వ శతాబ్దపు భౌతికశాస్త్రం కనుగొంది. ఇది ఆ కాలపు భౌతికవాదుల పదార్థ భావనకు ప్రాతిపదికగా మారింది.

ప్రపంచం పదార్థ నిర్మితమనే విషయంలో భౌతికవాదులందరి మధ్యా ఏకాభిప్రాయమే వుంది. పదార్థం అంటేనే అది భౌతికమైనదనీ, అనుభూతులను కలుగజేస్తుందనీ స్పష్టమే. అందువలన పదార్థం అనే భావన తత్వశాస్త్రంలోని మౌలిక ప్రశ్నను పరిష్కరించడానికి సంబంధించి కీలకమైనది. కాబట్టే భావవాదులు పదార్థమనే భావననే అంగీకరించరు. పదార్థమనే భావనను తత్వశాస్త్రం నుండి పారద్రోలాలని వారు సకల విధాలా ప్రయత్నించారు, ప్రయత్నిస్తున్నారు. శంకరాచార్యుడు పదార్థం అనే భావనను నిరాకరించడం కోసమని, అసలు పంచేంద్రియాల ద్వారా కలిగే అనుభూతులూ జ్ఞానమూ ఎందుకూ కొరగానివని పేర్కొన్నాడు. పంచేంద్రియాల ద్వారా లభించే జ్ఞానమే పనికిరానిదైనప్పుడు అలాంటి జ్ఞానానికి మూలమైన పదార్థమూ అంతే కదా! ఇక నాగార్జునుడు తదితరులు, భౌతికవాదుల అణువాదం సహాయంతోనే, పదార్థ భావనను నిరాకరించడానికి ప్రయత్నించారు. ఒక వస్తువును చిన్న చిన్న భాగాలుగా విభజిస్తూపోతే చివరికి ఏమీ లేకుండా పోతుంది, శూన్యమే మిగులుతుంది. కాబట్టి  భౌతిక వస్తువులుగా మనకు కనిపిస్తున్న వస్తువులన్నీ, యీ భౌతిక ప్రపంచమంతా శూన్యమేననేది వీరి వాదన. ప్రాచీనకాలం నుండి నేటివరకూ భావవాదులంతా పదార్థం అనే భావనను ఖండిస్తూనే వున్నారు.

చలనం పరమమైనదని అంటున్నామంటే నిశ్చలస్థితి అనేదసలే లేదని అర్థం కాదు. బల్ల లాంటి వస్తువులు మనుషులతో పోలిస్తే నిశ్చలస్థితిలో వుంటాయి. అంటే అవి స్వయంగా ఎటూ చలించలేవు. అలా అని అవి పూర్తి జడత్వంలో వున్నాయని భావించరాదు. కొన్ని వస్తువులు యితర వస్తువులతో పోలిస్తే నిశ్చలంగా వున్నట్లు కనిపిస్తాయి. కానీ వాటి నిశ్చలత్వం సాపేక్షికమైనది, తాత్కాలికమైనది మాత్రమే. అలాగే ఒక సమాజం కొన్ని వేల సంవత్సరాలపాటు ఒక సామాజిక దశలో వున్నదంటే దానర్థం ఆ సమాజంలో ఎలాంటి చలనం లేదా మార్పు లేదనికాదు. ఆ నిశ్చలస్థితి కూడా సాపేక్షికమైనదే, తాత్కాలికమైనదే. ఆ సాపేక్షిక నిశ్చలస్థితిలో సైతం సమాజంలో మార్పు చలనం వుంటాయి. అయితే, అవి ప్రస్ఫుటంగా కనబడక పోవచ్చును, అంతే.

**అందువలన చలనం పరమమైనది కాగా, నిశ్చలస్థితి సాపేక్షికమైనది అని గుర్తుంచుకోవాలి. పరమ నిశ్చలస్థితి లేదా పరమ జడత్వం అనేది లేనేలేదు.**

సాపేక్ష నిశ్చలస్థితిని చూసి జడత్వంగా భావించడం, మార్పునూ అభివృద్ధినీ నిరాకరించే ధోరణులకు దారితీస్తుంది. చలనం, మార్పుల పరమ స్వభావంతో పాటూ సాపేక్షిక స్థిరత్వాన్ని కూడా గుర్తించడమనే దానికి ఆచరణలో అత్యంత ప్రాముఖ్యత వున్నది. సామాజిక చలనపు పరమ స్వభావాన్ని గుర్తించలేని వారు యధాస్థితి వాదంలోకి, నిరాశావాదంలోకి కూరుకుపోతారు. సాపేక్షిక స్థిరత్వాన్ని గుర్తించలేకపోతే స్వీయాత్మకతకు గురవుతాము, కార్యాచరణ పథకాలు తరచుగా విఫలమవుతుంటాయి. అందువలన పదార్థ చలనపు పరమ స్వభావాన్నీ నిత్యత్వాన్నీ, నిశ్చలస్థితి యొక్క సాపేక్షికతనూ తాత్కాలికతనూ కూడా దృష్టిలో వుంచుకోవాలి.

*పదార్థ చలన రూపాలు:*

పదార్థం ఎలా భిన్న భిన్న రూపాలలో వుంటుందో అలాగే పదార్థ చలనం కూడా అనేక రూపాలలో వుంటుంది. పదార్థ చలనపు పరమ, సాపేక్షిక స్వభావాన్ని అర్థం చేసుకోవడంతోపాటు మనం పదార్థ చలనపు వైవిధ్యాన్ని కూడా అర్థం చేసుకోవాలి. అంటే పదార్థ చలనం యొక్క భిన్న రూపాలను గుర్తించాలి. భిన్న రూపాలలోని చలనాల మధ్య సంబంధాన్ని అర్థం చేసుకోవాలి. అప్పుడే పదార్థం పరిణామాన్ని, అభివృద్ధిని మనం సక్రమంగా అర్థం చేసుకోగలుగుతాం. వైవిధ్య పూరితమైన పదార్థ చలన రూపాలలో దిగువ అయిదు రూపాలు ప్రాథమికమైనవనీ, ముఖ్యమైనవనీ ఎంగెల్స్ చెప్పాడు.

1. యాంత్రిక రూపం (స్థలంలో వస్తువుల స్థానంలో కలిగే సాపేక్షిక మార్పు).
2. భౌతిక రూపం (ఉష్ణ, ధ్వని, ఎలక్ట్రో మాగ్నటిక్, అణు, పరమాణు చలనం వగైరాలు).
3. రసాయనిక రూపం (వివిధ మూలకాలతో ఏర్పడే అణువుల సంయోగం, వియోగం).
4. జీవ రూపం (సకల రూపాలలోని జీవం, జీవులలో సంభవించే మార్పులు).
5. సామాజిక రూపం (మానవ సమాజాభివృద్ధి).





మాత్రమూ విస్మరించరాదు.

20 వ శతాబ్దంలో విజ్ఞాన శాస్త్రాలు సాధించిన ప్రగతి, అంతవరకూ పదార్థం గురించీ, పదార్థ ధర్మాల గురించీ విజ్ఞాన శాస్త్రవేత్తలకున్న మౌలికాభిప్రాయాలకే భిన్నమైనది. ఉదాహరణకు, పదార్థం ద్రవ, వాయు, ఘన స్థితుల్లో వుంటుందన్న భావన తప్పని రుజువయింది. ప్లాస్మా, న్యూట్రాన్ వంటి యితర స్థితుల్లో కూడా వుండగలదని రుజువయింది. అలాగే పరమాణువు అబేధ్యమయినది అన్నది కూడా తప్పని రుజువయింది. పరమాణువులో 30కి పైగా అతి ప్రాథమిక కణాలున్నట్లు వెల్లడయింది. అలాగే, అణు విస్ఫోటనాలద్వారా, రేడియో ధార్మికతద్వారా పదార్థం శక్తిగా, కాంతిగా మారిపోవడం అనే విషయం వెలుగులోకి వచ్చింది. నేటి ఆధునిక భావవాదులు, విజ్ఞాన శాస్త్రాలు ఆవిష్కరించిన ఈ నూతన సత్యాల ఆధారంగా పదార్థమన్న భావన అర్థరహితమైనదనీ, పదార్థం అంతరించి పోయిందనీ ప్రకటించేసారు. అయితే ప్రత్యేక రూపాలలోని పదార్థాల ధర్మాల గురించిన నూతన జ్ఞానం వెల్లడి కావడంవలన పదార్థం అన్న తాత్విక భావన కాలం చెల్లినది కాలేదు సరికదా, సరయినదని రుజువయింది.

ఈ విషయాన్ని మనం మరింత వివరంగా చూద్దాం. 'పండు' అని మనం అనేటప్పుడు అది ఏం తెలియజేస్తుంది? 'పండు' అనే పదం తెలియజేసేది ఏ ప్రత్యేకమైన ఏ ఒక్క పండునో కాదు (మామిడి పండునో, అరటి పండునో ఆ పదం సూచించదు). అది మొత్తంగా ప్రపంచంలో వున్న పండ్లన్నింటి సాధారణ సారాన్ని సూచిస్తుంది. మామిడి పండు, అరటి పండు, సీతాఫలం యిలా ప్రపంచంలో వుండే పండ్లన్నీ ఏదో ఒక నిర్దిష్టమైన పళ్ళుగానే వుంటాయి. అరటి పండుగానీ, మామిడి పండుగానీ, మరే ప్రత్యేకమైన పండుగానీ కానటువంటి 'వట్టి పండు' ఎక్కడైనా వుంటుందా? కుక్క, నక్క, ఎలుక, చేప, పక్షి వంటి ప్రత్యేకమైన జంతువుకాని అనిర్దిష్ట 'జంతువు' ఎక్కడైనా వుంటుందా? రాగిగానీ, వెండిగానీ, ఇనుముగానీ, బంగారంగానీ కాని అనిర్దిష్ట లోహం ఎక్కడైనా వుంటుందా? 'పండు', 'జంతువు', 'లోహం' వంటి పదాలన్నీ సూచించేది నిర్దిష్టంగా అస్థిత్వంలో వుండే ప్రత్యేక వస్తువులను కాదు. అవి అనిర్దిష్టమైన భావనలు మాత్రమే. 'పండు' అనే అనిర్దిష్ట భావన నిర్దిష్టంగా అస్థిత్వంలో వుండే ప్రత్యేక పండ్లయిన అరటి, సీతాఫలం, మామిడి పండ్లవలే అనుభూతులను కలిగించలేదు. ఎందువలనంటే అసలు అది అస్థిత్వంలోనే లేదు. అది తెలియజేసెదల్లా నిజంగా అస్థిత్వంలో వుండే పళ్ళ సాధారణ సారాన్ని మాత్రమే. అందువలన అది వూహాత్మకమైన అనిర్దిష్ట భావన మాత్రమే.

అలాగే మనం చెప్పే పదార్థం అనే భావన నిర్దిష్టంగానూ ప్రత్యేకంగానూ అస్థిత్వంలో వుండే వివిధ పదార్థ భాగాలను సూచించదు. నిర్దిష్టంగా అస్థిత్వంలో వుండే సమస్త పదార్థ భాగాలన్నింటికీ సంబంధించిన సార్వత్రిక సారాన్ని అది తెలియజేస్తుంది. నక్షత్ర మండలాల నుండి పరమాణు గర్భంలోని సూక్ష్మ కణాలవరకూ, కాంతి, విద్యుత్తులు మొదలుకుని గురుత్వాకర్షణ, విద్యుదయస్కాంత క్షేత్రాల వరకూ యీ ప్రపంచంలోని సకల దృగ్విషయాల ప్రత్యేకతలన్నింటినీ వదిలిపెడితే యిక మిగిలే సార్వత్రిక సారం ఏదో, దానినే పదార్థం అనే

భావన వ్యక్తం చేస్తుంది. 1) అవన్నీ చైతన్యానికి వెలుపల స్వతంత్ర అస్థిత్వాన్ని కలిగినవి కావడం, 2) అవన్నీ పంచేంద్రియాల ద్వారా మానవుని చైతన్యంలో ప్రతిఫలించేవి కావడం అనే రెండు లక్షణాలే సకల చరాచర ప్రపంచమంతటా నిండివున్న వస్తు, జీవజాలమంతటిలోనూ వున్న సార్వత్రికమైన అంశాలు. సార్వత్రికమైన సారం. కావున కాలం చెల్లినది పదార్థమనే భావనకు కాదు. పరమాణువులే పదార్థమంటూ భౌతిక శాస్త్రం యిచ్చిన నిర్వచనానికి కాలం చెల్లింది.

మార్క్సిస్టు తాత్విక భౌతికవాదం పదార్థాన్ని యిలా నిర్వచించింది: **పదార్థం అనేది ఒక మౌలికమైన తాత్విక భావన. మనిషికి ఇంద్రియానుభూతుల ద్వారా అనుభూతిలోకి వచ్చే వస్తుగత వాస్తవికతను (భౌతిక ప్రపంచాన్ని) అది సూచిస్తుంది. ఈ వస్తుగత వాస్తవికత, మనిషి ఇంద్రియానుభూతులకు స్వతంత్రంగా అస్థిత్వాన్ని కలిగి వుంటుంది. అయితే అదే సమయంలో అది ఆ ఇంద్రియానుభూతుల ద్వారానే (మానవ చైతన్యంగా) కాపీ చేయబడుతుంది, ఫోటో తీయబడుతుంది, ప్రతిబింబించబడుతుంది.**

## పదార్థం నిరంతర చలనంలో వుంటుంది

ఈ ప్రపంచం పదార్థమయమని భౌతికవాదం చెబుతుంది. అస్థిత్వంలో వున్నదేదయినా పదార్థమే. ఇంతకూ పదార్థం ఏ విధంగా అస్థిత్వంలో వుంటుంది? భావవాదులు ఈ భౌతిక ప్రపంచాన్ని జడ ప్రకృతిగా వర్ణించారు. సహజంగా జడత్వంలో వుండే ప్రకృతికి దానికి బాహిరంగా వుండే దైవం లేదా శుద్ధ చైతన్యం నుండే చలనం కలుగుతుందని వారు చెబుతారు. కణ సిద్ధాంతం చెప్పిన వైశేషికులు కూడా ప్రపంచానికి మూలంగా తాము చెప్పిన నాలుగు భూతాలకు స్వతహాగా చలనం లేదని భావించారు.

మార్క్సిస్టు తాత్విక భౌతికవాదం భౌతిక ప్రపంచం జడమైనదనే వాదనను పూర్తిగా తిరస్కరిస్తుంది. ప్రపంచమంతా నిరంతర చలనంలో వుందని అది భావిస్తుంది. అసలు పదార్థం అస్థిత్వంలో వుండేదే చలనంలో అని చెబుతుంది. **చలనంలో వున్న పదార్థం తప్ప యీ ప్రపంచంలో వేరేదీ లేనేలేదు** అని లెనిన్ పేర్కొన్నాడు.

చలనం అంటున్నామంటే మనం "ఏదో ఒకదాని" చలనం గురించి మాట్లాడుతున్నామనే అర్థం. ఈ ప్రపంచంలో వున్నదేదయినా పదార్థమే కాబట్టి, ఏ చలనం గురించి ప్రస్తావించినా అది పదార్థ చలనమే అవుతుంది. చలనం అంటే పదార్థ చలనమనే అర్థం. పదార్థం లేని చలనాన్ని వూహించనైనా వూహించలేం కదా!

అయినాగానీ పదార్థం నిరంతర చలనంలో వుంటుందని ఎలా చెప్పగలుగుతాం? బండ, బల్ల వంటి నిశ్చలస్థితిలో వుండే వస్తువులను మనం రోజూ చూస్తూనే వున్నాం కదా!

చలనం అంటే ఒక వస్తువు స్థానంలో కలిగే మార్పు లేదా స్థానభ్రంశం మాత్రమే కాదనేది మనం ముందుగా గుర్తించాలి. కేవలం స్థలంలో జరిగే మార్పు చలనమేగానీ, అది చలనం యొక్క ఒక రూపం మాత్రమే. అది యాంత్రిక రూప చలనం. చలనం అనేది





చాలా విశాలమైన భావన. ప్రపంచంలోని సకల మార్పులనూ, పరిణామాలనూ, అభివృద్ధినీ అది వ్యక్తం చేస్తుంది. **కేవలం స్థలంలో జరిగే మార్పు నుండి ఆలోచన వరకూ యీ విశ్వంలో సంభవిస్తున్న సకల మార్పులనూ, క్రమాలనూ చలనం అనే భావన వ్యక్తం చేస్తుంది.**

ఇంతకుముందు మనం నిశ్చలంగా వున్నదనుకున్న బల్లకూడా పరమాణువులతో నిర్మితమైనది. పరమాణు గర్భంలో ఎలక్ట్రాన్ల వంటి ప్రాథమిక కణాలు కాంతి వేగంతో నిరంతరం చలిస్తుంటాయి. భూమి నిరంతరం సూర్యునిచుట్టూ తిరుగుతున్న విషయం తెలిసినదే. భూమిపైన వున్న సకల వస్తువులు, ప్రాణులూ భూమితోపాటే నిరంతరం చలిస్తున్నాయి. అయితే ఆ చలనం బయటకు కనబడక పోవచ్చును.

అంతేకాదు ఏ మార్పు లేకుండా వున్నట్లుగా కనిపించే బల్ల, బండ నిజానికి నిరంతరమూ మార్పు చెందుతున్న క్రమంలోనే వుంటాయి. అయితే వాటిలోని మార్పులు దీర్ఘకాలంలో సంభవించేవిగా వుంటాయి. వేల సంవత్సరాల కాలాన్ని పరిగణనలోకి తీసుకుని చూస్తే కొత్తగా శిలలు (బండలు) రూపొందుతూ వుండడమూ, పాతవి మారిపోతూ వుండడమూ కనిపిస్తుంది. ప్రకృతిలోని పరిణామాలన్నీ చాలా సుదీర్ఘకాలంలో జరుగుతాయి. నేడు ఏమార్పూ లేనిదిగా కనపడే భూమి ఒకప్పుడు యిలా లేదు, భవిష్యత్‌లో యిలా వుండబోవడం లేదు. సూర్యుడు తదితర నక్షత్రాలు కూడా అంతే.

పదార్థం చలనంలోనే అస్థిత్వాన్ని కలిగి వుంటుంది. పదార్థ అస్థిత్వమంటే చలనంలో వున్న పదార్థ అస్థిత్వమనే అర్థం. పదార్థ చలనాలను వేరుచేయడం అసాధ్యం. పదార్థ చలనాలను వేరుచేసి చూడడం అర్థరహితం. **పదార్థంలేని చలనాన్ని ఎలా ఊహించలేమో, అలాగే చలనంలేని పదార్థాన్ని కూడా ఊహించలేము. అందువలన, పదార్థమేవిధంగానైతే సృష్టింపబడజాలదో, నశింపజేయబడజాలదో అలాగే చలనం కూడా సృష్టింపబడజాలదు, నశింపజేయబడ జాలదు. చలనం పదార్థ అంతర్గత లక్షణం, పదార్థం అస్థిత్వంలో వుండే విధానం.**

### *చలనం పరమమైనది -- నిశ్చలస్థితి సాపేక్షికమైనది:*

పదార్థమెలా శాశ్వతమైనదో, చలనమూ అలాగే శాశ్వతమైనది. పదార్థమేవిధంగా ఒక రూపంనుండి మరొక రూపంలోకి మారుతుందో అలాగే చలనంకూడా ఒక రూపంనుండి మరొక రూపంలోకి మార్పు చెందుతుంది. అంతేగానీ పదార్థం చలనరాహిత్య స్థితిలో వుండడమనేది మాత్రం జరగదు. అందువలన చలనం పరమమైనది, నిత్యమైనది.

అయితే నిశ్చలస్థితి అనేది లేనేలేదా? బండ, బల్ల, కుర్చీల వంటి కదలలేని వస్తువులకూ, జంతువులకూ చలనానికి సంబంధించి ఎలాంటి తేడాలేదా? రెండువేల సంవత్సరాల పాటు సమాజం భూస్వామ్య దశలో వుండిందని అంటున్నామంటే ఆ కాలంలో ఆ సమాజం మార్పు (చలనం) లేకుండా వుండిందని అర్థం కాదా?

వుంటుంది. స్థల, కాలాలను దృష్టిలో వుంచుకుని విప్లవ సిద్ధాంతాన్ని సృజనాత్మకంగా అభివృద్ధి చేసుకోవలసి  వుంటుంది, కాలం చెల్లిన అంశాలను వదుల్చుకోవలసి వుంటుంది. లేనిపక్షంలో సిద్ధాంతం పిడివాదంగా మారిపోతుంది. మార్క్స్, ఎంగెల్స్‌ల వారసులుగా లెనిన్, స్టాలిన్, మావోల సైద్ధాంతిక విప్లవ కార్యాచరణ అలాంటి సృజనాత్మకతకు మార్గదర్శిగా నిలుస్తుంది.

## మానవుని ఆలోచనలో ప్రతిఫలించే భౌతిక వాస్తవికతే చైతన్యం

భౌతికవాదులంతా పదార్ధ చైతన్యాలలో పదార్ధం ప్రాథమికమైనదనీ, చైతన్యం పదార్ధం నుండే ఉత్పన్నమవుతుందనీ పదార్ధం పైనే ఆధారపడి వుంటుందనీ భావిస్తారని మనకు తెలుసు. ఆధునిక విజ్ఞానశాస్త్రాలు మానవుని శరీరంలో ఒక భాగమైన మెదడు ఆలోచనకు కేంద్రమనీ, మెదడు యొక్క ఒక జీవన కార్యకలాపమే ఆలోచన అని రుజువు చేసాయి. చైతన్యానికి వున్న పాదార్ధిక ప్రాతిపదిక నేడు స్పష్టమైంది.

కానీ భావవాదులూ, మతమూ మాత్రం మానవ శరీరంలో అభౌతికమైన "ఆత్మ" నివసిస్తుంటుందనీ, అదే మానవ చైతన్యానికి లేదా ఆలోచనకు మూలమనీ ప్రచారం చేస్తూనే వున్నాయి. మనిషి చనిపోయినప్పుడు నశించేది శరీరమేగానీ 'ఆత్మ' కాదనీ, ఆత్మకు నాశనం లేదనీ వారు వాదిస్తారు. భావవాదుల ఆత్మ సిద్ధాంతం పునర్జన్మ, కర్మ, పరలోకం అనే భావనలతో సన్నిహితంగా ముడిపడి వుంటుంది. మనిషి జీర్ణ (చిరిగిపోయిన) వస్త్రాన్ని విసర్జించి నూతన వస్త్రాన్ని ధరించేట్టుగానే 'ఆత్మ' ఒక శరీరాన్ని విడిచి మరో శరీరంలో ప్రవేశిస్తుంది. అదే పునర్జన్మ. అయితే ఏ ఆత్మ ఎలాంటి పునర్జన్మ ఎత్తాలో ఎవరు నిర్ణయిస్తారు? కర్మ. పుణ్యకర్మలు చేసినవారు బ్రాహ్మణ గర్భానగానీ, క్షత్రియ గర్భానగానీ, వైశ్య గర్భానగానీ పుట్టే అవకాశమున్నదనీ, చెడు కర్మలు చేసినవారు శునక, సూకర, ఛండాల గర్భాలయందు పుట్టే అవకాశముందనీ చాందోగ్యోపనిషత్తు పేర్కొంది. నేడు శ్రామిక ప్రజలుగా దుర్భర జీవితాన్ని గడుపుతున్న వారంతా గత జన్మలో తాము చేసిన పాపాల ఫలితాలను అనుభవిస్తున్నారన్నమాట. భోగభాగ్యాలనుభవిస్తున్న వారంతా తమ గత జన్మ పుణ్యఫలాలను అనుభవిస్తున్నారన్నమాట. అంతేగానీ వర్గసమాజం, వర్గదోపిడీ వీటికి కారణం కావు. గత జన్మలో మంచి కర్మలు చేసి నేడు భూస్వాములుగా, పెట్టుబడిదారులుగా వున్న సంపన్నుల ఆస్థుల జోలికి పోతే పీడిత ప్రజలు మరింత హీన జన్మలు ఎత్తవలసి వస్తుందన్నమాట. ఇలా భావాదులు చెప్పే ఆత్మ, పునర్జన్మ, కర్మ సిద్ధాంతాలు కలసి శ్రామిక ప్రజల పాలిటి భావజాలపరమైన సంకెళ్ళుగా పనిచేస్తాయి. అందువల్లనే ఆధునిక విజ్ఞానశాస్త్రం మూఢనమ్మకాలుగా రుజువు చేసిన ఆత్మ, పునర్జన్మ, కర్మ, పరలోకాలను భావవాదులూ, మతం యింకా ప్రచారం చేస్తూనే వున్నాయి.

భావవాదులు చేప్పే యీ అభౌతికమైన ఆత్మ చివరికి ఏమవుతుంది? ఆత్మ తిరిగి





పదార్ధ చలన రూపాలు పరస్పర సంబంధం కలిగినవిగా, వేటికవిగా వేరుచేయరానివిగా వుంటాయి. అనువైన పరిస్థితులలో యాంత్రిక చలనం ఉష్ణం, కాంతి, శబ్దం తదితర భౌతిక చలన రూపాలను సృష్టించగలదు. (ఉదాహరణకు, ప్రవహించే నీరు టర్బయిన్‌లను తిప్పడం ద్వారా జల విద్యుత్‌ను తయారు చేయడం అలాంటిదే) రసాయనిక క్రమ పరిణామాలు కొన్ని పరిస్థితులలో జీవ పదార్ధాల ఉత్పత్తికి దారితీసాయి. అలాగే మనం తీసుకునే ఆహారం యాంత్రిక, రసాయనిక చర్యల ద్వారా శక్తిగా మారుతుంది.

పదార్ధ చలనం యొక్క సార్వత్రిక స్వభావాన్ని మార్క్స్‌కు ముందటి భౌతికవాదులు కూడా గుర్తించారు. కానీ వారు చలన రూపాలలోని వైవిధ్యాన్ని గుర్తించడంలో విఫలమయ్యారు. జడతార్కికవాదులు సకల చలనాలనూ మార్పులనూ యాంత్రిక చలనాలుగానూ యాంత్రిక మార్పులుగానూ కుదించి వేస్తారు.

గతితార్కిక భౌతికవాదం చలన రూపాలలోని వైవిధ్యాన్ని గుర్తించడంతోపాటు ఒకటి మరొక రూపంలోకి పరివర్తన చెందగలవని కూడా గుర్తిస్తుంది. చలనం యొక్క పరమ, సార్వత్రిక స్వభావాన్ని గుర్తించడం గతితార్కిక భౌతికవాదపు ప్రత్యేకత.

## నిరంతరం చలనంలో వుండే పదార్ధం స్థల కాలాలలోనే అస్థిత్వంలో వుంటుంది

మన చుట్టూవున్న ప్రకృతిలోని సకల దృగంశాలూ (వస్తువులు, క్రమాలు వగైరా అస్థిత్వంలో వున్నవన్నీ) నిరంతరమూ చలనంలో వుంటాయని చూసాం. పదార్ధపు రూపాలు ఎంత భిన్నమైనవైనా గానీ పదార్ధం చలనం ద్వారానే అస్థిత్వంలో వుంటుంది. మొత్తంగా యీ ప్రకృతి లేదా పదార్ధం శాశ్వతమైనది, ఆది అంతాలు లేనిది, అనంతమైనది అని కూడా తెలుసుకున్నాం. భిన్న రూపాలలో నిర్దిష్టంగా అస్థిత్వంలో వుండే ప్రత్యేకమైన వస్తువులు లేదా పదార్ధ భాగాలు ఒక పదార్ధ రూపం నుండి మరో పదార్ధ రూపంలోకి పరివర్తన చెందుతుంటాయి. దానినే మనం ఆయా వస్తువులు అంతరించిపోవడంగా, నశించిపోవడంగా పేర్కొంటాం. నిజానికి నశించిపోతున్నది ఆ నిర్దిష్ట పదార్ధ భాగం యొక్క నిర్దిష్ట రూపం మాత్రమే. ఆ పదార్ధ భాగం నిజానికి మరొక రూపంలో కొనసాగుతూనే వుంటుంది. కట్టెను కాలబెట్టినప్పుడు బూడిద, వాయువులు, కాంతి, ఉష్ణం వంటి వేరే రూపాలలోని పదార్ధంగా మారిపోతుంది. అంతేగానీ అది నశించి పోదు. అందువలన పదార్ధాన్ని కొత్తగా సృష్టించనూలేము, నాశనం చేయనూలేము. అలాగే చలనం కూడా. అయితే **పదార్ధం అస్థిత్వంలో వుండేదీ, చలించేదీ స్థల కాలాలలోనే.** అందువలన మార్క్సిస్టు తాత్విక భౌతికవాదపు పదార్ధ భావనకు సంబంధించి, మనం స్థలం కాలం అనే అంశాలను పరిశీలించవలసి  వుంది.

ఈ ప్రపంచంలోని ఏ వస్తువైనాగానీ నిర్దిష్టంగా ఫలానాచోటనే అస్థిత్వంలో వుండడం కనబడుతుంది. ఆ ఫలానాచోటు ఆ వస్తువు వుండే స్థలమే లేదా ఆ వస్తువు ఆక్రమించే స్థలమే. ఏ వస్తువైనాగానీ నిజంగా అస్థిత్వంలో వుండాలంటే అది ఏదో ఒక స్థలంలో

వుండడం తప్పనిసరి, ఏ స్థలంలోనూ లేకుండానే లేదా స్థలాన్ని ఆక్రమించకుండానే అస్థిత్వంలో వుండగలిగిన వస్తువునుగానీ మరే దృగంశాన్నిగానీ చూడగలమా? ఏ రూపంలో వుండే పదార్థమైనాగానీ స్థలంలో మాత్రమే అస్థిత్వంలో వుంటుందనేది స్పష్టమే.

గుట్టలు, పుట్టలు వంటి వస్తువులు ఒక స్థలాన్ని ఆక్రమించి వుండడం స్పష్టంగానే వుంది. కానీ సెకనుకు లక్షా ఎనభై మైళ్ళ వేగంతో పయనించే కాంతికిరణాలు ఏ నిర్దిష్ట స్థలాన్ని ఆక్రమిస్తున్నట్లు? కాంతి వంటి దృగంశాల అస్థిత్వానికి స్థలంతో సంబంధంలేదని అర్థంకాదా?

కాదు. నిజానికి పదార్థం స్థలంలోనే కాదు, కాలంలో కూడా అస్థిత్వాన్ని కలిగి వుంటుంది. కాలం అనే అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని చూసినట్లయితే, కాంతి సైతమూ నిర్దిష్ట స్థలాన్ని ఆక్రమించడం ద్వారానే అస్థిత్వంలో వుంటుందని స్పష్టమౌతుంది. కాంతే కాదు, యింతకు ముందు చెప్పుకున్న గుట్టలు, పుట్టలు వంటి వస్తువుల అస్థిత్వాన్ని సైతమూ కాలం అనే అంశాన్ని విస్మరిస్తే అర్థం చేసుకోలేం. ఒక స్థలాన్ని ఆక్రమించివున్నట్లు కళ్ళకు స్పష్టంగానే కనిపించే ఒక చెట్టు ఆ స్థలంలో ఎప్పటినుంచి వుంది? ఎప్పటివరకూ వుంటుంది? అనే విషయాన్ని పరిశీలిస్తే ఆ చెట్టు ఆ స్థలంలో ఒక కాలవ్యవధిలో మాత్రమే అస్థిత్వంలో వుంటుందని తెలుస్తుంది.

ఇక జంతువులనే తీసుకుంటే అవి కూడా ఒక కాలవ్యవధిలోనే అస్థిత్వంలో వుంటాయి(జీవించి వుంటాయి). అయితే అవి ఇప్పుడొక స్థలంలో మరొకప్పుడు మరొక స్థలంలో వుంటుంటాయి. ఇది మనం నిత్యం చూస్తూ వున్నదే. వేగంగా పోయే రైలుబండి కూడా ఒక్కొక్క క్షణంలో ఒక్కొక్క స్థలంలో వుంటూనే పయనిస్తుంది తప్ప, ఈ స్టేషన్లో మాయమై ఆ స్టేషన్లో ప్రత్యక్షం కాదుకదా! అలాగే కాంతి కిరణాలు కూడా అత్యంత తక్కువ కాల వ్యవధులలోనే ఒక్కొక్క క్షణంలో ఒక్కొక్క స్థలంలో వుంటూనే పయనిస్తాయి.

అంతేగానీ స్థలానికి అతీతంగాగానీ, కాలానికి అతీతంగాగానీ అస్థిత్వమనేది అసాధ్యం, అనూహ్యం. అందువలన నిరంతర చలనంలో వుండే పదార్థం స్థల కాలాల లోనే అస్థిత్వంలో వుంటుంది. **చలనంలో వుండే పదార్థం  స్థల కాలాలలో తప్ప మరేవిధంగానూ కదలజాలదు.** స్థల కాలాలు పదార్థ చలనంతో విడదీయరాని విధంగా ముడిపడి వున్నాయని గుర్తుంచుకోవాలి. **స్థలానికతీతమైన అస్థిత్వమెంత అర్థరహితమైనదో కాలానికతీతమైన అస్థిత్వమనేది కూడా అంతే అర్దరహితమైనది.**

స్థలం, కాలం అనే అంశాల సాధారణ లక్షణాలను పరిశీలించడానికి ముందుగా వాటిని నిర్దిష్టంగా నిర్వచిద్దాం.

**స్థలం:** భౌతిక వస్తువులన్నీ స్థలంలో వ్యాపించి వుండి, కొంత స్థలాన్ని ఆక్రమిస్తాయి, యితర వస్తువులతో వాటి స్థానం నిర్దిష్ట సంబంధంలో వుంటుంది. భౌతిక వస్తువుల యీ సార్వత్రిక లక్షణాన్నే స్థలం అన్న భావన సూచిస్తుంది.

**కాలం:** వస్తువులు ఒకదాని తరువాత ఒకటిగా ఒక నిర్దిష్ట క్రమం ప్రకారం, స్థలంలో





అస్థిత్వాన్ని కలిగివుంటాయి. వస్తువులు నిర్దిష్ట కాలపరిమితిని కలిగివుంటాయి. వస్తువు అభివృద్ధి క్రమం కొన్ని దశలగుండా లేదా స్థితులగుండా సాగుతుంది. ఇలా వస్తువులు కాలవ్యవధిని కలిగివుండి, కొన్ని దశలగుండా అభివృద్ధి చెందుట, ఒకదాని స్థానాన్ని మరొకటి ఒక క్రమంలో ఆక్రమించుట అనే లక్షణాన్ని కాలం అంటారు.

## *స్థల కాలాల సర్వసాధారణ లక్షణాలు*

**1. స్థల, కాలాలు వస్తుగతమైనవి:** స్థల కాలాలు పదార్థం వలెనే వస్తుగతమైనవి. మానవ చైతన్యం లేదా యిష్టాయిష్టాల ప్రమేయం లేనివి. భావవాదులు, మతం వీటిని చైతన్యం యొక్క సృష్టిగా భావిస్తారు. కాగా కొందరు భౌతికవాదులు స్థల కాలాలకు మానవ చైతన్యంలో తప్ప విడిగా అస్థిత్వం వుందని అంగీకరించరు. అవి కేవలం స్వీయాత్మకమైన భావనలు మాత్రమేనని వారు భావిస్తారు. అయితే గతితార్కిక భౌతికవాదం స్థల కాలాలు వస్తుగతమైనవని భావిస్తుంది.

**భౌతికవాదం యీ ప్రపంచం మన మనస్సుకు స్వతంత్రంగా వుంటుందని భావిస్తుంది. అంటే చలనంలో వున్న పదార్థం వస్తుగతమైన అస్థిత్వాన్ని కలిగి వుందని భావించడమే. పదార్థం స్థల, కాలాలలోనే అస్థిత్వంలో వుంటుంది కాబట్టి భౌతిక ప్రపంచపు వస్తుగత అస్థిత్వాన్ని గుర్తించడమంటే స్థల, కాలాలు కూడా వస్తుగతమైనవని గుర్తించడమే అవుతుంది.**

**2. స్థల కాలాలు శాశ్వతమైనవి, అనంతమైనవి:** స్థల, కాలాలు పదార్థ అస్థిత్వపు ప్రాథమిక రూపాలు అని చెప్పుకున్నాం. పదార్థమెలా శాశ్వతమైనదో స్థల, కాలాలు కూడా శాశ్వతమైనవి. వాటికి ఆది, అంతమూ లేవు. పదార్థమెలా అనంతమైనదో స్థల, కాలాలు కూడా అనంతమైనవి. అంటే వాటికి పరిమితులు లేవు.

**3. స్థల కాలాల విస్తృతి:** విస్తృతి విషయంలో స్థల, కాలాల స్వభావంలో భిన్నత్వం కనబడుతుంది. స్థలం,  పొడవు, వెడల్పు, ఎత్తు. అనే  మూడు విస్తృతులను (కొలతలను - dimensions) కలిగి వుంటుంది. ఏ వస్తువైనా కొంత స్థలాన్ని ఆక్రమిస్తుంది. అలా ఆక్రమించేటప్పుడు అది పొడవు, వెడల్పు, ఎత్తు అనే మూడు దిశల్లో విస్తరించి స్థలాన్ని ఆక్రమిస్తుంది. తదనుగుణంగా వస్తువు మూడు లంబదిశలలో చలించ గలుగుతుంది.

స్థలం వలేగాక కాలానికి ఒకే విస్తృతి వున్నది. అందువలన కాలం ఎల్లప్పుడూ ఒకేదిశగా సాగుతుంది. గతంనుండి భవిష్యత్తుకు మాత్రమే సాగుతుంది. కాలాన్ని వెనుకకు మళ్ళించటం అసాధ్యం. అంటే వస్తువు లేదా సమాజం యొక్క గతాన్ని లేదా గతించిపోయిన దశలను పునరుద్ధరించడం అసాధ్యం. గతించిపోయిన సామాజిక దశలను తిరిగి తేవాలని ప్రయత్నించిన వారంతా విఫలం కావడానికి యిదే కారణం.

స్థల, కాలాల గురించిన గతితార్కిక భౌతికవాద భావనకు ఆచరణాత్మక కార్యకలాపాలలో విశేష ప్రాధాన్యత వుంది. ప్రత్యేకించి విప్లవ కార్యాచరణలో చాలా ప్రాధాన్యత వుంది. విప్లవ కార్యాచరణనెప్పుడూ స్థల, కాలాలను దృష్టిలో వుంచుకునే రూపొందించుకోవాల్సి

అది భావిస్తుంది. నేడు తెలియని విషయాలు భవిష్యత్తులో తెలుసుకోగలుగుతాడు. ఎన్నటికీ అంతుబట్టని విషయాలంటూ యీ ప్రపంచంలో లేనేలేవు. నేడు "అంతుబట్టని విషయమే" రేపు "అంతుబట్టిన విషయం"గా మారుతుంది. ఒకప్పుడు మశూచి వ్యాధి "అమ్మతల్లి"గా, మనకు "అంతు బట్టనిది"గా వుండేది. అది నేడు అంతుబట్టినది"గా మారింది. టీకా మందు దెబ్బకు మశూచి వ్యాధి నేడు అంతరించిపోతూ వుంది. అలాగే నేడు మనకు అంతుబట్టనివిగా వుండే విషయాలను గురించి భవిష్యత్తులో తప్పకుండా తెలుసుకోగలుగుతాం. అంతేగానీ మానవునికి ఎన్నటికీ తెలవనివిగా మిగిలిపోయే విషయాలంటూ ఏవీ యీ ప్రపంచంలో లేనేలేవు. ఈ మార్క్సిస్టు తాత్విక భౌతికవాద దృష్టి ప్రకృతి, సమాజాల వస్తుగత నియమాల అన్వేషణకు ప్రేరణనిస్తుంది, వాటిని మార్చేందుకు దోహదపడుతుంది.

మార్క్సిస్టు తాత్విక భౌతికవాదం భావవాదులవలే పంచేంద్రియాల ద్వారా లభించే జ్ఞానం ప్రామాణికం కాదని తిరస్కరించదు. మనిషి  తన పంచేంద్రియాల శక్తిని మరింతగా పెంపొందింపజేసుకోగలుగుతున్న క్రమంలోనే ప్రపంచం గురించిన అతడి జ్ఞానం విస్తృతమౌతున్నది, సమగ్రమౌతున్నది, మరింత ఎక్కువగా భౌతిక ప్రపంచాన్ని ఖచ్చితంగా ప్రతిబింబించగలుగుతున్నది.

భౌతిక ప్రపంచం మానవుని ఆలోచనలో ప్రతిఫలించే క్రమాన్ని గురించి, మానవుని ఆలోచనాక్రమం అభివృద్ధికి సంబంధించిన నియమాల గురించీ మనం జ్ఞాన సిద్ధాంతం అధ్యాయంలో  చర్చిద్దాం.

## అయిదవ అధ్యాయం

# భావవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం !

**“భావవాద, భౌతికవాదాల సామాజిక మూలాలు, వర్గ వైరుధ్యాల ద్వారా గుర్తింపబడే సమాజ నిర్మాణ చట్రంలో వుంటాయి. భావవాదం, ఆటవిక, ఆదిమ మానవుని ఆజ్ఞానం**





తిరిగి జన్మలు ఎత్తుతూ చివరికి కర్మఫలాన్నంతటినీ అనుభవించాక బాహ్య చైతన్యమైన పరమాత్మలో విలీనమౌతుంది. ఇలా జీవుడు లేదా జీవాత్మ పరమాత్మలో ఐక్యం కావడమే మోక్షం అని రామానుజాచార్యుడుచెప్పాడు. ఇంకొందరు ఆత్మ ఇహలోకంలోనే గాక పరలోకంలో కూడా కర్మల ఫలాలను అనుభవిస్తుందంటారు. చెడు కర్మలకు నరకం, మంచి కర్మలకు స్వర్గం.

అభౌతికమైన ఆత్మ అనే భావనను భౌతికవాదులు ప్రాచీనకాలంనుండీ ఖండిస్తూనే వున్నారు. ఆత్మగా చెప్పబడే మనస్సు భౌతిక పదార్థమైన శరీరపు ధర్మంగా రుజువు చేయడానికి ప్రయత్నిస్తూ వచ్చారు. లోకాయతులు ఆత్మ, పునర్జన్మ, కర్మ, పరలోకం భావనలను పూర్తిగా తిరస్కరించారు. శరీరానికి భిన్నంగా ఆత్మ అనేది లేనేలేదని వారు భావించారు. చైతన్యం శరీరపు ధర్మంగా వారు వివరించారు. కొన్ని శాకాహార పదార్థాలను మరగబెట్టి సారాయిని తయారు చేసినపుడు, ఆ పదార్థాలకు మొదటలేని మత్తెక్కించే గుణం ఆ ద్రవానికి కలుగుతున్నది. అలాగే భూమి, నీరు, గాలి, నిప్పు అనే నాలుగు భూతాలతో నిర్మితమైన శరీరానికి స్వాభావికంగా చైతన్యమనే గుణం లభిస్తుందని వారు వాదించారు. ఆత్మ అస్థిత్వాన్ని రుజువు చేయాలంటూ భావవాదులను సవాలు చేసారు. అంతేకాదు ఆత్మ అనేది లేదని రుజువు చేయడానికి ప్రయోగాత్మక పద్ధతులు సూచించారు. శ్రాద్ధ కర్మలలో చనిపోయిన వారికి పెట్టే పిండాలు పరలోకంలోని వారిని సంతృప్తిపరచగలిగేమాటే నిజమైనట్లయితే, పక్క గ్రామానికి పోయినవానికి యింట్లోనే భోజనం పెట్టి సంతృప్తి పరచవచ్చు కదా అంటూ హేళన చేసారు. ఆత్మ, పరలోకం, పునర్జన్మ, కర్మ పరాన్నభుక్కు పాలకవర్గాల కల్పనేనని స్పష్టంగా ప్రకటించారు. సాంఖ్యం కూడా ఆత్మను భౌతిక శరీరపు ధర్మంగా వివరించింది. బుద్ధునిది కూడా అనాత్మవాదమే. అయితే అతడు పునర్జన్మను ఆమోదించాడు.

మార్క్సిస్టు తాత్విక భౌతికవాదం చైతన్యానికి గల పాదార్థిక పునాదిని శాస్త్రీయంగా రుజువు చేసింది. భౌతిక ప్రపంచం మానవ చైతన్యంలో ఎలా ప్రతిఫలిస్తుందో వివరించింది. తనకు ముందటి భౌతికవాదులకు భిన్నంగా అది పదార్థం చైతన్యాన్ని నిర్ణయిస్తుందని పేర్కొనడంతో సరిపెట్టుకోదు. చైతన్యం పదార్థంపైన చూపగల ప్రతి చర్యను కూడా గుర్తిస్తుంది. చైతన్యం నిర్వహించే క్రియాశీల, సృజనాత్మక పాత్రను అది స్పష్టం చేస్తుంది.

మానవుడు ఆలోచించగల జీవి. మానవుని మెదడు ఆలోచనకు కేంద్రం. ఆలోచన మానవుని మెదడుయొక్క జీవన కార్యకలాపం, ధర్మం. అందువలన మానవ చైతన్యం మెదడు అనే పదార్థ ధర్మం అని చెప్పవచ్చును. అలా అని ఆలోచనలు మెదడునుండి వాటికవే ఉత్పన్నమవుతాయని అర్థం కాదు. భౌతిక ప్రపంచం మానవ చైతన్యంలో ప్రతిబింబిస్తుందని చెప్పుకున్నాం. భౌతిక ప్రపంచం ఇంద్రియానుభూతుల ద్వారా మానవ చైతన్యంలో ప్రతిఫలిస్తుంది. అంటే, ఆలోచనలకు మూలం, ప్రేరణ బాహ్యప్రపంచమే. అంతేకాదు ఆలోచించే అంగమైన మెదడు స్వయంగా పదార్థం. అందువలన ఆలోచనకు లేదా చైతన్యానికి మూలం పదార్థమే. పదార్థం లేని చైతన్యాన్ని ఊహించడం కూడా

సాధ్యం కాదు.

ఆలోచించే అంగమైన మెదడునుండి విడిగా చైతన్యాన్ని ఊహించే భావవాద సిద్ధాంతాలను **మెదడులేని సిద్ధాంతాలు** గా లెనిన్ పేర్కొన్నాడు. పదార్థం ప్రాథమికమైనదనే విషయాన్ని ఆయన యిలా వివరించాడు :

**భూమి ఒకప్పుడు మానవుడు గానీ మరేయితర జీవిగానీ అస్థిత్వంలో లేనటువంటి లేదా అస్థిత్వంలో వుండజాలనటువటి స్థితిలో వుండేదని, ప్రకృతి విజ్ఞాన శాస్త్రం ఖచ్చితంగా చెబుతున్నది. జీవపదార్థ మనేది తరువాతి కాలపు దృగ్విషయం, ఒక సుదీర్ఘ పరిణామపు ఫలితం. పదార్థం ప్రాథమికమైనది. ఆలోచన, చైతన్యం, అనుభూతి అనేవి పదార్థం అత్యున్నతంగా ఆభివృద్ధి చెందడం వలన ఉత్పన్నమైనవి. అత్యున్నతంగా అభివృద్ధి చెందిన పదార్థమైన మెదడు యొక్క ధర్మమే చైతన్యం.**

**మన చెతన్యమూ, ఆలోచనా, అవి ఎంతగా ఇంద్రియానుభూతులకు అతీతమైనవిగా అనిపించినప్పటికీ కూడా, పాదార్థిక శారీరక అంగమైన మెదడు యొక్క ఉత్పత్తి. పదార్థం మనస్సు యొక్క ఉత్పత్తి కాదు. మనస్సే పదార్థం యొక్క అత్యున్నతమైన ఉత్పత్తి.**

మానవ చైతన్యంలో ప్రతిఫలించే భౌతిక ప్రపంచపు ప్రతిబింబం కేవలం ప్రతిబింబం మాత్రమే కాదు. అనుభూతుల ద్వారా మానవుని మెదడులో ప్రతిబింబించిన వాస్తవికత వివిధ ఆలోచనా క్రమాలగుండా ప్రసరించి చైతన్యంగా రూపొందుతుంది. అంటే ఇంద్రియనుభూతుల ద్వారా లభించిన సమాచారం సాధారణీకరణ, విశ్లేషణ, సంశ్లేషణ, వంటి వివిధ ఆలోచనా ప్రక్రియల ద్వారా నిర్దిష్టమైన అభిప్రాయాలుగా, భావాలుగా, నియమాలుగా, సిద్ధాంతాలుగా మారుతుంది. అందువలన చైతన్యం అంటే మానవుని ఇంద్రియానుభూతులు, ఉద్వేగాలు, ఆలోచనలు, భావాలు, అభిప్రాయాలు, నియమాలు, సిద్ధాంతాలు వగైరా సకల భావజాలమూనని గుర్తుంచుకోవాలి.

చైతన్యానికి మూలం పదార్థమని అంటున్నామంటే, చైతన్యం కూడా పదార్థ రూపమేనని అర్థమా? ఎంతమాత్రమూ కాదు. పదార్థ చైతన్యాల రెంటిమధ్యా అబేధాన్ని చూసే భౌతికవాదులను లెనిన్ భ్రష్ట భౌతికవాదులుగా పేర్కొన్నాడు.

చైతన్యాన్ని మొత్తం పదార్థపు ధర్మంగా భావించవచ్చునా? ఇలా భావించడమంటే జీవ, నిర్జీవ పదార్థాల మధ్య వున్న తేడాను గుర్తించక పోవడం అవుతుంది. ప్రత్యేకించి ఉన్నతంగా అభివృద్ధి చెందిన పదార్థమైన మెదడు యొక్క ప్రత్యేకమైన ఉన్నత నిర్మాణపు ప్రత్యేకతను నిరాకరించడమవుతుంది.

పదార్థ చైతన్యాల మధ్య సంబంధాన్ని మనం ఏకపక్షమైనదిగా చూడం. అంటే పదార్థం చైతన్యాన్ని నిర్ణయిస్తుందని గుర్తించడానికి మాత్రమే మనం పరిమితం కాము. పదార్థం నుండే ఉత్పన్నమయ్యే చైతన్యం పదార్థంపైన చూపగల ప్రభావాన్ని కూడా మనం గుర్తిస్తాం. మనిషి ఉత్పత్తి చేసే క్రమంలో, శ్రమ చేసే క్రమంలో చైతన్యం కలిగిన జీవిగా ఎదిగాడని చెప్పుకున్నాం. మానవుడు తన చైతన్యయుతమైన కృషి ద్వారా ప్రకృతిపైన





నిరంతరమూ ప్రభావాన్ని కలుగజేస్తున్నాడు. ఉత్పత్తి అభివృద్ధి చెందే క్రమంలో మానవుని చైతన్యయుతమైన కార్యకలాపాలు మొత్తంగా భూమిపైన అపారమైన ప్రభావాన్ని కలుగజేసాయి. అంతేకాదు, మనం విప్లవ సిద్ధాంతం లేనిదే విప్లవం లేదని విశ్వసిస్తాం. అంటే విప్లవ రాజకీయాలు యీ సమాజాన్ని మార్చడంలో కీలకమైన పాత్ర నిర్వహిస్తాయని గుర్తిస్తున్నాం. అయితే ఆ రాజకీయాల పునాది సామాజిక ఆర్థిక వ్యవస్థేననేది మన అవగాహన. అందువలన పదార్థ చైతన్యాలు పరస్పరం ప్రభావితం చేసుకుంటాయని కూడా మనం గుర్తించాలి.

## భౌతిక ప్రపంచాన్ని మానవ చైతన్యం సరిగ్గా ప్రతిఫలించగలుగుతుంది

భౌతిక ప్రపంచం మానవునిలో అనుభూతులను రేకెత్తించే మాట నిజమే. అయితే ఆ అనుభూతుల ద్వారా లభించే భౌతిక ప్రపంచం గురించిన జ్ఞానం ప్రపంచాన్ని సమగ్రంగా ప్రతిబింబించగలుగుతుందా? తాడుని పాముగా భ్రమింపజేసే యింద్రియావయాల ద్వారా లభించే జ్ఞానాన్ని విశ్వసించవచ్చునా? అసలు యీ ప్రపంచం గురించి మనిషి తెలుసుకోగలుగుతాడా?

భౌతిక ప్రపంచ అస్థిత్వాన్ని మిథ్యగా భావించే భావవాదుల దృష్టిలో యీ ప్రపంచమూ మిథ్యే, ప్రపంచాన్ని గురించిన జ్ఞానమూ మిథ్యే. శుద్ధ చైతన్యం లేదా బ్రహ్మ స్వరూపాన్ని గ్రహించాలంటే అడ్డంకి పంచేంద్రియాల ద్వారా లభించే జ్ఞానమే . దానిని వాళ్ళు "అవిద్య"గా పేర్కొన్నారు. బ్రహ్మ సాక్షాత్కారమే మోక్షం. మోక్షం లేదా నిర్యాణం అంటే భౌతికమైన శరీరాన్ని విడవడమే(మరణించడమే).

భౌతిక ప్రపంచ అస్థిత్వాన్ని నామమాత్రంగానైనా గుర్తించే భావవాదులు ఈ ప్రపంచపు అంతస్సారాన్ని మనం ఎన్నటికీ తెలుసుకోలేం అని చెబుతారు. పంచేంద్రియాల ద్వారా లభించే జ్ఞానం వ్యవహారిక రీత్యా వుపయోగపడుతుందేగానీ అసలు సత్యాన్ని మాత్రం తెలుసుకోవడానికి పనికిరాదనేది వీరి భావన. ఇలా భావవాదులంతా పంచేంద్రియాల ద్వారా లభించే భౌతిక ప్రపంచం గురించిన జ్ఞానం ఎందుకూ కొరగానిదనీ, అది ప్రపంచపు అసలు సత్యాన్ని ప్రతిబింబించలేదనీ చెబుతారు. ఈ ప్రపంచం మానవునికి ఎన్నటికీ అంతుబట్టనిదిగా భావించే వారందరినీ - వారు భౌతికవాదులైనా భావవాదులైనా సరే - అజ్ఞేయవాదులు అని అంటారు.

మార్క్సిస్టు తాత్విక భౌతికవాదం మానవుని చైతన్యం యీ భౌతిక ప్రపంచాన్ని సక్రమంగా ప్రతిబింబించగలదని భావిస్తుంది. అంటే మానవుడు యీ భౌతిక ప్రపంచాన్ని తెలుసుకోగలుగుతాడు, భౌతిక ప్రపంచపు సత్యాన్ని గ్రహించగలుగుతాడు అని అది భావిస్తుంది. ఈ ప్రపంచం మానవునికి ఎన్నటికీ అంతుబట్టనిదనే అజ్ఞేయవాదాన్ని అది పూర్తిగా తిరస్కరిస్తుంది. ఈ ప్రపంచంలో ప్రతిదాన్ని గురించి మనిషి తెలుసుకోగలుగుతాడని

తప్పులు చేసారని ప్రస్తావించాం. జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను అంచనా వేసే క్రమంలో చోటుచేసుకున్న స్వీయాత్మకత కారణంగా ఆనాడు మన పార్టీ ప్రపంచ యుద్ధ ప్రమాదం, యుగ స్వభావం, విప్లవ శక్తుల బలం వంటి అంశాలలో స్వీయాత్మక అంచనాలు వేసింది. స్వీయాత్మక అంచనాలు దేనికి దారితీస్తాయి? పైన ప్రస్తావించిన రెయిడ్‌లో ఏం జరిగింది? మన పథకం విఫలమైంది. అలాగే స్వీయాత్మక రాజకీయ అంచనాలపైన ఆధారపడినఎత్తుగడలు విఫలమౌతాయి. ఆనాడు మన పార్టీ ఆ స్వీయాత్మక అంచనాలపై ఆధారపడి రూపొందిన ఎత్తుగడలను అమలుపరచడం వలన మన ఉద్యమానికి నష్టం వాటిల్లింది.

స్టాలిన్‌గానీ, చారుమజుందార్‌గానీ, మన పార్టీగానీ యీ స్వీయాత్మక తప్పులపట్ల ఏ వైఖరిని అవలంబించారు? తమ అంచనాలకు అనుగుణంగా లేకపోవడం భౌతిక ప్రపంచం తప్పేనన్న వైఖరి చేబట్టలేదు. తమ అంచనాలు భౌతిక వాస్తవికతకు భిన్నమైనవిగా వున్నవన్న వాస్తవాన్ని గుర్తించారు. సరిదిద్దుకునే ప్రయత్నం చేసారు. అందువల్లనే స్టాలిన్, సి.ఎం.లను మన ప్రియతమ నేతలుగా గౌరవిస్తున్నాం, ప్రేమిస్తున్నాం.

స్వీయాత్మకత పట్ల అనుసరించే మరో పదతి కూడా వుంది. ఒక దేశంలో విప్లవం సాధ్యంకాదనీ, వరుసగా ఒక దేశం వెంట మరో దేశంలో విప్లవాలు విజయవంతమౌతూ కొనసాగాల్సిందేననీ ట్రాట్స్కీ శాశ్వత విప్లవ సిద్ధాంతం చెప్పాడు. అయితే ట్రాట్స్కీ అంచనాలకు విరుద్ధంగా, ఒక దేశంలో - రష్యాలో విప్లవం విజయవంతం అయింది. ట్రాట్స్కీ తన అంచనా భౌతిక వాస్తవికతకు భిన్నంగా వున్నదని గుర్తించాడా? లేదు. తన సిద్ధాంతానికి అనుగుణంగా భౌతిక వాస్తవికతనే మార్చడానికి ప్రయత్నించాడు. ఒక దేశంలో (రష్యాలో) విజయవంతమైన విప్లవానికి తూట్లు పొడవడం ద్వారా తన శాశ్వత విప్లవ సిద్ధాంతాన్ని "రుజువు" చేయదల్చుకున్నాడు. భౌతిక ప్రపంచం, జీవితము, ఆచరణ రుజువుచేస్తున్న వాస్తవాలను గుర్తించ నిరాకరించి తన స్వీయాత్మక చింతనకే అంటిపెట్టుకున్నాడు. చివరికి విప్లవ ద్రోహిగా దిగజారిపోయాడు. ఇది వ్యక్తులకే కాదు పార్టీలకు కూడా వర్తిస్తుంది. 1970లనాటి మన పార్టీ స్వీయాత్మక అంచనాలకు యింకా అంటిపెట్టుకున్న కొన్ని మా. లె. పార్టీలు క్రమంగా క్షీణించిపోయి పేరుకు మాత్రమే పార్టీలుగా మిగిలిన విషయం మనం చూస్తూనే వున్నాం. మన పార్టీ తన స్వీయాత్మకతను గుర్తించి, తన ఆలోచనను భౌతిక వాస్తవికతతో సరిపోల్చి సరిదిద్దుకున్నందువల్లనే సజీవంగా వుంది, దినదినమూ అభివృద్ధి చెందుతోంది.

మనమందరమూ, ఎల్లప్పుడూ మన స్వీయాత్మకత పట్ల జాగరూకులమై వుంటున్నామా? మన ఆలోచనలలో, అభిప్రాయాలలో వుండే స్వీయాత్మకతను సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తున్నామా? ఈ విషయంలో మొత్తంగా చూస్తే పరిస్థితి అంత సంతృప్తికరంగా ఏమీలేదు. అతి తరచుగా మనం భౌతిక ప్రపంచపు, సమాజపు, వర్గపోరాటపు వస్తుగత స్వభావాన్ని ఆచరణలో గుర్తించడం లేదు. ఇటీవలి కాలంలో జరిగిన మన నష్టాలలో ఎక్కువ భాగం మనం చేసిన పొరపాట్ల వల్లనే జరిగాయి. అవి, శత్రువు పట్లా ఏరియా





**మూఢనమ్మకాల నుండి తొట్టతొలుతగా పుట్టింది. హేతుబద్ధంగా చూస్తే, ఉత్పత్తిశక్తులు అభివృద్ధి చెందడం, దాని ననుసరించి వచ్చే శాస్త్రవిజ్ఞానాభివృద్ధి కారణంగా యిక భావవాదం క్షీణించిపోయి, దాని స్థానంలోకి భౌతికవాదం రావాల్సింది. అయినప్పటికీ, పురాతన కాలాల నుండి, నేటిదాకా భావవాదం క్షీణించిపోలేదు సరికదా, అందుకు విరుద్ధంగా అది అభివృద్ధి చెందింది. ఆధిపత్యం కోసం భౌతికవాదంతో పోరాటం కొనసాగించింది. ఈ పోరాటంలో రెంటిలో ఏదీ విజేతగా తేలలేదు. ఇందుకు కారణం, సమాజం వర్గాలుగా విభజింపబడి వుండడంలోనే వుంది. ఒకవంక పీడించే వర్గం, తన స్వప్రయోజనం దృష్ట్యానే తన భావవాద సిద్ధాంతాలను తప్పనిసరిగా అభివృద్ధి చేసుకుని వాటికి పుష్టిని చేకూర్చవలసి వుంటుంది. భావవాదం, భౌతికవాదం రెండూ వర్గపోరాటంలో ఆయుధాలే. వర్గాలు ఉనికిలో వున్నంతకాలమూ భావవాద, భౌతికవాదాల మధ్య పోరాటం అంతరించి పోదు."**

భావవాదం, మతం దోపిడీ పాలకవర్గాల చేతుల్లో అత్యంత శక్తివంతమైన ఆయుధాలుగా వున్నాయని మనం చూసాం. అవి, శ్రామిక ప్రజల ప్రాపంచిక దృక్పథంపైన పట్టును కలిగివున్నంతకాలమూ ప్రజలు విప్లవ కార్యాచరణకు దిగకుండా నిరోధించగలుగుతాయి. అందువలన కమ్యూనిస్టు పార్టీ భావవాద ప్రాపంచిక దృక్పథానికి వ్యతిరేకంగానూ, మత విశ్వాసాలకూ మూఢనమ్మకాలకూ వ్యతిరేకంగానూ ప్రజలను చైతన్యవంతులను చేయాలి. పీడిత ప్రజానీకంలో శాస్త్రీయ, కార్మికవర్గ ప్రాపంచిక దృక్పథం వ్యాప్తి కావాలంటే మనం యీ కర్తవ్యాన్ని చేపట్టి తీరాలి.

*"ఆధునిక సమాజాలన్నీ కోట్లాదిమంది ప్రజలను (మరీ ముఖ్యంగా రైతులను, చేతివృత్తుల వారిని) అంధకారంలోకీ, అజ్ఞానంలోకీ, మూఢ విశ్వాసాలలోకీ తోసేసాయి. అచ్చమైన మార్క్సిస్టు విద్యాబోధన అనే సూటి మార్గం ద్వారా మాత్రమే వారు తమంత తాముగా యీ అంధకారంలోనుండి బయటపడగలరనుకోవడం తప్పు. ఒక మార్క్సిస్టు చేయగలిగిన అతి పెద్ద, ఘోరమైన తప్పు అదే. ఈ ప్రజారాశులకు అత్యంత వైవిధ్యపూరితమైన నాస్తికత్వ ప్రచార సామగ్రిని అందించాలి. జీవితంలోని అత్యంత వైవిధ్య పూరితమైన సకల రంగాలకు సంబంధించిన యదార్థాలతో వారికి పరిచయం కలిగించాలి. వారికి ఆసక్తి కలిగించేందుకు గానూ, వారిని మతం మత్తు నుండి మేల్కొలిపేందుకు గానూ, వారిలో కదలిక తెచ్చేందుకు గానూ అత్యంత భిన్న భిన్నమైన కోణాల నుండీ, అత్యంత భిన్న భిన్న పద్ధతులతోనూ మనం సాధ్యమైన ప్రతి మార్గం గుండా వారి వద్దకు పోవాలి."* (లెనిన్)

అయితే భావవాదానికీ, మతానికీ వ్యతిరేకంగా మనం సాగించే ప్రచారం బూర్జువా సంస్కరణవాద నాస్తికులు, హేతువాదులూ అనుసరించే పిడివాద పద్ధతులలో ప్రజలలో ప్రతికూల ప్రభావాన్ని కలుగజేసే పద్ధతులలోకి దిగకుండా జాగ్రత్త వహించాలి. పేలనున్న అగ్నిపర్వతం లాంటి ప్రజా అసంతృప్తి శిఖరంపై కూర్చున్న పాలకవర్గాలు నేడు మతోన్మాదాన్నీ, మూఢ విశ్వాసాలనూ పెంచి పోషిస్తున్నాయి. మత కల్లోలాలను రెచ్చగొట్టి ప్రజలను చీలుస్తున్నాయి. ఈ అంశాన్ని దృష్టిలో వుంచుకుంటే మనం యీ కర్తవ్యం పట్ల తగినంత శ్రద్ధ వహించాలని స్పష్టమౌతుంది.

## కార్మికవర్గ పార్టీలో ప్రబలే భావవాద ధోరణులకు వ్యతిరేకంగా నిరంతరమూ పోరాడాలి !

మార్క్సిస్టు దృక్పథాన్ని అనుసరించే కమ్యూనిస్టు పార్టీలో, పార్టీ శ్రేణులలో భావవాదం ప్రవేశించగలుగుతుందా? కమ్యూనిస్టు పార్టీ, కమ్యూనిస్టు పార్టీ సభ్యులు పుట్టి పెరిగేది, పోరాడేదీ దోపిడీ వర్గాల ఆధిపత్యంలోని సమాజంలోనే. కాబట్టి కార్మికవర్గేతరమైన భావజాలం, భావవాదం పార్టీలోకి ఎటువంటి పరిస్థితులలోనూ, ఎంతమాత్రమూ ప్రవేశించజాలదని అనుకోవడం పొరపాటు. కార్మికవర్గ పార్టీ దోపిడీవర్గ భావజాలం తనపైన చూపగల వినాశకర ప్రభావం పట్ల ఎప్పుడూ అప్రమత్తంగా వుండాలి. పార్టీలో, పార్టీ సభ్యులలో ప్రబలే భావవాద ధోరణులకు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తూనే వుండాలి. లేనట్లయితే దోపిడీ పాలకవర్గాల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించే భావవాదం కార్మికవర్గ పార్టీ శరీరాన్ని లోపలినుంచే తొలిచేస్తుంది. కమ్యూనిస్టు పార్టీలో భావవాదం ప్రధానంగా స్వీయాత్మకత, ఉదారవాదం, ప్రజలే చరిత్ర నిర్మాతలని విస్మరించడం, పెత్తందారీతనం వంటి రూపాలలో వ్యక్తమౌతుంది.

## భౌతిక ప్రపంచపు వస్తుగత స్వభావాన్ని సదా దృష్టిలో వుంచుకుందాం. స్వీయాత్మకతను అధిగమిద్దాం !

ప్రపంచం వస్తుగతమైనదనీ, మన చైతన్యం ఆ వస్తుగత ప్రపంచపు ప్రతిబింబమేననీ మనకు తెలుసును. అయితే మానవుని చైతన్యంలో ప్రతిఫలించే భౌతిక వాస్తవికత లేదా చైతన్యం ఎప్పుడూ ఖచ్చితమైనదిగానే, సరయినదిగానే వుండి తీరుతుందా? నిజానికి గుండ్రంగా వున్న భూమి బల్లపరుపుగా వున్నట్లుగా అనిపించడం లేదా? భూమి నిజానికి సూర్యునిచుట్టూ తిరుగుతూ వుండగా సూర్యుడే భూమిచుట్టూ తిరుగుతున్నట్లుగా అనిపించడం లేదా? వర్గ నియంతృత్వ రూపమైన బూర్జువా ప్రజాస్వామ్యం వర్గాలకతీతమైన ప్రజలందరి ప్రజాస్వామికంగా భ్రమింపజేయడం లేదా? భౌతిక వాస్తవికతకూ ఆ భౌతిక వాస్తవికత గురించిన మానవుని చైతన్యానికీ మధ్య అంతరం వుండడానికి అవకాశం వుండడం వల్లనే స్వీయాత్మకత అనే సమస్య తలెత్తుతున్నది.

స్టాలిన్ చేసిన పొరపాట్లను గురించి వ్యాఖ్యానిస్తూ మావో, స్టాలిన్ స్వీయాత్మకతకు గురికావడం వలన పొరపాట్లు చేసాడని పేర్కొన్నాడు. భారత దేశం 1975 నాటికే విముక్తి చెందినా ఆశ్చర్యపోనవసరం లేదంటూ చారుమజుందార్ యిచ్చిన అంచనా స్వీయాత్మకమైనదని మన ఆత్మవిమర్శనా రిపోర్టు పేర్కొంది. లెనిన్‌కు తగిన వారసునిగా ప్రపంచ విప్లవోద్యమానికి నేతృత్వం వహించిన స్టాలిన్, దశాబ్దాలుగా ఊడలు దిగిన రివిజనిజాన్ని బద్దలుకొట్టి విప్లవ పార్టీని నిర్మించిన  చారుమజుందార్‌లే కొన్ని సందర్భాలలో స్వీయాత్మకతకు గురయ్యారంటే, యీ ధోరణి ఎంత ప్రబలమైనదో అర్ధమౌతుంది. అయితే అలా అని స్వీయాత్మకత అనేది





మనం తప్పించుకోజాలని, అధిగమించజాలని ధోరణి అని అర్ధంకానే కాదు. భౌతిక ప్రపంచం యొక్క వస్తుగత స్వభావాన్ని సదా గుర్తిస్తూ, మన ఆలోచన, ప్రణాళికలు, కార్యాచరణ పథకాలు, సిద్ధాంతాలు భౌతిక వాస్తవికతతో సరితూగుతున్నయా లేదా అని ఎల్లప్పుడూ సరిచూసుకుంటూ, సరిచేసుకుంటూ వుండడం ద్వారా మనం స్వీయాత్మకతను అధిగమించగలుగుతాం.

ఒక ఉదాహరణ చూద్దాం, ముందుగా రూపొందించుకున్న పథకం ప్రకారం మనం ఒక పోలీస్ స్టేషన్‌పైన రెయిడ్ చేసాం. వేగంగా స్టేషన్‌వైపు అడ్వాన్స్ అవుతుండగా హఠాత్తుగా వైర్ ఫెన్సింగ్ అడ్డుపడింది. శతృవుపైన హఠాత్తుగా దాడిచేసి రెయిడ్‌ను విజయవంతంగా చేద్దామనుకున్న మన పథకం విఫలమైంది. మనకు నష్టం జరిగింది. మన పథకంలోని లేదా మన ఆలోచనలోని పోలీస్ స్టేషన్‌కు ఫెన్సింగ్ లేదు. వాస్తవంగా, వస్తుగతంగా వున్న పోలీస్ స్టేషన్‌కు ఫెన్సింగ్ వుంది. వాస్తవికతకూ, వాస్తవికత గురించిన మన ఆలోచనకూ పొంతన లేకుండా పోయింది. అదే స్వీయాత్మకత. మరి యింతకూ మనం స్వీయాత్మకతకు ఎందుకు గురయ్యాం? మనం రెక్కీ సరిగా నిర్వహించలేదు. అంటే భౌతిక వాస్తవికతను సరిగా పరిశీలించలేదు. వాస్తవికతను ఖచ్చితంగా అధ్యయనం చేయడంలో, అంచనా కట్టడంలో మనం అశ్రద్ధ చూపాం. భౌతిక ప్రపంచపు వస్తుగత స్వభావాన్ని గుర్తించవలసినంతగా గుర్తించలేదు. ఇక్కడ మనం చూసిన స్వీయాత్మకత అధిగమించరానిదా? ఎంతమాత్రమూ కాదు. భౌతిక ప్రపంచాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే యీ స్వీయాత్మకతను  నివారించగలిగేవారమే.

మనం చేస్తున్న స్వీయాత్మక తప్పులలో అత్యధిక భాగం యిలాంటివే. సరియైన పరిశీలన లేకుండా ఇన్ఫార్మర్లనో, శతృవులనో మనం కొందరిని పొరపాటున చంపడం కూడా యిలాంటి స్వీయాత్మకతకు గురికావడం వల్లనే. ఇలాంటి స్వీయాత్మకత మన ఆచరణలో మరోవిధంగా కూడా ప్రతిఫలిస్తోంది. మనం ప్రజలకు యిచ్చే పోరాట, నిర్మాణ కార్యక్రమాలు కొన్ని సందర్భాలలో మన స్వీయాత్మక ఆకాంక్షలనే తప్ప వస్తుగతమైన పరిస్థితులను లేదా ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలించడం లేదు. ఒక ప్రాంతంలోని వాస్తవ పరిస్థితులను, ప్రజల చైతన్యస్థాయిని, సంఘటితశక్తిని, ప్రజల అవసరాలను కొన్ని సందర్భాలలో మనం పరిగణనలోకి తీసుకోకుండానే కార్యకలాపాలు చేపడుతున్నాం. అలాంటి సందర్భాలలో ఆ కార్యకలాపాలు విఫలమౌతున్నాయి. "విజయవంతమైన" సందర్భాలలో కూడా అవి పార్టీ "విజయాలు"గానే తప్ప ప్రజల విజయాలుగా వుండడం లేదు. అంటే మన అసలు లక్ష్యం నెరవేరకుండానే మిగిలిపోతోంది. త్వరత్వరగా విప్లవోద్యమాన్ని నిర్మించాలన్న మన స్వీయాత్మక ఆకాంక్షలూ, పోరాటాన్ని పురోగమింపజేయాలన్న స్వీయాత్మక సంకల్పమూ మాత్రమే మన పథకాలు సఫలం కావడానికి సరిపోవనేది మనం విస్మరించరాదు. అది విస్మరించినప్పుడు మనం, మనకు తెలియకుండానే స్వీయాత్మక భావవాదులవలే భౌతిక ప్రపంచాన్ని మన ఆలోచనల రంగుటద్దాల నుండే చూసే ప్రయత్నం చేస్తున్నామన్నమాట.

పైన మనం కామ్రేడ్స్ స్టాలిన్, చారుమజుందార్‌లు కొన్ని సందర్భాలలో స్వీయాత్మక

కళ్ళముందే మనతోటి కామ్రేడ్స్ లేదా క్రింది కమిటీలు లేదా పై కమిటీలు కొన్ని తప్పులను చేస్తున్నప్పుడు వాటిని గుర్తింపజేసి, సరిదిద్దబడేట్లుగా చేయవలసిన బాధ్యత అందరిపైనా వుంది. కానీ చాలా తరచుగా మనం దీన్ని విస్మరిస్తున్నాం. ఉదాహరణకు, మన కళ్ళముందే టెక్నికల్ జాగ్రత్తలు ఉల్లంఘించబడుతుంటే, నష్టాలు జరగడం లేదుకదా అని, లేదా మనకు నష్టాలు జరగలేదు కదా అని ఉపేక్షవహిస్తున్నాం. కొందరు నేనయితే తప్పులు చేయడంలేదు కదా అంటూ తామరాకు మీద నీటిబొట్టులాగా తాము వుండిపోతున్నామని సంతృప్తి పడుతున్నారు. లేదా మనకెందుకొచ్చిందిలే అని మౌనంగా వుంటున్నారు. ఏదేమైనప్పటికీ యీ కామ్రేడ్సందరిదీ ఒకటే వైఖరి - మన కళ్ళముందే వున్న భౌతిక వాస్తవికతను గుర్తించ నిరాకరించడం. ఇది, భౌతిక ప్రపంచంతో తెగతెంపులు చేసుకుని కళ్ళుమూసుకుని తపస్సమాధిలో మునిగే మునులలాగా ప్రవర్తించడం కాదా?

ఈ ఉదారవైఖరి దేనికి దారితీస్తుంది? తప్పులు చేస్తున్న కామ్రేడ్స్‌ను మన మౌనం మరింతగా తప్పులు చేయడానికి ప్రోత్సహిస్తుంది. అంటే మొత్తంగా పార్టీలో దొర్లుతున్న తప్పులకు ఆ తప్పు చేస్తున్న కామ్రేడ్సే బాధ్యులు కారు. ఆ తప్పుల పట్ల ఉదారవాద వైఖరి అవలంభించే కామ్రేడ్స్ కూడా అందుకు బాధ్యత వహించాలి. కారణాలు ఏవైనాగానీ కళ్ళముందే జరుగుతున్న తప్పుల పట్ల నిర్లిప్త వైఖరి అవలంభించే ఉదారవాదం, భౌతిక ప్రపంచం వాస్తవమని గుర్తించ నిరాకరించే భావవాద వైఖరేనని గుర్తించాలి. అది విప్లవ పార్టీని నిర్వీర్యపరుస్తుందని గుర్తించాలి. అది మన పార్టీలో అన్యవర్గ భావజాలమూ, తప్పుడు పద్ధతులూ ప్రబలడానికే దారితీస్తుందనీ గుర్తించి సరిదిద్దుకోవడానికి ప్రయత్నిద్దాం. ఉదారవాదాన్ని వీడి పార్టీ అనే సజీవ శరీరంలోని సకల అంగాలూ ఆరోగ్యంగా వుండాలనే వైఖరిని చేపడదాం. తప్పుల పట్ల కళ్ళు మూసుకునే వైఖరి కాకుండా, తప్పులను గుర్తింపజేసి, సరిదిద్దే ప్రయత్నం చేద్దాం. భౌతిక వాస్తవికతను గుర్తించడం ద్వారానే దాన్ని మార్చగలమని గుర్తుంచుకుందాం. లేనట్లయితే మన పార్టీలోని చెడులను నిర్మూలించాలన్న మన ఆశయం వట్టి స్వీయాత్మక ఆకాంక్షగా మాత్రమే మిగిలిపోతుంది.

ఆరవ అధ్యాయం

# మార్క్సిస్టు గతితర్కం





పరిస్థితి పట్లా స్వీయాత్మక అంచనాల వలనా, టెక్ జాగ్రత్తలనూ మిలటరీ జాగ్రత్తలనూ నిర్లక్ష్యం చేయడం వలనా జరిగినవే. శత్రువు తన బలగాలన్నింటినీ సమీకరించి, తన శక్తి యుక్తులతో కలుగచేయలేని నష్టాలు, మన స్వీయాత్మకత వలన కలిగాయి. మనలోని స్వీయాత్మకతను మన శత్రువుగా గుర్తిస్తేనే దాన్ని అధిగమించగలుగుతాం.

అయితే దురదృష్టవశాత్తు మన కామ్రేడ్స్ కొందరు స్వీయాత్మకతను మన శత్రువుగా గుర్తించడంలో విఫలమౌతున్నారు. అంతేకాదు, మరి కొందరు స్వీయాత్మకతను ఆరాధిస్తున్నారు. తమ అభిప్రాయాలపైన, విశ్వాసాలపైన, నమ్మకాలపైన విపరీతమైన ప్రేమతో అవి భౌతిక వాస్తవికతకు భిన్నంగా వున్నాయని, ఆచరణలో అవి తప్పని తేలాయని గుర్తించడంలో విఫలమౌతున్నారు. అలాంటి కామ్రేడ్స్ స్వీయాత్మకతపట్ల తమకు తెలియకుండానే ట్రాట్స్కీ అనుసరించిన పద్ధతిని అనుసరిస్తున్నారు. భౌతిక ప్రపంచం వస్తుగతమైనదనీ, మన ఆలోచన భౌతిక వాస్తవికత ప్రతిఫలనం తప్ప వేరుకాదనీ గుర్తిద్దాం. అంతకన్నా ముఖ్యంగా మన ఆలోచనల్లో ప్రతిఫలించే భౌతిక వాస్తవికత, ఎల్లవేళలా వాస్తవంగా అస్థిత్వంలో వున్న భౌతిక వాస్తవికతను సరిపోలివుండదని గుర్తిద్దాం. మన ఆలోచనలలో, పథకాలలో, పాలసీలలో, పంథాలలో వుండడానికి అవకాశమున్న స్వీయాత్మక అంశాలను గుర్తించడం కోసం సదా ప్రయత్నిద్దాం. వాటిని సరిదిద్దుకుందాం. స్వీయాత్మకతను అధిగమిద్దాం.

## పార్టీలో కార్మికవర్గతత్వాన్ని పెంపొందింపజేయడం ద్వారానే అన్యవర్గ భావజాలాన్ని నిర్మూలించగలుగుతాం !

కమ్యూనిస్టు పార్టీ అంటే కార్మికవర్గ పార్టీ అనీ, అది కార్మికవర్గపు అగ్రగామి దళమనీ మనకు తెలుసు. అయితే మరి యింతకూ మన పార్టీలో కార్మికులు, కార్మిక కుటుంబాల నుండి వచ్చినవారూ తక్కువమందే వున్నారు కదా! మార్క్సిస్టు తత్వశాస్త్రం కార్మికవర్గ ప్రయోజనాలను ప్రతిబింబిస్తున్నదని చెప్పుకున్నాం. కార్మికవర్గమంటే సొంత ఉత్పత్తి సాధనాలు లేని వర్గమనీ బతకడానికి శ్రమ శక్తిని అమ్ముకోవడం తప్ప వేరే గత్యంతరం లేని వర్గమనీ మనకు తెలుసు. కానీ నేడు మన పార్టీలో అత్యధికులు రైతాంగం, మధ్యతరగతుల వంటి అంతో యింతో సొంత ఆస్థి కలిగిన వర్గాలనుండి వచ్చినవారే. అసలు నేడు మన విప్లవంలో ప్రధాన శక్తిగా వున్నది రైతాంగమే కదా! సొంత ఆస్థిని రద్దు చేయడం ద్వారానే కార్మికవర్గానికి వేతన బానిసత్వం నుండి విముక్తి లభిస్తుంది. కానీ రైతాంగం, చేతివృత్తులవారి వంటి చిన్న ఉత్పత్తిదారులు తమ సొంత ఆస్థిని కాపాడుకోవాలనీ పెంపొందింపజేసుకోవాలనీ ఆశిస్తుంటారు. మరి అలాంటప్పుడు కార్మికేతర వర్గాలనుండి వచ్చినవారే పార్టీలో మెజారిటీగా వుండడమనేది పార్టీపైన ఎలాంటి ప్రభావమూ చూపదా?

అర్ధభూస్వామ్య దశలో వున్న మన దేశ విప్లవంలో రైతాంగం ప్రధాన శక్తిగా వుండడమూ, కమ్యూనిస్టు పార్టీలో కార్మికవర్గేతర పీడిత ప్రజలనుండి వచ్చినవారే మెజారిటీగా వుండడమూ అనివార్యం. మన విప్లవపు ప్రత్యేక లక్షణమయిన యీ అంశం మన పార్టీపైన అనివార్యంగా

ప్రభావం చూపిస్తుంది. అస్తిత్వమే ఆలోచనను నిర్ణయిస్తుందనేది భౌతికవాదంలోని అత్యంత ప్రాథమిక సూత్రీకరణ. నేడు మన పార్టీ శ్రేణులలో గణనీయంగా వున్న వెనుకబాటుతనం, రైతాంగతత్వం మనకు అలా సంక్రమించినవే. ఇవేకాదు. నేడు మన పార్టీలో ఉదారవాదం, పెత్తందారీతనం, ఒంటెత్తుపోకడ, తదితర చెడు ధోరణులు తలెత్తడానికి కూడా కార్మికవర్గేతర వర్గాల ఆధిక్యత కూడా ఒక ముఖ్య కారణం. కమ్యూనిస్టు పార్టీలో ప్రవేశించడంతోనే ఒక రైతుకు, ఒక విద్యార్థికి, ఒక మేథావికి కార్మికవర్గ ప్రాపంచిక దృక్పథం జీవనసరళి వాటికవే అలవడతాయనుకోవడం పొరపాటు. వారు ఏ వర్గంలో పుట్టి పెరిగారో ఆ ప్రాపంచిక దృక్పథము, జీవనసరళి ఏదో ఒక మేరకు వారిలో యింకా మిగిలే వుండడానికి అవకాశం వుంది. అంతేకాదు, మొత్తంగాచూస్తే యీ వర్గాలు కమ్యూనిస్టు పార్టీలోకి అన్యవర్గ భావజాలాన్ని, అలవాట్లను, పద్ధతులను, ఆచరణను దిగుమతి చేసే అవకాశం ఎప్పుడూ వుంటుంది.

మరి యీ సమస్యకు పరిష్కారం ఏమిటి? అస్థిత్వమే ఆలోచనను నిర్ణయిస్తుందన్న భౌతికవాద ప్రాథమిక సూత్రాన్ని దృష్టిలో వుంచుకుని మొత్తంగా పార్టీ సభ్యులంతా కార్మికవర్గేతర భావజాలంపట్ల జాగరూకులై వుండాలి. తమలోని కార్మికవర్గేతర ఆలోచనాసరళిని, జీవనసరళని వదుల్చుకుని కార్మికవర్గ ఆలోచనా సరళిని, జీవనసరళిని అలవర్చుకోవడానికి చైతన్యయుతంగా కృషి చేయాలి. దీనినే మనం డీ క్లాసిఫై కావడం అంటుంటాం. కార్మికవర్గంలో నుండే వచ్చిన కామ్రేడ్స్ కూడా డీక్లాసిఫై కావాల్సి వుంటుంది. కార్మికవర్గంలో నేడు ప్రబలంగా వున్న ఆర్థికవాదం, రివిజనిస్టుల ప్రభావం తదితర రూపాలలో వారిలో కూడా అన్యవర్గ భావజాలం ఏదో ఒకమేరకు వుంటుంది. అందువలన మొత్తంగా పార్టీ సభ్యులంతా డీక్లాసిఫై కావడం ద్వారానే మన పార్టీ నిజమైన కార్మికవర్గ పార్టీగా విప్లవ చేవకలిగిన పార్టీగా వుంటుంది. లేకపోయినట్లయితే ఎంత విప్లవకర రాజకీయ పంథా వుండినప్పటికీ మన పార్టీలో పెటీబూర్జువా తత్వమూ ఉదారవాదం, పెత్తందారీతనం, ఒంటెత్తుపోకడ తదితర చెడు ధోరణులు వ్యాపించిపోతాయి.

మన పార్టీ శ్రేణులలో వ్యక్తమయ్యే భావవాదం తదితర అన్యవర్గ భావజాలాన్ని నిర్మూలించాలంటే మనం డీక్లాసిఫై కావడం మాత్రమే సరిపోదు. తమ సామాజిక అస్థిత్వం కారణంగానే (వర్గస్వభావం రీత్యానే) విప్లవోద్యమంలో ఊగిసలాటలు లేకుండా దృఢంగా నిలిచేవర్గాల నుండి పార్టీని నిర్మించడంపైన మనం కేంద్రీకరించాలి. అప్పుడు మాత్రమే పార్టీ విప్లవ తత్వానికి కార్మికవర్గతత్వానికి నిజమైన హామీ ఏర్పడుతుంది. అందువలన ఎలాంటి ఊగిసలాటలూ లేకుండా విప్లవంలో దృఢంగా నిలిచే పునాదివర్గాల నుండి పార్టీని నాయకత్వాన్ని తయారుచేసుకోవడంపైన మనం కేంద్రీకరించాలి.

ఈ అంశాన్ని నిర్లక్ష్యపరిస్తే జరిగేదేమిటనేదానికి పుల్లారెడ్డి పార్టీయే మనకు ఉదాహరణ. పుల్లారెడ్డి పార్టీ మనకన్నా ముందునుండే ప్రజా సంఘాలను నిర్మించింది, పాక్షిక పోరాటాలను చేపట్టింది. కానీ ఆ పార్టీలోని గ్రామ, ఏరియా జిల్లా స్థాయి ప్రజాసంఘాలన్నింటిలోనూ ప్రధానంగా ధనిక రైతాంగమూ, పెత్తందారీ సెక్షన్లే నాయకత్వం వహించాయి. ఆ పార్టీ యీ పరిస్థితిని మార్చడానికి, పునాదివర్గాల నుండి నాయకత్వాన్ని నిర్మించడానికి కృషి





చేయలేదు. ఫలితంగా యీ పరిస్థితి కొంతకాలానికి వారి ప్రజా సంఘాలు పీడిత ప్రజల సంఘటిత వర్గ పోరాట సంస్థల స్వభావాన్నే కోల్పోయాయి. అంతేకాదు యిది పార్టీలోకి కూడా వ్యాపించింది. ఫలితంగా అది తరచుగా వారి సంఘాలు పీడిత ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిలిచేవిగా తయారయ్యాయి. మొత్తంగా పార్టీ విప్లవతత్వాన్ని కోల్పోయింది. ఆ పార్టీ నేటి దుస్థితికి యిదొక్కటే కారణం కానిమాట నిజమేకానీ యీ అంశం కూడా అత్యంత ముఖ్యమైనదని గుర్తించాలి.

మన పార్టీ అనుభవంలో కూడా కొన్ని గ్రామాలలో ధనిక రైతాంగం నుండి వచ్చిన సంఘ నాయకత్వం, స్థానిక నాయకత్వం మొత్తంగా పీడిత ప్రజల ప్రయోజనాలకోసం కాక తమ సొంత ప్రయోజనాలకోసం కృషి చేసిన సందర్భాలున్నాయి. అందువలన "అస్థిత్వం ఆలోచనను నిర్ణయిస్తుందన్న భౌతికవాద సూత్రాన్ని సదా మనం దృష్టిలో వుంచుకుందాం.

## ఉదారవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం !

నేడు మన పార్టీ ఉదారవాదానికి వ్యతిరేకంగా అంతర్గత పోరాటాన్ని చేపట్టింది. మన పార్టీలో నేడు ఉదారవాదం పలు రూపాలలో తలెత్తుతున్నది. ఉదారవాదం ధరించే రూపాలు ఎంత భిన్నమైనవైనా వాటన్నింటి సామాజిక పునాది పెటీ బూర్జువా వర్గమే. మావో పెటీ బూర్జువా స్వార్థపూరిత మనస్థత్వం నుండి ఉదారవాదం పుట్టుకొస్తుందని చెప్పాడు. మన పార్టీలో కార్మికవర్గేతరమైన, మధ్యతరగతి సెక్షన్ల నుండి వచ్చినవారు పెద్ద సంఖ్యలో వుండడం అనివార్యమని యింతకు ముందు చెప్పుకున్నాం. అందువలన మన పార్టీలో ఉదారవాదం పుట్టి పెరగడానికి భౌతిక పునాది వున్నదని మనం ఎంతమాత్రమూ విస్మరించరాదు. ఉదారవాదానికి వ్యతిరేకంగా మనం సుదీర్ఘకాలంపాటు పోరాడవలసే వుంటుంది. మావో ఉదారవాదాన్ని అవకాశవాదపు మరో రూపంగా పేర్కొన్నాడు. మన పార్టీలోని, పార్టీ సభ్యులలోని ఉదారవాద ధోరణుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అది అవకాశవాదానికి, అవకాశవాద రాజకీయాలు ప్రబలడానికి దారితీస్తుందని మనం గుర్తించాలి.

ఉదారవాదం చాలా రూపాలు ధరిస్తుంది. వివిధ కారణాలతో మన కళ్ళముందే జరుగుతున్న తప్పులను గుర్తించడం పట్ల, వాటిని సరిదిద్దడానికి ప్రయత్నించడం పట్ల విముఖత చూపడమనేది నేడు మనం ఎదుర్కొంటున్న ఉదారవాదపు ముఖ్యమైన రూపాలలో ఒకటి. ఇది కూడా భౌతిక వాస్తవికతను గుర్తించ నిరాకరించే ధోరణే. అంటే యిలా వ్యక్తమయ్యే ఉదారవాదానికి తాత్విక పునాది భావవాదమే.

మన పార్టీలో కొంతమంది కామ్రేడ్స్ టెక్నికల్ జాగ్రత్తలను విస్మరించడమూ, పెత్తందారీతనంతో వ్యవహరించడమూ, స్వీయాత్మకతకు గురికావడమూ వంటి పొరపాట్లు చేస్తున్నారు నిజమే. వాటికి వ్యతిరేకంగా పోరాడవలసిందే. అయితే యీ పొరపాట్లు చేస్తున్న కామ్రేడ్స్ ఏకాంతవాసం చేస్తున్నారా? లేదుకదా! మరి వారితోపాటూ కలసి పనిచేస్తూ వున్న యితర కామ్రేడ్స్ యీ తప్పుల పట్ల ఎలాంటి బాధ్యత వహించనవసరం లేదా? మన

సమాజం) చలనం, అభివృద్ధులకు సంబంధించిన సర్వసాధారణ నియమాలను అధ్యయనం చేస్తుంది. **గతితర్కం అంటే, ప్రపంచం ఏ గతితార్కిక సంబంధాలలో ఏ గతితార్కిక చలనంలో అభివృద్ధి చెందుతున్నదో ఆ గతితార్కిక అభివృద్ధికి సంబంధించిన సర్వసాధారణ నియమాలను అధ్యయనం చేయడమే.**

**గతితర్కం వస్తుగతమైనది:** మార్క్సిస్టు గతితర్కం భౌతికవాద గతితర్కం. అంటే భౌతిక ప్రపంచాన్ని వస్తుగతమైన వాస్తవంగా అది భావిస్తుంది. అందువలన మార్క్సిస్టు గతితర్కం లేదా గతితార్కిక నియమాలు ప్రకృతి కోసం మనం రూపొందించిన ప్రవర్తనా నియమావళి కావు. ప్రకృతి నిరంతర చలనంలో వుంది కాబట్టే మనం ప్రకృతిని చలనశీలమైనదిగా భావిస్తున్నాం. అలాగే యీ పరిణామం అభివృద్ధి దిశగా సాగుతున్నది కాబట్టే మనం యీ ప్రపంచం అభివృద్ధి చెందుతున్నదని అంటున్నాం. అంటే భౌతిక ప్రపంచంలో వస్తుగతంగా అస్తిత్వంలో వున్న గతితర్కం యొక్క ప్రతిబింబమే మార్క్సిస్టు గతితర్కం. అందువలన మనం ప్రకృతికి గతితార్కిక నియమాలను ఆపాదించం. ప్రకృతిలోని వస్తుగత గతితర్కాన్ని గుర్తించి తదనుగుణంగా ప్రవర్తిస్తాం, ప్రపంచాన్ని మార్చడానికి పూనుకుంటాం. అందువలన మనం ప్రకృతిలోని, సమాజంలోని, మానవుని ఆలోచనా క్రమంలోని గతితార్కిక చలనాన్ని, ఐక్యతను అభివృద్ధిని అధ్యయనం చేసేటప్పుడు, గతితార్కిక నియమాల చట్రాలలోకి, మూసల్లోకి భౌతిక వాస్తవికతను యిరికించడానికి ప్రయత్నించరాదు. వస్తుగతంగా ప్రకృతిలో, సమాజంలో సర్వత్రా వ్యాపించివున్న వాస్తవమైన, సజీవమైన గతితార్కిక చలనాన్ని అభివృద్ధిని గుర్తించడానికి ప్రయత్నించాలి.

*అభివృద్ధి - గతితార్కిక భావన:*

ప్రపంచాన్ని వున్నదాన్ని వున్నట్లుగా గ్రహించే పద్ధతే గతితర్కం అయినప్పుడు గతితర్కానికి భిన్నమైన తాత్విక పద్ధతి మరొకటి వుండడం సాధ్యమేనా? జడతర్కమనే మరో తాత్విక పద్ధతి కూడా వుందని మనం ముందే చెప్పుకున్నాం. జడతర్కం గతితర్కానికి సరిగ్గా విరుద్ధమైన తాత్విక పద్ధతి.

17-18 శతాబ్దాలలో అభివృద్ధి చెందిన జడతార్కిక పద్ధతి ఆనాటి విజ్ఞాన శాస్త్రాల అభివృద్ధికి ఒక దశవరకూ తోడ్పడింది. 19 వ శతాబ్దం నాటి ప్రత్యేకించి 20వ శతాబ్దం నాటి విజ్ఞానశాస్త్రాల అభివృద్ధి జడతార్కిక పద్ధతి పూర్తిగాతప్పని రుజువుచేస్తున్నది.

జడతార్కిక పద్ధతిలోని లోపాలను గురించి కూడా మనం రెండవ అధ్యాయంలో చర్చించాం. గతితర్కమంటే భౌతిక ప్రపంచంలోని అభివృద్ధి నియమాల శాస్త్రమే కాబట్టి అభివృద్ధి పట్ల గతితార్కిక భావనను, అది జడతర్కానికి ఏవిధంగా విరుద్ధమైనదనే విషయాన్నీ క్లుప్తంగా చూద్దాం.

జడతర్కం దృష్టిలో అభివృద్ధి అంటే కేవలం ఎదుగుదల మాత్రమే. పరిమాణంలో జరిగే మార్పు మాత్రమే. అభివృద్ధి సూటిగా, సాఫీగా జరిగే పరిణామంగా అది భావిస్తుంది.

మార్క్సిస్టు గతితర్కం దృష్టిలో అభివృద్ధి అంటే వస్తువును లేదా క్రమాన్ని దిగువ





తాత్విక భౌతికవాదం, భౌతికవాద గతితర్కం మార్క్సిస్టు తత్వశాస్త్రపు రెండు పార్శ్వాలు. అవి రెండూ ఒకదానితో ఒకటి విడదీయరాని విధంగా పెనవేసుకపోయి వుంటాయి. తాత్విక భౌతికవాదం మార్క్సిస్టు ప్రాపంచిక దృక్పథానికి ప్రాతిపదికను సమకూరిస్తే, భౌతికవాద గతితర్కం ఆ ప్రాపంచిక దృక్పథం యొక్క పద్ధతిగా వుంటుంది. అంటే భౌతికవాద గతితర్కం ప్రకృతినీ, సమాజాన్నీ పరిశీలించే, అర్థం చేసుకునే పద్ధతిగా వుంటుంది.

మొత్తంగా ప్రపంచం పట్ల మన తాత్విక దృక్పథం ఎలాంటిదో మనం గత అధ్యాయంలో చర్చించాం. ఈ అధ్యాయంలో మన తాత్విక పద్ధతిని గురించి చర్చిద్దాం. గతితర్కం ఒక తాత్విక పద్ధతిగా మొదట ప్రాచీన భౌతికవాదంలో వ్యక్తమైంది. హెగెల్ గతితర్కాన్ని అభివృద్ధిపరచాడు. మార్క్స్,ఎంగెల్స్‌లు హెగెలియన్ భావవాద గతితర్కంలోని అభివృద్ధికర అంశాల ఆధారంగా శాస్త్రీయ భౌతికవాదపు గతితర్కాన్ని ఒక శాస్త్రీయ తాత్విక పద్ధతిగా పునర్నిర్మించారు. ఈ విషయాలను మనం రెండవ అధ్యాయంలో చెప్పుకున్నాం.

గతితార్కిక నియమాలను అధ్యయనం చేయడం, మనం ప్రపంచాన్ని గతితార్కిక పద్ధతిలో అర్థం చేసుకోడానికి తోడ్పడుతుంది. గతితార్కిక నియమాలను అధ్యయనం చేయడంకంటే ముందుగా మనం గతితర్కం అంటే ఏమిటి? అది దేనిని వ్యక్తం చేస్తుంది? మనం గతితార్కిక పద్ధతిలోనే ఎందుకు ఆలోచించాలి? అనే అంశాలను చూద్దాం.

## గతితర్కం అంటే ఏమిటి?

గతితర్కం అంటే ఒక తాత్విక పద్ధతి అని మనకు తెలుసును. ఒక్కమాటలో చెప్పాలంటే యీ ప్రపంచాన్ని వున్నదానిని వున్నట్లుగా అర్థం చేసుకునే తాత్విక పద్ధతే గతితర్కం. అంటే యీ ప్రపంచం ఎలావుందో అదే గతితర్కం. ఈ అంశాన్ని కొంత వివరంగా చూద్దాం.

*ఈ ప్రపంచం ఎలా వుంది?*

**1. ఈ ప్రపంచం సార్వత్రిక సంబంధాలలో వున్నది:**

అత్యంత వైవిధ్యభరితమైన, అసంఖ్యాకమైన వస్తువులుగా, క్రమాలుగా అస్తిత్వంలో వుండే యీ ప్రపంచంలో అవిచ్ఛిన్నమైన ఐక్యత వున్నది. విడివిడిగా, ప్రత్యేకమైనవిగా కనిపించే అసంఖ్యాకమైన వస్తువులు, క్రమాలన్నింటిమధ్యా వుండే పరస్పర సంబంధ బాంధవ్యాలలో, పరస్పర ఆధీనతలో ఆ ఐక్యత వ్యక్తమౌతుంది. క్లుప్తంగా చెప్పాలంటే యీ ప్రపంచం సార్వత్రికమైన సంబంధాలతో వుంది.

ఈ ప్రపంచం అసంఖ్యాకమైన వస్తువులతో, క్రమాలతో కూడివుందనీ, యీ వస్తువులు, క్రమాలు వైవిధ్య పూరితమైనవనీ మనకు తెలుసును. వేటికవిగా విడివిడి అస్తిత్వాన్ని

కలిగివుండే యీ వస్తువులు లేదా క్రమాలు నిజానికి వేటికవి స్వతంత్రమైనవి కావు. ఇవన్నీ ఒకదానితో ఒకటి సంబంధం కలిగివుంటాయి. ఒకదాని పైన ఒకటి ఆధారపడి వుంటాయి. ఈ విషయం నిత్యజీవితంలోని ప్రతి ఆచరణాత్మక కార్యకలాపంలోనూ, సాధారణ ప్రజల వ్యావహారిక జ్ఞానంలోనూ స్పష్టంగా కనబడేదే. ఉదాహరణకు, రైతునే తీసుకుంటే, అతడి ఉత్పత్తి కార్యకలాపాలన్నీ, రుతుచక్రంలో, వాతావరణంలో వచ్చే మార్పులతో సన్నిహితంగా ముడిపడి వుండడం కనబడుతుంది. అంతేకాదు ఏ పరిస్థితులలో (నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు మొదలైనవి) ఏ పంటవేయాలి అనే విషయం అతడికి తెలిసి వుంటుంది. ప్రపంచంలో విడివిడిగా కనపడే వస్తువుల, క్రమాల మధ్య సంబంధాలనూ, పరస్పరాధారతనూ, చర్యా ప్రతిచర్యలనూ గ్రహించనిదే వ్యవసాయం చేయడం సాధ్యంకాదు. వ్యవసాయమనేకాదు ఏ ఆచరణాత్మక కార్యకలాపమైనా అసాధ్యమే.

పరమాణువు కొన్ని ప్రాథమిక కణాలమధ్య సంబంధంతో ఏర్పడుతుంది. అలాగే అణువు కొన్ని పరమాణువుల మధ్య సంబంధాల వలన ఏర్పడుతుంది. అణువుల మధ్య సంబంధాలతో వస్తువులు ఏర్పడుతాయి. అలాగే, సూర్యుడు, గ్రహాలు పరస్పర సంబంధం కలిగివుంటాయి. పరిసరాలతో నిరంతరం సంబంధ బాంధవ్యాలను నెరపడంద్వారా జీవులు జీవప్రక్రియను సాగించగలుగుతాయి. ఉత్పత్తి అంటే, మానవులు ప్రకృతితో నిరంతరం నెరపే సంబంధ బాంధవ్యాలూ చర్యా ప్రతిచర్యలే. ఉత్పత్తి చేసేక్రమంలో మానవులంతా ఒకరితో ఒకరు సంబంధాలు కలిగివుంటారు. మానవుల చైతన్యానికీ వారు నివసించే సామాజిక పరిస్థితులకూ మధ్య సంబంధం వుంటుంది. ఇలా ప్రకృతంతా పరస్పర సంబంధాల ద్వారా, ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఒక బ్రహ్మాండమైన గొలుసులాగా విస్తరించి వుంటుంది.

పరస్పర సంబంధం, పరస్పర ఆధారత, పరస్పర సంసర్గం (ఒకదానిపై ఒకటి చర్యా ప్రతిచర్యలను జరుపుకోవడం) అనేవి ప్రకృతిలో ప్రతిచోటా కనిపిస్తాయి. అస్థిత్వంలో వున్న ప్రపంచమంటే అత్యంత వైవిధ్య పూరితమైన పరస్పర సంబంధ బాంధవ్యాలతో ముడిపడివున్న వస్తువులు, క్రమాలు తప్ప వేరుకాదు. ఈ ప్రపంచం నిరంతరం అభివృద్ధి చెందుతూ వుంటుంది కాబట్టి ఈ సంబంధాలు సైతం నిరంతరం మార్పు చెందుతూ వుంటాయని గుర్తుంచుకోవాలి.

అయితే, జడతార్కిక పద్ధతి వస్తువుల, క్రమాల మధ్యవుండే సంబంధాలను, పరస్పరాధీనతలను, పరస్పర సంసర్గాన్ని గుర్తించదు. వేటికవిగా వస్తువులనది పరిగణిస్తుంది. అందువల్లనే ఎంగెల్స్, జడతార్కికవాది చెట్లనే గాని అడవిని చూడలేడని వ్యాఖ్యానించాడు.

2. ఈ ప్రపంచం నిరంతర చలనంలో వుంది, మార్పు చెందుతున్నది, అభివృద్ధి చెందుతున్నది:

సార్వత్రిక సంబంధాలతో వున్న యీ ప్రపంచం నిరంతర చలనంలో వుంది. మార్పు చెందుతున్నది, అభివృద్ధి చెందుతున్నది. పదార్థం నిరంతరం చలనంలో వుంటుందని, నిరంతరం మార్పు చెందుతుందని దైనందిన జీవితంలో రోజూ మనం గుర్తిస్తున్నదే.





(పదార్థం నిరంతర చలనంలోనే అస్థిత్వంలో వుంటుందని గతి అధ్యాయంలో తెలుసుకున్నాం.)

ప్రకృతిలోని మార్పులను రోజూ మనం గమనిస్తూనే వున్నాం. అలాగే సమాజంలోపల రోజూ అనేక మార్పులు సంభవిస్తున్నాయి. మన కళ్ళముందే మన పోరాట ప్రాంతాలలో ఎన్నో మార్పులకు గురయ్యాయి. అలాగే మన పార్టీ కూడా దినదినం మార్పు చెందుతూనే వున్నది. పార్టీ సభ్యులం కూడా మార్పుకు గురవుతున్నాం. అయితే ఒక పిల్లవాడు యువకుడుగా ఎదగడానికి, గుడ్డు నుండి పిల్ల రావడానికి ఎలాంటి తేడా లేదా? గత దశాబ్ద కాలంలో మనం పోరాటం సాగిస్తున్న ఆదివాసీ ప్రాంతాలలోకి కరెంటు, రోడ్లు, పట్టణాలతో సంబంధాలు విస్తరించాయి. అలాగే మైదాన ప్రాంతంలోని గ్రామాలు కూడా అనేక మార్పులకు లోనయ్యాయి. మనం నేడు నూతన ప్రజాస్వామిక వ్యవస్థకోసం పోరాడుతున్నాం. నేటి వ్యవస్థ స్థానంలో నూతన ప్రజాస్వామికం రావడానికి, గ్రామంలోకి కరెంటు, ట్రాక్టరు, టి.వి. వగైరాలు ప్రవేశించడం వలన వచ్చిన మార్పులకు తేడా లేదా?

ఈ ప్రపంచంలోని మార్పును జాగ్రత్తగా గమనిస్తే కొన్ని మార్పులు వస్తువు పరిమాణంలో మార్పులుగా, మరికొన్ని గుణాత్మకమైన మార్పులుగా వున్నాయని అర్థమౌతుంది. పైన మనం చెప్పుకున్న పిల్లవాని ఎదుగుదల పరిమాణంలో మార్పు కాగా, గుడ్డు నుండి పిల్ల రావడం గుణంలోని మార్పు. గ్రామంలోకి కరెంటు, ట్రాక్టరు, వగైరాల ప్రవేశంతో ఉత్పత్తిలో పెరుగుదల వున్నమాట నిజమే. అయితే అది నేటి వ్యవస్థ స్వభావాన్ని మార్చేది కాదు. కాగా నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారా రానున్న మార్పు మొత్తంగా సమాజపు మౌలికమైన స్వభావాన్నే మార్చేస్తుంది. అది గుణాత్మకమైన మార్పు. పరిమాణాత్మక గుణాత్మక మార్పుల ద్వారా ప్రకృతి, సమాజం నిరంతరమూ అభివృద్ధి చెందుతున్నాయి.

మరొక అంశాన్ని కూడా మనం గమనించాలి. కొన్ని మార్పులు పురోగమనంగా వుంటే, మరికొన్ని తిరోగమనంగా వుంటాయి. కొన్ని మార్పులు అభివృద్ధి కరమైనవిగా వుంటాయి. మొత్తంగా చూస్తే సమాజము, ప్రకృతి, మానవ ఆలోచనాక్రమం అభివృద్ధి దిశగా పురోగమించడం కనబడుతుంది. దీన్ని విజ్ఞాన శాస్త్రాలూ, జీవితానుభవమూ రుజువు చేసాయి.

ఇంతపరకు మనం చేసిన చర్చ ఆధారంగా ప్రపంచాన్ని "వున్నదాన్ని వున్నట్లుగా" గ్రహించడమంటే ఏమిటో యిలా క్రోడీకరించి చెప్పవచ్చు: **ప్రకృతిలో, మానవ సమాజంలో విడివిడి వస్తువులుగా, క్రమాలుగా వున్న అసంఖ్యాక దృగ్విషయాల మధ్య ఐక్యత వున్నది. అవన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి పరస్పర సంబంధాల, ప్రభావాల, చర్యా ప్రతిచర్యల ద్వారా చలనంలో వున్నాయి, మార్పు చెందుతున్నాయి, అభివృద్ధి చెందుతున్నాయి. ఒక్కముక్కలో చెప్పాలంటే యీ ప్రపంచం సార్వత్రికమైన సంబంధాలలో వుంటూ అభివృద్ధి చెందుతూ వున్నది.**

కావున భౌతిక ప్రపంచంలో వున్న సార్వత్రిక సంబంధాలనూ, అభివృద్ధినీ వున్నదాన్ని వున్నట్లుగా అధ్యయనం చేయడమే గతితర్కం. అందువలన మార్క్సిస్టు గతితర్కం, పరస్పర సంబంధాలతో ఒకే భౌతిక వాస్తవికతగా వున్న పదార్థపు (ప్రకృతి, మానవ

కలిగినది అంటే లోహగుణంగా పరిగణించదగిన కొన్ని ధర్మాలను కలిగినదని అర్థం. అందువలన గుణం అంటే ఒక వస్తువుయొక్క స్వభావాన్ని, ప్రత్యేకతను వ్యక్తం చేసేటటువంటి ధర్మాల లేదా లక్షణాల సముదాయమని అర్థం.

ప్రతి వస్తువు నిర్దిష్ట గుణాన్ని కలిగివుంటుంది. ఆ నిర్దిష్ట గుణం మారడమంటే ఆ వస్తువే మారిపోవడమని అర్థం. నీరు ద్రవ స్వభావాన్ని కోల్పోతే యిక అది నీరు అని పిలవబడే అవకాశమే లేదు. మంచుగడ్డ అనో లేక ఆవిరి అనో పిలవవలసి వుంటుంది. ఆ కొత్త స్థితిలో అది నూతన ధర్మాలను, అంటే నూతన గుణాన్ని కలిగివుంటుంది. అంటే వస్తువు ఒక దశలో లేదా స్థితిలో వుండినంత కాలం దాని గుణంలో మార్పు వుండదు.అందువలన గుణం సాపేక్షికంగా నిలకడైనదని చెప్పవచ్చును.

ప్రతివస్తువు నిర్దిష్ట గుణాన్ని కలిగివుండడమే గాక, నిర్దిష్ట పరిమాణాన్ని కూడా కలిగివుంటుంది.    మరి పరిమాణం అంటే ఏమిటి? వస్తువు అంతర్గత సారంగావుండే ధర్మాల సైజును, ఘనపరిమాణాన్ని, తీవ్రతను, అభివృద్ధి స్థాయిని పరిమాణం తెలియజేస్తుంది. సాధారణంగా పరిమాణం – సైజు, తూకం, ఘనపరిమాణం, ఉష్ణోగ్రత – సంఖ్యాత్మకంగా కొలవబడుతుంటుంది. ఉత్పత్తి శక్తుల అభివృద్ధి స్థాయి వంటి వాటిని ఖచ్చితంగా సంఖ్యాత్మకంగా కొలవలేకపోయినా పరిమాణాత్మకంగా ఎదుగుదల లేదా తరుగుదలను గమనించగలుగుతాం.

గుణం పరిమాణం ఒకే వస్తువుయొక్క యిరు పార్శ్వాలను తెలియజేస్తాయి. గుణం ఎప్పుడూ ఏదో ఒక పరిమాణంలోనే వుంటుంది. నీరు అనేది ఒక ద్రవం. ద్రవస్థితి దాని గుణం. అయితే నీరు ఎప్పుడైనాగానీ ఏదో ఒక పరిమాణంలోనే వుంటుంది. అంటే నిర్దిష్టంగా యింత మొత్తంగా వుంటుంది. ఒక బొట్టు పరిమాణంలో కావచ్చు లేదా నదే కావచ్చు. ఏదేమైనా నీరు అనేది అస్థిత్వంలో వుంది అంటే ఎంతోకొంత పరిమాణంలోనే వుంటుంది. నీరు అంటే ద్రవ గుణాన్ని కలిగినదని యింతకు ముందే చెప్పుకున్నాం. అంటే నీరే కాదు ప్రపంచంలో అస్థిత్వంలో వున్న ఏదైనాగానీ పరిమాణాన్ని గుణాన్ని రెంటినీ కలిగే వుంటుంది. అయితే రెంటికీ ఒక ముఖ్యమైన తేడాను గుర్తించాలి. వస్తువుయొక్క అస్థిత్వంతో గుణం ముడిపడి వున్నంత సన్నిహితంగా పరిమాణం ముడిపడి వుండదు. అందువలన పరిమాణంలో మార్పులు వచ్చినప్పుడల్లా వస్తువు స్థితిలో మార్పులు రావు. అంటే వస్తువు అదేస్థితిలో వుండగానే పరిమాణంలో మార్పులు సంభవిస్తుంటాయి. నీటిని వేడి చేసినపుడు నీటి ఉష్ణోగ్రత పెరుగుతుంది. అంటే నీటి ఉష్ణోగ్రత పరిమాణాత్మక మార్పుకు గురవుతుంది. కానీ నీటి ద్రవస్థితిలో మార్పు రాదు. అంటే పరిమాణాత్మక మార్పుల వలన వస్తువు స్థితిలో మార్పు రాదు. అయితే పరిమాణంలో మార్పులు ఒక దశవరకూ జరిగిన తరువాత, అది గుణంలో మార్పుకు, వస్తువు స్థితిలో మార్పుకు దారితీయక తప్పదు. దీనినే పరిమాణం గుణంగా పరివర్తన చెందడమని అంటాం. అభివృద్ధి, యిలా పరిమాణం గుణంగా పరివర్తన చెందే క్రమంలోనే జరుగుతుంది.

నీరు $0^{0}$ c దగ్గర ఘనీభవిస్తుందనీ, $100^{0}$ c వద్ద వాయురూపం పొందుతుందనీ





తరగతి నుండి ఎగువ తరగతికీ, సరళ నిర్మాణం నుండి సంక్లిష్ట నిర్మాణానికీ, క్రింది దశనుండి పై దశకూ తీసుకుపోయే మార్పు లేదా చలనమని అర్థం. విత్తనంలోనే మొక్క సూక్ష్మ రూపంలో వుండి ఎదగడం ద్వారా మొక్క అవుతుందనే రీతిలో జడతర్కం వాదిస్తుంది. కానీ వాస్తవానికి విత్తనంలో మొక్క సూక్ష్మ రూపంలో వుండదు. విత్తనం నుండే మొలకెత్తినప్పటికి మొక్క గుణాత్మకంగా విత్తనం కంటే భిన్నమైనది. విత్తనం మొక్క మొలకెత్తే క్రమంలో ఆ వస్తువు ఒక నూతనమైన ఉన్నత దశకు చేరుతుంది. దీనినే అభివృద్ధి అంటాము. ఇలా అభివృద్ధి చెందే క్రమంలో వస్తువులో జరిగే అంతర్గత మార్పులు తిరిగి మరల్చరానివి. విత్తు నుండి మొలకెత్తిన మొక్క తిరిగి విత్తుగా మారగలుగుతుందా? అంటే అభివృద్ధి జరిగే క్రమంలో వస్తువు అంతర్గత నిర్మాణంలో తిరిగి వెనక్కు మరల్చరాని మార్పులు సంభవిస్తాయి. ఆ వస్తువు నూతన ధర్మాలను, గుణాలను సంతరించుకుంటుంది.

అభివృద్ధి సూటిగా సాఫీగా జరిగే పురోగమనం మాత్రమే కాదనీ, పురోగమన తిరోగమనాలతో కూడిన సంక్లిష్ట చలనమనీ మార్క్సిస్టు గతితర్కం భావిస్తుంది. మొత్తంగా ప్రపంచం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అంటున్నామంటే దానర్థం, పురోగమన తిరోగమనాలతో కూడిన చలనంలోనే అది మొత్తంగా చూస్తే అభివృద్ధి చెందుతుంది.

సమాజాభివృద్ధి క్రమం కూడా సూటిగా సాఫీగా జరిగేదికాదు. అభివృద్ధి నిరోధక పాలకవర్గాలకూ అభివృద్ధికర విప్లవకర వర్గాలకూ మధ్య పోరాటం ఎప్పుడూ గెలుపు - ఓటమి - గెలుపు క్రమంలోనే సాగుతుంది. ప్రజాస్వామిక విప్లవాల చరిత్రా, ప్రపంచ సోషలిస్టు విప్లవ చరిత్రా కూడా ఆ విషయాన్ని స్పష్టంగా వెల్లడి చేస్తున్నాయి. బూర్జువావర్గపు పాలనా, పెట్టుబడిదారీ విధానమూ స్థిరపడడానికి ఇంగ్లండులో దాదాపు వంద సంవత్సరాల కాలం పట్టిందనీ, యీ కాలంలో ఫ్యూడల్, బూర్జువా వర్గాల మధ్య అధికారం చేతులు మారిందనీ గుర్తుంచుకోవాలి. అయితే గెలుపు - ఓటమి - గెలుపు క్రమంలో సాగే సామాజిక విప్లవ పరివర్తనలో అభివృద్ధికర శక్తులే అంతిమ విజయాన్ని సాధిస్తాయనడం నిస్సందేహం. అలాగే పెట్టుబడిదారీ విధానం నుండి కమ్యూనిజానికి జరిగే పరివర్తన కూడా సుదీర్ఘమైనదిగానూ, గెలుపు - ఓటమి - గెలుపు అనే క్రమంలో సాగేదిగానూ వుంటుంది.

ఏదేమైనప్పటికీ ప్రకృతి, సమాజమూ, మానవుని ఆలోచనా క్రమాలు మొత్తంగా చూసినప్పుడు అభివృద్ధి దిశగానే సాగుతాయి. గడచిపోయిన అభివృద్ధి దశలను పునరుద్ధరించడం అసాధ్యం. రష్యా చైనాలలో పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరణ జరిగిన విషయం మనకు తెలుసు. మరి యిది గడచిపోయిన సామాజికాభివృద్ధి దశకు తిరోగమించడం కాదా ? సోషలిజం అంటే పెట్టుబడిదారీ విధానం కమ్యూనిజంగా పరివర్తన చెందే సంధి దశ మాత్రమే. అంతేగానీ దానికదే ఒక నూతన సామాజికాభివృద్ధి దశ కాదు. ఏ సమాజమైనా పరివర్తన దశలో వున్నప్పుడు ఆ దశ అంతటా అభివృద్ధి నిరోధక అభివృద్ధికర శక్తుల మధ్య పోరాటం జరుగుతూనే వుంటుంది. ఆ క్రమంలో గెలుపు ఓటములు సంభవిస్తూనే వుంటాయి. అందువలన రష్యా చైనాలలో పెట్టుబడిదారీ పునరుద్ధరణ జరగడమనేది కమ్యూనిజం నుండి తిరిగి పెట్టుబడిదారీ విధానానికి సమాజం తిరోగమించడం కాదు. అది, పెట్టుబడిదారీ విధానం కమ్యూనిజంగా పరివర్తన చెందే క్రమంలో సంభవించిన తాత్కాలిక ఓటమి,

తిరోగమనం మాత్రమే.

పాతది నశించిపోయి, కొత్తది అస్తిత్వంలోకి రావడం అనే క్రమంలో అభివృద్ధి జరుగుతుంది. ఈ క్రమం అనంతంగా కొనసాగుతూనే వుంటుంది. పాతదాన్ని రద్దుచేసి కొత్తది ముందుకు రావడం అభివృద్ధి చెందడం అనేదాన్ని ఏదీ ఆపలేదు. అయితే పరిణామ క్రమంలో కొత్తది పాతదిగా మారుతుందనే విషయాన్ని దృష్టిలో వుంచుకోవాలి. కొత్తదీ అంటే, అభ్యుదయకరమైనది, అజేయమైనది. అయినప్పటికీ మొదట్లో అది బలహీనంగానే వుంటుంది. కొన్ని సందర్భాలలో అసలు గుర్తింపరానిదిగా కూడా వుండవచ్చును. పాతది బలమైనదిగా అజేయమైనదన్నట్టుగా అనిపిస్తుంది. కానీ, కాలక్రమేణా అది క్షీణించి నశించక తప్పదు, కొత్తది బలం సంతరించుకుని ఎదుగుతుంది, అభివృద్ధి చెందుతుంది. ఇంతకుముందు మనం చెప్పుకున్న విత్తనం - మొక్క ఉదాహరణనే తీసుకుంటే, మొలకెత్తిన మొక్క నూతనమైనది. అది త్వరత్వరగా ఎదుగుతూ అభివృద్ధి చెందుతుంది. అయితే క్రమంగా ఒకప్పటి నూతనమైన అంశమే పాతదిగా మారి పోతుంది. అది పంటను యిచ్చిన తరువాత క్షీణించిపోయి నశించి పోతుంది. అప్పుడు నూతనమైనదిగా వున్న విత్తనాలు మొలకెత్తే క్రమంలో పాతవిగా మారి నశించి పోతాయి. ఇలా కొత్తది పుట్టి పెరుగుతూ పాతది క్షీణించి నశించిపోతూ వుండే క్రమంలోనే అభివృద్ధి సాగుతుంది.

ప్రతీఘాతుక పాలకవర్గాలు నేడు విప్లవ శక్తులకన్నా అత్యంత ప్రబలమైనవిగా వున్నమాట నిజమే. అయితే అవి కాలంచెల్లిన వర్గాలు, నశించిపోయే క్రమంలో వున్న వర్గాలు, అవి సామాజిక అభివృద్ధి క్రమానికి గుదిబండగా వున్న వర్గాలు. మరోవంక నూతన చారిత్రక శక్తిగా ముందుకొచ్చిన కార్మికవర్గం నాయకత్వంలోని పీడిత ప్రజానీకం - విప్లవశక్తులు నేడు బలహీనంగానే వున్నా అవి ప్రగతిశీలమైనవి, నూతనమైనవి, దినదిన ప్రవర్ధమానమయ్యే క్రమంలో వున్నవి. అందువలన నేడు బలహీనంగా వున్న యీ విప్లవశక్తులే బలమైనవిగా మారడమూ, నేడు ప్రబల శక్తులుగా వున్న ప్రతీఘాతుక వర్గాలను అవి కూలదోయడమూ, విప్లవం విజయవంతం కావడమూ అనివార్యం. అది మానవుల యిష్టాయిష్టాలతో ప్రమేయంలేని సామాజికాభివృద్ధి ధోరణి ఫలితం.

అభివృద్ధి గురించిన ఈ గతితార్కిక భావన ప్రత్యేకించి విప్లవ కార్యాచరణలో కీలకమయినదిగా వుంటుంది. సామాజికాభివృద్ధి దశలనూ, విప్లవోద్యమం అభివృద్ధిలోని దశలనూ ఎప్పటికప్పుడు గుర్తించడం, ఆయా దశలకు సంబంధించిన సరియైన కార్యాచరణను రూపొందించుకోవడం విప్లవ విజయానికి కీలకమైనదిగా వుంటుంది.

## గతితార్కిక నియమాలు

గతితర్కమంటే ప్రపంచంలోని సార్వత్రిక సంబంధాలనూ, అభివృద్ధి నియమాలనూ అధ్యయనం చేసే శాస్త్రమని తెలుసుకున్నాం. గతితార్కిక నియమాలు ఆ సార్వత్రిక సంబంధాలనూ, అభివృద్ధి నియమాలనూ వ్యక్తం చేస్తాయి. గతితర్కపు ప్రాథమిక నియమాలు మూడు. అవి:





**1. పరిమాణం గుణంగా, గుణం పరిమాణంగా పరివర్తన చెందడమనే నియమం:** పరిమాణం గుణంగా గుణం పరిమాణంగా పరివర్తన చెందే క్రమంలోనే ప్రపంచం నిరంతరం మార్పు చెందుతున్నది అని యీ సూత్రం వివరిస్తుంది. అభివృద్ధి సాఫీగా జరిగే క్రమం కాదు. అభివృద్ధి గుణాత్మకంగా ఒక దశనుండి మరొక దశకు వేసే గంతు ద్వారా జరుగుతుంది.

**2. వైరుధ్య నియమం:** ప్రపంచంలోని చలనం, మార్పు, అభివృద్ధికి మూలం విరుద్ధాంశాల మధ్య ఐక్యతా ఘర్షణేనని యీ సూత్రం తెలియజేస్తుంది.

**3. అభావం అభావం చెందుటనే నియమం:** అభివృద్ధి శంఖావర్త క్రమంలో సాగుతుంది. అంటే ఒక్కొక్క అభివృద్ధి దశగుండా సాగే కొద్దీ అది వున్నతదశకు పోతూ వుంటుంది. అంతేకాదు అభివృద్ధి క్రమం ఒక సంక్రమణాన్ని పూర్తిచేసిన ప్రతిసారీ అది పైదశకు చేరడమే కాదు విశాలమవుతుంది. ఇలా వరుసగా ఒకదాని పైన ఒకటిగా వుండే అభివృద్ధి దశలలో, పైదశలో క్రింది దశల లక్షణాలు కొన్ని పునరావృతమవడం కనబడుతుంది. ఈ అంశాన్ని అభావం అభావం చెందడం అనే నియమం వివరిస్తుంది.

## పరిమాణాత్మక మార్పు గుణాత్మక మార్పుగా పరివర్తన చెందడమనే నియమం

ఈ ప్రపంచంలో ప్రతిదీ నిరంతరమూ మార్పు చెందుతుంటుందని చెప్పుకున్నాం. మనకు కనబడే మార్పులలో కొన్ని పరిమాణంలోని మార్పులుగా, మరికొన్ని గుణంలోని మార్పులుగా గుర్తించాం. పరిమాణాత్మక మార్పులు గుణాత్మక మార్పులుగా, గుణాత్మక మార్పులు పరిమాణాత్మక మార్పులుగా పరివర్తన చెందుతుంటాయని యీ నియమం చెబుతుంది. అంతేకాదు, వస్తువు అభివృద్ధి అంటే ఒక దశ నుండి మరొక ఉన్నత దశకు చేరడం ఎల్లప్పుడూ ఒక గుణాత్మక మార్పు ద్వారానే సంభవిస్తుందని కూడా యీ నియమం చెబుతుంది.

ముందుగా పరిమాణం, గుణం అనే భావనలను అర్థం చేసుకునే ప్రయత్నం చేద్దాం. మనచుట్టూ వున్న ప్రపంచంలో అసంఖ్యాకంగా వస్తువులున్నాయి. అవన్నీ అత్యంత వైవిధ్య పూరితమైనవని అంటున్నాం. అంటే అవన్నీ ఒకేవిధమైనవి కావనీ అవి వేరువేరు రకాలైన వస్తువులనీ గుర్తిస్తున్నాం. వేరువేరు రకాలైన వస్తువులంటే వేరువేరు గుణాలు కలిగినవని అర్థం.

ఇంతకూ గుణం అంటే ఏమిటి? ఏ వస్తువుకైనా కొన్ని ధర్మాలుంటాయి. లోహం అంటే ఏమిటి? సాగే ధర్మం, విద్యుద్వాహక (విద్యుచ్ఛక్తిని ప్రవహించనిచ్చే) ధర్మం, మెరిసే ధర్మం వంటికొన్ని ధర్మాలు కలిగిన ఘన పదార్థాలను లోహాలుగా పరిగణిస్తాం. కాబట్టి లోహమంటే కొన్ని ధర్మాల సముదాయం. ఆ పదార్థం యొక్క అంతస్సారాన్ని వ్యక్తం చేసేటటువంటి ధర్మాల సముదాయం అని అర్థం. బంగారం లోహగుణాన్ని

కుంటుంటాయి. శ్వాస ప్రక్రియలోని గాలి పీల్చుకోవడం, గాలి విడవడం అనే రెండు అంశాలు నిరంతరం ఒకదాని స్థానంలోకి మరొకటి వస్తూ వుంటాయి. ఇలా ఒకటి మరోదాని స్థానంలో ప్రవేశించే క్రమంలోనే శ్వాస ప్రక్రియ సాగుతుంది. ఇలా రెండు విరుద్ధాంశాలమధ్య ఘర్షణ నిరంతరం కొనసాగుతుంటుంది. అదే సమయంలో ఆ రెండు విరుద్ధాంశాలు ఒకే క్రమంలో, వస్తువులో కలసి సహజీవనం చేస్తుంటాయి. అంతేకాదు ఒకదాని అస్థిత్వంతో మరొకదాని అస్థిత్వం ముడిపడి వుంటుంది. విరుద్ధాంశాలు విడిగా వుండలేవు. రెండూకలసి మాత్రమే అస్థిత్వంలో వుంటాయి. అంటే విరుద్ధాంశాల మధ్య ఐక్యత వుంటుంది. విరుద్ధాంశాల మధ్య ఐక్యత ఘర్షణనే వైరుధ్యం అని అంటాం.

వస్తువులోని, క్రమంలోని అభివృద్ధికి చలనానికి మూలకారణం ఆ వస్తువులో అంతర్గతంగా వుండే వైరుధ్యాలేననీ, అంటే వస్తువులలో వుండే విరుద్ధాంశాల జంటల ఘర్షణ, ఐక్యతలే చలనం, మార్పు, అభివృద్ధులకు మూలకారణమని వైరుధ్య నియమం చెబుతుంది.

ఈ ప్రపంచమంతా వైరుధ్యాల పుట్ట. మరి అసంఖ్యాకంగా, వైవిధ్య పూరితంగా వుండే వైరుధ్యాలను ఎలా పరిశీలించాలి, ఎలా అర్ధం చేసుకోవాలి ? వైరుధ్యాల అధ్యయనానికి మావో అత్యంత శాస్త్రీయమైన పద్ధతిని రూపొందించాడు. ఆ పద్ధతిననుసరించి వైరుధ్యాలకు సంబంధించి దిగువ అంశాలను పరిశీలించవలసి వుంటుంది.

1. విరుద్ధాంశాల మధ్య ఐక్యత-ఘర్షణ
2. అంతర్గత బహిర్గత వైరుధ్యాలు
3. వైరుధ్యం యొక్క విశ్వజనీనత - ప్రత్యేకత
4. ప్రధాన వైరుధ్యం
5. వైరుధ్యంలోని ప్రధానాంశం
6. వైరుధ్యంలొ వైషమ్యానికి గల స్థానం.

### ***1. ఒక వైరుధ్యంలోని విరుద్ధాంశాల మధ్య ఐక్యత ఘర్షణ:***

విరుద్ధాంశాల మధ్య ఐక్యత అంటే ఏమిటి? ఘర్షణ అంటే ఏమిటి? ఐక్యతా ఘర్షణలలో ఏది అభివృద్ధి క్రమాన్ని నిర్ణయించేదిగా వుంటుంది? అనే అంశాలను ముందుగా తెలుసుకోవడం అవసరం.

వైరుధ్యమంటే విరుద్ధాంశాల ఐక్యత (identity), ఘర్షణ అని చెప్పుకున్నాం. పరస్పరం విరుద్ధమైనవీ, పరస్పరం నిరాకరించుకునేవీ అయిన విరుద్ధాంశాలు ఐక్యంగా (identical) వుండడం ఎలా సాధ్యమౌతుంది? ఏ పరిస్థితుల్లో సాధ్యమౌతుంది? అసలింతకీ విరుద్ధాంశాల ఐక్యత అంటే ఏమిటి?

**విరుద్ధాంశాల మధ్య ఐక్యత రెండు విషయాలను సూచిస్తుంది:**





మనకందరికీ తెలుసు. అంటే $0^0$ c తరువాతి నుండి $100^0$ c లోపు వరకూ నీటి ఉష్ణోగ్రతలో వచ్చేమార్పులు నీటి ద్రవస్థితిలో మార్పును కలిగించవు. అంటే నీటి గుణంలో మార్పును కలిగించవు. $100^0$c వరకూ ఉష్ణోగ్రతను పెంచితేనే నీరు ఆవిరవుతుంది. దీనినిబట్టి ఏం అర్ధమవుతుంది? $0^0$ c – $100^0$c లనే హద్దుల నడుమ నీరు ద్రవస్థితిలోనే వుంటుంది, సాపేక్షికంగా నిలకడగా వుంటుందని అర్ధమౌతుంది. మరోవిధంగా చెప్పాలంటే, ఆ హద్దునుమీరితే గుణాత్మక మార్పు సంభవిస్తుంది లేదా పరిమాణం గుణాల మధ్య ఐక్యత విచ్ఛిన్నమవుతుంది. నూతన స్థితిలో నూతన ప్రాతిపదికపైన తిరిగి పరిమాణం గుణాల మధ్య ఐక్యత నెలకొంటుంది.

పరిమాణం గుణంగా పరివర్తన చెందడమనే నియమాన్ని మనం సర్వత్రా గమనించగలం. రెండు ఆక్సిజన్ పరమాణువులతో ప్రాణవాయువు – $o_2$ ఏర్పడితే మూడింటితో ఓజోన్ – $o_3$ వాయువు ఏర్పడుతుంది. జ్వరం ఒక హద్దును దాటినప్పుడు ప్రాణాంతకంగా మారుతుంది. ఉత్పత్తి శక్తుల అభివృద్ధి ఒక స్థాయివరకూ చేరినప్పుడు ఉత్పత్తి సంబంధాలలో మార్పుకు దారితీస్తుంది. పార్టీ సభ్యుడు చేసే తప్పులు ఒక స్థాయివరకూ పెరిగితే అతడు పార్టీనుంచి బహిష్కరించబడతాడు. గెరిల్లాజోన్ ఒక స్థాయి వరకు వృద్ధిచెందితే స్థావర ప్రాంతంగా మారుతుంది. ఉద్యమంలోని పరిమాణాత్మక మార్పులు నిర్మాణపరమైన మార్పులకు దారితీయడం మనం అనుభవంలో చూస్తున్నదే. ఉద్యమాభివృద్ధి క్రమంలో యీ పరివర్తన కనబడుతుంది.

అయితే పరిమాణాత్మక మార్పులు సాపేక్షికంగా మెల్లగా, దీర్ఘకాలంపాటూ, అస్పష్టంగా జరిగేవిగా వుంటాయి. కాగా, గుణాత్మక మార్పులు వేగంగా, హఠాత్తుగా, సుస్పష్టంగా జరిగేవిగా వుంటాయి. పరిమాణాత్మక మార్పు క్రమక్రమంగా జరిగేది కాగా, గుణాత్మక మార్పు ఒక గంతు ద్వారా జరుగుతుంది. అభివృద్ధి క్రమంలో యీ గంతుకు చాలా ప్రాధాన్యత వుంటుంది. ఈ గంతు ద్వారానే వస్తువు లేదా సమాజం ఉన్నత దశలోకి ప్రవేశిస్తుంది.

పరిమాణం గుణం మధ్య సంబంధాన్ని ఏక పక్ష మైనదిగా పరిగణించరాదు. పరిమాణాత్మక మార్పులు గుణాత్మక మార్పులకు దారితీయడం మాత్రమే కాదు, అలా జరిగిన గుణాత్మక మార్పు తిరిగి పరిమాణంలో మార్పుకు దారితీస్తుంది. అందువలన పరిమాణం - గుణం అనే సంబంధం ఏకపక్షమైనది కాదు, ద్విముఖమైనదని, గతితార్కికమైనదని అర్ధం చేసుకోవాలి.

మన పార్టీలోని సెక్టేరియన్ పెడధోరణిని సరిదిద్దుకోవడం కోసం మనం 1973 నుంచీ కృషిచేస్తూ వచ్చాము. తప్పులనుండి గుణపాఠాలు నేర్చుకుని 1974లో ఆత్మవిమర్శనా రిపోర్టును తయారుచేసుకున్నాం, ప్రజాపునాదిని తిరిగి సమకూర్చుకుని వుద్యమాన్ని పురోగమింపజేయడానికి కృషి చేయసాగాం. ఆ కృషి 1977 నాటికి ఒక కొలిక్కి వచ్చింది. నాలుగేళ్ళుగా ప్రజాపంథాలో మనం చేపట్టిన వుద్యమ నిర్మాణ కార్యకలాపాలు 1977లో గుణాత్మక మార్పుగా పరిణమించాయి. ఈ గుణాత్మక గెంతుతో మన వుద్యమం వేగంగా

విస్తరించసాగింది, ప్రజాపోరాటాలు రాష్ట్ర వ్యాప్తంగా పెల్లుబికాయి. అంటే, ఆ గుణాత్మక మార్పు పరిమాణాత్మక వృద్ధికి దారితీసింది. ఆనాటి నుండి నేటివరకూ మన వుద్యమం అనేక గుణాత్మక మార్పుల ద్వారా అభివృద్ధి చెందుతూ వస్తున్నది.

1977-78 ప్రజా పోరాటాల వెల్లువ, 1980లో గెరిల్లాజోన్ల నిర్మాణానికి పూనుకోవడం, 1985లో మన పోరాటం ప్రధానంగా రాజ్య వ్యతిరేక పోరాటంగా పరివర్తన చెందడం, 1988లో ఉత్తర తెలంగాణ, దండకారణ్యాలలోని ఉద్యమం గెరిల్లాజోన్ ప్రాథమికదశలో ప్రవేశించి  ఉన్నతదశకు సన్నాహాలు చేసే దశకు చేరుకోవడం- ఇవి 1977 నుండి మన పార్టీ చరిత్రలోని కీలకమైన గుణాత్మక మార్పులు, గెంతులు, ఎప్పటికప్పుడు పరిమాణాత్మక మార్పులు గుణాత్మక మార్పుల దశకు చేరుకోవడాన్ని సకాలంలో గుర్తించి ఉద్యమాన్ని గుణాత్మకమైన మలుపులను తిప్పడంలో మన పార్టీ చేసిన చైతన్యయుతమైన నాయకత్వ కృషి కారణంగానే 1977 నుండి నేటివరకూ మన వుద్యమం విస్తరిస్తూ, అభివృద్ధి చెందుతూ వస్తున్నది.

ఉద్యమంలోని పరిమాణాత్మక ఎదుగుదల ఒకస్థాయికి చేరి గుణాత్మక మార్పుల దశకు చేరినప్పుడు నాయకత్వం చైతన్యయుతంగా వుద్యమాన్ని ఆ మలుపు తిప్పి పై దశకు తీసుకుపోవలసి వుంటుంది. అలా చేయలేక పోయినట్లయితే వుద్యమం మొదట ప్రతిష్టంభనకు గురౌతుంది. అటుపిమ్మట మన అభీష్టాలకు వ్యతిరేకంగానే, తిరోగమన మార్గంలో గుణాత్మక మార్పును పొంది దెబ్బతిని పోవడానికి(పరిమాణాత్మక తగురుదల) దారితీస్తుంది. ఇలాంటి పరిమాణం-గుణం-పరిమాణం పరివర్తనకు సి.పి.రెడ్డి పార్టీ చక్కటి వుదాహరణగా నిలుస్తుంది. ఆ పార్టీ మనకన్నా దాదాపు దశాబ్దం ముందుగానే అటవీ ప్రాంతంలో దళాలను నిర్మించి పని ప్రారంభించింది. ఆ పార్టీ పునాదీ, వుద్యమమూ, ప్రజల పోరాటచైతన్యమూ పెరిగే క్రమంలో వుద్యమం గుణాత్మక మలుపును(గుణాత్మక మార్పుల దశకు) చేరుకున్నప్పటికీ ఆపార్టీ నాయకత్వం వుద్యమాన్ని గుణాత్మకంగా మలుపు తిప్పడంలో వున్నత దశకు తీసుకుపోవడంలో విఫలమౌతూ వచ్చింది. ప్రతిఘటనా పోరాటం పేరిట వుద్యమాన్ని ప్రతిష్టంభనకు గురిచేయడానికి సిద్ధపడింది. ఫలితంగా పరిమాణం-గుణాల వస్తుగత సంబంధం తనంతట తానుగానే తిరోగమన దిశగా గుణాత్మక మార్పు తీసుకున్నది. ఫలితంగా ఆ పార్టీ అంతకు ముందువరకూ తాను నిర్మించుకున్న ప్రజాపునాదిని కోల్పోసాగింది, వుద్యమాన్ని విస్తరింపజేయలేకపోగా చిన్నాభిన్నం చేసుకుని వెనుక పట్టు పట్టించింది.

ఏ స్థాయిలోని నాయకత్వమైనాగానీ ఆయా స్థాయిలలో వుద్యమంలో వస్తున్న పరిమాణాత్మక మార్పులను (ఎదుగుదల కావచ్చు తరుగుదల కావచ్చు) ఎప్పటికప్పుడు గమనిస్తూ వుండాలి. పరిమాణాత్మక మార్పులు గుణాత్మక మార్పులుగా పరిణమించడం మన యిష్టాయిష్టాల పైనగానీ, మనం గుర్తించడం గుర్తించలేకపోవడం పైనగానీ ఆధారపడి వుండదని ఎన్నటికీ విస్మరించరాదు.

పార్టీలోని తప్పులనుగానీ, పార్టీ సభ్యులు చేసే తప్పులనుగానీ సరిదిద్దే ప్రయత్నాలు చేయకపోతే తప్పులు పెరిగిపోతుంటాయి. ఈ పరిమాణాత్మక మార్పు నిరాటంకంగా





సాగితే గుణాత్మకమైన మార్పుకు దారితీయక తప్పదు. అందువలన పార్టీలోగానీ, పార్టీ సభ్యులలోగానీ వ్యక్తమయ్యే తప్పులను ఎప్పటికప్పుడు గుర్తించి సరిదిద్దే ప్రయత్నాలు చేయాలి. ఈ ప్రయత్నాలు మనం సకాలంలో చేయాలి. అంటే పరిమాణం గుణంగా మారకముందే మనం తప్పులను సరిదిద్దుకునే కృషి చేయాలి.  అందువల్లనే లెనిన్ ఒక విప్లవ పార్టీ తాను చేసే తప్పుల పట్ల అనుసరించే వైఖరే (తప్పులను నిర్భయంగా బహిరంగంగా గుర్తించి సరిదిద్దుకోవడానికి ప్రయత్నించడమనే వైఖరి) దాని విప్లవ తత్వానికి గీటురాయిగా  పరిగణించాడు.

పరిమాణాత్మక మార్పు ఏ “హద్దు” వద్ద గుణాత్మక మార్పుకు దారితీస్తుందో ఆ స్థానాన్ని “నోడల్ పాయింట్” అంటారు. ఈ నోడల్ పాయింట్స్‌ని గుర్తించడానికి సామాజిక విప్లవ కార్యాచరణలో అత్యంత కీలకమైన ప్రాధాన్యత వున్నది. పరిమాణం గుణంగా పరివర్తనచెందే నోడల్‌పాయింట్స్‌ను ముందుగానే గుర్తించి చైతన్యయుతంగా నాయకత్వ పాత్రను నిర్వహించడం ద్వారానే పార్టీ వుద్యమాన్ని అభివృద్ధి చేయగలుగుతుంది, కాపాడుకోగలుగుతుంది. లేనట్లయితే వుద్యమం ప్రతిష్టంభనకూ, యాదృచ్ఛికతకూ గురై దెబ్బతింటుంది.

## వైరుధ్య నియమం

ఈ ప్రపంచంలో వున్న సకల వస్తువుల, క్రమాల అభివృద్ధికి చలనానికి ప్రధాన మూలకారణం ఆ వస్తువులలోని లేదా క్రమాలలోని వైరుధ్యాలేనని యీ నియమం చెబుతుంది.

వైరుధ్య నియమం లేదా విరుద్ధాంశాల మధ్య ఐక్యత ఘర్షణ నియమం మార్క్సిస్టు గతితర్కపు ప్రాథమిక నియమాలలో అతిముఖ్యమైనది. వైరుధ్య నియమాన్ని గతితర్కం యొక్క అంతస్సారంగా లెనిన్ పేర్కొన్నాడు. మావో మొత్తంగా ప్రపంచంలోని గతితార్కిక చలనం, అభివృద్ధులనూ, అంతస్సంబంధాలనూ వైరుధ్యాల విశ్లేషణ ద్వారా వివరించాడు.

ఇంతకూ వైరుధ్యం అంటే ఏమిటి? వైరుధ్య నియమం ఏం తెలియజేస్తుంది? జాగ్రత్తగా పరిశీలిస్తే ఈ ప్రపంచంలో ఒకటిగా కనిపించేది ప్రతిఒక్కటీ కూడా నిజానికి రెండు విరుద్ధాంశాల కలయిక అని అర్ధమౌతుంది. పరమాణువులోని ఎలక్ట్రాన్లూ ప్రోటాన్లూ; మన శ్వాస ప్రక్రియలోని ఉచ్ఛ్వాస నిశ్వాసాలూ, హృదయ స్పందనలోని సంకోచ వ్యాకోచాలూ, నడకలోని చలన నిశ్చలనాలూ; గ్రహాలమధ్య ఆకర్షణ, వికర్షణ; వ్యక్తిత్వంలోని మంచి, చెడూ; సమాజంలోని వర్గాలూ - భూస్వాములు రైతాంగమూ, పెట్టుబడిదారులు కార్మికులూ; సామ్రాజ్యవాదం, వలసలూ; యుద్ధం, శాంతి; పార్టీలో రెండు పంథాలు, విమర్శ, ఆత్మవిమర్శ. ఇలా అస్థిత్వంలో వున్న ఏ వస్తువులోనైనా క్రమంలోనైనా మనం విరుద్ధాంశాలను లేదా వైరుధ్యాలను  కనుగొనగలం.

ఈ రెండు విరుద్ధాంశాలూ ఒకదానికొకటి పూర్తిగావిరుద్ధమైనవిగా వుంటాయి. ఒకదాని స్థానంలోకి ఒకటి రావడానికి నిరంతరం ఘర్షిస్తుంటాయి. అలా స్థానాలను మార్చు

వాటి సాపేక్షిక స్థిరత్వం ఐక్యత భగ్నం అవుతాయి. అటుపిమ్మట తిరిగి కొత్త ప్రాతిపదికపై వాటి మధ్య ఐక్యత సాపేక్షిక స్థిరత్వం నెలకొంటాయి, ఘర్షణ కొనసాగుతుంది. చివరికి వైరుధ్యం గుణాత్మక మార్పుల దశలోనే రెండు విరుద్ధాంశాలూ ఒకదానినొకటి నిరాకరించుకునే, అభావం చెందించుకునే క్రమంలో పరిష్కారమౌతుంది.

దీర్ఘకాలంగా మన పోరాట ప్రాంతాలుగా వున్న ఏరియాలలోని పలు విడి విడి గ్రామాలలో ఒక్కోదశలో మనం (పీడిత రైతాంగం) పైచేయి సాధించడం, ఒక్కోదశలో శతృవు (భూస్వామ్యం) పైచేయి సంపాదించడం జరుగుతూవస్తున్న విషయం మనకు తెలిసిందే. ఇది విరుద్ధాంశాలు తమ వ్యతిరేకాంశాలుగా మారడం తప్ప వేరుకాదు. ఈ క్రమం మొత్తంగా భూస్వామ్య వ్యవస్థ అనే ఎంటిటీ అంతరించిపోయే లోగా అనేకసార్లు జరుగుతూనే వుంటుంది. అంటే భూస్వామ్య వ్యవస్థ చట్రంలోపలే రైతాంగం భూస్వాముల సహనివాసం లేదా ఐక్యత కొన్ని పరిస్థితులలో భగ్నమౌతున్నది, తిరిగి నెలకొంటున్నది. ఐక్యత నెలకొనడం భగ్నం కావడమనేది యీ రెండు విరుద్ధాంశాల ఘర్షణ ఫలితమే. స్థానాల మార్పిడి జరిగిన ప్రతిసారీ ఐక్యత ఒక నూతన ప్రాతిపదికపై నెలకొంటుంది.

పార్టీలోని భిన్నాభిప్రాయాల విషయంలో, పంథాల మధ్య పోరాటంలో కూడా విరుద్ధాంశాల ఐక్యతాఘర్షణల గతితర్కాన్ని చూద్దాం. 1917 ఫిభ్రవరి విప్లవం తరువాత కొనసాగుతున్న విప్లవ పరిస్థితిని వుపయోగించుకుని విప్లవాన్ని కొనసాగించి సోషలిస్టు విప్లవాన్ని విజయవంతం చేయాలన్న పంథాను లెనిన్ రూపొందించిన విషయం మనకు తెలిసినదే. అయితే లెనిన్ పంథా మొదట మైనారిటీ అభిప్రాయం మాత్రమే. కానీ ఆతరువాత కొద్దికాలంలోనే ఈ మైనారిటీ పంథా కాస్తా తన వ్యతిరేకాంశమైన మెజారిటీ పంథాగా మారింది. ఇది ఎలా సాధ్యమైంది? చర్చలు, సంప్రదింపులు, వాదోపవాదాలు, నచ్చజెప్పుకోవడాలతో కూడిన మార్క్సిస్టు లెనినిస్టు రెండు పంథాల మధ్య పోరాటం ద్వారానే యిది జరిగింది. అటుపిమ్మట ఆచరణలో (అక్టోబర్ విప్లవం) అది సరైనదని రుజువు కావడంతో ఆ వైరుధ్యం పరిష్కారమైపోయింది. అంటే ఆ విషయం పైన రెండు భిన్నాభిప్రాయాలు అంతరించిపోయాయి. కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రం ప్రాతిపదికపైన పార్టీలో రెండు పంథాలమధ్య ఐక్యత నెలకొంటుంది. (మెజారిటీ పంథాను మైనారిటీ అమలు చేస్తుంది). అయితే రెండు పంథాలుగానీ వాటిమధ్య పోరాటంగానీ అప్పుడే అంతరించి పోవు. ఆచరణ అనే గీటురాయిపై ఏది సరయిన పంథానో రుజువయిన తరువాతనే రెండు పంథాలు వాటి మధ్య పోరాటం అంతరించిపోతాయి. ఈలోగా ఐక్యత భగ్నమౌతూనే వుంటుంది. కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలకనుగుణంగా పార్టీలో జరిగే చర్చలలో, ప్రత్యేకించి కాంగ్రెస్‌లు ప్లీనాలలో యీ ఐక్యత భగ్నమౌతూనే వుంటుంది. నూతన ప్రాతిపదికపై తిరిగి ఐక్యత నెలకొంటూనే వుంటుంది. అయితే ఘర్షణ మాత్రం రెండు పంథాలు తలెత్తిన నాటినుండి అవి అంతరించిపోయే వరకూ కొనసాగుతూనే వుంటుంది. అందువల్లనే విరుద్ధాంశాలమధ్య ఘర్షణ నిత్యమనీ, ఐక్యత సాపేక్షికం, తాత్కాలికం అనీ అంటాం. **విరుద్ధాంశాల ఐక్యతలోనే ఘర్షణ వుందనీ ఆ ఘర్షణే వస్తువు పరిణామానికి, అభివృద్ధికి మూలమని గుర్తించాలి.**

## *2. అంతర్గత బహిర్గత వైరుధ్యాలు:*





1) ఒక వైరుధ్యంలోని రెండు విరుద్ధాంశాలూ ఒకే ఎంటిటీలో లేదా క్రమంలో సహనివాసం చేస్తుంటాయి. ఇక్కడ సహనివాసం అంటే కేవలం కలిసి వుండడం అని మాత్రమే అర్ధం కాదు. ఒకదాని వునికికి మరొకదాని వునికి షరతుగా వుండే విధంగా సహనివాసం చేస్తుండడమని అర్ధం. రెండు విరుద్ధాంశాలూ వాటి మనుగడ కోసమై ఒకదానిపై ఒకటి ఆధారపడి వుంటాయి, ఒక విరుద్ధాంశం వుండడమంటే రెండవది కూడా వుండడమనీ, ఒక విరుద్ధాంశం లేకుండా పోవడమంటే రెండవది కూడా లేకుండాపోవడమని అర్ధం. ఇలా ఎంతమాత్రమూ ఒకదానినుండి మరొకటి ఏకాంతంగా విడివడి వుండడానికి అవకాశంలేని ఆ రెండు విరుద్ధాంశాలూ ఒకే క్రమంలో లేదా ఎంటిటీ (శాల్తీ)లో సహనివాసం చేస్తుంటాయి.

ఉదాహరణకు, శ్వాస ప్రక్రియనే తీసుకుందాం. ఉచ్ఛ్వాసం(గాలి పీల్చడం), నిశ్వాసం(గాలి విడవడం) అనేవి రెండూ పరస్పర విరుద్ధమైన చర్యలు. శ్వాస ప్రక్రియ జరుగుతున్నదంటే గాలి పీల్చుకోవడం, విడవడం రెండూ జరుగుతున్నాయనే అర్ధం. ఒకటి వుండి రెండవది లేకుండా పోవడమనేది అసంభవం. ఒకటి లేకుండా పోవడమంటే రెండవది కూడా లేకుండా పోవడమే అవుతుంది. గాలి పీల్చుకోవడం ఆగిపోవడం అంటే విడవడం కూడా ఆగిపోవడమని అర్ధం. ఆ రెండు విరుద్ధాంశాలూ (ఉచ్ఛ్వాస నిశ్వాసాలు) అంతవరకూ ఏ ఎంటిటీలో సహనివాసం చేస్తూవచ్చాయో ఆ ఎంటిటీనే (శ్వాస ప్రక్రియ) మొత్తంగా లేకుండా పోవడమని అర్ధం.

అలాగే మనం నడిచేటప్పుడు ఒక కాలు నేలమీద వుంచి రెండో కాలు ముందుకు వేస్తాం. అంటే ఆ క్షణంలో ఒక కాలు కదలకుండా వుంటె మరో కాలు కదులుతుంది. ఆ తదుపరి క్షణంలో అంతకు ముందు కదిలిన కాలు కదలకుండా వుంటే, అంతకుముందు కదలకుండా వున్న కాలు యిప్పుడు ముందుకు కదులుతుంది. నడక ద్వారా మనం చలిస్తుంటాం. అయితే నడక అనే యీ క్రమం చలన నిశ్చలన స్థితుల మధ్య వైరుధ్యం ద్వారానే సాగుతుంది. ఒక్కొక్క అడుగులోనూ విరుద్ధాంశాలు ఒకదాని స్థానంలోకి మరొకటి ప్రవేశిస్తుంటాయి.

పెట్టుబడిదారుడు, కార్మికుడు పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధం అనే ఎంటిటీలోని విరుద్ధాంశాలు. పెట్టుబడిదారులున్నంతకాలం అదనపు విలువ దోపిడికి గురయ్యే శ్రామికులైన కార్మికులు వుంటారు. అలాగే వేతన కార్మికులున్నారంటే పెట్టుబడిదారులు కూడా వున్నారనే అర్ధం(శ్రమశక్తిని అమ్ముకుని జీవించే శ్రామికులను కార్మికులంటారని గుర్తుంచుకోవాలి. శ్రమశక్తిని అమ్ముకునే వాళ్ళున్నారంటే కొనేవాళ్ళు-పెట్టుబడిదారులు కూడా వుంటారనే అర్ధం). ఈ రెండు విరుద్ధాంశాలూ రద్దవడమంటే ఆ ఎంటిటీ – పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధం రద్దయిపోవడమే.

2) పరస్పర విరుద్ధమైన యీ రెండు విరుద్ధాంశాలూ కొన్ని నిర్దిష్ట పరిస్థితులలో ఒకటి మరొకటిగా అంటే తన వ్యతిరేకాంశంగా రూపాంతరం చెందుతాయి. లేదా ఒకదాని స్థానంలోకి మరొకటి ప్రవేశిస్తాయి. విరుద్ధాంశాల మధ్య ఐక్యతకు సంబంధించిన రెండవ

పార్శ్వం యిది.

పైనచెప్పిన ఉదాహరణనే చూద్దాం. శ్వాస ప్రక్రియలోని విరుద్ధాంశాలు నిరంతరం వాటి స్థానాలను మార్చుకోవడం స్పష్టంగా కనబడేదే. క్షణక్షణమూ ఉచ్ఛ్వాసం స్థానాన్ని నిశ్వాసమూ, నిశ్వాసం స్థానాన్ని ఉచ్ఛ్వాసమూ ఆక్రమిస్తూ వుంటాయి. ఈ స్థానాల మార్పిడి శ్వాస కొనసాగినంతకాలం అవిచ్ఛిన్నంగా నిరంతరాయంగా సాగుతూనే వుంటుంది.

మరి, పెట్టుబడిదారులు, కార్మికులు కూడా అలాగే స్థానాలు మార్పిడి చేసుకుంటున్నారా? తమ వ్యతిరేకాంశాలుగా మారుతున్నారా? పైన చెప్పిన ఉదాహరణలో వలే క్షణక్షణమూ జరగకపోయినా యీ విషయంలో కూడా స్థానాల మార్పిడి జరుగుతూనే వుంటుంది. సోషలిస్టు విప్లవానంతరం నేడు పాలకవర్గంగా వున్న పెట్టుబడిదారీ వర్గం పాలించబడే వర్గంగా మారుతుంది, నేడు పాలించబడే వర్గంగా వున్న కార్మిక వర్గం పాలక వర్గంగా మారుతుంది. చైనా, రష్యాలలో పెట్టుబడిదారీ పునరుద్ధరణకు ముందువరకూ పాలకవర్గంగా వున్న కార్మికవర్గం పాలించబడే వర్గంగానూ, పాలించబడే వర్గంగా వున్న పెట్టుబడిదారీవర్గం పాలక వర్గంగానూ స్థానాల మార్పిడి జరగడమూ, విరుద్ధాంశాలు వాటి వ్యతిరేకాంశాలుగా మారిపోవడమూ మన కళ్ళముందే జరిగిన పరిణామాలు.

**విరుద్ధాంశాల మధ్య ఐక్యత అంటే విరుద్ధాంశాలు తమ మనుగడకోసమై ఒకదానిపై ఒకటి ఆధారపడివుంటూ ఒకే ఎంటిటీలో సహనివాసం చేయడమూ, కొన్ని నిర్దిష్ట పరిస్థితులలో అవి వాటి వ్యతిరేకాంశాలుగా రూపాంతరం చెందడమూ అని గుర్తుంచుకోవాలి.**

ఇక విరుద్ధాంశాల మధ్య ఘర్షణను పరిశీలిద్దాం. ఒక ఎంటిటీలో రెండు విరుద్ధాంశాలున్నాయని అంటున్నామంటేనే ఆ రెంటిమధ్యా ఘర్షణ వున్నదని అర్థం. అవి పరస్పరం విరుద్ధమైనవి అని ఏ అర్థంలో అంటున్నాం? ఆ రెండు విరుద్ధాంశాలు ఒకదానినొకటి పూర్తిగా విరుద్ధ స్వభావాన్ని కలిగివుండడం మాత్రమే కాదు, అవి ఒకదాని స్థానాన్ని మరొకటి ఆక్రమించడం కోసమై నిరంతరం పెనుగులాడుతుంటాయనీ, ఒకదానినొకటి నిరాకరించుకుంటాయనీ, ఒకదానినొకటి అభావం చెందించుకుంటాయనీ అర్థం. దీనినే విరుద్ధాంశాల ఘర్షణ అంటాం. ఈ ఘర్షణ కారణంగానే రెండు విరుద్ధాంశాలూ ఒకదానినొకటి ప్రభావితం చేసుకుంటాయి, మార్పుకు గురవుతాయి. ఆ వస్తువులోని క్రమంలోని చలనానికీ, అభివృద్ధికీ మూలం యీ ఘర్షణే.

భూస్వాములకు భూములుండడమంటే పేద రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు భూములు లేకపోవడమే. దున్నేవారికి భూమి లభించడమంటే భూస్వాములకు భూములు లేకుండా పోయినట్లే. ఇలా యీ రెండు వర్గాల మధ్య పరస్పర విరుద్ధ ప్రయోజనాలు వుంటాయి. అయితే భూస్వామ్య వ్యవస్థ వున్నంత కాలం భూస్వాములు రైతాంగాన్ని పీడించడం, రైతాంగం భూస్వాముల భూముల్లో పని చేయడం అనివార్యం. అంటే విరుద్ధాంశాలు సహజీవనం చేస్తుంటాయి. పెట్టుబడిదారుల, కార్మికుల ప్రయోజనాలు పూర్తిగా పరస్పర విరుద్ధమైనవని మనకు తెలుసును. పెట్టుబడిదారుని లాభాలు పెరగడమంటే కార్మికునిపై అదనపు విలువ దోపిడీ భారం పెరగడమని అర్థం. కార్మికుని వేతనంలో లేదా





పని పరిస్థితులలో మెరుగుదల అంటే ఆ మేరకు పెట్టుబడిదారుడు దోచుకునే అదనపు విలువ తగ్గడమని అర్థం. ఈ పరస్పర విరుద్ధ వర్గాల మధ్యన వుండే ఘర్షణ ఫలితంగానే అంటే వర్గపోరాటం ఫలితంగానే యీ విరుద్ధాంశాల స్థానాలలో మార్పిడి జరుగుతుంది. నేడు పాలకవర్గంగావున్న పెట్టుబడిదారీవర్గం, నేడు పాలించబడే వర్గంగావున్న కార్మికవర్గం వర్గపోరాటం ద్వారానే వాటి వాటి వ్యతిరేకాంశాలుగా మారుతాయి.

పెట్టుబడిదారులు కార్మికుల మధ్య ఐక్యతా ఘర్షణలు, ఉచ్ఛ్వాస నిచ్ఛ్వాసాల మధ్య ఐక్యతా ఘర్షణలూ, పార్టీలోని రెండు పంథాల మధ్య ఐక్యతా ఘర్షణలూ భిన్న భిన్న రీతులలో రూపాలలో వుంటాయి. ఆ వైరుధ్యాలు పరిష్కారమయ్యేతీరు కూడా భిన్నంగానే వుంటుంది. అంటే వైరుధ్యంలోని విరుద్ధాంశాల స్వభావమూ అవి ఒకదానితో ఒకటి ఐక్యమయ్యే (identity) తీరూ, వాటి మధ్య ఘర్షణ వ్యక్తమయ్యే రూపమూ విభిన్నంగా వుంటాయి. అంతేకాదు భిన్న వైరుధ్యాలు భిన్నమైన తీరులలోనే పరిష్కారమౌతాయి.

*విరుద్ధాంశాల మధ్య ఐక్యత సాపేక్షికమైనది, ఘర్షణ నిత్యమైనది:*

విరుద్ధాంశాల మధ్య ఘర్షణ కారణంగానే ఒక విరుద్ధాంశం దాని వ్యతిరేకాంశంగా మారగలుగుతుందని చూసాం. అంటే విరుద్ధాంశాల మధ్య ఐక్యత (సారూప్యత-identity)కు మూలం ఘర్షణే (పరస్పర విరుద్ధాంశాలు కొన్ని నిర్దిష్ట పరిస్థితులలో తమ వ్యతిరేకాంశాలుగా మారగలగడమనేదే ఐక్యతకు పూర్తి అర్థమని గుర్తుంచుకోవాలి).

శ్వాస ప్రక్రియ, హృదయ స్పందన వంటి క్రమాలలో విరుద్ధాంశాలు క్షణక్షణమూ వాటి స్థానాలను మార్చుకోవడం వ్యతిరేకాంశాలుగా మారడం కనబడుతుంది. ఉత్పత్తి సంబంధాల వంటి ఎంటిటీల విషయంలో స్థానాలమార్పిడి యిలా క్షణక్షణమూ జరిగేదిగా వుండదు సాపేక్షికంగా ఎక్కువకాలమే పడుతుంది. ఏదేమైనా స్థానాల మార్పిడి జరిగేలోగా ఒక ఎంటిటీలోని విరుద్ధాంశాలు లేదా విరుద్ధ ప్రక్రియలు స్థిరంగా వుండడమనేది కనబడుతుంది. (ఎంటిటీ స్వభావాన్ని బట్టి ఆ స్థిరత్వం క్షణికమే కావచ్చు, దీర్ఘకాలమే కావచ్చు) అంటే విరుద్ధాంశాల లేదా విరుద్ధ ప్రక్రియల స్థితులూ, స్థానాలూ సాపేక్షంగా స్థిరత్వాన్ని కలిగివుంటాయి. విరుద్ధాంశాలు సాపేక్షిక స్థిరత్వంలో వుండేటప్పుడు వాటిమధ్య ఘర్షణ లేదనే అర్థం కాదా? ఎంతమాత్రమూ కాదు. వైరుధ్యం లేదా విరుద్ధాంశాలు అస్తిత్వంలోకి వచ్చినప్పటినుండీ కూడా రెండు విరుద్ధాంశాల మధ్య ఘర్షణ వుంటుంది, ఆ వైరుధ్యం అంతరించేంతవరకూ లేదా పరిష్కారమయ్యేవరకూ కూడా ఘర్షణ అనుక్షణమూ కొనసాగుతుంది.

అయితే ఘర్షణ పరిమాణాత్మక మార్పుల దశలో వున్నప్పుడు ఆ విరుద్ధాంశాలూ సాపేక్షిక స్థిరత్వాన్ని ప్రదర్శిస్తాయి. ఘర్షణ గుణాత్మక మార్పుకు చేరుకున్నప్పుడు సాపేక్షిక స్థిరత్వం భగ్నమై పోతుంది.

విరుద్ధాంశాల మధ్య ఐక్యత కొన్ని నిర్దిష్ట పరిస్థితులలోనే నెలకొంటుంది. అవి ఏ పరిస్థితులు? విరుద్ధాంశాల మధ్య ఘర్షణ పరిమాణాత్మక మార్పుల దశలో వున్నప్పుడు అవి ఒక ఎంటిటీలో ఐక్యంగా వుంటాయి, సహనివాసం చేస్తాయి. గుణాత్మక మార్పులదశలో

సాధారణ అంతస్సారాన్ని మాత్రమే ప్రతిబింబిస్తుంది.

వైరుధ్యపు ప్రత్యేకత్వాన్ని అనేక స్థాయిలలో అధ్యయనం చేయవలసి వుంటుంది. వైరుధ్యపు ప్రత్యేకత్వం వల్లనే శాస్త్రాలన్నీ విడివిడిగా అధ్యయనం చేయబడుతున్నాయి. ఒక్కొక్క ప్రత్యేక దృగ్గోచర అంశాల రంగానికి చెందిన వైరుధ్యాన్ని ఒక ప్రత్యేక శాస్త్రం పరిశీలిస్తుంది. జంతుశాస్త్రం, వృక్షశాస్త్రం అనేవి రెండూ జీవశాస్త్రంలోని రెండు ప్రధాన శాఖలని మనకు తెలుసును. జీవశాస్త్రం ఆ రెండు శాఖల విశ్వవ్యాప్త స్వభావాన్ని అధ్యయనంచేసే శాస్త్రం కాగా, వృక్ష జంతుశాస్త్రాలు ఒక స్థాయిలోని ప్రత్యేకతను అధ్యయనం చేస్తాయి. వృక్ష జంతుశాస్త్రాల అధ్యయనాంశంలో మొత్తం జీవజాలపు అంతస్సారాన్ని వ్యక్తంచేసే సాధారణ అంతస్సారమూ వుంటుంది, ఆయా శాఖల ప్రత్యేక అంతస్సారమూ వుంటుంది. శరీర నిర్మాణశాస్త్రం, శరీరధర్మశాస్త్రం, కణశాస్త్రం, పిండశాస్త్రం యిలా జంతుశాస్త్రంలో పలు ఉపశాఖలు వుంటాయి. ఈ శాస్త్రాలన్నీకూడా జంతు ప్రపంచానికి సంబంధించిన సాధారణ అంతస్సారాన్ని కలిగి వుంటూనే తమ తమ ప్రత్యేక అంతస్సారాలను కూడా కలిగివుంటాయి. ఇలా వివిధ విజ్ఞాన శాస్త్రాలు, వాటిలోని శాఖోపశాఖలూ వైరుధ్యంలోని ప్రత్యేకతను అధ్యయనం చేసే వివిధ స్థాయిలను సూచిస్తున్నాయి.

కేంద్ర కమిటీనుండి గ్రామంలోని సెల్లువరకూ మన పార్టీ నిర్మాణంలోని అంచెలన్నీ మన సమాజంలోని మౌలిక వైరుధ్యాల ప్రత్యేకతల స్థాయిలకనుగుణంగా నిర్మితమైనవే. పై కమిటీలకూ క్రింది కమిటీలకూ, క్రింది కమిటీలకూ సెల్లులకూ మధ్యన నిరంతరమూ ప్రత్యేకత విశ్వవ్యాపితాల గతితార్కిక సంబంధం సజీవంగా కొనసాగుతూ వుండాలి. దిగువస్థాయి కమిటీలు లేదా ఆర్గనైజర్లు సెల్లుస్థాయిలోని లేదా ఏరియా స్థాయిలోని నిర్దిష్ట వైరుధ్యాలతో ప్రత్యక్ష సంబంధాలలో వుంటూ వాటితో నిత్యమూ వ్యవహరిస్తుంటారు. ఆ దిగువస్థాయి నిర్మాణాల పరిధిలోని వైరుధ్యాలకు మొత్తం ఏరియాకు లేదా జిల్లాకు వర్తించే సాధారణ అంతస్సారమూ వుంటుంది, ప్రత్యేక అంతస్సారమూ వుంటుంది. పైకమిటీలు క్రిందికమిటీల అనుభవాలపై ఆధారపడి ఎప్పటికప్పుడు వైరుధ్యం యొక్క విశ్వవ్యాప్త స్వభావాన్ని అధ్యయనం చేయాలి. ఆ విశ్వవ్యాప్త అనుభవమే అవగాహనే, క్రిందికమిటీలకు నిర్దిష్ట ప్రత్యేక వైరుధ్యాలతో వ్యవహరించడంలో మార్గదర్శకత్వం వహిస్తాయి. ఈ గైడెన్స్ సహాయంతో ప్రత్యేక వైరుధ్యాలపై మరింత లోతైన అవగాహన పెంపొందుతుంది, మరింత సమర్ధవంతంగా వాటితో వ్యవహరించ గలుగుతుంది. క్రిందినుండి పైకి పైనుండి క్రిందికీ యిలా యిచ్చి పుచ్చుకోవడాల ద్వారా వైరుధ్యం యొక్క ప్రత్యేకతనుండి విశ్వజనీనతను చేరే క్రమంలో విఫలమైతే, నాయకత్వ కమిటీలు వాస్తవికతతో సంబంధాన్ని కోల్పోయి అలంకార ప్రాయమైనవిగా మారిపోతాయి, పిడివాదం ప్రబలుతుంది. విప్లవోద్యమాన్ని విజయవంతంగా నడపగలగాలంటే పార్టీ నాయకత్వ కమిటీలు ప్రత్యేకత విశ్వజనీనతల యీ సజీవ గతితర్కాన్ని అర్ధం చేసుకోగలగాలి, తదనుగుణంగా క్రిందినుండి పైకి, పైనుండి క్రిందికి సజీవ సంబంధాలు ఏర్పరచుకోవాలి. "ప్రజల నుండి ప్రజల వద్దకు" అన్న సూత్రం అంతస్సారం తెలియజేసేది కూడా యిదే.

వైరుధ్యపు విశ్వజనీనతను మనం అర్ధం చేసుకోలేకపోతే వస్తువుల చలనం, అభివృద్ధులకు





ప్రతి వస్తువులోనూ వైరుధ్యం వుంటుందని మనకు తెలుసు. ఏ వస్తువూ ఒంటరిగా వుండదు, తనచుట్టూ వున్న ప్రపంచంతో లేదా యితర వస్తువులతో పరస్పర సంబంధాలను కలిగి వుంటుందని కూడా మనకు తెలుసును. దీనినిబట్టి ఏం తెలుస్తున్నది ? అసంఖ్యాకంగా వున్న వైరుధ్యాలలో కొన్ని వస్తువులోనే అంతర్గతంగా వుండేవి కాగా, మరికొన్ని ఆ వస్తువుకు బాహిరంగా ఆ వస్తువుకు యితర వస్తువులతో వుండే వైరుధ్యాలు అని అర్ధమౌతున్నది. వస్తువు పరిణామానికీ, అభివృద్ధికీ అంతర్గత, బహిర్గత వైరుధ్యాలు రెండూకూడా దోహదం చేస్తాయి. అయితే అవి ఆ క్రమంలో నిర్వహించే పాత్రలు మాత్రం భిన్నమైనవిగా వుంటాయి. అందువలన వైరుధ్యాల అధ్యయనంలో మొట్టమొదటగా మనం పరిశీలిస్తున్న వస్తువు లేదా క్రమానికి సంబంధించిన అంతర్గత, బహిర్గత వైరుధ్యాలను వేరుచేసి చూడాలి.

వస్తువులోని అంతర్గత వైరుధ్యాలే ఆ వస్తువు స్వభావాన్ని, పరిణామాన్ని, అభివృద్ధిని నిర్ణయించే వైరుధ్యాలు. అంతర్గత వైరుధ్యాలే వస్తువు చలనాన్ని అభివృద్ధిని నిర్ణయించే కీలకమైన వైరుధ్యాలు. అంతర్గత వైరుధ్యాలు వస్తువుయొక్క సారంతోనూ, అంతస్సారంతోనూ ముడిపడి వుంటాయి. అందువలన వస్తువులోని మార్పు, అభివృద్ధులకు సంబంధించి అవే కీలకమైనవిగా వుంటాయి. వస్తువుకు యితర వస్తువులతో వుండే పరస్పర సంబంధాలు పరస్పర ప్రభావాలు వస్తువు పరిణామంపై ఎలాంటి ప్రభావాన్ని చూపవని అర్ధం కాదు. వస్తువుకు బాహ్యంగా వుండే వైరుధ్యాలు అంతర్గత వైరుధ్యాల ద్వారా వస్తువు పరిణామంపై ప్రభావాన్ని కలుగజేస్తాయి. తుపాకిమందు పేలడానికి నిప్పురవ్వ అవసరమే. అయితే నిప్పే పేలుడుకు మూల కారణమని చెప్పగలమా? పేలే స్వభావం తుపాకీమందు అంతర్గత లక్షణాలదే. అంటే తుపాకిమందులోని అంతర్గత వైరుధ్యాలే అది పేలడానికి కారణం. కాగా నిప్పురవ్వ ఆ అంతర్గత వైరుధ్యాలకు ప్రేరణను యిస్తుంది. అంటే అది సహాయక పాత్ర నిర్వహిస్తుంది.

సోవియట్ రష్యా అనే బలమైన సోషలిస్టు దేశపు అండ వుండడమనేది చైనా విప్లవ విజయానికి దోహదం చేసిన మాట నిజమే. కానీ, చైనా విప్లవ విజయానికి సంబంధించిన నిర్ణయాత్మకమైన అంశం అది కాదు. చైనా సమాజంలోని అంతర్గత వైరుధ్యాలే నిర్ణయాత్మకమైన అంశం. మన విప్లవంలోనైనా అది అంతే. ఇతర దేశాల్లోని విప్లవ విజయం మన విప్లవానికి సహాయకారి కాగలదేగానీ, నిర్ణయాత్మక అంశం కాజాలదు. మన సమాజంలోని వైరుధ్యాలు తీవ్రతరమై పరిష్కారం కావడమనేదే మన విప్లవంలో నిర్ణయాత్మక అంశంగా వుంటుంది.

అలాగే, సోషలిస్టు దేశాలన్నింటిలోనూ పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరింపబడడం, మన విప్లవానికి ఒక అననుకూల అంశమనడంలో సందేహం లేదు, కానీ అది నిర్ణయాత్మక అంశం కాజాలదు.

ఒకప్పుడు ఎ.పి. రాష్ట్ర కమిటి సభ్యుడిగా వుండిన మల్లిక్ తనలోని బ్యూరాక్రసి వంటి బలహీనతలకు రాష్ట్ర కమిటీ సరియైన రీతిలో తనను చెక్ చేయకపోవడమే కారణమంటూ చెప్పుకున్నాడు. ఇది నిజమేనా? అంతర్గత వైరుధ్యాలే నిర్ణయాత్మకమైనవని మనం యింతవరకూ చెప్పుకున్నాం. కాబట్టి మల్లిక్ వాదన అర్ధరహితమైనది.

అంతర్గత బహిర్గత వైరుధ్యాలకు సంబంధించిన యీ సాధారణ అవగాహనతో పాటూ కొన్ని ప్రత్యేక సందర్భాలలో బహిర్గత వైరుధ్యం నిర్ణయాత్మక పాత్ర వహించగలుగుతుందనే విషయాన్ని కూడా దృష్టిలో వుంచుకోవాలి. తూర్పు యూరప్ దేశాలు రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ప్రత్యేక పరిస్థితులలో విముక్తి చెందాయి, సోషలిస్టు దేశాలుగా మారాయి. రష్యా ఎర్ర సైన్యం ఆ దేశాల విముక్తిలో నిర్ణయాత్మక పాత్ర వహించింది. అంటే బహిర్గత వైరుధ్యమే ఆ సందర్భంలో నిర్ణయాత్మకమైనదయింది. ఇది ఒక ప్రత్యేక పరిస్థితి అని గుర్తుంచుకోవాలి. అంతేకానీ సమాజం బహిర్గత వైరుధ్యం కారణంగా (బయటి సోదరదేశం విముక్తి చేయడం ద్వారా) అభివృద్ధి చెందుతుందని భావించలేము, భావించరాదు.

మనం పైన మల్లిక్ ఉదాహరణ చెప్పుకున్నాం. దానిని కూడా యిలా బహిర్గత వైరుధ్యం నిర్ణయాత్మకమైన అంశంగా మారిన ఒక ప్రత్యేక పరిస్థితిగా భావించకూడదా? భావించరాదు. ఉద్యమంలో కొత్తగా ప్రవేశించిన కామ్రేడ్స్ విషయంలో, వెనుకబడిన ఆదివాసీ, రైతాంగ సెక్షన్ల నుండి వచ్చిన వారిలో నాయకత్వం అందించే సహాయం నిర్ణయాత్మకమైనదిగా మారడానికి అవకాశం వుంది. అందువలన నాయకత్వ కేడర్లు అలాంటివారికి సహాయం అందించడంపైన, ఎడ్యుకేట్ చేయడంపైన కేంద్రీకరించాలి.

## 3. *వైరుధ్యం యొక్క విశ్వజనీనత – ప్రత్యేకత:*

ఈ ప్రపంచమంతా వైరుధ్యాల పుట్ట. ఏదైనా అస్థిత్వంలో వుందన్నామంటేనే, చలనంలో వుందన్నామంటేనే వైరుధ్యాన్ని కలిగి అస్థిత్వంలో వుందనీ, వైరుధ్యం వలన చలనంలో వుందనీ అర్థం. ఇలా సకల వస్తువులలోనూ, క్రమాలలోనూ వుండే సకల వైరుధ్యాలలోని సర్వసాధారణ స్వభావం (విశ్వజనీనత) ఏమిటి? అలాగే అనంత వైవిధ్యంతో కూడిన వస్తు ప్రపంచంలో అసంఖ్యాకంగావున్న వైరుధ్యాల విడివిడి ప్రత్యేక స్వభావానికీ సకల వైరుధ్యాల సర్వసాధారణ స్వభావానికీ మధ్య వున్న సంబంధం ఎలాంటిది?

ప్రతి వస్తువులోనూ క్రమంలోనూ వైరుధ్యం వుంటుందని మనకు తెలుసును. అందువల్లనే వైరుధ్యం విశ్వవ్యాప్తమైనది. వైరుధ్యం యొక్క విశ్వజనీనతలో లేదా దాని విశ్వవ్యాపితత్వంలోని మొదటి అంశం యిదే.

*"లెనిన్ వైరుధ్యం యొక్క విశ్వజనీనతను ఇలా వివరించారు.*

*గణితంలో* : *+, - : డిఫరెన్షియల్, ఇంటిగ్రెల్*

*మెకానిక్స్‌లో* : *క్రియా, ప్రతిక్రియా*

*భౌతిక శాస్త్రంలో* : *ధన, ఋణ విద్యుత్*

*రసాయన శాస్త్రంలో* : *అణువుల సంయోగం, విచ్ఛిత్తి*

*సామాజిక శాస్త్రంలో* : *వర్గపోరాటం"* (తత్వశాస్త్ర వ్యాసాలు, పే.





30-31)

దీనితోపాటు మరొక అంశాన్ని కూడా దృష్టిలో వుంచుకోవాలి. ఒక ప్రక్రియలోని విరుద్ధాంశాలు ఆ ప్రక్రియ ఆదినుంచి అంతంవరకూ అస్థిత్వంలో వుంటాయి. అంటే, ఆ ప్రక్రియ పుట్టిననాటి నుంచి అంతరించి పోయేవరకూ రెండు విరుద్ధాంశాలూ, వాటిమధ్య ఐక్యతా ఘర్షణా వుంటాయి. అంతేగానీ విరుద్ధాంశాలు మధ్యలో పుట్టుకొచ్చేవీ కావు, ప్రవేశపెట్టబడగలిగేవీ కావు. అలాగే ఆ ప్రక్రియ ముగియకముందే విరుద్ధాంశాలను లేదా వైరుధ్యాన్ని తొలగించడమూ సాధ్యంకాదు.

విప్లవకారులు వర్గ వైరుధ్యాలను సృష్టిస్తున్నారని పాలకవర్గాలు చేసేవాదన అర్థరహితమైనది. వర్గాలు, వర్గవైరుధ్యం వుందిగాబట్టే వర్గపోరాటం వుంది. విప్లవపార్టీ వున్నా లేకున్నా వర్గాలున్నంత కాలమూ వర్గపోరాటం వుండక తప్పదు. అసలు విప్లవ పార్టీనే నేరుగా వర్గవైరుధ్యం నుండి వుత్పన్నమౌతుంది. వర్గ వైరుధ్యం తీవ్రంగా లేనప్పుడు వర్గ వైరుధ్యం లేదనీ, తీవ్రమయినప్పుడే అది పుట్టుకొచ్చిందనీ అనుకోవడం పొరపాటు. అలాగే మనిషిలోని మంచి చెడు కూడా. మనిషిలోని చెడు బాగా పెరిగిపోయినప్పుడే మనం ఆ మనిషిని చెడ్డ మనిషిగా గుర్తిస్తాం. కానీ ఆ మనిషిలోని చెడు ముందునుంచీ ఏదోఒక మోతాదులో వుండే వుంటుంది. అలాగే మంచి ఎక్కువగా వున్న మనిషిని మంచి మనిషి అంటాం. కానీ వాస్తవానికి మంచి చెడు రెండూ కలిసే వుంటాయి. అందువలన మంచి చెడు అనే విరుద్ధాంశాలు ప్రతి ఒక్కరిలోను వుంటాయి. కాకపోతే అవి ఏ మోతాదుల్లో వున్నాయి అనే దాన్ని బట్టి మనం కొందరిని మంచి వాళ్ళని, కొందరిని చెడ్డ వాళ్ళని అంటాం.

**1. ప్రతి వస్తువులోనూ వైరుధ్యం వుంటుంది. 2. వైరుధ్యంలోని రెండు అంశాలూ ఆ వైరుధ్యం పుట్టినప్పటి నుండి అంతరించే వరకు వుంటాయి. ఈ రెండు అంశాలే ప్రపంచంలోని సకల వైరుధ్యాలలోనూ వుండే విశ్వజనీనత.**

### *ప్రత్యేకత:*

మనం నాలుగవ అధ్యాయంలో పదార్థం అనే భావనను వివరిస్తూ పండు అనే ఉదాహరణ చెప్పుకున్నాం. పండు అనే పదం ప్రపంచంలో వున్న అన్ని రకాల పండ్ల సాధారణ లక్షాలను సూచిస్తుంది. కానీ వాస్తవంగా అస్థిత్వంలో వుండే పండు ఒక ప్రత్యేకమైన, ఫలానా పండుగానే వుంటుంది. అలాగే వైరుధ్యం యొక్క విశ్వజనీనత యీ ప్రపంచంలోని సకల వైరుధ్యాల సాధారణ సారాన్ని తెలియజేస్తుంది. కానీ వైరుధ్యాలు నిజంగా అస్థిత్వంలో వుండేది ప్రత్యేకమైన వస్తువులు క్రమాలలోనే. ఇంతవరకు మనం వైరుధ్యానికి అనేక ఉదాహరణలు చెప్పుకున్నాం. అవన్నీ ప్రత్యేకమైన, నిర్దిష్టమైన వైరుధ్యాలే. ప్రత్యేకమైన వైరుధ్యాలు లేనిదే విశ్వజనీనత లేనే లేదు. అందువలన వైరుధ్యం విశ్వజనీనత యీ ప్రపంచంలోని ప్రత్యేక వైరుధ్యాలపైనే ఆధారపడి వుంటుంది.

వైరుధ్యం యొక్క విశ్వవ్యాపితత్వం దాని ప్రత్యేకతపైనే ఆధారపడి వుంటుంది కాబట్టి ప్రత్యేకతలను అధ్యయనం చేయడం ద్వారానే విశ్వవ్యాపితత్వాన్ని చేరుకోగలుగుతాం. విశ్వవ్యాపితత్వం ప్రత్యేకతను పూర్తిగా ప్రతిబింబించేదిగా వుండదు. ప్రత్యేక విషయంలోని

వుంటుంది. అలా ప్రధానమైనదిగా వున్న వైరుధ్యమే ఆ వస్తువు వునికి, అభివృద్ధులను నిర్ణయిస్తుంది లేదా ప్రభావితం చేస్తుంది. ఏ జీవిని తీసుకున్నప్పటికీ అనేక వైరుధ్యాలు పనిచేయడం వల్లనే అది జీవిస్తుంటుంది. అయితే ఏ జీవిలోనయినప్పటికీ అది జరిపే మెటబాలిక్ క్రియలోని వైరుధ్యమే ప్రధాన వైరుధ్యంగా వుంటుంది. అంటే గాలి, నీరు, ఆహారం తీసుకుని శక్తిగా జీవ కణాలుగా మార్చుకునే క్రమానికి (assimilation), వ్యర్ధ పదార్ధాలను విచ్ఛిన్నమైపోయిన జీవ కణాలను విసర్జించే క్రమానికి (dissimilation) మధ్య వుండే వైరుధ్యమే ప్రధాన వైరుధ్యం. ఈ వైరుధ్యంపైనే ఆధారపడి యితర వైరుధ్యాలన్నీ వుంటాయి.

మన దేశంలో భూస్వామ్యానికీ అశేష ప్రజానీకానికీ మధ్యవున్నది ప్రధాన వైరుధ్యం. కాగా, కార్మికవర్గానికి పెట్టుబడిదారీ వర్గానికీ, సామ్రాజ్యవాదానికి ప్రజలకూ, పాలకవర్గాల మధ్య అంతర్గతంగానూ కూడా వైరుధ్యాలున్నాయి. అంతేకాదు, స్త్రీ పురుషుల మధ్యా, పట్టణాలకు గ్రామాలకు మధ్యా, శారీరక మానసిక శ్రమల మధ్యా, అగ్రకులాలకు నిమ్నకులాలకు మధ్యా యిలాచాలా వైరుధ్యాలున్నాయి. అయితే ప్రధాన వైరుధ్యం మిగతా వైరుధ్యాలన్నింటినీ నిర్ణయాత్మకంగా ప్రభావితం చేసేదిగా వుంటుంది. ప్రధాన వైరుధ్యం పరిష్కారం మీదనే యితర వైరుధ్యాల పరిష్కారం ఆధారపడి వుంటుంది.

అంటే, ప్రధాన వైరుధ్యం పరిష్కారం కావడంతోనే యితర వైరుధ్యాలు కూడా వాటంతట అవే పరిష్కారమైపోతాయని అర్ధమా? సమాజాన్ని విప్లవకరంగా మార్చేకృషిలో వున్న మనం ప్రధాన వైరుధ్యం పరిష్కారం కోసం మాత్రమే కృషి చేయాలని, యితర వైరుధ్యాలను పట్టించుకోనవసరం లేదని లేదా యిప్పుడు పట్టించుకోనవసరంలేదని అర్ధం కాదా? ఎంతమాత్రమూ కాదు. ప్రధాన వైరుధ్యం యొక్క నిర్ణయాత్మక పాత్రను గుర్తించడమంటే వస్తువు పరిణామంలో, అభివృద్ధిలో యితర వైరుధ్యాల పాత్రనూ, ప్రాముఖ్యతనూ నిరాకరించడం కానేకాదు. ఒక వస్తువులోని వైరుధ్యాలన్నీ ఒకదానితో ఒకటి విడదీయరాని విధంగా ముడిపడి వుంటాయి. వాటిలో ఒకటి ప్రధాన వైరుధ్యంగా వుండడమంటే, అది మిగతా వైరుధ్యాలతో సంబంధం లేకుండా ఏకాకిగా వుంటుందనిగానీ, వుండగలదనిగానీ అర్ధం కానేకాదు. మిగతా వైరుధ్యాల పరిణామక్రమం, పరిష్కారం ఆ నిర్దిష్ట దశలో ప్రధాన వైరుధ్యంగా వుండే వైరుధ్యంపై ఆధారపడి వుంటాయని అర్ధం.

భూస్వామ్యానికీ అశేష పీడిత ప్రజానీకానికీ మధ్యవున్న వైరుధ్యమే ప్రధాన వైరుధ్యమని అంటున్నామంటే దానర్ధం, భూస్వామ్యాన్ని నిర్మూలిస్తే పైనచెప్పిన వైరుధ్యాలన్నీ వాటంతట అవే మటుమాయమై పోతాయని కాదు. ఉదాహరణకు భూస్వామ్య సంస్కృతికీ ప్రజాసంస్కృతికీ మధ్యవున్న వైరుధ్యం దానంతట అదే పరిష్కారం కాదు. అయితే భూస్వామ్య విధానమనే పునాది తొలగిపోవడమనేది భూస్వామ్య సంస్కృతి నిర్మూలనం కావడానికి దారిని సుగమం చేస్తుంది. అంతేకాదు భూస్వామ్య సంస్కృతికి వ్యతిరేకంగా జరిగే పోరాటం దానికదే ఒంటరిగా సాగితే అది విజయవంతంకాదని కూడా అర్ధం. అలాగే యితర వైరుధ్యాలు కూడా. అయితే ప్రధాన వైరుధ్యం పరిష్కారమయ్యేవరకూ యీ వైరుధ్యాలను పట్టించుకోనవసరం





వుండే సాధారమమైన సార్వత్రికమైన కారణాన్ని తెలుసుకోలేము. విరుద్ధాంశాల ఐక్యతా ఘర్షణల ద్వారానే చలనం అభివృద్ధి జరుగుతున్నాయని మనం గుర్తిస్తున్నాం. అంటే వైరుధ్యపు విశ్వవ్యాప్త స్వభావాన్ని గుర్తించడం ద్వారానే సకల వస్తువులలోని చలనం అభివృద్ధుల సాధారణ స్వభావాన్ని మనం గుర్తించగలుగుతున్నాం. అయితే విశ్వజనీనతను తెలుసుకున్నంతమాత్రాన యిక వైరుధ్యాల ప్రత్యేక స్వభావాన్ని పట్టించుకోనవసరంలేదని అర్ధం కాదు. ఒక్కొక్క వైరుధ్యపు ప్రత్యేక లక్షణాలను అధ్యయనం చేయడం ద్వారా మాత్రమే ఒకటి మరోదానికన్నా ఎలా భిన్నమైనదో గుర్తించగలుగుతాం. ఒక్కో వస్తువు చలనం అభివృద్ధి మరో వస్తవు చలనం అభివృద్ధులకన్నా ఎలా భిన్నమైనదో గుర్తించగలుగుతాం.

వైరుధ్యం యొక్క ప్రత్యేకతను మనం మరొక కోణం నుండి కూడా అధ్యయనం చేయవలసి వుంది. ఈ ప్రపంచంలోని ప్రతిదీ నిరంతరం చలనంలో వుంటుందనీ, మార్పుచెందుతుంటుందనీ మనకు తెలుసును. వైరుధ్యం యొక్క ప్రత్యేకతను అధ్యయనంచేసేటప్పుడు యీ విషయాన్ని విస్మరించరాదు. మనం పరిశీలించే వైరుధ్యం ఏ వస్తువులో ఏ క్రమంలో అయితే వున్నదో ఆవస్తువు లేదా క్రమం యొక్క పరిణామ క్రమమంతటిలోనూ విరుద్ధాంశాల చలనాన్నీ మార్పునూ, అవి ఆవస్తువు లేదా క్రమం యొక్క క్రమపరిణామంలోని వివిధ దశలలో ప్రదర్శించే ప్రత్యేక లక్షణాలనూ అధ్యయనం చేయాల్సి వుంటుంది. ఈ విషయాన్ని విస్మరించినట్లయితే ఒక వైరుధ్యం గురించిన మన అవగాహన ఒకప్పుడు సరయినదే అయినా యిప్పుడు లేదా భవిష్యత్తులో కాలంచెల్లినదిగా మారిపోతుంది. ఏమంటే ఏ వస్తువూ ఏ క్రమమూ, ఏ వైరుధ్యమూ ఎల్లప్పుడూ ఒకేవిధంగా మార్పు చెందకుండా వుండదు.

పెట్టుబడిదారీ విధానం 20వ శతాబ్దం ప్రారంభానికల్లా సామ్రాజ్యవాద దశలో ప్రవేశించిందని మనకు తెలుసును. సామ్రాజ్యవాద దశలో పెట్టుబడిదారీ విధానం ప్రదర్శించే ప్రత్యేక లక్షణాలను లెనిన్ మాత్రమే అధ్యయనం చేసాడు. రెండవ ఇంటర్నేషనల్ నాయకులు ఆ ప్రత్యేకతను అధ్యయనం చేయటంలో విఫలమైపోయారు, పిడివాదులుగా మారారు. అయితే పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాద దశలో ప్రవేశించడమంటే అది దాని సాధారణ అంతస్సారాన్ని కోల్పోయిందని అర్ధమా? లేదు అది దాని సాధారణ అంతస్సారాన్ని కోల్పోకుండానే కొన్ని ప్రత్యేక లక్షణాలను (అదనపువిలువ, పోటీ, అరాచకత్వం, సంక్షోభం వగైరాలు) సంతరించుకుంది. ఆ ప్రత్యేకతలను అధ్యయనం చేసే క్రమంలోనే లెనిన్ పెట్టుబడిదారీ విధానం బలహీనంగా వున్నచోట విప్లవాలు విజయవంతం అవుతాయనీ, ఒకదేశంలో విప్లవం సాధ్యమనీ అన్న నూతన సూత్రీకరణలను చేయగలిగాడు. అందువలన మనం పిడివాదులం కాకుండా వుండాలంటే, భౌతిక వాస్తవికతకన్నా వెనుకబడి పోకుండా వుండాలంటే వైరుధ్యం వివిధ దశలలో ప్రదర్శించే ప్రత్యేక స్వభావాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనంచేస్తూ వుండాలి. సాధారణంగా మనం ఒక కొత్త ప్రాంతంలో పనిచేయవలసి వచ్చినప్పుడు మనకు ఆ ఏరియాపై పట్టు రాలేదని మొదట్లో అంటుంటాం. కొంతకాలం తరువాత ఏరియాపై పట్టు వచ్చింది అని అంటాం. ఏరియాపై పట్టు రావడం, రాకపోవడం అంటే ఏమిటి? మనం విప్లవోద్యమానికి సంబంధించిన విశ్వజనీన జ్ఞానం కలిగి వుండినప్పటికీ

మనకు కొత్తదైన ఒక ప్రాంతంలో పని మొదలుపెట్టినప్పుడు ఆ ప్రాంతపు ప్రత్యేక లక్షణాలు మనకు తెలియవు. అంటే వైరుధ్యం యొక్క ప్రత్యేకత మనకు తెలియదు. కొంతకాలం పనిచేసాక ఆచరణ క్రమంలో మనం ఆ ప్రాంతంలోని వైరుధ్యాల ప్రత్యేకతను గ్రహిస్తాం. అప్పుడు మనం ఏరియాపై పట్టు వచ్చిందంటాం. అయితే మనకు యీనాడు పట్టు వచ్చిన ప్రాంతం నిరంతరం మార్పుకు గురవుతూ వుంటుంది. కాబట్టి వైరుధ్యపు ప్రత్యేకతను అధ్యయనం చేసే క్రమం ఒకసారి ఏరియాపై పట్టు రావడంతోనే ముగిసిపోదు. ఎప్పటికప్పుడు అక్కడి వైరుధ్యాల ప్రత్యేకతలో వచ్చే మార్పులను అధ్యయనం చేస్తూనే వుండాలి. లేనట్లయితే యీనాడు మనకు పట్టు వున్న ప్రాంతం మనకు తెలియకుండానే పట్టులేని ప్రాంతంగా మారి పోతుంది.

మనం ఉత్తర తెలంగాణా, దండకారణ్యాలను స్పెషల్ జోన్స్‌గా ఎందుకు ఏర్పాటు చేయవలసి వచ్చింది? ఆ ప్రాంతాలలో విప్లవ శక్తులకూ ప్రతీఘాతుక శక్తులకూ మధ్య జరుగుతున్న వర్గపోరాటం గెరిల్లాజోన్ స్థాయికి చేరుకుంది కాబట్టి, యితర ప్రాంతాలలో అది యింకా ఆ స్థాయికి చేరుకోలేదు కాబట్టి. ఉత్తర తెలంగాణా, దండకారణ్యాల ఈ ప్రత్యేక స్వభావమే వాటిని స్పెషల్ జోన్స్‌గా అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను కలిగించింది తప్ప, అది మన స్వీయాత్మక ఆకాంక్ష కాదు.

*"ఒక వస్తువు అభివృద్ధిలో విరుద్ధాంశాల చలనం తాలూకు ప్రక్రియ మొత్తం, ఆ అంశాల పరస్పర సంబంధాలలోనూ, ప్రతీ ఒక్క అంశంలోనూ, ప్రత్యేక లక్షణాలను కలిగి వుంటుంది. వాటిని గురించి మనం తప్పక శ్రద్ధ పెట్టాలి. అయితే, ప్రక్రియలోని ప్రతి దశకు, దాని విశిష్ట లక్షణాలు వుంటాయి. వాటిని గురించి కూడా మనం శ్రద్ధ వహించాలి."* (అదే గ్రంథం నుండి, పే. 40 )

ఒక వైరుధ్యం దాని ప్రతి పరిణామదశలోనూ ప్రదర్శించే ప్రత్యేకతను అధ్యయనం చేయాలని తెలుసుకున్నాం. అలా ప్రతి దశవద్దా వైరుధ్యం ప్రత్యేకతను అధ్యయనం చేయడమంటే, వైరుధ్యంలోని రెండు విరుద్ధాంశాలూ ఆప్రత్యేక దశలో ప్రదర్శించే విశిష్ట లక్షణాలను అధ్యయనం చేయడమనే అర్థం. లెనిన్ సామ్రాజ్యవాదాన్ని విశ్లేషించేటప్పుడు పెట్టుబడిదారీ వర్గంలో వచ్చిన మార్పుల అధ్యయనానికి మాత్రమే పరిమితం కాలేదు. కార్మికోద్యమంలో వచ్చిన మార్పులను కూడా అధ్యయనం చేసాడు. కార్మికవర్గ వుద్యమంలో వచ్చిన చీలికనూ, రివిజనిజం అవకాశవాదాలకున్న ఆర్థిక ప్రాతిపదికనూ వెల్లడిచేసాడు.

ఉత్తర తెలంగాణా దండకారణ్యాలలో విప్లవోద్యమం ఉన్నతస్థాయి గెరిల్లాజోన్‌కు సన్నాహాలు చేసే దశలోకి అడుగుపెట్టే క్రమంలో, ఆ ప్రాంతాలలోని విప్లవశక్తుల విప్లవ చైతన్యంలోనూ, నిర్మాణపరమైన మిలిటరీపరమైన బలంలోనూ గుణాత్మక మార్పులు వచ్చాయి. మరోవంక ప్రతీఘాతుక శక్తులు, ప్రజాపునాదిని కోల్పోయి, గ్రామ స్థాయిలో రాజకీయాధికారంపై పట్టు సడలిపోయి, పాశవిక ఫాసిస్టు పాలనద్వారా అధికారాన్ని నిలబెట్టుకునే ప్రయత్నం చేయవలసిన స్థితిలోకి పోవడం అనే మార్పుకు గురయ్యాయి. అందువలన వైరుధ్యాన్ని దాని ప్రతిదశలోనూ అధ్యయనం చేయడమంటే, ప్రతిదశలోనూ విరుద్ధాంశాలనూ విరుద్ధాంశాల





చలనాన్నీ, మార్పునూ అధ్యయనం చేయడమనే అర్థం.

వైరుధ్యం ప్రత్యేకతకు సంబంధించిన మరొక కోణం, వైరుధ్యం పరిష్కారమయ్యే తీరు. వైరుధ్యం ప్రత్యేకత, పరిష్కారమయ్యే ప్రత్యేకమైన తీరుగా కూడా వ్యక్తమౌతుంది. అంటే వేరువేరు రకాలైన వైరుధ్యాలు వేరు వేరు తీరులలో పరిష్కారమౌతాయి. అంటే ఒక వైరుధ్యం పరిష్కారమయ్యే తీరు స్వీయాత్మక ఆకాంక్షలచే గాక ఆ వైరుధ్యం యొక్క స్వభావంపై ఆధారపడి వుంటుంది.

*"గుణాత్మకంగా భిన్నమైన వైరుధ్యాలు, గుణాత్మకంగా భిన్నమైన పద్ధతుల ద్వారానే పరిష్కారమవుతాయి. ఉదాహరణకు, శ్రామిక వర్గానికి, బూర్జువా వర్గానికి మధ్యనున్న వైరుధ్యం సోషలిస్టు విప్లవ పద్ధతి ద్వారా పరిష్కృతమవుతుంది. అశేష జనబాహుళ్యానికి, భూస్వామ్య వ్యవస్థకు మధ్యవుండే వైరుధ్యం ప్రజాస్వామిక విప్లవ పద్ధతి ద్వారా పరిష్కృత మవుతుంది. ..... సమాజానికీ, ప్రకృతికీ మధ్యవుండే వైరుధ్యం ఉత్పత్తి శక్తులను అభివృద్ధి చేయడం అనే పద్ధతి ద్వారా పరిష్కృత మవుతుంది. ప్రక్రియలు మారతాయి, పాత ప్రక్రియలు, పాత వైరుధ్యాలు అదృశ్యమవుతాయి, కొత్త ప్రక్రియలు, కొత్త వైరుధ్యాలు బైటపడతాయి. వైరుధ్యాలను పరిష్కరించే పద్ధతులు కూడా తదనుగుణంగానే మారతాయి. .... వేరువేరు వైరుధ్యాలను పరిష్కరించడానికి వేరువేరు పద్ధతులను వాడడం అనే సూత్రం, మార్క్సిస్టు-లెనినిస్టులు ఖచ్చితంగా పాటించి తీరవల్సినది. పిడివాదులు ఈ సూత్రాన్ని పాటించరు. ..... కాబట్టి, వేరువేరు వైరుధ్యాలను పరిష్కరించడానికి వేరువేరు పద్ధతులను వాడాలని వారు అర్థం చేసుకోరు. అందుకు మారుగా వారు అనివార్యంగా తమ తిరుగులేదనుకునే సూత్రాన్ని చేపట్టి దాన్ని ఏకపక్షంగా సర్వత్రా గుడ్డిగా ప్రయోగిస్తారు. దానివల్ల విప్లవానికి ఎదురుదెబ్బలు తగులుతాయి. లేదా మొదట సక్రమంగా సాగినదంతా అస్తవ్యస్తమవుతుంది."* (అదే గ్రంథం నుండి, పే. 36 )

ప్రధాన వైరుధ్యం, వైరుధ్యంలోని ప్రధానాంశం, వైరుధ్యంలో వైషమ్యానికి గల స్థానం అనే మూడు అంశాలు కూడా వైరుధ్యం ప్రత్యేకతకు సంబంధించిన ఇతర పార్శ్వాలను తెలియజేస్తాయి.

## 4. *ప్రధాన వైరుధ్యం:*

సంక్లిష్ట వస్తువులలో క్రమాలలో అనేక వైరుధ్యాలుంటాయని చెప్పుకున్నాం. ఈ వైరుధ్యాలన్నీ కలసి పరస్పర సంబంధాలు కలిగివుండి, పరస్పరం ఆధారపడివుండి, పరస్పరం ప్రభావితం చేసుకుంటూ మొత్తంగా ఆ వస్తువు లేదా ఆ క్రమం యొక్క చలనాన్నీ, పరిణామాన్నీ, అభివృద్ధినీ నిర్దేశిస్తాయి. అయితే ఒక వస్తువులో అనేక వైరుధ్యాలుండినప్పుడు అవన్నీ ఆ వస్తువు పరిణామక్రమాన్ని నిర్ణయించే విషయంలో సమానమైన ప్రాముఖ్యతను కలిగివుంటాయా? లేక వాటిలో ఏదైనా ఒకటి ప్రధానమైనదిగా వుండి ఆ వస్తువు పరిణామాన్ని నిర్దేశించడంలో కీలకపాత్ర నిర్వహిస్తుందా?

ఒక వస్తువులో వుండే అనేక వైరుధ్యాలలో ఏదో ఒక వైరుధ్యం ప్రధానమైనదిగా

కొందరు విప్లవకారులు దిగజారిపోతుండడాన్ని కూడా యిలాగే అర్థం చేసుకోవాలి. వారిలోని విప్లవ అంశ బలంగా వున్నంతకాలం లోపాలు బలహీనంగా వున్నంతకాలం విప్లవకారులుగా కొనసాగుతారు. అధీనాంశంగా వున్న లోపాలను విప్లవ వ్యతిరేక అంశాలను పెరగనిచ్చినట్లయితే కొంతకాలానికి నేటి మంచి విప్లవకారుడే రేపు దిగజారిపోవచ్చు. అంటే ప్రధానాంశంగా వున్న విప్లవ అంశం అధీనాంశంగా మారిపోవచ్చు. అందువలన మనం మనలోని బలహీనతల పట్ల, తప్పుడు భావాల పట్ల, అలవాట్ల పట్ల జాగరూకులమై వుండాలి. వాటికి వ్యతిరేకంగా పోరాడడానికి కృతనిశ్చయులమై వుండాలి. విమర్శాత్మవిమర్శ ద్వారా మనలను మనం సరిదిద్దుకోవడానికి సంసిద్ధులమై వ ఉండాలి.

అయితే రెండు విరుద్ధాంశాల మధ్య తాత్కాలిక సమతుల్య స్థితి కూడా వుంటుందని గుర్తుంచుకోవాలి. ఒకానొకదశలో రెండు విరుద్ధాంశాల బలాబలాలు సమానమౌతాయి. అయితే యీ సమతౌల్య స్థితి తాత్కాలికమనే విషయం విస్మరించరాదు. అదే శాశ్వతమైతే యిక ప్రపంచంలో మార్పుకూ అభివృద్ధికీ అవకాశమే వుండదు.

యుద్ధంలో, వర్గపోరాటంలో యిలాంటి తాత్కాలిక సమతౌల్య స్థితి, ప్రతిష్టంభన తరచుగానే ఎదురౌతుంటాయి. రెండు విరుద్ధ శక్తులలో ఎవరు ముందుగా బలాన్ని సమకూర్చుకుని దెబ్బ తీయగలిగితే వారే పైచేయి సంపాదిస్తారు. అక్టోబరు విప్లవం జరగడానికి ముందు కొద్దిరోజులు యిలాంటి ప్రతిష్టంభనే ఏర్పడింది. ముందుగా బోల్షివిక్కులు సకల శక్తులూ సమీకరించుకుని పైచేయి సంపాదించారు కాబట్టే విప్లవం విజయవంతం అయింది. తిరుగుబాటు జరపడం ఒకటి రెండు రోజులు ఆలస్యమైనా విప్లవం ఓడిపోయి వుండేది. అందువలన మనం మన బలాన్నీ, శత్రువు బలాన్నీ ఎప్పటికప్పుడు అనునిత్యమూ అంచనా వేస్తూనే వుండాలి. బలాబలాల్లో మార్పులను గమనిస్తూనే వుండాలి. క్షణికమైన, తాత్కాలికమైన సమతౌల్య స్థానాలను వెంటనే గమనించి శత్రువును దెబ్బతీయడానికి సత్వరమే సకల శక్తులనూ కేంద్రీకరించాల్సి వుంటుంది. సకాలంలో శత్రువును చెక్ చేయలేక దెబ్బతిన్న అనుభవాలూ, సకాలంలో దెబ్బతీసి పైచేయి సాధించిన అనుభవాలూ మనకు వున్నాయి(రాజకీయ పరమైనవి, మిలిటరీ పరమైనవి కూడా).

### 6. *వైరుధ్యంలో శత్రుత్వానికి గల స్థానం:*

సామాజిక జీవితానికి సంబంధించిన వైరుధ్యాలను పరిశీలిస్తే కొన్ని సందర్భాలలో విరుద్ధాంశాల మధ్య ఘర్షణ శత్రు పూరితమైనదిగా వుండడం కనబడుతుంది. అలాంటి వైరుధ్యాలను శత్రువైరుధ్యాలని అంటుంటాము. భూస్వాములు రైతాంగం, పెట్టుబడిదారులు కార్మికులు మధ్య వైరుధ్యాలు అలాంటివే. శత్రుపూరితమైన వైరుధ్యాలు లేదా శత్రు వైరుధ్యాలు, అవి ఏ సామాజిక వ్యవస్థనుండి పుట్టాయో ఆ సామాజిక వ్యవస్థలో పరిష్కరింప బడజాలనివై వుంటాయి. భూస్వామ్య వ్యవస్థ అంతరిస్తేగానీ భూస్వాములకు రైతాంగానికి మధ్య వైరుధ్యం పరిష్కారం కాదు. పెట్టుబడిదారీ విధానం అంతరిస్తేగానీ పెట్టుబడిదారులకు కార్మికులకు మధ్య వైరుధ్యం పరిష్కారం కాదు. శత్రు వైరుధ్యాలు వర్గ పోరాటం ద్వారా మాత్రమే, పాత





లేదా? ఎంతమాత్రమూ కాదు. విద్యారంగంలో, సాంస్కృతిక రంగంలో, మహిళా రంగంలో, కులసమస్య విషయంలో యిలా యితర వైరుధ్యాలన్నింటి పరిష్కారం గురించీ మనం యిప్పటినుండే కృషి చేయవలసి వుంటుంది. ఇతర వైరుధ్యాలన్నింటి పరిష్కారంకోసం చేసే కృషిని ప్రధాన వైరుధ్యం పరిష్కారంకోసం చేసేకృషితో జోడించి సమన్వయించి పోరాడవలసి వుంటుంది. అప్పుడే ప్రధాన వైరుధ్యం పరిష్కారమౌతుంది, ప్రధాన వైరుధ్యం పరిష్కారంపై ఆధారపడివున్న యితర వైరుధ్యాల పరిష్కారాలకు దారి సుగమం అవుతుంది. అందువలన ప్రధాన వైరుధ్యాన్ని గుర్తించడమంటే యితర వైరుధ్యాలను పట్టించుకోనవసరంలేదని కాదు.

కమ్యూనిస్టులు ప్రధాన వైరుధ్యం పేరిట యితర వైరుధ్యాలను పట్టించుకోరనే తప్పుడు ఆరోపణను సంస్కరణవాదులు తరచుగా చేస్తుంటారు. జడతార్కిక పద్ధతిలో వారు వస్తువులోని వైరుధ్యాలన్నీ వేటికవి స్వతంత్రంగా పరిష్కారం కావాలని ప్రబోధిస్తుంటారు. రాజకీయాల కతీతమైన స్వతంత్ర మహిళా ఉద్యమాలు, కుల ఉద్యమాలు, విద్యార్థి ఉద్యమాలు నిర్మించాలని ప్రబోధించే వారంతా ప్రధాన వైరుధ్యపు నిర్ణయాత్మక పాత్రను నిరాకరిస్తారు. తద్వారా తెలిసిగానీ తెలియకగానీ తాము పరిష్కరించగోరే వైరుధ్యం పరిష్కారానికి తామే ఆటంకంగా నిలుస్తుంటారు. ప్లూరలిజం (బహుధావాదం) పేరిట నేడు ముందుకు వస్తున్న తాత్విక నైతిక, సాహిత్య సిద్ధాంతాలన్నీ యిలా ప్రధాన వైరుధ్యం యొక్క నిర్ణయాత్మకతను నిరాకరించి, సమాజ పరిణామాన్ని అడ్డుకో యత్నించేవే.

రివిజనిస్టులు సాధారణంగా ఒక ద్వితీయస్థాయి వైరుధ్యాన్ని ప్రధాన వైరుధ్యంగా గుర్తిస్తుంటారు. తద్వారా వారు మాటల్లో విప్లవం చేస్తామంటూనే, ఆచరణలో విప్లవాన్ని వ్యతిరేకిస్తారు. కేరళ వేణు కూడా ఒకప్పుడు భూస్వామ్యానికీ అశేష పీడిత ప్రజానీకానికీ మధ్యగల వైరుధ్యాన్ని మనదేశంలోని ప్రధాన వైరుధ్యంగా గుర్తించేవాడు. 1984 లో అతడు భారత పాలకవర్గాలతో పీడిత జాతులకు గల వైరుధ్యమే ప్రధాన వైరుధ్యమన్న నిర్ధారణకు వచ్చాడు. దాంతో వ్యవసాయక విప్లవ కార్యక్రమాన్నీ, సాయుధ పోరాటాన్నీ, పార్టీనీ, రహస్య జీవితాన్నీ వదులుకున్నాడు. అందువలన ప్రధాన వైరుధ్యాన్ని సక్రమంగా గుర్తించడమనేది విప్లవ పంథా రూపకల్పనలో అత్యంత కీలకమైన అంశంగా వుంటుంది. అలా అని ప్రధాన వైరుధ్యాన్ని సక్రమంగా గుర్తించినంత మాత్రానే ఒక పార్టీ విప్లవ పార్టీ అయిపోతుందని అనుకోనవసరం లేదు. ప్రధాన వైరుధ్యం పరిష్కారం కోసం తగు విప్లవ ఆచరణకు (దీర్ఘకాలిక సాయుధ పోరాటానికి) పూనుకోని పార్టీలు నిజమైన విప్లవ పార్టీలు కాజాలవు.

మనదేశంలో, అధికారమార్పిడికి ముందువరకూ, సామ్రాజ్యవాదానికీ ప్రజానీకానికీ మధ్యగల వైరుధ్యం ప్రధాన వైరుధ్యంగా వుండేది. భూస్వామ్యం పీడిత ప్రజానీకాల మధ్యకూడా వైరుధ్యం వుండేది కానీ, అది ప్రధాన వైరుధ్యంగా వుండేదికాదు. ద్వితీయస్థాయి వైరుధ్యంగానే వుండేది. కానీ అధికారమార్పిడితో, అంతవరకూ ప్రధాన వైరుధ్యంగావున్న

సామ్రాజ్యవాదానికి  పీడిత ప్రజలకు మధ్యవున్న వైరుధ్యం ద్వితీయస్థాయిదిగా మారిపోయింది. అంతవరకూ ద్వితీయస్థాయి వైరుధ్యంగావున్న భూస్వామ్యంతో ప్రజానీకానికున్న వైరుధ్యం ప్రధాన వైరుధ్యంగా మారిపోయింది.

వివిధ ప్రాంతాలలో, ఏరియాలలో ఉద్యమం వృద్ధిచెందే క్రమంలో ఒక్కొక్క దశలో ఒక్కొక్క వైరుధ్యం ప్రధాన వైరుధ్యంగా ముందుకు రావడం కనబడుతుంది. ఎప్పటికప్పుడు అలా ముందుకువచ్చే ప్రధాన వైరుధ్యాన్ని గుర్తించి దాన్ని పరిష్కరించడం ద్వారానే ఆయా ప్రాంతాలలో లేదా ఏరియాలలో మన వుద్యమం బలపడుతుంది, విస్తరిస్తుంది, పురోగమిస్తుంది. ప్రధాన వైరుధ్యాన్ని సరిగ్గా గుర్తిండంలో విఫలమైతే ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడంలో విఫలమౌతాం. ఉద్యమం ఎదురు దెబ్బలు తింటుంది కూడా. అందువలన మనం మన ఏరియాలలోని వైరుధ్యాలలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తుండాలి. ప్రధాన వైరుధ్యం మారినప్పుడల్లా తదనుగుణంగా మన కార్యక్రమాన్ని, ఎత్తుగడలను మార్చుకుంటూ వుండాలి.

మనం 1980లో దండకారణ్యంలో ఉద్యమాన్ని నిర్మించడం ప్రారంభించినప్పుడు కొన్ని చోట్ల ఫారెస్టు అధికారులకు గిరిజన రైతాంగానికి మధ్య, మరికొన్ని చోట్ల మైదాన ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనేతర భూస్వాములు వ్యాపారులకు గిరిజన రైతాంగానికి మధ్య వున్న వైరుధ్యం ప్రధాన వైరుధ్యంగా వుండేది. అలాగే ఉత్తర తెలంగాణాలో అనేక గ్రామాలలో భూస్వాములకు రైతాంగానికి మధ్య వైరుధ్యం ప్రధాన వైరుధ్యంగా వుండేది. నేడు యీ ప్రాంతాల్లోని గ్రామాలలోని ప్రధాన వైరుధ్యం రాజ్యానికి రైతాంగానికి మధ్య వైరుధ్యంగా మారిపోయింది. (రాజ్యం మొత్తంగా చూస్తే భూస్వాముల ప్రతినిధే. కానీ నేడు ఆయా గ్రామాలలో ఉద్యమ పురోగమనానికి స్థానిక భూస్వాములు ప్రధానమైన శత్రువులుగా నిలబడడం లేదు.) ఉద్యమం నూతనమైన ఉన్నతమైన దశకు చేరడంతో ఆ ప్రాంతాలలో నేడు రాజ్యంతో చేసే పోరాటమే ప్రధాన పోరాటంగా మారింది. అదే నేడు నిర్ణయాత్మకమైనదిగా వుంది. ఈ విషయాన్ని అర్థం చెసుకోలేని బూర్జువా ఉదారవాద మేధావులు కొందరు రాజ్యంపైన పోరాడుతూ మనం భూస్వాములపై పోరాటాన్ని నిర్లక్ష్యం చేస్తున్నామని పొరపాటు పడుతున్నారు.

## 5. *వైరుధ్యంలోని ప్రధానాంశం:*

ఒక వస్తువులో వున్న పలు వైరుధ్యాలలో ఏ నిర్దిష్ట దశలోనైనా ఏదో ఒకటి మాత్రమే ప్రధానమైన నిర్ణయాత్మకమైన వైరుధ్యంగా వుంటుందని తెలుసుకున్నాం. ఇప్పుడిక వైరుధ్యం యొక్క ప్రత్యేకతకు సంబంధించిన మరో పార్శ్వాన్ని పరిశీలిద్దాం. వస్తువు యొక్క పరిణామ క్రమాన్ని ప్రభావితం చేసే, నిర్దేశించే విషయంలో వైరుధ్యంలోని రెండు విరుద్ధాంశాలూ సమాన ప్రాధాన్యతను కలిగి వుంటాయా? లేక ఏదో ఒకటి నిర్ణయాత్మకమైనదిగా ప్రబలమైనదిగా వుంటుందా?

రెండు విరుద్ధాంశాలు అసమానంగా వుండడమనేదే వాటి సాధారణ స్థితిగా వుంటుంది.





అంటే రెంటిలో ఏదో ఒకటి రెండవ దానికన్నా ప్రబలమైనదిగా వుంటుంది. అలా ప్రబలమైనదిగా వుండే అంశం రెండవ అంశంపై ఆధిపత్యం వహిస్తూ ఆ వైరుధ్యంలో ప్రధానాంశంగా వుంటుంది. ప్రధానాంశంగా వుండే అంశమే వస్తువు లేదా క్రమం యొక్క పరిణామాన్ని, అభివృద్ధిని ప్రభావితం చేసేదిగా నిర్ణయించేదిగా వుంటుంది. అయితే రెండో అంశం, అంటే సాపేక్షికంగా బలహీనంగా వున్న అంశం తానే ప్రబలమైన అంశంగా మారాలని ప్రయత్నిస్తుంటుంది. కాగా, ప్రధానాంశం, అప్రధానాంశాన్ని ప్రబలమైనదిగా మారకుండా అణచివుంచడానికి ప్రయత్నిస్తుంది. అంటే ప్రబలమైన అంశం ఆధిపత్యం క్రింద నెలకొనే స్థిరత్వాన్ని లేదా ఐక్యతను కాపాడుకోవాలని ప్రధానాంశమూ, భగ్నం చేయాలని ఆధీనాంశమూ ప్రయత్నిస్తుంటాయి. అంటే వస్తువులలో, ప్రక్రియలలో పైకి కనపడే స్థిరత్వమూ, సంతులనమూ అడుగున ఆ స్థిరత్వాన్నీ సంతులనాన్నీ భగ్నంచేసే ఘర్షణ నిరంతరమూ సాగుతూ వుంటుంది. అలా రెండు విరుద్ధాంశాలూ నిరంతర చలనంలో వుంటాయి, మార్పు చెందుతుంటాయి. అందువలన బలాబలాలు తారుమారైనప్పుడు – అప్రధానాంశం బలం సమకూర్చుకుని అంతవరకూ ప్రధానాంశంగా వున్నదాన్ని అప్రధానాంశం స్థానంలోకి నెట్టివేసి ప్రధానాంశం స్థానాన్ని ఆక్రమించినప్పుడు అవి తమ వ్యతిరేకాంశాలుగా మారిపోయాయనీ, స్థానాలను మార్చుకున్నాయనీ అంటాం.

దీనిని బట్టి ఏం తెలుస్తున్నది? విరుద్ధాంశాలలో ఒక అంశం ప్రధానాంశంగా వుండి ఆ వస్తువు పరిణామాన్నీ, అభివృద్ధినీ శాసించేదిగా వుంటుంది. కాని ఒకే అంశం శాశ్వతంగా ప్రధానాంశంగా వుండడం మాత్రం జరగదు. బలాబలాల్లో మార్పుల వలన ఒక పరిస్థితిలో అప్రధానాంశంగా వున్న అంశమే ప్రధానాంశంగా మారవచ్చు. అందువలన ప్రధానాంశంగా వున్నది అప్పటికి (అంటే అది ప్రధానాంశంగా వున్నంతకాలమూ) ఆ వైరుధ్యంలో కీలకపాత్ర నిర్వహిస్తుంది. ఆ వస్తువు పరిణామక్రమాన్ని శాసిస్తుంది. రెండో అంశం బలమైనదిగా మారితే అప్పుడు అదే నిర్ణయాత్మక అంశంగా మారుతుంది.

నేడు మనం విప్లవ విజయం కోసం చేస్తున్న కృషి, ఆధీనాంశం ప్రధానాంశంగా మారడం కోసం లేదా వ్యతిరేకాంశంగా మారడం కోసం చేస్తున్న కృషే. పాలకవర్గాలు విప్లవోద్యమంపై ప్రయోగిస్తున్న ఫాసిస్టు నిర్బంధకాండ ప్రధానాంశంగా వాటి స్థానాన్ని నిలబెట్టుకోవటం కోసమే. విప్లవ విజయంతో మనమే ప్రధానాంశంగా మారుతాం.

అయితే గ్రామం, ప్రాంతం స్థాయిలోని మన వుద్యమ చరిత్రను ఒక్కసారి తిరిగిచూస్తే అనేక గ్రామాలలో, ప్రాంతాలలో విప్లవ శక్తులు, ప్రతీఘాతుక శక్తుల మధ్య బలాబలాల్లో మార్పులు రావడం, స్థానాల మార్పిడి జరగడం మన కళ్ళముందే జరుగుతుండడం గమనించ  గలుగుతాం.

రష్యా, చైనాలలోని పెట్టుబడిదారీ పునరుద్ధరణ, కార్మికవర్గం ప్రధానాంశం స్థానం నుండి కూలదోయబడడం వలన జరిగినదే. రెండు విరుద్ధాంశాలంటూ వున్నంతకాలమూ ఈ ఘర్షణ జరగవలసిందేనని గుర్తుంచుకోవాలి. వర్గరహిత సమాజమైన కమ్యూనిజాన్ని సాధించేవరకూ కూడా పెట్టుబడిదారీ పునరుద్ధరణ ప్రమాదం వుంటుందని విస్మరించరాదు.

చెందడమంటాం. అయితే ఈ రెండు అభావాలూ గింజ పరిణామ క్రమానికి సంబంధించిన రెండు దశలని గుర్తుంచుకోవాలి. అభావం అంటే కేవలం నశించి పోవడం కాదు, నూతన అభివృద్ధి దశకు చేరుకోవడం, అలా నూతన దశకు చేరుకునే క్రమంలో పాత రూపాన్ని విసర్జించి కొత్త రూపాన్ని ధరించడం అని అర్థం. మనం నిత్యమూ ఆహారంగా వుపయోగిస్తున్న ధాన్యమూ, గ్రుడ్లు వగైరా అంతరించి పోతున్నాయి కానీ అభావం చెందడం లేదు. మొక్కగా అభివృద్ధి చెందే క్రమంలో అంతరించిపోయే గింజ, పిల్లగా మారే క్రమంలో అంతరించిపోయే గ్రుడ్డు అభావం చెందుతున్నాయని గుర్తుంచుకోవాలి. దీనిని బట్టి అభావం అభావం చెందడమనే నియమం వస్తువు అభివృద్ధి క్రమంలోని వివిధ దశల మధ్య పరివర్తనను వివరించే నియమమని స్పష్టమౌతున్నది.

ఒకసారి అభావం చెందడం ద్వారా నూతన దశకు చేరిన వస్తువు తిరిగి అభావం చెందడానికి కావలసిన పరిస్థితులను మౌలికాంశాలనూ తనలోనే కలిగి వుంటుంది. అందువలన ఒకసారి అభావం చెందిన వస్తువు తిరిగి అభావం చెందుతుంది. ఇది తిరిగి తిరిగి కొనసాగే క్రమం.

అభివృద్ధి అంటే పాతది నిరంతరమూ అభావం చెందుతూ కొత్తది ఆ స్థానంలో ప్రవేశించే క్రమమే. అందువలన అభివృద్ధి క్రమం అంటే అభావం అభావం చెందే క్రమం అని వర్ణిస్తాం.

పాతది అభావం చెందడమంటే పాతదాన్ని కొత్తది పూర్తిగా నాశనం చేయడమని అర్థంకాదు. గతితార్కిక అభావం పాతదానిలోని మేలైన, ఆరోగ్యకరమైన, ప్రగతిశీలమైన అంశాలన్నింటినీ, గత అభివృద్ధి దశలో సాధించిన దాన్నంతటినీ తనలో జీర్ణించుకుని వుంటుంది. సోషలిస్టు విప్లవం పెట్టుబడిదారీ సంబంధాలను నాశనం చేస్తుంది. అయితే అదే సమయంలో ఉత్పత్తి శక్తులనూ, పెట్టుబడిదారీ సమాజపు శాస్త్ర, సాంకేతిక సాంస్కృతిక రంగాలలోని విలువైన అంశాలన్నింటినీ తనలో యిముడ్చుకుంటుంది.

నేడు మన దళాలలో సాక్‌లు సాధారణమైన నాయకత్వ నిర్మాణంగా అభివృద్ధి చెందుతున్నాయి. సాక్ అనే యీ నిర్మాణం హఠాత్తుగా ఊడిపడింది కాదు. సాక్‌కి





సామాజిక వ్యవస్థను రద్దు చేసేటటువంటి సామాజిక విప్లవం ద్వారా మాత్రమే పరిష్కారమౌతాయి.

శతృత్వం, ఘర్షణ రెండూ ఒకటే కావని గుర్తుంచుకోవాలి. ఆయా వైరుధ్యాల స్వభావాన్ని అనుసరించి ఘర్షణ భిన్న రూపాలలో వ్యక్తమవుతుంది. విరుద్ధాంశాల మధ్య ఘర్షణ వ్యక్తమయ్యే ఒక రూపం శతృత్వం.

సమాజంలో వుండే వైరుధ్యాలు కొన్ని శతృపూరితమైనవి చూసాం. మరి ఒకే వర్గంలోని కొన్ని సెక్షన్ల మధ్య లేదా వ్యక్తుల మధ్య తలెత్తే వైరుధ్యాలు ఎలాంటివి? భూస్వాములకు రైతులకు మధ్య వైరుధ్యం శతృ వైరుధ్యమని చెప్పుకున్నాం. గ్రామంలో వున్న పీడిత ప్రజల మధ్య కూడా వైరుధ్యాలు వుంటాయని మనకు తెలుసు. రైతాంగంలోనే అంతర్గతంగా వుండే వైరుధ్యాలు, ధనిక రైతులకు వ్యవసాయ కూలీలకు మధ్య వుండే వైరుధ్యాలు, పీడిత ప్రజలలోనే వుండే కుల వైరుధ్యాలు, ఆడ మగ వైరుధ్యాలు మనం రోజూ చూస్తూనే వున్నాం. మరి యీ వైరుధ్యాలు ఎలాంటివి? ఎలా పరిష్కారమవుతాయి? ఇవన్నీ శతృత్వంలేని వైరుధ్యాలే. శతృ వైరుధ్యాలకు భిన్నంగా యివి మైత్రీపూర్వకంగా శతృత్వ రహితంగా పరిష్కారం కాగలుగుతాయి. ఎందువలనంటే యివన్నీ ప్రజల మధ్య వైరుధ్యాలే. అందువలన ప్రజల మధ్య వైరుధ్యాలు మిత్ర వైరుధ్యాలని అవి శతృత్వం లేకుండానే మైత్రీపూర్వకంగానే పరిష్కారమవుతాయని గుర్తించాలి.

ఇంతకూ ప్రజలంటే ఎవరు? చారిత్రక అభివృద్ధికి అనుకూలంగా వుండే, దోహదం చేసే శక్తులను ప్రజలుగానూ, వ్యతిరేకంగా వుండే శక్తులను ప్రజాశత్రువులుగానూ మనం నిర్వచిస్తాం. నేటి విప్లవపు లక్ష్యాలుగా వున్న భూస్వామ్య, దళారీ బూర్జువా, సామ్రాజ్యవాద పీడనకు గురయ్యే వారంతా నేటి దశలో ప్రజలుగానే పరిగణింపబడతారు. ఈ అవగాహన స్పష్టమైతే ఏవి మిత్ర వైరుధ్యాలు, ఏవి శతృ వైరుధ్యాలు అని నిర్ధారించడం సులభమవుతుంది.

శత్రుపూరితమైన వైరుధ్యం, శత్రుపూరితం కాని వైరుధ్యం స్వభావరీత్యానే భిన్నమైనవి గనుక వాటిని పరిష్కరించే పద్ధతులు కూడా భిన్నంగానే వుండక తప్పదు. ప్రజలకూ ప్రతీఘాతుక వర్గాలకూ మధ్యవున్న వైరుధ్యం శతృ వైరుధ్యం. అది ఒకరినొకరు కూలదోసే, అణచివేసే రూపంలో సాయుధ పోరాటం ద్వారా పరిష్కారమౌతుంది. కానీ ప్రజల మధ్యవుండే వైరుధ్యాలు శతృత్వరహితమైనవి. వారిమధ్య బలమైన ఉమ్మడి ప్రయోజనాలు వున్నాయి. ప్రతీఘాతుక వర్గాలచే పీడనకు గురికావడమూ, అణచివేయబడడమూ వలన వారిమధ్య బలమైన ఐక్యత, సౌహార్ద్రత వున్నాయి. అందువల్ల వారిమధ్య వైరుధ్యాలు చర్చలద్వారా, సంప్రదింపుల ద్వారా, ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో పరిష్కారమవుతాయి. ప్రజలమధ్య వైరుధ్యాలు మైత్రీపూర్వకంగా పరిష్కారమౌతాయని అంటున్నామంటే ప్రతి సందర్భంలోనూ అలాగే జరుగుతుందని అర్ధమా? కాదు. మిత్ర వైరుధ్యమే అయినప్పటికి సకాలంలో సక్రమంగా పరిష్కారం కాకపోతే శతృవైరుధ్యంగా మారిపోయే అవకాశం వుంది. నిత్య జీవితంలో యిలాంటి సంఘటనలను మనం ఎన్నైనా చూడగలం. అయితే అంతిమ పరిష్కారాన్ని దృష్టిలో వుంచుకున్నప్పుడు ప్రజల మధ్య వైరుధ్యాలు శతృత్వరహిత పద్ధతులలోనే పరిష్కారమౌతాయి.

మిత్ర, శత్రు వైరుధ్యాల మధ్య విచక్షణచూపి, వాటితో భిన్నమైన పద్ధతులలో వ్యవహరించడం ద్వారానే మనం పీడిత ప్రజానీకాన్ని ఐక్యం చేయగలుగుతాం. పాలకవర్గాలెప్పుడూ ప్రజల మధ్య వైరుధ్యాలను వైషమ్య పూరితమైనవిగా మార్చడానికే ప్రయత్నిస్తుంటాయి. తద్వారా పీడిత ప్రజలు తమకు వ్యతిరేకంగా ఐక్యం కావడాన్ని నివారించాలని వారు ఆశిస్తారు. (పాలకవర్గాలు బాబ్రీమసీదు వివాదాన్ని సృష్టించి, దాన్ని వైషమ్యపూరిత వైరుధ్యంగా మార్చడం మన కళ్ళముందే జరిగింది). అందువలన కమ్యూనిస్టులు ప్రజలమధ్య వైరుధ్యాలతో వ్యవహరించేటప్పుడు చాలా జాగ్రత్తగా వుండాలి, ప్రజలమధ్య తలెత్తే సమస్యలను వర్గదృక్పథంతో అర్థం చేసుకోవాలి. విప్లవకర శక్తుల ఐక్యత అన్న దృక్కోణం నుండి ప్రజలమధ్య తలెత్తే వైరుధ్యాలను పరిష్కరించడం కోసం ప్రయత్నించాలి. శత్రు వైరుధ్యాలను పరిష్కరించే పద్ధతులలో మిత్ర వైరుధ్యాలను పరిష్కరించ పూనుకోవడం మన ఆచరణలో నిర్లక్ష్యం చేయలేని స్థాయిలోనే కొనసాగుతుంది. ఫలితంగా విప్లవోద్యమంలో కలసి రావలసిన కొందరు వ్యక్తులను, కొన్ని సందర్భాలలో కొన్ని సెక్షన్‌లను మనం దూరం చేసుకుంటున్నాం. ఈ పొరపాటు ప్రధానంగా గుణాత్మకంగా భిన్నమైన వైరుధ్యాలతో భిన్నమైన పద్ధతులలో వ్యవహరించాలని గుర్తించలేక పోవడం వలన జరుగుతుంది. పీడిత ప్రజలలోని కొందరు తప్పులు చేసిన వారికి అనవసరంగా భౌతికమైన శిక్షలు విధించడం యీ కోవకు చెందినదే. తరచుగా మనం మన ప్రజా పంచాయితీలలో "ఒక తప్పుకు ఒకేశిక్ష" అనే బూర్జువా శిక్షాస్మృతిని అనుసరించడం కనబడుతుంది. భూస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా చేయవలసివున్న వర్గ పోరాటపు విశాల ప్రయోజనాల దృష్టినుండి కాక యీ బూర్జువా దృక్పథంతో మనం చేసిన కొన్ని పంచాయితీలు, మన ఐక్యసంఘటనలో కలిసివచ్చే మిత్రులైన కొందరు ధనిక రైతులను శత్రు శిబిరంలోకి నెట్టడానికి దారితీసాయి. ప్రజలమధ్య వుండే వైరుధ్యాలన్నీ మౌలికంగా శత్రుత్వరహితమైనవనీ, భూస్వామ్యానికి వ్యతిరేకంగా చేసే పోరాటమే పీడిత ప్రజలకు అత్యంత ప్రాధాన్యతగల విషయమనీ మనం దృష్టిలో వుంచుకోవాలి. గ్రామంలోని విప్లవశక్తుల ఐక్యతను పటిష్టం చేయడం ద్వారానే మన వుద్యమం పురోగమిస్తుందనే విషయాన్ని విస్మరించరాదు. ప్రజలమధ్య వైరుధ్యాలను తప్పనిసరిగా సక్రమంగా పరిష్కరించడానికే కృషిచేయాలి. లేనట్లయితే అది శత్రువు బలపడడానికే దోహదం చేస్తుంది.

ఇదే సందర్భంగా మనం మరొక విషయాన్ని కూడా గుర్తించాల్సి వుంది. ప్రజలమధ్య వైరుధ్యాలను సక్రమంగా పరిష్కరించడమే కాదు సకాలంలో అలా పరిష్కరించడం కూడా ముఖ్యమైనదే. గ్రామస్థాయిలో ప్రజలమధ్య తలెత్తే వైరుధ్యాలను ఎప్పటికప్పుడు సకాలంలో పరిష్కరించడం ఆర్గనైజరు, దళం, కమిటీలవల్ల అయ్యేపనికాదు. ప్రజలమధ్య వైరుధ్యాలతో సక్రమంగా వ్యవహరించగల చైతన్యమూ, నేర్పూ కలిగిన స్థానిక పార్టీ నాయకత్వమూ, ప్రజాసంఘాల నాయకత్వమూ మాత్రమే ఆపని చేయగలుగుతాయి. అలాంటి స్థానిక నాయకత్వాన్ని, నిర్మాణాలను మనం అభివృద్ధి చేసుకోలేనంత కాలమూ మన అభీష్టానికి వ్యతిరేకంగానే ప్రజలమధ్య వైరుధ్యాలు వైషమ్యపూరితమైనవిగా మారిపోతూ వుంటాయి.





**పార్టీలోని వైరుధ్యాలు ఎలాంటివి?**

*"పార్టీ లోపల రకరకాల భిన్నాభిప్రాయాల మధ్య వ్యతిరేకతా, ఘర్షణా నిరంతరాయంగా జరుగుతుంటాయి. ఇది, సమాజంలో వర్గాలమధ్యా, కొత్తా పాతా మధ్యవున్న వైరుధ్యాలు పార్టీలో ప్రతిబింబించడమే. పార్టీ లోపల వైరుధ్యాలు లేకపోతే, వాటిని పరిష్కరించుకోడానికి ఏ సిద్ధాంత పోరాటాలూ లేకపోతే పార్టీ జీవితం కడతేరుతుంది."* (తత్వశాస్త్ర వ్యాసాలు, పే.31)

పార్టీలో భిన్నాభిప్రాయాల రూపంలో, భిన్న పంథాల రూపంలో వ్యక్తమయ్యే వైరుధ్యాలన్నీ మౌలికంగా మిత్రవైరుధ్యాలే. విమర్శ, ఆత్మవిమర్శల ద్వారా, కేంద్రీకృత ప్రజాస్వామ్య పద్ధతి ద్వారా, ఆచరణ గీటురాయిగా సత్యాన్ని గుర్తించడం ద్వారా అవి పరిష్కారమౌతాయి. అయితే ఈ పద్ధతులకు ఖచ్చితంగా కట్టుబడనిసందర్భాలలో అవి వైషమ్య పూరితమైనవిగా మారి అలాగే పరిష్కారం కావచ్చు. అంటే పార్టీ నుండి బహిష్కరింపబడడం లేదా పార్టీ చీలిపోవడం వంటి రూపాల్లో పరిష్కారం కావచ్చు.

## అభావం అభావం చెందుట అనే నియమం

అభావం అభావం చెందడమనే నియమం, వరుసగా వుండే రెండు అభివృద్ధి దశల మధ్య సంబంధాన్నీ, పాతకూ కొత్తకూ మధ్య సంబంధాన్నీ తెలియజేస్తుంది. అభివృద్ధి యొక్క సాధారణ ధోరణినీ, దిశనూ అది సూచిస్తుంది.

అభావం చెందడమంటే పాతదాని స్థానంలో కొత్తది ప్రవేశించడం, ఒక అభివృద్ధి దశ స్థానంలోకి మరో అభివృద్ధి దశ ప్రవేశించడం. పాతది అభావం చెంది కొత్తది ఉద్భవించిందంటే పాతది నశించిపోగా, కొత్తది ఎక్కడినుండో వూడిపడిందని అర్థం కాదు. పాతదాని నుండే కొత్తది ఉద్భవించిందనీ, అలా కొత్తది ఉద్భవించే క్రమంలోనే పాతది అభావం చెందిందని అర్థం.

ప్రకృతిలో, సమాజంలో, ఆలోచనాక్రమంలో సర్వత్రా అభివృద్ధి క్రమం, అభావం అభావంచెందే క్రమంలోనే జరుగుతుంది. అభావం అనేది వస్తువులోని విరుద్ధాంశాల ఐక్యతా ఘర్షణలో యిమిడి వుంటుంది. వస్తువులోని అంతర్గత వైరుధ్యం పరిష్కారమే అభావం. వస్తువు అంతర్గత వైరుధ్యంలోని పాతదాన్ని, ప్రగతి నిరోధకమైనదాన్ని కొత్తది ప్రగతి శీలమైనది జయించి బలపడడమే అభావం.

అభావం అభావం చెందడం ద్వారా జరిగే అభివృద్ధిని మనం ప్రతిచోటా గమనించగలం. బార్లీ గింజ అభివృద్ధిని ఉదాహరణగా తీసుకుని ఎంగెల్స్ యీ నియమాన్ని వివరించాడు. అనుకూల పరిస్థితులలో విత్తినట్లయితే గింజ మొలకెత్తి మొక్కగా మారుతుంది. ధాన్యం గింజ మొలకెత్తడమంటే యిక గింజ లేకుండా పోయిందనీ అభావం చెందిందనీ అర్థం. ఇక మొక్క పెరిగి పెద్దదై కంకులు వేస్తుంది. అటుపిమ్మట మొక్క ఎండిపోయి అంతరిస్తుంది. ఇప్పుడిక్కడ మొక్క అభావం చెందింది. ఈ రెండో అభావాన్ని అభావం అభావం

పంథాను అమలు చేయడం ద్వారానే విప్లవం విజయవంతమయింది.

మన దేశంలో 1948-50 మధ్య కాలంలో మన పార్టీ అమలు చేసిన రణదివె పంథా కూడా యిలాంటి పిడివాద ధోరణికి చెందినదే. ఆ కాలంలో మన పార్టీ తీవ్ర నష్టాలకు గురైంది.

ఎం.ఎల్. ఉద్యమంలో కూడా స్థల, కాలాలతో సంబంధం లేకుండా సిద్ధాంతాన్ని వల్లె వేయడం గణనీయంగానే వుంది. ఉదాహరణకు, నేడు ఎన్నికలలో పాల్గొంటున్న ఎం.ఎల్. పార్టీలు జడతార్కిక పద్ధతిని అనుసరించి తమ ఎత్తుగడలను సమర్ధించుకుంటున్నాయి. రష్యాలోని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎరుగని దేశంలోని, విప్లవం కార్మికవర్గం జరిపే సార్వత్రిక తిరుగుబాటు రూపంలో వుండే దేశంలోని ఎత్తుగడలను మన దేశంపైన బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తుంది. రైతాంగం ప్రధానంగా వుండే దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాలో సాగే మన దేశ విప్లవంలో యిప్పటికే 50 ఏళ్ళకు పైబడి బూటకపు ప్రజాస్వామ్యం అమలవుతుందనే విషయాన్ని వీరు విస్మరిస్తున్నారు. రెండు దేశాల పరిస్థితులలో, విప్లవ దశలలో, రెండు విప్లవాలలో వున్న తేడాలను విస్మరించి లెనిన్ రాతలను అర్ధరహితంగా ఉటంకిస్తుంటారు. పార్లమెంటరీ వ్యవస్థపైన ప్రజలకు భ్రమలు వున్నాయనీ, వాటిని పోగొట్టడం కోసమే ఎన్నికల్లో పాల్గొంటున్నామని వితండవాదం చేస్తుంటారు. ఇలాంటి పిడివాద పద్ధతులను మనం నిలకడైన గతితార్కిక పద్ధతితో సునిశితంగా ఖండించాలి. సిద్ధాంత రంగంలో మనం జరపవలసి వున్న పోరాటంలో యిది ఒక ముఖ్య అంశంగా వుంటుంది.

నక్సల్బరీ ఉద్యమం తొలి రోజుల్లో మన పార్టీ ప్రజా సంఘాల నిర్మాణాన్ని, పాక్షిక పోరాటాలను వ్యతిరేకించింది. ప్రజా సంఘాల నిర్మాణమన్నా, పాక్షిక పోరాటాలు సాగించడమన్నా రివిజనిజంగా భావించింది. దశాబ్దాలుగా దేశంలో పాతుకుపోయి వున్న రివిజనిజాన్ని నిర్ధాక్షిణ్యంగా ఎండగట్టి తిరస్కరించడం ఆనాటి చారిత్రక ఆవశ్యకతే. రివిజనిస్టులు ప్రజా సంఘాలను ఆర్థికవాద సంస్కరణవాద సంస్థలుగా దిగజార్చారు. మనం రివిజనిజాన్ని తిరస్కరించే క్రమంలో అసలు ప్రజా సంఘాలే వద్దనే కొసకు కొట్టుకుపోయాం. ప్రజా సంఘాలకు పార్టీకి మధ్య వుండే సజీవమైన గతితార్కిక సంబంధాన్ని మనం ఆనాడు విస్మరించాం. రాజ్యాధికారం లక్ష్యంతో ప్రజా సంఘాలను నిర్మించి ప్రజలను సంఘటితం చేసినట్లయితే పాక్షిక పోరాటాలు సాయుధ పోరాటానికి ప్రజలను సన్నద్ధం చేసే సాధనాలవుతాయని విస్మరించాం. అయితే సాయుధ పోరాటం లేదా పాక్షిక పోరాటం అంటూ ఆ రెండింటి మధ్య గతితార్కిక సంబంధాన్ని మనం విస్మరించాం. ఆ పొరపాటును సరిదిద్దుకొని రివిజనిస్టు ప్రజాసంఘాలకు బదులుగా విప్లవకరమైన ప్రజా సంఘాల నిర్మాణానికి పూనుకున్నాం. ప్రజలను సాయుధ పోరాటానికి సన్నద్ధం చేయడం కోసమై పాక్షిక పోరాటాలలోకి సమీకరించటానికి పూనుకున్నాం. ఇలా గతితార్కిక పద్ధతిని అనుసరించడంతో మన పార్టీ బలమైన ప్రజా పునాది కలిగిన విప్లవ పార్టీగా నేడు అభివృద్ధి చెందింది.

మన పార్టీలో నేడు నిర్దిష్టంగా యీ జడతార్కిక పద్ధతి 1. ఆర్థికవాదం 2. పోరాటాలకు ప్రాధాన్యతనిచ్చి నిర్మాణ కర్తవ్యాలు నిర్లక్ష్యం చేయడం 3. శత్రువును తక్కువగా అంచనా





ముందు దళానికి సెల్ నాయకత్వ నిర్మాణంగా వుండేది. మన ఉద్యమం బహుముఖంగా అభివృద్ధి చెందే క్రమంలో, ప్రజా పునాది విస్తరించే క్రమంలో, మన కేడర్ల నాయకత్వ శక్తి యుక్తులుఅభివృద్ధి చెందే క్రమంలో సెల్ కాలం చెల్లినదిగా మారిపోయింది. సెల్ స్థానంలో సాక్ ప్రవేశించింది. సాక్ సెల్‌ని అభావం చేసింది. అంటే పోరాట నిర్మాణ రూపాలు కూడా ఒక దశనుండి ఒక దశకు అభివృద్ధి చెందే క్రమంలో పాత రూపాలు అభావం చెంది నూతనమైన ఉన్నతమైన నిర్మాణ రూపాలు అమలులోకి వస్తాయి. నేడు మనం నిర్మిస్తున్న జి.ఆర్.సి.లు భవిష్యత్‌లో గ్రామ స్థాయి ప్రభుత్వ రూపాలుగా మారిపోతాయి. అలాగే నేటి మన గెరిల్లా దళాలు అభావం చెంది రెగ్యులర్ ప్రజా సైన్యంగా అభివృద్ధి చెందుతాయి.

అభావం చెందడం పరిపూర్ణంగా శుద్ధమైన రూపంలో జరగదు. అంటే కొత్తదానిలో యిమిడి వుండేదంతా ప్రగతిశీలమైనదే కానవసరంలేదు. పాత సమాజానికి సంబంధించిన నెగెటివ్ అంశాలు కూడా కొన్ని కొత్తదానిలో కొనసాగడానికి అవకాశం వుంది. విప్లవం విజయవంతం కావడంతోనే పాత సమాజంలోని నెగెటివ్ అంశాలన్నీ అదృశ్యమై పోవు. పాతసమాజపు భావజలాన్నీ, సాంప్రదాయాలనూ, అలవాట్లనూ , సంస్కృతినీ వదుల్చుకోవడానికి సాంస్కృతిక విప్లవాలు అవసరమవుతాయి.

అభివృద్ధి క్రమం సూటిగా సాగేది కాదు. శంఖావర్త క్రమంలో సాగుతుంటుంది. దిగువ దశలలోని కొన్ని లక్షణాలు ఉన్నత దశలలో పునరావృతమౌతుంటాయి.

పైన యిచ్చిన ఉదాహరణలో అభావం అభావం చెందే క్రమంలో, పరిణామ క్రమంలోని వస్తువు తన మొదటి దశకు తిరిగి వచ్చినట్లుగా కనబడడం గమనించవచ్చు. ధాన్యం గింజ అభావం చెందే క్రమంలో, తిరిగి ధాన్యం గింజగా దర్శనమిస్తుంది(గింజ-మొక్క-గింజ). అయితే యిది కేవలం మొదటి స్థానానికే తిరిగి రావటం కాదు. మొదట అభావం చెందినది ఒక గింజ. ఆ అభావం (మొక్క) అభావం చెందగా తిరిగి వచ్చిన గింజలు కొన్ని వందలు! అంటే అభావం అభావం చెందడం ద్వారా జరిగే అభివృద్ధి క్రమం వర్తులాకార చలనంలా అనిపిస్తుందే కానీ కాదు, వస్తువు తన మునుపటి దశకు తిరిగి పోతున్నట్లు అనిపిస్తుందేకానీ కాదు, అది మునుపటికన్నా అభివృద్ధికరమైన, ఉన్నతదశ అయితీరుతుంది. అందువల్లనే అభివృద్ధి క్రమాన్ని శంఖావర్త క్రమంగా వర్ణిస్తాం.

గింజ-మొక్క-గింజగా పైన చెప్పిన వుదాహరణలో మనం చూసిన అభావం అభావంచెందే క్రమంలో గింజ పరిమాణాత్మకంగా అనేకరెట్లు ఉన్నతమైనదిగా పునః ప్రత్యక్షమైంది. అయితే అతి సుదీర్ఘ పరిణామ క్రమాన్ని దృష్టిలో వుంచుకుంటే, మొక్కలుగానీ జంతువులుగానీ అభావం అభావం చెందే క్రమంలో మునుపటికన్నా గుణాత్మకంగా ఉన్నతమైన అభివృద్ధికరమైన లక్షణాలను సంక్రమించుకోవడం కూడా చూడగలుగుతాం.

సమిష్టి ఆస్థి ప్రాతిపదికగా గల ఆదిమ కమ్యూనిజం అభావం చెంది వ్యక్తి ఆస్థి ప్రాతిపదికగా కలిగిన వర్గసమాజం ఆవిర్భవించింది. వ్యక్తి ఆస్థీ దానిపై ఆధారపడిన వర్గసమాజమూ అభావం చెంది సమిష్టిఆస్థి ప్రాతిపదికపైన ఆధునిక కమ్యూనిజం వస్తుంది.

రానున్న కమ్యూనిజం సమిష్టి ఆస్థి, వర్గరహిత సమాజం అనే విషయాల్లో ఎన్నడో అంతరించిపోయిన ఆదిమ సమాజాన్ని పోలివుండే మాట నిజమే, కానీ యీ పునరావృతి అత్యంత వున్నతస్థాయిలో జరుగుతున్నది, మానవుడు తన భవితవ్యాన్ని తన చేతుల్లోకి తీసుకోగలుగుతాడు.

అందువలన గతితార్కిక భౌతికవాదం జడతార్కిక, యాంత్రిక భౌతికవాదాలవలే అభివృద్ధి క్రమాన్ని చర్విత చరణంగా పునరావృతమయ్యేదిగా గానీ, సరళరేఖలా సూటిగా సాగేదిగా గానీ భావించదు. ప్రకృతిలో సమాజంలో అవిచ్ఛిన్నంగాసాగే అభివృద్ధి క్రమంలో పాత కొత్తల మధ్య గతితార్కిక సంబంధాన్నీ, గతితార్కిక అభావాన్నీ, అభావం అభావంచెందే క్రమంలో అభివృద్ధి నిరంతరాయంగా సాగడాన్నీ గుర్తిస్తుంది.

ఏడవ అధ్యాయం

# జడతార్కిక పద్ధతులను వదుల్చుకుందాం !
# గతితార్కిక చింతనను అలవరుచుకుందాం !!

17, 18 శతాబ్దాలలో ప్రకృతిని వివిధ విభాగాలుగా విభజించి ప్రత్యేకంగా ఆయా శాఖలను అధ్యయనం చేసే క్రమంలో జడతార్కిక పద్ధతి అభివృద్ధి చెందింది. ఈ పద్ధతి ఆనాడు ప్రకృతిశాస్త్రాల అభివృద్ధికి గణనీయంగా తోడ్పడింది. కా యీ పద్ధతి మొత్తంగా ప్రకృతిలోని విడి అంశాల మధ్య వున్న ఐక్యతను విస్మరించడం వలన ప్రకృతిశాస్త్రాల తదుపరి అభివృద్ధికి ఆటంకంగా మారింది. అలా అభివృద్ధి చెందిన జడతార్కిక పద్ధతి తత్వశాస్త్రంలోకి ప్రవేశించి ప్రబలమైన తాత్విక పద్ధతిగా మారింది. 19, 20 శతాబ్దాలలోని విజ్ఞానశాస్త్రాల ప్రగతి ప్రకృతిలోని గతితార్కిక ఐక్యతను తిరుగులేని విధంగా రుజువు చేసింది.

విప్లవకరమైన గతితర్కం యీ ప్రపంచంలో దేనినీ శాశ్వతమైనవిగా అంగీకరించదు. దోపిడీ, వర్గపాలనలను శాశ్వతమైనవిగా చేయాలని భావించే పాలకవర్గాలు అనివార్యంగా యీ జడతార్కిక పద్ధతిని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి. అందువలన యీ పద్ధతి అన్ని సామాజిక శాస్త్రాలలోనూ, ప్రజల ప్రాపంచిక దృక్పథంలోనూ బలంగా వేళ్ళూనుకుని వున్నది. విప్లవకరమైన గతితర్కం పట్ల బూర్జువావర్గపు వ్యతిరేకత వలన యీ పద్ధతి





యికముందు కూడా పాలకవర్గాల తాత్విక పద్ధతిలో చలామణీగా వుంటుంది. మనం జడతార్కిక పద్ధతికి వ్యతిరేకంగా కూడా పోరాడవలసి వుంటుంది. కమ్యూనిస్టు పార్టీలోనే, పార్టీ సభ్యులలోనే తలెత్తగల జడతార్కిక ధోరణులను గుర్తించి వాటిని వదుల్చుకోవడానికి చైతన్యయుతంగా కృషి చేయాలి. తాత్విక రంగంలో మనం చేపట్టవలసిన కర్తవ్యాలలో యిది ఒక ముఖ్యమైన అంశంగా వుంటుంది.

జడతార్కిక పద్ధతి పరస్పర సంబంధాలను గుర్తించ నిరాకరిస్తుందని మనకు తెలుసు. ఇది నేడు ప్రధానంగా సమాజంలోని వివిధ వైరుధ్యాల మధ్య వున్న పరస్పర సంబంధాలను నిరాకరించేదిగా, ఏకపక్షతగా వ్యక్తమవుతున్నది. మరీ ముఖ్యంగా ప్రధాన వైరుధ్యం యొక్క నిర్ణయాత్మక పాత్రను నిరాకరించే ధోరణి నేడు ముందుకు వస్తున్నది. నేడు మన సమాజంలోని ప్రధాన వైరుధ్యమైన భూస్వామ్యానికి అశేష పీడిత ప్రజానీకానికి మధ్య వున్న వైరుధ్యాన్ని పరిష్కరించడం కోసమై మనం వ్యవసాయక విప్లవ కార్యక్రమాన్ని చేపట్టాం. ఈ వ్యవసాయక విప్లవ కార్యక్రమంతో సంబంధం లేకుండా మహిళల అణచివేతకు వ్యతిరేకంగా మహిళలు, కుల అణచివేతకు వ్యతిరేకంగా పీడిత కులాలు, విద్యార్ధుల సమస్యల పరిష్కరం కోసమై విద్యార్ధులు, యిలా ఎవరికి వారే స్వతంత్రంగా పోరాడాలనే ధోరణులు నేడు తలెత్తుతున్నాయి. ఇలా వాదిస్తున్నవారంతా తమకు తెలిసికాని, తెలియకకాని తాము పరిష్కరించగోరుతున్న వైరుధ్యానికి ప్రధాన వైరుధ్యంతోనూ, యితర వైరుధ్యాలతోనూ వున్న సంబంధాలను గుర్తించ నిరాకరిస్తున్నారు. ఎవరికి వారుగా పోరాడాలంటూ పీడిత ప్రజల మధ్య వున్న పరస్పర సంబంధబాంధవ్యాలను గుర్తించ నిరాకరిస్తున్నారు. పైగా ప్రధాన వైరుధ్యపు నిర్ణయాత్మక పాత్రను నిరాకరించడం ద్వారా వారు నిజానికి తాము పరిష్కరించగోరుతున్న వైరుధ్యాల పరిష్కారానికి అడ్డు నిలుస్తున్నారు. ఫెమినిస్టు ధోరణులు, కుల ఉద్యమాలు తదితర సంస్కరణవాద ఉద్యమాల తాత్వికపద్ధతి జడతర్కమే. కార్మికవర్గ వుద్యమంలోని ట్రేడ్ యూనియనిజం, ఆర్థికవాదం కూడా యిలా తలెత్తినవే. అందువలన మనం యీ జడతార్కిక ధోరణులను వ్యతిరేకించాలి. పీడిత ప్రజల మధ్య వున్న గతితార్కిక సంబంధాల ప్రాతిపదికపై ప్రజలను విశాల ఐక్యసంఘటనలో సమీకరించడం కోసం కృషి చేయాలి. పీడిత ప్రజానీకంలోని వివిధ సెక్షన్ల ప్రజలు వారిపైన అమలయ్యే ప్రత్యేక రూపాలలో పీడనలకు వ్యతిరేకంగా జరిపే పోరాటాలన్నింటిని సమైక్యపరచి వ్యవసాయక విప్లవంతో సమన్వయించి పోరాడడానికి మనం కృషి చేయాలి.

జడతార్కిక పద్ధతి స్థల, కాలాలతో సంబంధం లేకుండా మార్క్సిస్టు సిద్ధాంతాలను, ఎత్తుగడలను అమలు చేయాలని ప్రయత్నించే పిడివాద పద్ధతి రూపంలో కూడా వ్యక్తమవుతుంది. ఒకప్పుడు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో అన్ని దేశాలలోని విప్లవాలకు రష్యా విప్లవమే నమూనా అనే పిడివాద వైఖరి విస్తృతంగానే వ్యాప్తిలో వుండేది. వివిధ దేశాలలోని నిర్దిష్ట సామాజిక ఆర్థిక, రాజకీయ పరిస్థితులతో సంబంధం లేకుండా యిలా రష్యా విప్లవ నమూనాను అమలు చేయడమనేది ఆచరణలో నష్టాలకు దారి తీసింది. చైనా విప్లవం తొలి రోజుల్లో యీ ధోరణి వలన తీవ్రనష్టం వాటిల్లింది. అర్ధవలస అర్ధభూస్వామ్య దేశమైన చైనా నిర్దిష్ట పరిస్థితులకు దీర్ఘకాలిక ప్రజా యుద్ధం సరైన పంథా అని గుర్తించడం ద్వారానే, ఆ

ప్రపంచాన్ని గురించిన జ్ఞానమూ అవాస్తవమే. భౌతిక ప్రపంచం గురించిన జ్ఞానాన్ని వాళ్లు 'అవిద్య'గా పేర్కొన్నారు. ఈ అవిద్య వల్లనే భౌతిక ప్రపంచం వున్నట్లుగా భ్రమ కలుగుతున్నది. బ్రహ్మ జ్ఞానాన్ని పొందడానికి ఆటంకం యీ అవిద్యే. ఇలా మన వేదాంతులేకాదు భావవాదులలో అత్యధికులు భౌతిక ప్రపంచం గురించిన జ్ఞానాన్ని 'లౌకికమైనది' అంటూ తృణీకరిస్తారు. అలౌకికమైన బ్రహ్మజ్ఞానం కోసం లేదా శుద్ధ జ్ఞానం కోసం ప్రయత్నించమని చెబుతారు. ఆ అలౌకికమైన బ్రహ్మజ్ఞానం ఎలా లభిస్తుంది? భౌతిక ప్రపంచంతో బంధాలు తెంచేసుకోవడం ద్వారా. ఒక్కముక్కలో చెప్పాలంటే మరణం ద్వారానే అది లభ్యమౌతుంది. ఇక స్వీయాత్మక భౌతికవాదుల దృష్టిలో జ్ఞానమంటే తమ అనుభూతులు, ఆలోచనలు మాత్రమే, లేదా స్వీయ చైతన్యం మాత్రమే.

భావవాదులందరికీ భిన్నంగా గతితార్కిక భౌతికవాదం భౌతిక ప్రపంచపు వాస్తవ, వస్తుగత అస్థిత్వాన్ని పూర్తిగా గుర్తిస్తుంది. కాబట్టి మార్క్సిస్టుల దృష్టిలో మానవుని చైతన్యంలో ప్రతిబింబించిన భౌతిక వాస్తవికతే జ్ఞానం.అంటే మార్క్సిస్టుల దృష్టిలో మానవుని ఆలోచనలో ప్రతిబింబించే వస్తుగత ప్రపంచమే జ్ఞానం. కావున మానవుని ఆలోచనలో ప్రతిబింబించిన భౌతిక ప్రపంచపు ధర్మాలు, నియమాలే జ్ఞానం అని చెప్పవచ్చు. జ్ఞానానికి మూలాధారాలు భౌతిక ప్రపంచమూ, దానిలోని వస్తువులూ పరిణామాలేనని గుర్తించుటే మార్క్సిస్టు జ్ఞాన సిద్ధాంతానికి పునాదిగా వుంటుంది

భౌతిక ప్రపంచంలో వస్తుగతంగా అస్థిత్వంలో వుండే గతితార్కిక నియమాలే మానవుని చైతన్యంలో ప్రతిఫలిస్తాయి అని మనం గత అధ్యాయంలో చెప్పుకున్నాం. అందువలన మానవుని ఆలోచనాక్రమానికి సంబంధించిన గతితార్కిక నియమాలూ, భౌతిక ప్రపంచపు గతితార్కిక నియమాలూ ఒక్కటే. అంటే మానవుని ఆలోచనాక్రమం కూడా గతితార్కిక పద్ధతిలోనే అభివృద్ధి చెందుతుంది. మానవుని ఆలోచనాక్రమం అభివృద్ధికి సంబంధించిన సాధారణ నియమాలను వివరించడమే మార్క్సిస్టు జ్ఞానసిద్ధాంతం పని.

### *మానవునికి జ్ఞానం ఎలా లభిస్తుంది?*

మనచుట్టూ వున్న ప్రపంచంలోని ఏ విషయమైనాగానీ మనకు ఎలా తెలుస్తుంది? కంటితో చూడడం ద్వారా, చెవితో వినడం ద్వారా, నోటితో రుచి చూడడం ద్వారా, ముక్కుతో వాసన చూడడం ద్వారా, చర్మపు స్పర్శ ద్వారానే కదా! అంటే భౌతిక ప్రపంచం మన పంచేంద్రియాల ద్వారా మనలో ప్రతిఫలిస్తుంది లేదా అనుభూతులను కలుగజేస్తుంది. ఈ అనుభూతుల ఆధారంగానే మనకు ప్రపంచం తెలుస్తున్నది, ప్రపంచాన్ని గురించిన జ్ఞానం లభిస్తున్నది. పంచేంద్రియాలు లేకుండా యీ ప్రపంచంలో దేనిగురించైనా గానీ మనం తెలుసుకోవడం అసాధ్యం. అందువలన పంచేంద్రియాలే జ్ఞానసముపార్జనా సాధనాలు. పంచేంద్రియాల ద్వారా కలిగే అనుభూతులే జ్ఞానానికి వనరు.

కానీ భావవాదులు పంచేంద్రియాల ద్వారా కలిగే జ్ఞానం ప్రామాణికమైనది కాదని తిరస్కరిస్తారు. అసలు పంచేంద్రియాలు వుండడం వల్లనే మానవుడు సత్యాన్ని





వేసి నిర్లక్ష్యంగా వ్యవహరించడం 4. ప్రజా పంచాయితీలను నిర్వహించే క్రమంలో గ్రామంలోని విశాల ప్రజా ఐక్యసంఘటన ప్రయోజనాలను విస్మరించడం అనే రూపాలలో వ్యక్తమవుతున్నది.

మన పార్టీ రాజ్యాధికార లక్ష్యంతోనే పనిచేస్తున్నదనేది నిర్వివాదాంశం. ప్రజలను సాయుధ పోరాటానికి సన్నద్ధం చేయడం కోసం వారిని పాక్షిక పోరాటాలలోకి సమీకరించాలనేది నిజమే. అయితే అలా పాక్షిక పోరాటాలను నడిపే క్రమంలో మనం డిమాండ్లను సాధించుకోవడంపైన కేంద్రీకరిస్తున్నాం. ఆ పోరాట క్రమంలో పాల్గొన్న ప్రజల వర్గ చైతన్యం, రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్న చైతన్యం, పోరాటపటిమ ఎంత పెంపొందింపజేయగలిగాం అనే విషయాన్ని విస్మరిస్తున్నాం. మన పోరాటాల వలన కలగగల ఆర్థికపరమైన ఫలితాలకే ఎక్కువగా ప్రాధాన్యతనిస్తున్నాం. అందువలన మన పోరాటాలు పలు సందర్భాలలో ఆర్థికవాదానికి దగ్గరగా వుంటున్నాయి. ఈ పోరాటాల వలన ప్రజల దైనందిన జీవితం కొంత మెరుగుపడడం లేదా మరింతగా దిగజారిపోకుండా అడ్డుకోడానికి తోడ్పడతాయనేది నిడమే. అలా అనిమనం పాక్షిక పోరాటాలను ప్రజలను రాజ్యాధికారం కోసం సన్నద్ధులను చేయడానికి సాధనాలని విస్మరించకూడదు. మన పోరాట విజయాలను ప్రజలలో పెరిగిన రాజ్యాధికార సాధన చైతన్యం గీటురాయిపై లెక్కగట్టాలి. అప్పుడే మనం విస్తృతంగా సాగిస్తున్న ప్రజా పోరాటాలు ప్రజా యుద్ధంగా అభివృద్ధి చెందుతాయి.

నేడు మన ప్రజా పునాదితో, ఉద్యమ విస్తృతితో పోల్చినట్లయితే నిర్మాణపరమైన మన బలం తక్కువేనని చెప్పాలి. ఇది కూడా మన ఆచరణలో జడతార్కిక పద్ధతినుండి తలెత్తిన ఏకపక్షత అనే బలహీనతే. పోరాటాలకు ప్రాధాన్యతనిచ్చి నిర్మాణపరమైన కర్తవ్యాలకు తగినంత ప్రాధాన్యతను యివ్వకపోవడం వలన యీ సమస్య తలెత్తుతున్నది. పోరాటాల ద్వారా సమీకరించిన ప్రజలను ప్రజాచైతన్యాన్ని సంఘటితపరచి నిర్మాణయుతం చేయకపోయినట్లయితే ఉద్యమం పురోగమించదు. నేడు అనేక ప్రాంతాలలో మనం యీ పరిస్థితినే ఎదుర్కొంటున్నాం. బలమైన ప్రజా పునాది, సుదీర్ఘమైన పోరాట చరిత్ర కలిగిన గ్రామాలలో సైతం మనం జి.ఆర్.సి.లను నిర్మించలేక పోతున్నాం. కొన్ని సందర్భాలలో పార్టీ సెల్స్‌ను కూడా నిర్మించలేక పోతున్నాం. ఈ స్థానిక స్థాయి నిర్మాణాలు అభివృద్ధి చెందనిదే ఉద్యమం పురోగమించని స్థితిని నేడుఇఎమనం ఎదుర్కొంటున్నాం. అందువలన ప్రజాపోరాటాలపైనే ప్రధానంగా కేంద్రీకరించే ఏకపక్షతను విడనాడాలి. మన ప్రజా పునాదిని సంఘటితపరచడంపైన, నిర్మాణ కృషిపైన నేడు మనం కేంద్రీకరించవలసి వుంది.

నేడు మనం ఎదుర్కొంటున్న నష్టాలలో అధిక భాగం మనం రూపొందించుకున్న టెక్, మిలిటరీ జాగ్రత్తలను నిర్లక్ష్యం చేయడం వలన జరుగుతున్నవే. ఇది శత్రువు బలాన్ని నిర్లక్ష్యం చేసే వైఖరి. వైరుధ్యంలోని విరుద్ధాంశాలనూ అధ్యయనం చేయాలని మావో బోధించాడు. మనం శత్రువును శత్రు బలాన్ని విస్మరించినప్పుడు వైరుధ్యంలోని ఒక అంశాన్ని విస్మరిస్తున్నామని అర్థం. ఈ ఏకపక్షత తప్పనిసరిగా నష్టాలకు దారి తీస్తుంది.

మన బలాన్నేగాక శత్రుబలాన్ని కూడా ఎప్పటికప్పుడు అధ్యయనం చేద్దాం. శత్రువు వ్యూహాత్మకంగా బలహీనుడే అయినా నేటి పరిస్థితులలో చాలా బలవంతుడనే యదార్థాన్ని సదాపరిగణనలోకి తీసుకుందాం. తదనుగుణంగా ఎత్తుగడలను చేపడదాం.

నేడు మనం నిర్వహిస్తున్న ప్రజా పంచాయితీలలో జరుగుతున్న తప్పులను గమనిస్తే స్థానిక నాయకత్వం గ్రామంలోని ప్రజా ఐక్యసంఘటన ప్రాముఖ్యతను గుర్తించక పోవడం అనే సమస్య ముఖ్యమైనదిగా కనిపిస్తుంది. పీడకవర్గాలకు వ్యతిరేకంగా మొత్తంగా గ్రామంలోని ప్రజలందరిమధ్యా బలమైన ఐక్యతను ఏర్పరచి సుదీర్ఘకాలంపాటు పోరాడడం ద్వారానే మనం విజయం సాధించగలుగుతామనే వ్యూహాత్మక చైతన్యం మన స్థానిక నాయకత్వానికి కొరవడింది. సంఘ నాయకత్వానికి, స్థానిక పార్టీకి యీ చైతన్యాన్ని అందించడంలో మనం విఫలమయ్యాం. ఈ బలహీనతను మనం త్వరత్వరగా అధిగమించవలసి వుంది. లేనట్లయితే గ్రామ స్థాయిలో మన పార్టీ నాయకత్వంలో రూపుదిద్దుకుంటున్న ప్రజా ఐక్యసంఘటన దెబ్బ తింటుంది. అంటే మనం గ్రామంలోని పీడిత ప్రజల మధ్య వున్న ఉమ్మడి ప్రయోజనాలను, సంబంధాలను కేడర్లకు అర్థం చేయించాలి. పీడిత ప్రజలకు పీడకవర్గాలకు మధ్య వర్గ పోరాటం విజయవంతం కావడానికి పీడిత ప్రజల ఐక్యత ముందు షరతని అవగాహన కలిగించాలి. అంతేకాదు శత్రు మిత్ర వైరుధ్యాలను వేరుచేసి చూడగల శక్తి సామర్థ్యాలను పెంపొందింపజేయాలి. శత్రు మిత్ర వైరుధ్యాల పరిష్కారానికి అనుసరించవలసిన భిన్న పద్ధతులను వారికి అర్థం చేయించాలి. అప్పుడే గ్రామస్థాయిలోని మన ప్రజా పునాది చెక్కుచెదరకుండా వుంటుంది.

దాదాపు 1980ల మధ్య వరకు మనం మహిళా ఉద్యమంపైన, కుల సమస్యపైన పెద్దగా కృషి చేయలేకపోయాం. అలాగే యిటీవలి కాలం వరకు గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు, ఉద్యోగులను పెద్దగా పట్టించుకోలేకపోయాం. దీనికి కారణం ఏమిటి? మనం వ్యవసాయక విప్లవంపైన కేంద్రీకరించే క్రమంలో యితర రంగాలపైన పెట్టవలసినంత శ్రద్ధ పెట్టలేకపోయాం. ఇది కూడా ఆచరణలో ప్రధాన వైరుధ్యంతో ముడిపడి వునన యితర వైరుధ్యాల ప్రాముఖ్యతను, వివిధవైరుధ్యాల మధ్య వుండే పరస్పర సంబంధాలను గుర్తించకపోవడమే. ప్రధాన వైరుధ్యం పరిష్కారానికి మిగతా వైరుధ్యాలు చేయగల దోహదాన్ని విస్మరించడమే. ఈ లోపాన్ని సరిదిద్దుకునే క్రమంలో నేడు మనం వివిధ రంగాలపై శ్రద్ధ వహించటానికి కృషి చేస్తున్నాం. ఈ కృషి ఫలితంగానే నేడు మన ఉద్యమం బహుముఖంగా విస్తరిస్తున్నది.

విమర్శ-ఆత్మవిమర్శ ద్వారానే పార్టీ ఆంతరంగిక జీవితం ఆరోగ్యకరంగా వుంటుందని మనకు తెలుసు. అయితే కొందర కామ్రేడ్స్ విమర్శ-ఆత్మవిమర్శల మధ్య గతితార్కిక సంబంధాలను గుర్తించలేకపోతున్నారు. విమర్శలను పెట్టక పోవడం, బాధ్యతారహితంగా రంధ్రాన్వేషణ దృష్టితో విమర్శించడం, ఆత్మవిమర్శ చేసుకోవడానికి సిద్ధపడక పోవడం వంటి ధోరణులు ఉదారవాదం కోవకే చెందుతాయి. వీటికి కూడా సామాజిక పునాది పెటీ బూర్జువా స్వార్థపూరిత మనస్థత్వమే. అయితే విమర్శ-ఆత్మవిమర్శల మధ్య గతితార్కిక





సంబంధాన్ని విస్మరించడమంటే జడతార్కిక పద్ధతిని అనుసరించడమే. విమర్శ తప్పును గుర్తింపజేయడం కోసం, సరిదిద్దడం కోసం అనే విషయాన్ని విస్మరించడమంటే జడతార్కికతను అనుసరించడమే. సరియైన విమర్శ తన తప్పును గుర్తింపజేయడానికేనని, సరిదిద్దడానికి సహకరించడమేనని గుర్తించ నిరాకరించడం కూడా అంతే. పార్టీ సభ్యులు తాము చేసే విమర్శల ద్వారా తాము చేసుకునే ఆత్మవిమర్శల ద్వారా మొత్తంగా పార్టీ ఆంతరంగిక జీవితంలోని చెడును తొలగించగలుగుతారు. విమర్శ-ఆత్మవిమర్శల పట్ల యీ గతితార్కిక దృష్టి లోపిస్తే పార్టీ ఆంతరంగిక జీవితం కలుషితమవుతుంది. అందువలన బాధ్యతాయుతంగా తప్పులను విమర్శిద్దాం, చిత్తశుద్ధితో ఆత్మవిమర్శ చేసుకుందాం.

ఎనిమిదవ అధ్యాయం

# మార్క్సిస్టు జ్ఞాన సిద్ధాంతం

పదార్థ చైతన్యాల మధ్య సంబంధం ఏమిటి? అనే తత్వశాస్త్రంలోని మౌలిక ప్రశ్నలో రెండు సమస్యలు యిమిడి వున్నాయని చెప్పుకున్నాం. పదార్థ చైతన్యాలలో ఏది ప్రాథమికమైనది? అనే మొదటి సమస్యను మనం మార్క్సిస్టు తాత్విక భౌతికవాదం అనే అధ్యాయంలో వివరంగా చర్చించాం. ఇక మిగిలిన రెండవ అంశాన్ని, అంటే భౌతిక ప్రపంచం గురించిన మానవ చైతన్యం ఆ భౌతిక ప్రపంచాన్ని వాస్తవంగా ప్రతిబింబించగలుగుతుందా? అనే సమస్యను యీ అధ్యాయంలో చర్చిద్దాం. ఈ సమస్యను అస్థిత్వానికీ ఆలోచనకూ మధ్య ఏకత్వం వుంటుందా? అనే విధంగా కూడా చెప్పుకోవచ్చును. ఈ సమస్య భౌతిక ప్రపంచాన్ని గురించి మానవుడు తెలుసుకోగలుగుతాడా అనే విషయానికి సంబంధించినది. ఈ సమస్యను చర్చించే తత్వశాస్త్ర విభాగాన్ని జ్ఞాన సిద్ధాంతం అంటారు.

## జ్ఞానం అంటే ఏమిటి?

జ్ఞానం అంటే ఏమిటి? అనే ప్రశ్నకు మన వేదాంతులు "బ్రహ్మ"అని చెప్పారు. వారి దృష్టిలో 'బ్రహ్మ సత్యం జగం మిథ్యే.' కాబట్టి భౌతిక ప్రపంచమూ అవాస్తవమే. భౌతిక

చేరుకున్నాం. ఇలా మనం పైపై జ్ఞానం నుండి ప్రారంభించి లోతైన జ్ఞానానికి చేరుకున్నాం. దృగ్గోచరం నుండి ప్రారంభించి అంతస్సారానికి చేరుకున్నాం.

దీనినిబట్టి ఏం అర్ధమౌతున్నది? మనం జ్ఞానాన్ని సంపాదించుకునే క్రమం రెండు దశలతో కూడినదిగా వుంటుంది. మొదటిది అనుభూతి జ్ఞానదశ. ఈ దశలో వస్తువు మనలో కొన్ని అనుభూతులను కలుగజేస్తుంది. ఈ అనుభూతి జ్ఞానం వస్తువు గురించిన పైపై జ్ఞానం మాత్రమే. అంటే యీ దశలో మనం వస్తువుకు సంబంధించిన విడివిడి అంశాలను, బాహ్య సంబంధాలను మాత్రమే గుర్తిస్తాం. ఈ దశలో మనకు ఆ వస్తువు గురించిన లోతైన జ్ఞానం అంటే లోతైన భావనలు, నిర్ణయాలు (judgements) ఊహాత్మక నిర్ధారణలు (inferences), సూత్రాలు, సిద్ధాంతాలు ఏర్పడవు.

ఆచరణ క్రమంలో పదే పదే వస్తువుతో సంబంధం పెట్టుకునే క్రమంలో, ఆ వస్తువు గురించి మనకు కలిగే అనుభూతులు పదే పదే పునరావృతమయ్యే క్రమంలో వస్తువును గురించి తెలుసుకునే క్రమం హఠాత్తుగా రెండో దశకు చేరుకుంటుంది. వస్తువు గురించిన భావనలు ఏర్పడడం ప్రారంభమౌతుంది. ఇలా ఏర్పడే భావనలు వస్తువు అంతస్సంబంధాలను, సారాన్ని వ్యక్తం చేస్తాయి. ఇంకా ముందుకుపోతే తార్కికమైన నిర్ణయాలకు, వూహాత్మక నిర్ధారణలకు చేరుకుంటాం. ఇలా భావనలు ఏర్పరచుకుంటూ తార్కికమైన నిర్ణయాలకు, నిర్ధారణలకు చేరే దశను తార్కిక జ్ఞానదశ అని అంటాం. ఈ దశలో లభించే జ్ఞానాన్ని తార్కిక జ్ఞానం అంటాం. ఒక వస్తువును గురించి తెలుసుకోవడమనే క్రమంలో యీ రెండవదశ, అంటే తార్కిక జ్ఞానదశ చాలా ముఖ్యమైనది. అయితే యీ దశకు చేరుకోవాలంటే అనుభూతి జ్ఞానదశ నుండి ప్రారంభించవలసిందేనని విస్మరించరాదు. అనుభూతి జ్ఞానం, తార్కిక జ్ఞానం పరస్పరం ఆధారపడి వుంటాయి. ఈ రెండు దశలూ కూడా మానవుని జ్ఞాన సముపార్జనా క్రమమనే ఒకే క్రమంలోని రెండు దశలు. ఆచరణ పునాదిపై యీ రెండు దశలూ ఐక్యమై వుంటాయి.

అనుభూతి ద్వారా తార్కిక ఆలోచనకు చేరుకోవడమంటే, వాస్తవ విషయాల అంతర్వైరుధ్యాలను, వాటి నియమాలను, ఒక క్రమానికి మరో క్రమానికీ మధ్యవుండే అంతస్సంబంధాలను మెట్టుమెట్టుగా సంగ్రహంగా ఆకళింపు చేసుకోవడమే. అంటే, తర్కబద్ధ జ్ఞానానికి చేరుకోవడమే తెలుసుకోవడం తాలూకు అసలు కర్తవ్యం.

ఆచరణపై ఆధారపడి పైపై జ్ఞానం నుండి లోతైన జ్ఞానం వైపుగా పురోగమిస్తూ వుండే, ఈ గతితార్కిక జ్ఞానాభివృద్ధి క్రమ సిద్ధాంతం మార్క్సిస్టు జ్ఞాన సిద్ధాంతపు విశిష్టత. తెలుసుకునే క్రమంలో గల రెండు దశలకు, దేనికి దానికే స్వంత లక్షణాలు వున్నాయనీ, జ్ఞానం క్రింది దశలో అనుభూతి జ్ఞానంగానూ, పై దశలో తర్కబద్ధ జ్ఞానంగానూ రూపొందుతుందనీ మార్క్సిస్టు జ్ఞాన సిద్ధాంతం చెబుతుంది. అయితే, యీ రెండూ కూడా తెలుసుకోవడం అనే ఒకే క్రమంలోని రెండు దశలు అది భావిస్తుంది.

***"అనుభూతి నుండి భావనాత్మక ఆలోచనకు, అక్కడనుండి ఆచరణకు - యిదే సత్యాన్ని గురించి తెలుసుకునే గతితార్కిక పంథా"*** అని లెనిన్ వ్రాసాడు.





గ్రహించలేకపోతున్నాడని వాదిస్తారు. ఇంద్రియానుభూతుల ప్రామాణికతను తిరస్కరించడం ద్వారా భావవాదులు మొత్తంగా భౌతిక ప్రపంచాన్ని గురించిన జ్ఞానాన్ని ఆర్జించడానికి వున్న మార్గాలనే మూసేస్తారు. భావవాదుల జ్ఞాన సిద్ధాంతం విజ్ఞానశాస్త్ర పురోగతికి ఆటంకంగా నిలుస్తుంది.

గతితార్కిక భౌతికవాదం మానవుని పంచేంద్రియాల ద్వారా లభించే జ్ఞానాన్ని అప్రామాణికమైనదంటూ తిరస్కరించదు సరికదా పంచేంద్రియాల ద్వారా, పంచేంద్రియాల శక్తిని మరింతగా అభివృద్ధి పరచుకోవడం ద్వారా (టెలిస్కోపులు, మైక్రోస్కోపులు మానవుని కంటి శక్తిని అనేక రెట్లు యినుమడింపజేసాయి) మాత్రమే మానవుడు భౌతిక ప్రపంచాన్ని గురించి తెలుసుకోగలుగుతాడని భావిస్తుంది.

## *సత్యం మానవుని ఆలోచనలో ప్రతిఫలించగలుగుతుందా?*

మానవుని ఆలోచన భౌతిక ప్రపంచాన్ని ప్రతిబింబించజాలదని లేదా పూర్తిగా ప్రతిబింబించజాలదని భావించే జ్ఞాన సిద్ధాంతాన్ని అజ్ఞేయవాదం అంటారని చెప్పుకున్నాం. అంటే అజ్ఞేయవాదులు భౌతిక ప్రపంచాన్ని గురించిన సత్యాన్ని మానవుడు తెలుసుకోలేడని భావిస్తారు. అందుకు భిన్నంగా భౌతిక ప్రపంచాన్ని గురించిన సత్యాన్ని మానవుడు తెలుసుకోగలుగుతాడనేది మార్క్సిస్టుల జ్ఞాన సిద్ధాంతానికి ప్రాతిపదికగా వుంటుంది.

ఈ ప్రపంచం మానవునికి ఎన్నటికీ అంతుబట్టనిదిగా అజ్ఞేయవాదులు భావిస్తారు. కాగా గతితార్కిక భౌతికవాదం యీ ప్రపంచం గురించిన సత్యం మానవుని చైతన్యంలో ప్రతిఫలించగలదని భావిస్తుంది. అంటే యీ ప్రపంచం మానవునికి అంతుబట్టేదేగానీ, అంతుబట్టనిది కానేకాదని మనం భావిస్తాం. అంటే యీ ప్రపంచంలోని ప్రతి విషయాన్ని గురించిన సత్యమూ యిప్పుడే మానవునికి తెలుసు అని అర్ధమా? కానేకాదు. నేడు అంతుబట్టనివిగా వున్న విషయాలను మనం రేపు తెలుసుకుంటాం. అంతేగానీ యీ ప్రపంచంలో మానవునికి ఎప్పటికీ అంతుబట్టనివిగా వుండిపోయేవి ఏవీలేవు.

ఒకప్పుడు పిడుగుపాటు గురించి మనకు ఏమీ తెలియదు. ఆనాడు అది అంతుబట్టని విషయమే. కానీ యీనాడు అది మనకు అంతుబట్టడం మాత్రమే కాదు, దాని వినాశకర ప్రభావం నుండి తప్పించుకోగల సాధన సంపత్తిని తయారుచేసుకున్నాం కూడా. 'ఆధునిక విజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందితేనేమి, ఎయిడ్స్‌కు మందు కనిపెట్టలేకపోయింది కదా!' అని కొందరు గునుస్తుంటారు. మశూచి, కలరా, ప్లేగు వంటి వ్యాధుల గురించీ ఒకప్పుడు అజ్ఞేయవాదులు యిలాగే అన్నారు. నేడు మానవుడు ఆ వ్యాధులను నిర్మూలించగల శక్తిని సంపాదించాడు(దోపిడీ పాలకవర్గాలు అందుకు పూనుకోవడం లేదనేది వేరే సంగతి). అజ్ఞేయవాదం మానవుని జ్ఞానసముపార్జనా శక్తిని తిరస్కరించడం ద్వారా విజ్ఞాన వికాసానికి ఆటంకంగా నిలుస్తుంది. పీడిత ప్రజానీకంలో ప్రబలే అజ్ఞేయవాదం వారిని నిరాశా జీవులుగా మారుస్తుంది. మనకేమీ తెలియదు మనమేమీ చేయలేము అనే స్థితికి నెట్టేస్తుంది. అందుకు భిన్నంగా మార్క్సిస్టు జ్ఞానసిద్ధాంతం విజ్ఞానశాస్త్రాల వికాసానికి దోహదం చేస్తుంది. అంతేకాదు పీడిత ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని, ఆశావహ దృష్టిని కలిగిస్తుంది. మనం

దేనిగురించైనా తెలుసుకోగలం, మార్చగలం అన్న ఆత్మ విశ్వాసాన్ని కలుగజేస్తుంది.

*జ్ఞానం – సామాజిక ఆచరణ*

మార్క్సిస్టు తత్వశాస్త్రం దృష్టిలో ప్రపంచాన్ని గురించిన జ్ఞాన సముపార్జన యొక్క అవసరమూ, ప్రయోజనమూ కూడా సామాజిక కార్యాచరణే. అందువలన మార్క్సిస్టు జ్ఞాన సిద్ధాంతంలో సామాజికాచరణ కీలకమైన అంశంగా వుంటుంది. ఇందుకు భిన్నంగా భావవాదం, మార్క్సుకు పూర్వపు భౌతికవాదులు జ్ఞానసముపార్జనా క్రమంలో సామాజిక ఆచరణయొక్క పాత్రను నిరాకరించారు. ప్రకృతినీ, సమాజాన్నీ వుద్దేశపూర్వకంగా మార్చడానికి చేసే మానవ కృషిని మార్క్సిజం ఆచరణగా పరిగణిస్తుంది. అందువలన ఆచరణ అంటే సామాజిక ఉత్పత్తి, వర్గపోరాటం, శాస్త్రీయ ప్రయోగాలు అని అర్థం.

మానవుడు జంతుదశ నుండి వేరుపడి సామాజిక జీవి కావడంలో శ్రమ కీలకమైన పాత్ర నిర్వహించింది. శ్రమచేసే క్రమమే మానవుణ్ణి జంతుదశ నుండి వేరుచేసింది. సంఘజీవిని చేసింది. మానవ చైతన్యం ఎప్పుడూ సామాజికమైనది గానే వుంటుంది. ఎందువల్లనంటే సహజాతంగా సంక్రమించే జంతు మనస్తత్వం గలిగిన మానవుడు చైతన్యయుతమైన మనస్సు కలవానిగా అభివృద్ధి చెందింది సామాజిక జీవితం వల్లనే. శ్రమచేసే క్రమంలోనే మానవుడు సాధారణీకరించడం నేర్చుకున్నాడు. సమిష్టిగా శ్రమ చేసే క్రమంలో వస్తువుల గురించి, క్రమాల గురించి, సాధారణీకరించడం అలా ఏర్పడిన భావాలను యితరులకు తెలియజేయడం అవసరమైంది. అంటే భాష అవసరమైంది.

భాష చైతన్యమెంత ప్రాచీనమైనదో అంత ప్రాచీనమైనది. భాష చైతన్యం వలెనే యితర మానవులతో సంబంధాలు కలిగి వ్యవహరించవలసిన అవసరం నుండి, ఆవశ్యకత నుండి పుడుతుంది. అంటే భాష కూడా సామాజిక ఉత్పత్తి నుండి, సామాజిక జీవిత అవసరాల నుండి పుడుతుంది, అభివృద్ధి చెందుతుంది.

శ్రమచేసే క్రమంలోనే సామాజిక ఆచరణ క్రమంలోనే మానవుడు చైతన్యంగల జీవిగా మారాడనీ, మానవ చెతన్యం అభివృద్ధి చెందిందనీ చెప్పుకున్నాం. అంటే జ్ఞానం, సామాజిక ఆచరణ ఫలితం. సామాజిక చైతన్యం అన్నప్పుడు, అది ప్రధానంగా సామాజికోత్పత్తికి సంబంధించిన ఆచరణ ఫలితమని గుర్తుంచుకోవాలి. జ్ఞానంయొక్క స్వభావాన్నీ, ఆచరణతో దానికున్న విడదీయరాని అనుబంధాన్నీ గుర్తించడమనేదే మార్క్సిస్టు జ్ఞాన సిద్ధాంతపు విశిష్ట లక్షణం.

## జ్ఞాన సముపార్జనా క్రమంలోని రెండు దశలు

ఈ ప్రపంచంలోని ఏ విషయం గురించైనాగానీ మనం తెలుసుకునే క్రమం ఇంద్రియానుభూతులతోనే ప్రారంభమౌతుంది. అంటే సామాజిక ఆచరణలో, జీవితంలో మనం ఏ విషయంతోనైనాగానీ మన పంచేంద్రియాల ద్వారానే సంబంధం పెట్టుకుంటాం,





వాటి సహాయంతోనే ఆ విషయాన్ని తెలుసుకుంటాం. భౌతిక ప్రపంచంలోని ఏ వస్తువైనాగానీ మన పంచేంద్రియాలపైన పనిచేసి, కొన్ని అనుభూతులను కలుగజేయడం ద్వారానే మన చైతన్యంలో ప్రతిఫలిస్తుంది.

మొట్టమొదటిసారిగా మనం ఒక గ్రామానికి వెళతాం. అక్కడి చెట్లూ, చేమా, పొలాలూ, నీటివనరులూ, ఇళ్ళూవాకిళ్ళు, వగైరా చూస్తాం. జనాలతో కలుస్తాం, మాటాముచ్చటా నడుస్తుంది. అంటే మనం మన పంచేంద్రియాలతో ఆ ఊరితో సంబంధం పెట్టుకున్నాం. ఫలితంగా మనకు ఆ ఊరి గురించి కొన్ని అనుభూతులు లేదా అభిప్రాయాలు (impressions) ఏర్పడతాయి. మనకు ఆ ఊరి గురించి స్థూలంగా కొంత తెలుస్తుంది.

ఇలా ఒక వస్తువు మనలో కలిగించే అనుభూతుల వలన కలిగే స్థూల దృశ్యాన్ని అనుభూతిజ్ఞానం అంటున్నాం. అది ఆ వస్తువు గురించిన పైపై జ్ఞానం మాత్రమే. దృగ్గోచర జ్ఞానం మాత్రమే. అది ఆ వస్తువు అంతస్సారాన్ని తెలియజేయదు.

అనుభూతి మానవుని జ్ఞానసముపార్జనా క్రమం ప్రారంభం మాత్రమే. పైన మనం చెప్పిన గ్రామం గురించి పూర్తి జ్ఞానం మనకు ఒకసారి ఆ ఊరికి పోవడంతోనే లభించినట్లేనా? ఆ ఊరి గురించి మనకు పైపైన మాత్రమే తెలిసింది. మనకు ఆ ఊరి గురించి లోతుగా తెలియదు. లోతుగా తెలియడం అంటే ఏంటి?

మనం ఒకటికి పదిసార్లు ఆ గ్రామానికి పోతాం. అప్పుడు క్రమంగా మనకు మొదట పైపైన కలిగిన జ్ఞానంలోని విడి విడి అంశాల మధ్య సంబంధాలు స్పష్టమౌతాయి. గ్రామంలోని వర్గాలు, కులాలు, వర్గసంబంధాలు, అంతర్గత బహిర్గత వైరుధ్యాలు, వాటిమధ్య సంబంధాలు స్పష్టమౌతాయి. అప్పుడు మనం ఆ గ్రామం గురించి మనకు "లోతుగా తెలుసు" అంటాం. పైపై జ్ఞానం నుండి లోతైన జ్ఞానానికి ఎలా చేరుకున్నాం? ఒకటికి పదిసార్లు ఆ గ్రామాన్ని పరిశీలన చేయడం ద్వారానే, సమాచార సేకరణ ద్వారానే లోతైన జ్ఞానం లభించదు. ఆ గ్రామం గురించి మనకు అనేకసార్లు కలిగిన అనుభూతులను లేదా సమాచారాన్ని ఒకసారి సింహావలోకనం చేస్తాం, విడివిడిగా కనిపించే విషయాల మధ్య వుండే సంబంధాలను గుర్తిస్తాం. మొత్తంగా ఆ గ్రామానికి సంబంధించిన విడివిడి అంశాలన్నీ ఒకదానితో ఒకటి ఎలా ముడిపడి వున్నాయో గుర్తిస్తాం. ఇదంతా తర్కించడం ద్వారానే సాధ్యం. మొత్తంగా గ్రామంలోని వర్గసంబంధాలు వగైరాలను విశ్లేషణ, సంశ్లేషణ తదితర తార్కిక ప్రక్రియలకు గురిచేసి ఆ గ్రామం గురించి కొన్ని నిర్ధారణలకు చేరుకుంటాం. (అది భూస్వామ్య పీడన తీవ్రంగా వున్న గ్రామం, కులం పేరిట పీడిత వర్గాలలోని ఒక సెక్షన్ నేడు భూస్వామ్యవర్గాల పక్షాన నిలుస్తున్నది, వగైరాలు) అలా కొన్ని భావనలు ఏర్పరచుకుంటాం. ఇంకా ముందుకుపోయి ఫలానా వైరుధ్యాలు మౌలిక వైరుధ్యాలు, ఫలానా వైరుధ్యం నేడు ప్రధాన వైరుధ్యంగా వుంది, యివి మిత్ర వైరుధ్యాలు, యివి శత్రు వైరుధ్యాలు అంటూ విశ్లేషిస్తాం. ఇదంతా ఎలా సాధ్యమైంది? సామాజిక ఆచరణ క్రమంలో మనం వస్తువుతో సంబంధం పెట్టుకున్నాం. ఫలితంగా అనుభూతులు కలిగాయి. అనుభూతి జ్ఞానదశలో లభించిన సమాచారాన్ని తర్కానికి గురిచేసాం, ఫలితంగా తార్కిక జ్ఞానానికి

విప్లవాచరణతో సంబంధం లేని, విప్లవాచరణగా మారని సిద్ధాంత జ్ఞానం గమ్యం లేనిదై పోతుంది. సిద్ధాంత జ్ఞానంతో సంబంధం లేని ఆచరణ చీకట్లో తడుములాట అవుతుంది.

## సత్యాన్నిగూర్చిన మార్క్సిస్టు అవగాహన

భూమి గుండ్రంగా వుందని మనకందరికీ తెలుసు. కానీ గతంలో వేల సంవత్సరాలపాటూ మానవులంతా భూమి బల్లపరుపుగా వుందని భావించారు. అదొక తిరుగులేని వాస్తవంగా గుర్తించబడింది. అలాగే భూమి గుండ్రంగా గాక మరోవిధంగా వుందని భవిష్యత్తులో రుజువయ్యే అవకాశం లేదా? ఎంతమాత్రమూ లేదు. విజ్ఞాన శాస్త్రమూ, జీవితమూ అది యిక భవిష్యత్తులో తప్పని రుజువయ్యే అవకాశం లేనేలేదు.

భౌతిక వాస్తవికతను సక్రమంగా ప్రతిబింబించి, ఆచరణ అనే గీటురాయి పైన అంతిమంగా నిగ్గుతేలిన జ్ఞానాన్ని లేదా చైతన్యాన్ని సత్యం అంటాం.

'భూమి గుండ్రంగా వుంది' అనేది ఒక సత్యం. అలా అని అనుకుంటున్నది, ఆలోచిస్తున్నది, గుర్తిస్తున్నది ఎవరు? మనిషే, మనిషి మనస్సే. అంటే యీ సత్యం మానవుని మనస్సులో ఉత్పన్నమైనదే. కాబట్టి భూమి గుండ్రంగా వుందనేది మన స్వీయాత్మక ఆలోచనేనని అనుకోవచ్చా? సత్యం మానవుని మనస్సులో ఉత్పన్నమయ్యే మాట నిజమేగానీ అది స్వీయాత్మకమైనది కాదు. ఎందువలనంటే ఆ సత్యం మానవుని మనస్సులో ఉత్పన్నం కావడానికి కారణం, వస్తుగతంగా అస్థిత్వంలో వున్న భూమి గుండ్రంగా వుండడమే. అంతేగానీ మనం భూమి గుండ్రంగా వుందనో, వుండాలనో అనుకోవడంవల్ల కాదు. మానవుని మనస్సులోనే ఉత్పన్నమైనాగానీ సత్యం ఎప్పుడూ వస్తుగతమైనదేనని మనం గుర్తించాలి. దీనిని విస్మరిస్తే మనం స్వీయాత్మక భావవాదంలో కూరుకుపోతాం.

### *పరమ సత్యం – సాపేక్షిక సత్యం*

పరమాణువు అవిభాజ్యమైనదన్నది భౌతికశాస్త్ర సత్యంగా యీ శతాబ్దం మొదట్లోవరకూ కూడా గుర్తింపబడింది. కానీ పరమాణువును ఛేదించగలమని తరువాత రుజువయింది, ఛేదించగలిగాం. అంటే ఒకనాడు సత్యంగా గుర్తింపబడిన విషయం తరువాతి కాలంలో పూర్తిగా సత్యం కాదని తేలింది కదా! అలాంటప్పుడు యీ ప్రపంచంలో పరమ సత్యాలంటూ ఏవీ లేవని చెప్పడం సమంజసంగా వుండదా? ఏ సత్యమైనాగానీ యిప్పటికి సత్యమేగానీ ఎప్పటికీ కాదని అనుకోవడం సరయినది కాదా? సత్యం ఎప్పుడూ సాపేక్షికమైనదిగానే వుంటుందని చెప్పుకోవచ్చు కదా!

సత్యాలుగా గుర్తింపబడే మానవ జ్ఞానంలో, భవిష్యత్తులో తప్పని తేలడానికి ఎంతమాత్రమూ అవకాశం లేనే లేని విషయాలూ వుంటాయి, భవిష్యత్తులో తప్పని లేదా సాపేక్షికంగా తప్పని తేలడానికి అవకాశమున్న విషయాలూ కొన్ని వుంటాయి. 'భూమి





తార్కిక జ్ఞానదశలో లభించిన తార్కిక జ్ఞానం, వాస్తవికతకు అనుగుణంగా వున్నదా లేదా? సామాజిక ఆచరణకు ఉపయోగపడుతున్నదా లేదా? అనే దానికి గీటురాయి ఏది?

మనం పొందుతున్న జ్ఞానానికీ భౌతిక వాస్తవికతకూ సమన్వయం వున్నదా లేదా అనే సమస్యకు పరిష్కారం మనకు అనుభూతి దశలో గానీ, తార్కిక దశలో గానీ దొరకదు. కానీ, తార్కిక జ్ఞానాన్ని సామాజిక ఆచరణకు గురిచేసినపుడు మాత్రమే, సిద్ధాంతాన్ని ఆచరణలో అన్వయించినపుడు మాత్రమే యీ సమస్య పరిష్కార మౌతుంది. లెనిన్ అన్నట్టు ***"జ్ఞాన సిద్ధాంతంలో మొట్టమొదటి, ప్రధానమైన అంశం జీవిత దృక్పథమే, ఆచరణ దృక్పథమే."***

ప్రకృతినైనా సమాజాన్నైనా మార్చే ఆచరణ క్రమంలో మానవుల తొలి భావాలు, సిద్ధాంతాలు, ప్రణాళికలు, కార్యక్రమాలు ఏ మార్పూ లేకుండానే నిర్దేశిత లక్ష్యాలను సాధించడం సాధ్యంకాదు. ఎందువల్లనంటే వాస్తవాన్ని మార్చదలుచుకున్న మనుషులు సాధారణంగా ఎన్నో పరిమితులకు లోబడి వుంటారు. అప్పటికి ఉనికిలో వున్న శాస్త్ర, సాంకేతిక పరిస్థితులు కొన్ని పరిమితులను విధిస్తాయి. అవేకాక భౌతిక పరిస్థితి అభివృద్ధి, అది వ్యక్తీకరణ పొందుతున్న స్థాయీ కూడా పరిమితులను కలగజేస్తాయి. అందువల్లనే అంతవరకూ వూహించని పరిస్థితులెన్నో ఆచరణ క్రమంలో తలెత్తుతాయి. తద్వారా, ముందు నిర్ణయించుకున్న భావాలూ, సిద్ధాంతాలూ, ప్రణాళికలూ, కార్యక్రమాలూ సాధారణంగా మార్పులకు గురవుతాయి. అంటే, ముందు నిర్ణయించుకున్న భావాలు వాస్తవికతను ప్రతిఫలించడంలో విఫలమవుతాయన్న మాట. మొత్తంగానో పాక్షికంగానో పొరపాటుగా వుంటాయన్నమాట. ఈ పొరపాట్లను సరిదిద్దు కోవడం కోసం తిరిగి అనుభూతి దశనుండి ప్రారంభించి తర్కబద్ధ జ్ఞానానికి చేరుకోవాలి. ముందటి జ్ఞానంలోని లోటుపాట్లను యీ క్రమంలో సరిదిద్దుకునే అవకాశం ఏర్పడుతుంది. ఇలా ఎప్పటికప్పుడు జ్ఞానాన్ని ఆచరణలో పరీక్షకు గురిచేసి నిగ్గుతేల్చడం ద్వారా మన జ్ఞానం మరింత సమగ్రమైనదిగా మారుతుంది.

ఆచరణ, జ్ఞానం, మళ్ళీ ఆచరణ, మళ్ళీ జ్ఞానం – ఈ క్రమం నిరంతరాయంగా పునరావృత మౌతుంది. ఆచరణ జ్ఞానాల అంతస్సారం ప్రతి వలయంలోనూ మరింత ఉన్నత దశకు ఎదుగుతుంది. ప్రజాపంథా విషయంలో కూడా యిదే క్రమం కొనసాగుతుంది.

***"ప్రజలలో వుండే అభిప్రాయాలను (ఇవి ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా చెల్లాచెదురుగా వుంటాయి) సమీక్షించి (అంటే జాగ్రత్తగా పరిశీలించిన మీదట సమన్వయపరచి, ఒక నిర్దిష్ట రూపమిచ్చి) అప్పుడు నిర్ధారణగాతేలిన భావాలను తిరిగి ప్రజలలోకి తీసికెళ్ళి వివరించి చెబుతూ వాటిని తమవిగా భావించేటంతవరకు వాటికోసం నిలబడి కార్యాచరణకు ఉపక్రమించేటట్లు చేసేంతవరకు ప్రచారం చేస్తుండాలి. అప్పుడు కార్యాచరణలో ఆ భావాల బాగోగులను తేల్చాలి. అప్పుడు తిరిగి మరొకసారి ప్రజల అభిప్రాయాలను సేకరించి పిదప నిర్ధారణగా తేలిన భావాలను తిరిగి ప్రజలలోకి తీసికెళ్ళి వారు ఆ భావాలను హృదయ పూర్వకంగా ఆమోదించేటట్లు చేయాలి. అంతులేకుండా యీ***

*పద్ధతిని అనుసరించాల్సిందే. ప్రతిఒక్క దఫా యీ భావాలు ఎక్కువ సవ్యమైనవిగానూ, ఎక్కువ శక్తివంతమైనవి గానూ, ఎక్కువ విలువైనవిగానూ తయారవుతాయి."* ( మావో రచనలు )

## అనుభూతి జ్ఞానం, తర్కబద్ద జ్ఞానం : జడతార్కిక పద్ధతి

జ్ఞాన సముపార్జనా క్రమంలోని రెండు దశల మధ్యవున్న గతితార్కిక ఐక్యతను గుర్తించ నిరాకరించే జడతార్కిక పద్ధతివలన రెండు ముఖ్య సమస్యలు తలెత్తుతాయి. 1. ప్రత్యక్షజ్ఞానం, పరోక్షజ్ఞానాలలో ఏది ప్రధానం? 2. అనుభూతి జ్ఞానం ప్రామాణికమైనదా? తర్కబద్ద జ్ఞానం ప్రామాణికమైనదా? ఈ రెండు ప్రశ్నలు, జ్ఞాన సముపార్జనాక్రమం లోని రెండు దశలను వేటికవి స్వతంత్రమైనవిగా విడదీసి, ఒకదానికొకటి పోటీగా నిలపడం వలన ఉత్పన్నమయ్యేవే.

### *ప్రత్యక్ష జ్ఞానం, పరోక్ష జ్ఞానం:*

ఒక మనిషి స్వయంగా తన ప్రత్యక్ష అనుభవం ద్వారానే గడించే జ్ఞానం ప్రత్యక్ష జ్ఞానం. ఇతరులు ప్రత్యక్ష అనుభవం ద్వారా గడించిన జ్ఞానాన్ని అతడు స్వీకరిస్తే అది పరోక్ష జ్ఞానమవుతుంది. ఏ మనిషి జ్ఞానంలోనయినా ప్రత్యక్ష, పరోక్ష జ్ఞానాలు రెండూ వుంటాయి. స్వీయానుభూతులు అనుభవాలే ప్రామాణికమనే స్వీయాత్మక ధోరణి పరోక్ష జ్ఞానపు ప్రాధాన్యతను నిరాకరిస్తుంది. మానవ సమాజాభివృద్ధి క్రమంలో సంచితమయిన (పోగుబడిన) జ్ఞానమంతా వారసత్వంగా మనకు సంక్రమిస్తుంది. పరోక్ష జ్ఞానాన్ని నిరకరించడమంటే తరతరాల సామాజికాభివృద్ధి ఫలితాలను ఆలోచనాక్రమాభివృద్ధి ఫలితాలను నిరాకరించడమే అవుతుంది. ఎవరికి వారుగా ప్రతిఒక్కరూ ఏ విషయం గురించైనాగానీ స్వయంగానే జ్ఞానాన్ని సంపాదించుకోవాలనే జిడ్డు కృష్ణమూర్తి వాదన కూడా యిలాంటిదే.

అయితే మనం పరోక్ష జ్ఞానంగా స్వీకరించే జ్ఞానం ఎవరికైనాగానీ ప్రత్యక్ష జ్ఞానమై వుండాలని దృష్టిలో వుంచుకోవాలి. పారిస్ కమ్యూన్, రష్యా, చైనా విప్లవాల అనుభవాలను మనం అధ్యయనం చేస్తున్నాం. ఆ అనుభవాల నుండి నేర్చుకుంటున్నాం. అంటే మనం ఆ విప్లవాల అనుభవాలను పరోక్ష జ్ఞానంగా స్వీకరిస్తున్నాం. అయితే అవి ఆయా దేశాలలో ఆయా కాలాలలోని విప్లవకారులకు ప్రత్యక్ష అనుభవం ద్వారా అనుభవంలోకి వచ్చినవే. ఎవరికీ ప్రత్యక్షంగా అనుభవంలోకిరాని, ఎవరికీ ప్రత్యక్ష జ్ఞానంకాని జ్ఞానాన్ని మనం పరోక్ష జ్ఞానంగా స్వీకరించరాదు.

### *అనుభవవాదం, హేతువాదం*

జ్ఞాన సముపార్జనలోని అనుభూతి జ్ఞానదశ మాత్రమే ప్రధానమని వాదించే వారినుండి అనుభవవాద (Empiricism) స్వీయాత్మక ధోరణి పుట్టుకొస్తుంది. కాగా అనుభూతుల అనుభవాల ప్రాధాన్యతను నిరాకరించి తార్కిక జ్ఞానం లేదా హేతుబద్ద జానం మాత్రమే విశ్వసనీయమైనదిగా భావించే వారినుండి హేతువాద ధోరణికి చెందిన స్వీయాత్మక భావవాదం పుట్టుకొస్తుంది. అంటే అనుభూతి జ్ఞాన, తార్కిక జ్ఞాన దశల మధ్య ఐక్యత విచ్ఛిన్నమైతే అది భావవాదానికి దారితీయక తప్పదని విశదమవుతుంది.

అనుభవవాదం మన సొంత అనుభవం మాత్రమే ప్రామాణికంగా పరిగణిస్తుంది. ఇది మన ఉద్యమంలో కూడా కొన్ని సందర్భాలలో వ్యక్తమౌతుంటుంది. ఇతర ప్రాంతాలలోని పోరాట అనుభవాలను అధ్యయనం చేయడంపట్ల, యితర ప్రాంతాలలోని శత్రు ఎత్తుగడలను అధ్యయనంచేసి మన ప్రాంతాలలో ముందు జాగ్రత్తలు చేపట్టడంపట్ల మనం కొన్ని సందర్భాలలో నిర్లక్ష వైఖరి అవలంభిస్తున్నాం. అలాంటి సందర్భాలలో మనం అనుభవవాద ధోరణికి గురౌతున్నామనే అర్ధం.

ఇక తార్కిక జ్ఞానానికి మాత్రమే ప్రాధాన్యతనిచ్చే హేతువాద ధోరణి సామాజిక ఆచరణను చిన్నచూపు చూస్తుంది. అలా ఆచరణతో సంబంధాన్ని కోల్పోయిన శుద్ధ తర్కం ద్వారానే జ్ఞానం లభిస్తుందని భావిస్తుంది.

ఈ అనుభవవాద, హేతువాద పెడధోరణులు రెండూ, ఆచరణ ప్రాతిపదికపై ఐక్యమైవుండే అనుభూతి జ్ఞాన తార్కిక జ్ఞాన దశలను జడతార్కికంగా విడగొట్టి ఒకదానికొకటి పోటీగా నిలబెడతాయి. ఇలాంటి ధోరణి మన ఉద్యమంలో సిద్ధాంత ఆచరణలను ఒకదానికి మరొకదానిని పోటీగా నిలబెట్టే ధోరణిగా వ్యక్తమౌతుంది. 'మేం ఆచరణలో వున్నాం, సిద్ధాంత విషయాలు పట్టించుకునే తీరిక మాకు లేదు' అనే వాదన మనకు తరచుగానే వినవస్తుంటుంది. అంతేకాదు మరికొంతమంది కామ్రేడ్స్ "సిద్ధాంత ఆచరణలలో ఏది ముఖ్యం? ఆచరణే కదా! ఆచరణే జ్ఞానానికి మూలాధారం, కాబట్టి సిద్ధాంతాన్ని గురించి పట్టించుకోకపోతే పెద్ద నష్టమేమీ లేదులే' అని అంటుంటారు. మరికొందరు "సిద్ధాంతం సంగతి పై నాయకత్వం చూసుకోవాలి, ఆచరణ విషయం మేం చూసుకుంటాం" అని అంటుంటారు. ఇవన్నీ సిద్ధాంత ఆచరణల మధ్య వున్న సజీవమైన గతితార్కిక సంబంధాన్ని తెగగొట్టే జడాత్మక పద్ధతి నుండి పుట్టుకొచ్చిన వాదనలే.

భారత విప్లవానికి ఎలాంటి లోపాలూలేని పరిశుద్ధమైన విప్లవ పంథాని, విప్లవ సిద్ధాంతాన్ని రూపొందించాలని, రూపొందించేసామని కలలు కంటూ కబుర్లతో కాలం వెళ్ళబుచ్చే 'విప్లవ" సంస్థలను మనం చూస్తూనే వున్నాం. విప్లవ సిద్ధాంతమే కాదు, ఏ సిద్ధాంతమైనాగానీ, పథకమైనాగానీ, నిర్ణయమైనాగానీ సరయినదా కాదా అనేదానికి గీటురాయి ఆచరణేనని ముందే చెప్పుకున్నాం. ఈ "పరిశుద్ధ విప్లవకారులు" ఎన్నడూ విప్లవ కార్యాచరణకు దిగనే దిగరు. తమ సిద్ధాంతం, పంథా మాత్రమే సరయినవని ఊకదంపుడు వుపన్యాసాలతోనే సరిపుచ్చుకుంటారు. ఇలాంటి విప్లవ సంస్థలు తాము మార్క్సిస్టులమనే చెప్పుకున్నా నిజానికి హేతువాదులు మాత్రమే.

అందువలన జ్ఞాన సిద్ధాంతపరమైన జడతార్కిక పద్ధతులను మనం పూర్తిగా తిరస్కరించాలి. అనుభూతి జ్ఞానం తార్కిక జ్ఞానాల మధ్యా, సిద్ధాంత ఆచరణల మధ్యా వున్న గతితార్కిక ఐక్యతను గుర్తించాలి.

**సారాంశమిది. ఈ సూత్రం మానవ సమాజానికి సంబంధించిన తత్వశాస్త్రపు మౌలిక ప్రశ్నను పరిష్కరిస్తుంది.**

సామాజిక జీవులుగా మానవులకు ప్రకృతితోనూ, వారిలోవారికి ఏర్పడే భౌతిక సంబంధాలనే సామాజిక అస్థిత్వం అంటాం. అంటే, **జీవితావసర వస్తువులను ఉత్పత్తిచేసే క్రమంలో మానవులు అటు ప్రకృతితోనూ యిటు తమలోతామూ కలిగివుండే భౌతిక సంబంధాలు సామాజిక అస్థిత్వం అవుతాయి.** అయితే ఆ సంబంధాలు మానవుల యిష్టాయిష్టాలకు అతీతమైనవని విస్మరించరాదు.

**వర్గాల, జాతుల యింకా యితర చారిత్రక జన సముదాయాల అభిప్రాయాలూ భావాలూ సిద్ధాంతాలూ సామాజిక మనస్తత్వమూ కలిసి సామాజిక చైతన్యం అవుతాయి.**

ఇంతకూ సామాజిక అస్థిత్వం సామాజిక చైతన్యాన్ని నిర్ణయించడమంటే ఏమిటి? ఏ సామాజిక భావాలుగానీ సిద్ధాంతాలుగానీ యాదృచ్ఛికంగా తలెత్తేవి కావు. నూతన భావాలూ, సిద్ధాంతాలూ కొందరు వ్యక్తుల మేథస్సుల నుండి వుద్భవించినట్లుగా కనబడతాయేగానీ అవి వ్యక్తిగతమైనవి కావు. అంతిమంగా వారి నిర్దిష్ట సామాజిక అస్థిత్వమే ఆ నూతన భావాలకూ, సిద్ధాంతాలకూ మూలంగా వుంటుంది. మార్క్సిజం అనే నూతన విప్లవ సిద్ధాంతం మార్క్స్ ఎంగెల్స్‌లచే సృజించబడిన మాట వాస్తవమే. కానీ పెట్టుబడిదారీ విధానంలోని మౌలిక వైరుధ్యాలు పదునెక్కుతూ, కార్మికవర్గం నూతన చరిత్ర చోదకశక్తిగా పెట్టుబడిదారీ విధానంతో సంఘర్షిస్తూ వుండిన నిర్దిష్ట చారిత్రక పరిస్థితులలో, మార్క్సిజం కార్మికవర్గపు పోరాట అవసరంగానూ, చారిత్రక ఆవశ్యకతగానూ అవతరించిందనే విషయాన్ని విస్మరించరాదు. మార్క్సిజం రూపకల్పనకు కావలసిన భౌతిక ప్రాతిపదికను అప్పటికే సమాజం సృష్టించిందని గుర్తుంచుకోవాలి. మార్క్స్ ఎంగెల్స్‌లు బానిస సమాజంలోనే జన్మించి వుంటే ఆనాడే మార్క్సిజం రూపొంది వుండేదనుకోవడం అసంబద్ధమైనది. వ్యక్తులవిగా కనిపించే భావాలూ, సిద్ధాంతాలూ వగైరా సామాజిక చైతన్యం నిర్దిష్ట సామాజిక ఆర్థిక చారిత్రక పరిస్థితులచే నిర్దేశించబడుతుందని గుర్తుంచుకోవాలి.

**ఒక సమాజంలోని ఉత్పత్తి విధానమే ఆ సమాజపు సామాజిక రాజకీయ బౌద్ధిక జీవన క్రమం యొక్క సాధారణ స్వభావాన్ని నిర్ణయిస్తుంది. మానవుల అస్థిత్వాన్ని నిర్ణయించేది వారి చైతన్యం కాదు. అందుకు విరుద్ధంగా వారి సామాజిక అస్థిత్వమే వారి చైతన్యాన్ని నిర్ణయిస్తుంది.**

### ఆవశ్యకత - స్వేచ్ఛ:

ప్రకృతి నియమాలకు భిన్నంగా సామాజిక నియమాలు సజీవ పాత్రధారులైన మానవుల చైతన్యయుత కార్యకలాపాల ద్వారా అమలులోకి వస్తాయని చెప్పుకున్నాం. అయితే అది సామాజిక నియమాల వస్తుగత స్వభావాన్ని నిరాకరించదని కూడా చెప్పుకున్నాం. మరి యింతకూ సమాజపు చారిత్రకాభివృద్ధి క్రమంలో మానవుని చైతన్యయుతమైన కార్యకలాపాల పాత్ర ఎలాంటిది? మరొక విధంగా చెప్పాలంటే మానవుడు తన భవితవ్యానికి తానే కర్త





గుండ్రంగా వుంది', 'భూమి సూర్యునిచుట్టూ తిరుగుతున్నది', 'వర్గసమాజానికి చోదకశక్తి వర్గపోరాటమే' వంటివి భవిష్యత్తులో తప్పని తేలడానికి అవకాశం లేనేలేదు, అవి అంతిమంగా నిరూపితమైన సత్యాలు. అంటే పరమ సత్యాలు. ఇంతకుముందు మనం చెప్పుకున్న 'పరమాణువు అవిభాజ్యమైనది' అన్న పాత భౌతికశాస్త్ర సిద్ధాంతం సాపేక్షిక సత్యం. శాస్త్ర విజ్ఞాన పురోగతి వలన భవిష్యత్తులో తప్పని తేలడానికి అవకాశమున్న సత్యాలన్నీ సాపేక్షిక సత్యాలే.

మన జ్ఞానంలోని సాపేక్షిక సత్యాలను దృష్టిలో వుంచుకుని పరమ సత్యాలను నిరాకరించరాదు. పరమ సత్యం అంటే భౌతిక వాస్తవికతను పూర్తి ఖచ్చితంగా ప్రతిఫలించిన చైతన్యమని అర్థం. అందువలన పరమ సత్యాన్ని నిరాకరించడం భౌతిక ప్రపంచపు వస్తుగత అస్థిత్వాన్నినిరాకరించడానికిగానీ లేదా సంశయవాదానికిగానీ దారితీస్తుంది.

మానవుని జ్ఞానం వాస్తవికతకు ఎంత దగ్గరగా వుంది లేక ఎంత దూరంగా వుంది అనే దాన్నిబట్టి పరమ సత్యానికీ సాపేక్షిక సత్యానికీ మధ్యగల వ్యత్యాసం నిర్ణయమవుతుంది.

సూత్రరీత్యా మానవుడు పరమ సత్యాన్ని తెలుసుకోగలడనే చెప్పాలి. అలా భావించడమంటే మానవుని జ్ఞాన సముపార్జనా శక్తికి పరిమితులు లేవని గుర్తించడం.

అయితే నిర్దిష్టంగా ఒక వ్యక్తికి లేదా ఒక తరానికి చెందిన జ్ఞానం ఎప్పుడూ సాపేక్షికమైనదిగానే వుంటుంది. అంటే వాస్తవికతతో అది ఏదో ఒక మేరకు అంతరాన్ని కలిగి వుంటుంది. పరమ సత్యాన్ని ఒకేసారిగా తెలుసుకోవడం అసాధ్యం. ఒకేసారిగా పరమ సత్యాన్ని గుర్తించడమంటే జ్ఞాన సముపార్జనాక్రమం ముగిసి పోవడన్నమాట. ప్రపంచమూ అనంతమైనదే ప్రపంచాన్ని గురించిన జ్ఞాన సముపార్జనా క్రమమూ అనంతమైనదే. సామాజికాభివృద్ధిపై, విజ్ఞాన శాస్త్రాల ప్రగతిపై ఆధారపడి మానవుని జ్ఞానం నానాటికీ మరింతగా పరమ సత్యానికి చేరువౌతుంది. ఈ క్రమంలోనే జ్ఞానం పురోగమిస్తుంది.

మూడవ భాగం

# చారిత్రక భౌతికవాదం

తొమ్మిదవ అధ్యాయం

## చారిత్రక భౌతికవాదం అంటే?

మానవ సమాజం ఎలా అస్థిత్వంలోకి వచ్చింది? అది ఎలా నడుస్తున్నది, అభివృద్ధి చెందుతున్నది? అది ఎటు పయనిస్తున్నది? ప్రాచీన కాలంనుండీ మానవులు యీ ప్రశ్నలకు సమాధానాల కోసం శోధిస్తూనే వున్నారు. వర్గపాలన ఏర్పడిన నాటినుండీ ఆస్థిపర వర్గాలే బౌద్ధిక రంగాన్ని శాసిస్తూ వచ్చాయి. ఫలితంగా సమాజంపట్లా, సమాజాభివృద్ధిపట్లా, చరిత్రపట్లా భావవాద భావన యిటీవలి కాలంవరకూ రాజ్యంచేస్తూ వచ్చింది. సమాజానికీ దాని అభివృద్ధికీ  అభౌతికమైన దైవికశక్తే కారణమనే ధోరణీ, మహావీరుల, గొప్పవ్యక్తుల వ్యక్తిగత శక్తిసామర్థ్యాలే చరిత్ర చోదకశక్తులు అని భావంచే ధోరణీ, మహనీయుల గొప్ప ఆలోచనలూ భావాలూ బోధలే సమాజాన్ని ముందుకు నడిపిస్తాయనే ధోరణీ – యిలా భిన్న రూపాలలో సమాజంపట్ల, చరిత్రపట్ల భావవాద ధోరణి ముందుకు వచ్చింది.





చరిత్రపట్ల మతవాద, భావవాద, జడతార్కిక భౌతికవాద దృక్పథాలకు భిన్నంగా మార్క్స్, ఎంగెల్స్‌లు మొత్తం మానవ సమాజ చరిత్రను గతితార్కిక భౌతికవాద దృక్పథంతో వ్యాఖ్యానించారు. ఆ క్రమంలో వారు మానవ సమాజాభివృద్ధికి కారణమైన సాధారణ మౌలిక నియమాల శాస్త్రంగా చారిత్రక భౌతికవాదాన్ని రూపొందించారు.

**చారిత్రక భౌతికవాదమంటే, మానవ సమాజానికీ, సమాజాభివృద్ధికీ, చరిత్రకూ వర్తింపజేసిన గతితార్కిక భౌతికవాదమనే అర్థం.**

### *ప్రకృతి నియమాలు - సమాజాభివృద్ధి నియమాలు*

చారిత్రక భౌతికవాదం మానవ సమాజాన్ని ప్రకృతిలోని విడదీయరాని భాగంగా గుర్తిస్తుంది. అందువలన ప్రకృతికి సంబంధించిన అత్యంత సాధారణ నియమాలన్నీ మానవ సమాజానికి కూడా వర్తిస్తాయి.

గతితార్కిక భౌతికవాద నియమాల వలెనే చారిత్రక భౌతికవాద నియమాలు  కూడా వస్తుగతమైనవి. అలా అని ప్రకృతి నియమాలకు, సామాజిక నియమాలకు ఎలాంటి తేడా లేనేలేదని అర్థం కాదు. ప్రకృతి నియమాలు వాటంతటవి గుడ్డిగా అమలులోకి వస్తాయి. కాగా, నిర్దిష్ట లక్ష్యాల కోసం మానవులు చైతన్యయుతంగా చేసే కార్యకలాపాల ద్వారానే సామాజిక నియమాలు అమలులోకి వస్తాయి. అభివృద్ధికి ఆటంకంగా మారిన కాలంచెల్లిన ఉత్పత్తి సంబంధాలు రద్దయి కొత్త ఉత్పత్తి సంబంధాలు అమలులోకి వస్తాయి అని అంటున్నామంటే, అవి వాటంతట అవే వస్తాయని కాదు. ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి ప్రాతినిధ్యం వహించే వర్గాలుగా వుండే మానవుల చైతన్యయుత కార్యకలాపాల ద్వారా నూతన ఉత్పత్తి సంబంధాలు అమలులోకి వస్తాయి.

నిర్దిష్ట లక్ష్యాల కోసం మానవులు చేసే కార్యాచరణద్వారా సామాజిక నియమాలు అమలులోకి వస్తాయని అంటున్నామంటే, అవి వారి అభీష్టాలపై ఆధారపడి వుంటాయని లేదా స్వీయాత్మకమైనవిగా వుంటాయని అర్థంకాదా ? ఎంతమాత్రమూ కాదు. సమాజ చారిత్రక క్రమం మానవుల కార్యాచరణ ద్వారానే జరిగినా అది వారి అభీష్టానుసారం జరగదు. ఆదిమ సమాజంలో జంట పెళ్ళిని కోరుకున్న స్త్రీలు అది తాము భవిష్యత్తులో తల్లిహక్కును కోల్పోవడానికి దారితీస్తుందని ఊహించలేదు. బూర్జువా ప్రజాస్వామిక విప్లవాలలో ప్రధాన చోదకశక్తులుగా వుండిన ప్రజానీకం, తాము భూస్వామ్య పీడననుండి విముక్తికోసం పోరాడుతున్నామని భావించారే తప్ప, ఆ విప్లవ విజయం తమకు వేతన బానిసత్వపు సంకెళ్ళను తొడుగుతుందని ఊహించలేదు. ఎవరికి వారుగా పెట్టుబడిదారులు పెద్ద ఎత్తున ఉత్పత్తిని పెంచేది లాభాలను ఆశించేగానీ అధికోత్పత్తి సంక్షోభాలను కోరుకుని కాదు.

### *సామాజిక అస్థిత్వం - సామాజిక చైతన్యం*

**మానవుల సామాజిక అస్థిత్వమే వారి సామాజిక చైతన్యాన్ని నిర్ణయిస్తుందనేది చారిత్రక భౌతికవాదంలోని అత్యంత మౌలిక సూత్రం. చరిత్రపట్ల భౌతికవాద దృక్పథపు క్లుప్త**

పనిచేసేది ఏమిటి?

ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాలు అనేవి ఉత్పత్తి విధానంలోని రెండు విరుద్ధాంశాలు. ఈ విరుద్ధాంశాల ఘర్షణ మూలంగానే సమాజం వివిధ దశల గుండా పురోగమిస్తున్నది.

**ఉత్పత్తి శక్తులు:**

ఉత్పత్తి అంటే ఒక విధంగా చెప్పాలంటే మానవుడు ప్రకృతిపై సాగించే పోరాటం. ఉత్పత్తి అనేది ప్రాథమికంగా ప్రకృతి వనరులను మానవ జీవితావసర వస్తువులుగా మలచుకోవడానికి జరిగేకృషి. రైతు ధాన్యం పండించడమైనా, కుమ్మరి కుండను చేయడమైనా, మిల్లు కార్మికులు బట్టను నేయడమైనా, రైలింజను లేదా రాకెట్ తయారీ ఏదైనాగానీ ప్రకృతి ప్రసాదించిన వనరులను మానవుని కవసరమైన వస్తువులుగా మార్చే ప్రక్రియలే. ఉత్పత్తి శక్తులంటే ఉత్పత్తి చేయడం కోసం మానవుడుపయోగించే సకల శక్తులేనని చెప్పవచ్చు.

ఉత్పత్తి శక్తులను స్థూలంగా ఉత్పత్తి సాధనాలు, మానవ శ్రమ అని రెండుగా విభజించవచ్చును. శ్రమ అంటే ఉత్పత్తి చేసే శ్రామికులే (రైతులు, కార్మికులు, చేతివృత్తుల వారు). శ్రామికులు ఉత్పత్తి సాధనాల సహాయంతో శ్రమచేసి ఉత్పత్తి చేస్తారు.

**ఉత్పత్తి సాధనాలు:**

ఉత్పత్తి సాధనాలంటే ఉత్పత్తి శక్తులలోని పాదార్థిక అంశాలు. భూములు, గనులు, అడవులు, ముడిపదార్థాలు, నాగళ్ళు, గొడ్డళ్ళు, మగ్గాలు, యంత్రాలు మొదలైన ఉత్పత్తికి అవసరమైన పాదార్థిక అంశాలన్నీ ఉత్పత్తి సాధనాలే. వీటిలో నాగళ్ళు, గొడ్డళ్ళు, మగ్గాలు, యంత్రాలు వంటివి శ్రమ సాధనాలు కాగా, భూములు, గనులు, అడవులు, ముడిపదార్థాలు మొదలైనవి శ్రమ లక్ష్యాలు.

శ్రమ సాధనాల సహాయంతో శ్రామికులు తమ శ్రమశక్తిని శ్రమ లక్ష్యాలపైన ప్రయోగిస్తారు. ఫలితంగా శ్రమ లక్ష్యాలు జీవితావసర వస్తువులుగా మారుతాయి. అంటే శ్రామికులు శ్రమ సాధనాల సహాయంతో శ్రమ చేస్తారు.

ఏ వస్తువును ఉత్పత్తి చేయాలన్నా శ్రమ, ఉత్పత్తి సాధనాలు రెండూ తప్పనిసరిగా అవసరం. వీటిలో ఏది లోపించినా ఉత్పత్తి జరగడం అసంభవం. అంటే ఉత్పత్తి శక్తులలోని పాదార్థిక, మానవ అంశాలు రెండూ ఉత్పత్తికి తప్పనిసరి.

**ఉత్పత్తి సంబంధాలు:**

ఉత్పత్తి శక్తులు ఉత్పత్తి విధానానికి సంబంధించిన ఒక పార్శ్వానికి మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తాయి. ఉత్పత్తి జరిగే క్రమంలో మానవుల మధ్య ఏర్పడే సంబంధ బాంధవ్యాలను ఉత్పత్తి సంబంధాలు లేదా ఆర్థిక సంబంధాలు అని అంటారు. ఉత్పత్తి





కాగలుగుతాడా ? మానవుడు స్వేచ్ఛాజీవి కాగలుగుతాడా లేక ప్రాకృతిక సామాజిక నియమాలకు బానిసగా జీవించ వలసిందేనా? ఈ సమస్యలు చారిత్రక భౌతికవాదంతో ప్రాముఖ్యత గలిగిన అంశాలు.భావవాదులంతా స్వేచ్ఛ అంటే భౌతిక ప్రపంచంతో సంబంధాలను తెంచేసుకోవడంగా భావించారు. మోక్షం, సమాధి, నిర్యాణం వగైరాలే భావవాదులు చెప్పే స్వేచ్ఛ. అంటే మరణమే వారి దృష్టిలో స్వేచ్ఛ.

స్వేచ్ఛ(Freedom) అనే భావన చారిత్రక భౌతికవాదంలో ఒక ముఖ్యమైన మౌలిక భావన. వ్యక్తులు లేదా వర్గం లేదా సమాజం ఆవశ్యకతను గుర్తించి తదనుగుణంగా కార్యాచరణకు దిగడమే స్వేచ్ఛ. ఎంగెల్స్ దీనిని సంక్షిప్తీకరించి ***"ఆవశ్యకతను గుర్తించడమే స్వేచ్ఛ"*** అని పేర్కొన్నాడు. (ఆవశ్యకత అంటే వస్తుగతమైన ప్రపంచంలోని నిర్దిష్ట పరిస్థితులలో నిర్దిష్ట పరిణామాలు అనివార్యంగా సంభవించడాన్ని సూచిస్తుంది. "సామ్రాజ్యవాదమంటేనే యుద్ధం" అంటాం. అంటే సామ్రాజ్యవాదం అస్థిత్వంలో వున్నంతకాలం యుద్ధాలు అనివార్యంగా సంభవిస్తాయని అర్థం.)

చారిత్రక భౌతికవాదం చరిత్ర చోదకశక్తులనూ, నియమాలనూ శోధిస్తుందనీ అధ్యయనం చేస్తుందనీ చెప్పుకున్నాం. సమాజాభివృద్ధి నియమాలను తెలుసుకోడం ఎందుకోసం? తదనుగుణమైన ఆచరణద్వారా సామాజిక జీవితాన్ని మెరుగుపరచుకోవడం కోసం. అంటే ఆవశ్యకతను గుర్తించి తదనుగుణంగా మానవ కార్యాచరణను మలుచుకోవడమనే లక్ష్యం చారిత్రక భౌతికవాదంలో అంతర్లీనంగా వుంటుంది. మానవుడు ఎంతగా వస్తుగత ప్రాకృతిక నియమాలనూ, సామాజిక నియమాలనూ తెలుసుకోగలుగుతాడో ఆ మేరకు అతడు స్వేచ్ఛను సాధిస్తాడు. ఆవశ్యకతను గుర్తించడమంటే కేవలం గుర్తించడం మాత్రమేకాదనీ, తదనుగుణంగా కార్యాచరణ చేయడమని గుర్తుంచుకోవాలి. నిప్పును కనిపెట్టడమనేది, ఆవిరి యంత్రాన్ని కనిపెట్టడంకన్నా కూడా అత్యంత ప్రబలమైన రీతిలో మానవజాతికి స్వేచ్ఛను ప్రసాదించిందని ఎంగెల్స్ చెప్పాడు. అందువలన స్వేచ్ఛ అంటే వస్తుగత నియమాలనుండి స్వేచ్ఛకాదు, వ్యక్తి, తన యిష్టానుసారం ప్రవర్తించడం కాదు.

పెను తుఫానులు, ఉప్పెనలు, భూకంపాలు, అగ్నిపర్వతాల విస్ఫోటనాలు వంటి వినాశకర పరిణామాలు ప్రకృతిలో ఆవశ్యకంగానే సంభవిస్తాయి. మానవుడు వాటిని ఎన్నటికయినా నివారించ గలుగుతాడా? స్వేచ్ఛ అంటే ఆవశ్యక పరిణామాలను నివారించడం కాదు, వస్తుగత నియమాలకు విరుద్ధంగా మన యిష్టమొచ్చిన రీతిలో ప్రవర్తించగలగడం కాదు. ఆవశ్యకతను గుర్తించం ద్వారా మనిషి తనకు అనుకూలమైన ఆవశ్యక పరిణామాలను వేగిరపరుస్తాడు, తనకనుగుణంగా మలుచుకుంటాడు. తనపైన వినాశకర ప్రభావాన్ని చూపగల ప్రతికూల పరిణామాలను కలిగించే ఆవశ్యకతను గుర్తించడం ద్వారా దాని వినాశకర ప్రభావాన్ని పరిమితం చేయడం, లేదా దాని వినాశకర ప్రభావం నుండి తప్పుకోవడం చేయగలుగుతాడు. పైనచెప్పిన వినాశకర ప్రకృతి పరిణామాల ఆవశ్యకతను అర్థం చేసుకుని, ముందుగానే వాటిని గురించి తెలుసుకుని, వాటి వినాశకర ప్రభావం నుండి తప్పుకోడానికీ, పరిమితం చేయడానికీ మానవుడు చైతన్యయుతంగా కృషి చేయగలుగుతాడు. ఆమేరకు వాటినుండి స్వేచ్ఛను సంపాదించగలుగుతాడు.

విప్లవం అంటే వర్గయుద్ధం. ఈ యుద్ధంలో నష్టాలు ఆవశ్యకంగానే అనివార్యం. అయితే, ఆవశ్యకతను గుర్తించడంద్వారా అంటే యుద్ధ నియమాలను అధ్యయనం చేయడం ద్వారా తెలుసుకోవడం ద్వారా, యీ యుద్ధం ఆవశ్యకంగా మనపై చూపగల వినాశకర ప్రభావాన్ని పరిమితం చేయగలుగుతాం. అలా చేయడం ద్వారానే మనం శత్రువు పైన పైచేయి సాధించగలుగుతాం. ప్రజలు అజేయులు నిజమే. కానీ ప్రజలు ఆవశ్యకతను గుర్తించి తదనుగుణంగా ఆచరణకు దిగితేనే అజేయులని గుర్తుంచుకోవాలి. అంటే, అజేయులైన ప్రజలను ప్రజాయుద్ధపు వస్తుగత నియమాలకు అనుగుణంగా నడపడం ద్వారా మాత్రమే మన విప్లవం విజయవంతం అవుతుంది.

అలాగే మనం రూపొందించుకున్న టెక్ జాగ్రత్తలు కూడా శత్రుదాడి ఆవశ్యకంగా మనపై చూపే వినాశకర ప్రభావాన్ని పరిమితం చేయడానికి వుద్దేశించినవి. మనం రూపొందించుకున్న టెక్ జాగ్రత్తలన్నీ ప్రపంచ వ్యాప్తంగా పీడిత ప్రజలు సాగించిన సాగిస్తున్న విప్లవ పోరాటాల, యుద్ధాల అనుభవాలను అధ్యయనం చేయడం ద్వారా రూపొందినవి. అంటే, ఆ పోరాటాల వస్తుగత నియమాలను అంటే ఆవశ్యకతను గుర్తించడం వలన రూపొందినవి. ఆ ఆవశ్యకతను గుర్తించి, తదనుగుణంగా ఆచరణను మలచుకోవడం ద్వారా విప్లవకారులు ప్రతీఘాతుక శక్తుల దాడులనుండి ఆవశ్యకంగా సంభవించే వినాశకర పరిణామాల ప్రభావాన్ని పరిమితం చేయగలుగుతారు. అంటే యాదృచ్ఛిక ఘటనలుగా మనకు సంభవిస్తున్న నష్టాల సంఖ్యను పరిమితం చేసుకోగలుగుతారు. టెక్నికల్ జాగ్రత్తలను నిర్లక్ష్యం చేయడమన్నా, ప్రజాయుద్ధ సూత్రాలను నిర్లక్ష్యం చేయడమన్నా ఆవశ్యకతను గుర్తించ నిరాకరించడమే, ఆవశ్యకత కనుగుణంగా ప్రవర్తించ నిరాకరించడమే. అలాంటి ఆచరణ మనకు స్వేచ్ఛను ప్రసాదించదు. ఆవశ్యకతకు మనలను బానిసలను చేస్తుంది.

## సామాజిక జీవితపు భౌతిక పునాది ఉత్పత్తి విధానం

ఉత్పత్తి విధానం సామాజిక జీవితానికి భౌతిక పునాదిగా వుంటుందనే విషయాన్ని గుర్తించడం చరిత్ర పట్ల భౌతికవాద భావనలో ముఖ్యాంశంగా వుంటుంది. మానవ జీవితావసరాలను ఉత్పత్తిచేసే క్రమంలోనే, సామాజిక జీవితంనుంచే పదార్థ చలనపు ఉన్నతరూపమైన సమాజం ఏర్పడింది. సమాజం అంటే ప్రకృతి పరిణామంలో ఒక శాఖగా వేరుపడి చారిత్రకంగా అభివృద్ధి చెందుతున్న మానవ జీవితమే. అందువలన సమాజంలో అతి ప్రధానమైన అంశం మానవులే. మనిషి లేనిదే సమాజం లేనేలేదు. అయితే సమాజం అంటే మానవ సమూహం మాత్రమే అనుకోరాదు. **జీవితావసర వస్తువులను ఉత్పత్తి చేసుకునే క్రమంలో ఎర్పడే నిర్దిష్టమైన ఆర్థిక సంబంధాలతోనూ, ఆ ఆర్థిక సంబంధాలపైన ఆధారపడిన ఇతర సామాజిక రాజకీయ సాంస్కృతిక క్రమాలతోనూ ఒకరితో ఒకరు విడదీయరాని విధంగా ముడిపడి వుండే చారిత్రక జన సమూహమే సమాజం.**

మనిషిలేనిదే సమాజమే లేదన్నాం, మరి ఆ మనిషి అవతరించడమూ మానవ జీవితపు సామాజిక అస్థిత్వమనే ఉన్నతమైన నూతన పదార్థ చలన రూపం ఏర్పడడం ఎలా జరిగింది?

మానవుని కార్యకలాపాలన్నింటిలోకి అత్యంత ప్రాథమిక మైనవి ఉత్పత్తి కార్యకలాపాలే. జీవితావసర వస్తువులను ఉత్పత్తి చేసుకోవడం అనే లక్షణమే మానవుణ్ణి యితర జంతుజాలం నుండి ప్రాథమికంగా వేరుచేస్తున్నది. జంతుదశనుండి వేరుపడిన మానవుడు శ్రమ సాధనాల సహాయంతో ప్రకృతి పైన శ్రమ చేయడం ద్వారా తనకవసరమైన వస్తువులను తయారుచేసుకోవడం ప్రారంభించాడు. ఆదిమానవుడు శ్రమ సాధనాలను తయారుచేయడం నేర్చుకోవడంతో "ఉత్పత్తి" ప్రారంభమైంది. ఒక జీవితావసర వస్తువును తయారుచేయాలన్న నిర్దిష్ట లక్ష్యంతో శ్రమ సాధనాలను వుపయోగించి ప్రకృతిపైన లేదా శ్రమ లక్ష్యాలపైన శ్రమచేసి వస్తువును తయారుచేయడాన్ని ఉత్పత్తి అంటాము. ఆదిమానవుడు మొట్టమొదటి శ్రమ సాధనాలైన రాతి ఆయుధాలను (అవి ఎంత మొరటువి అయినప్పటికీ) తయారుచేయడం నేర్చుకోవడంతో "శ్రమ", "ఉత్పత్తి" మొదలయ్యాయి. శ్రమ మానవుణ్ణి సంఘజీవిని చేసింది. అంతేకాదు, అది అతడి శారీరక, మానసిక శక్తుల అభివృద్ధిలో అత్యంత కీలకమైన పాత్ర నిర్వహించింది. అందువల్లనే ఎంగెల్స్ ***"ఒక అర్థంలో చెప్పాలంటే మానవుణ్ణి సృష్టించింది శ్రమే"***నని అన్నాడు.

శ్రమచేసే క్రమంలో, ఉత్పత్తి చేసేక్రమంలో మానవులు పరస్పరం ఒకరిపై ఒకరు ఆధారపడి వుండటం, సంబంధాలు కలిగి వుండటం అనివార్యం. ఉత్పత్తి క్రమంలో మానవుల మధ్య ఏర్పడే సంబంధాలే మానవ సమాజ నిర్మాణానికి పునాది అయ్యాయి. ఉత్పత్తి కార్యకలాపాల ప్రాతిపదికపైనే మానవుని యితర సామాజిక కార్యకలాపాలన్నీ వృద్ధి చెందాయి. అందువలన మానవ సమాజనికి పునాది ఉత్పత్తి విధానమే.

## ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాల మధ్య వైరుధ్యమే సమాజానికి చోదకశక్తి

మొట్టమొదటి సామాజిక వ్యవస్థ అయిన ఆదిమ సమాజం నుండి నేటి పెట్టుబడిదారీ విధానం వరకూ మానవ సమాజం వివిధ దశలగుండా అభివృద్ధి చెందుతూ వచ్చింది. మానవ సమాజ చరిత్రలోని దశలన్నీ నిజానికి ఉత్పత్తి విధానపు అభివృద్ధి దశలేనని చెప్పవచ్చు. సామాజిక అభివృద్ధి స్థాయి ననుసరించి వివిధ రకాలైన ఉత్పత్తి విధానాలేర్పడుతూ సమాజం అభివృద్ధి చెందుతూ వచ్చింది. అందువలన మానవ సమాజ చరిత్ర అంటే ఉత్పత్తి విధానాల చరిత్రేనని చెప్పుకోవచ్చును. మరి మానవ సమాజ చరిత్రకు చోదకశక్తిగా

ధనిక పేద తేడాలు మానవ సమాజం ఆవిర్భవించినప్పటి నుండి వున్నాయని భావవాదులు చెబుతుంటారు. కానీ ధనిక పేద తేడాలు అంటే దోపిడీ చేసే వర్గం, దోపిడీకి గురయ్యే వర్గం అనే యీ విభజన మానవ సమాజ చరిత్రలో ఒక నిర్దిష్ట దశలో మాత్రమే అమలులోకి వచ్చిందని చారిత్రక పరిశోధనలు తిరుగులేని విధంగా రుజువు చేసాయి. నిజానికి మానవ సమాజం చరిత్ర మొత్తంలో వర్గాలు, సొంత ఆస్థి, దోపిడీ పీడనలు లేని వర్గరహిత సామాజిక దశ చరిత్రే చాలా ఎక్కువ. మొత్తంగా మానవజాతి చరిత్రను దృష్టిలో వుంచుకుని చూస్తే వర్గ సమాజం యిటీవలి కాలందనే చెప్పాలి. మొట్టమొదటి మానవ సమాజం వర్గరహిత సమాజమే. ఆ ఆదిమ వర్గరహిత సమాజం అంతరించాక వర్గ సమాజం వునికిలోకి వచ్చింది. వర్గ సమాజం నేడు పెట్టుబడిదారీ విధానం అనే రూపంలో ప్రపంచ వ్యాప్తంగా అమలులో వుంది. మన దేశంలో అర్ధవలస అర్ధభూస్వామ్య అనే ప్రత్యేక రూపంలో వర్గ సమాజం అస్థిత్వంలో వుంది. పెట్టుబడిదారీ విధానంతో వర్గ సమాజంలోని వైరుధ్యాలు తీవ్రస్థాయికి చేరాయి. కావున పెట్టుబడిదారీ విధానంతో పాటు నేడు వర్గ సమాజం అంతరించిపోనున్నది. వర్గాలు, దోపిడీ పీడనలు లేని ఆధునిక కమ్యూనిస్టు సామాజిక దశలోకి మానవ సమాజం పురోగమించనున్నది.

## ఆదిమ వర్గరహిత సమాజం లేదా ఆదిమ కమ్యూనిస్టు వ్యవస్థ

మానవ సమాజాభివృద్ధి లోని మొట్టమొదటి సామాజిక నిర్మాణ రూపం లేదా సామాజిక ఆర్థిక వ్యవస్థ ఆదిమ సమాజం. దీనినే మనం ఆదిమ కమ్యూనిస్టు సమాజమని కూడ పిలుస్తుంటాము. మానవుడు జంతుదశనుండి విడివడుతున్న క్రమంలో రూపొందిన మొట్టమొదటి సామాజిక వ్యవస్థయిది. అందువలన యీదశ మొదట్లో మానవుడు యింకా అర్ధ-జంతుదశలోనే వుండేవాడు. శ్రమచేసే క్రమమే, భౌతిక వస్తువుల ఉత్పత్తే మానవ సమాజ నిర్మాణానికీ, మానవుడు జంతుదశ నుండి వేరుపడడానికీ కారణమైంది. తొలుత మొరటు రాతి ఆయుధాలు, పరికరాలనే వుపయోగిస్తుండిన మానవుడు క్రమంగా శ్రమసాధనాలను మెరుగు పరచుకుని ఉత్పత్తి శక్తులను అభివృద్ధి చేయనారంభించాడు. ఉత్పత్తిశక్తుల అత్యంత ప్రాథమిక అభివృద్ధి దశయిది. ఆనాటి సమాజమంటే ఒకవిధంగా చెప్పాలంటే రక్తసంబంధీకుల సమూహం. స్వంత ఆస్థిగానీ, ఆ ప్రాతిపదికపైన ఏర్పడే వర్గాలుకానీ ఆనాడు లేవు. అందరూకలసి ఉత్పత్తిలో పాల్గొని ఉత్పాదితాన్ని అందరూ పంచుకునే సమిష్టి సహకార ఉత్పత్తి సంబంధాలు అమలులో వుండేవి. ఉత్పత్తిశక్తుల ఆనాటి ప్రాథమికస్థాయికి ఆ సమిష్టి ఉత్పత్తి సంబంధాలు పూర్తిగా అనువైనవిగా వుండి వాటి అభివృద్ధికి దోహదం చేసాయి. భీకర ప్రకృతి శక్తుల ముందు నిలచి మానవుడు తన అస్థిత్వాన్ని కాపాడుకుంటూ అభివృద్ధి చెందడానికి ఆనాటి సమిష్టి ఉత్పత్తి సంబంధాలు ఆవశ్యకం. ఉత్పత్తిశక్తుల అభివృద్ధి అత్యంత ప్రాథమిక దశలోవున్న ఆనాడు మిగులు ఉత్పత్తి అనేదే లేదు. అంటే మానవుని శ్రమశక్తి సృష్టించే జీవితావసర వస్తువులు అతడి పోషణకే సరిపోయేవికావు. కాబట్టి మిగులుకానీ, ఆ మిగులును దోచుకుని సోమరిజీవితం గడపగల అవకాశంకానీ





శక్తుల వల్లనే ఉత్పత్తి జరిగేమాట నిజమేగానీ, ఉత్పత్తిలో పాల్గొనే మానవుల మధ్య సంబంధ బాంధవ్యాలు లేనిదే ఉత్పత్తి శక్తులు ఒకటిగా కలసి పనిచేయలేవనేది దృష్టిలో వుంచుకోవాలి. ఏ సమాజంలోనైనా ఏ అభివృద్ధి దశలోనైనా నిర్దిష్ట ఉత్పత్తి సంబంధాలలోనే ఉత్పత్తిశక్తులు పనిచేస్తాయి. ఉత్పత్తిశక్తులు, ఉత్పత్తి సంబంధాలు అనేవి వేటికవి విడిగా స్వతంత్రంగా వుండవని గుర్తుంచుకోవాలి.

ఉత్పత్తి సంబంధాలే మొత్తంగా ఉత్పత్తి విధానపు స్వభావాన్ని నిర్ణయిస్తాయి. ఉత్పత్తి సంబంధాలు మారిపోవడమంటే మొత్తంగా సమాజానికి పునాది అయిన ఉత్పత్తి విధానమే మారిపోవడం, అని అర్థం. అందువల్లనే మానవ సమాజ చరిత్ర అంటే ఉత్పత్తి సంబంధాల చరిత్రేనని కూడా అనవచ్చు.

### *ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాలు ఉత్పత్తి విధానంలోని విరుద్ధాంశాలు*

ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాల మధ్య ఐక్యత మాత్రమే కాదు, ఘర్షణ కూడా వుంది. ఇవి రెండూ ఉత్పత్తి విధానంలోని రెండు విరుద్ధాంశాలు. ఈ రెండు విరుద్ధాంశాల మధ్య ఘర్షణ కారణంగానే ఉత్పత్తి విధానం ఒక దశనుండి మరో దశకు గంతు వేస్తుంది. సమాజం ఒక దశనుండి మరోదశకు పురోగమిస్తుంది. అందువలన ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాల మధ్య వైరుధ్యమే సమాజానికి చోదకశక్తి.

ఉత్పత్తి శక్తులు, ఉత్పత్తి సంబంధాలలో ఉత్పత్తి శక్తులు నిరంతర చలన శీలమైనవి. నిరంతరమూ మార్పుచెందేటటువంటి, అభివృద్ధిచెందేటటువంటి స్వభావం కలిగినవి. ప్రత్యేకించి ఉత్పత్తిశక్తులలోని శ్రమ సాధనాలు మరింత చురుకైనవి. కొత్త శ్రమ సాధనాల ప్రవేశంతో మొత్తంగా ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందుతుంటాయి. ఉత్పత్తి శక్తులతో పోలిస్తే ఉత్పత్తి సంబంధాలు కొంత నిలకడగా వుండేవి. ఒక సామాజిక దశ అంతటా అవి నిలకడగా వుంటాయి. ఒక అభివృద్ధి దశకు అనుగుణమైన ఉత్పత్తి సంబంధాలు ఏర్పడడంతోనే, అవి ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందడానికి అనువైన పరిస్థితిని కలిగిస్తాయి. ఫలితంగా ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందుతూ వుంటాయి. మరోవంక ఆ ఉత్పత్తి సంబంధాలు ఆ సామాజిక దశ అంతటా మారకుండా వుంటాయి. ఉత్పత్తి శక్తులకూ, సాపేక్షికంగా నిలకడగా వున్న ఉత్పత్తి సంబంధాలకూ మధ్యవున్న వైరుధ్యం, ఉత్పత్తి శక్తుల అభివృద్ధి ఒక స్థాయికి చేరినతర్వాత విషమిస్తుంది. ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి అంతవరకూ దోహదం చేస్తూవచ్చిన ఆ ఉత్పత్తి సంబంధాలే వాటి అభివృద్ధికి ప్రతిబంధకాలుగా మారతాయి. ఆ ఉత్పత్తి సంబంధాల చట్రంలో యిక ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందజాలని, యిమడజాలని పరిస్థితి ఏర్పడుతుంది. ఫలితంగా పాత ఉత్పత్తి సంబంధాల స్థానే ఉత్పత్తి శక్తుల అభివృద్ధి స్థాయికి అనుగుణంగా వున్నవీ, కొత్తవీ అయిన ఉత్పత్తి సంబంధాలు ఏర్పడతాయి. పాత ఉత్పత్తి సంబంధాలస్థానే కొత్త ఉత్పత్తి సంబంధాలేర్పడడం సామాజిక విప్లవం ద్వారానే జరుగుతుంది. ఎందువల్లనంటే పాత ఉత్పత్తి సంబంధాలకు ప్రాతినిధ్యం వహించే

సామాజిక శక్తులు ఉత్పత్తి సంబంధాలు మారడాన్ని ప్రతిఘటిస్తాయి. కొత్త సామాజిక శక్తులు బలప్రయోగంతో పాత ఉత్పత్తి సంబంధాలను ధ్వంసంచేసి కొత్త ఉత్పత్తి సంబంధాలను తేవలసి వుంటుంది. ఈ కొత్త ఉత్పత్తి సంబంధాలు ఆనాటి ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి తగినవిగా వుండి అవి అభివృద్ధి చెందడానికి దోహదం చేస్తాయి. కానీ, కొత్త ఉత్పత్తి సంబంధాలేర్పడినప్పటికీ ఉత్పత్తి శక్తులు ఉత్పత్తి సంబంధాల మధ్య వైరుధ్యం అంతరించిపోదు. తిరిగి కొంతకాలం తరువాత యీ కొత్త ఉత్పత్తి సంబంధాలు సైతం ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి ప్రతిబంధకమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. సమాజం తిరిగి సామాజిక విప్లవ దశలోకి ప్రవేశిస్తుంది. ఆర్థిక పునాదిలో యిలా సంభవించే విప్లవం వలన మొత్తంగా సమాజమే మరొక ఉన్నత దశకు చేరుకుంటుంది. మొత్తంగా సామాజిక ఆర్థిక వ్యవస్థే మారిపోతుంది.

## పునాది - ఉపరితలం

మానవుని సామాజిక కార్యకలాపాలలో ఉత్పత్తి కార్యకలాపాలే అత్యంత ప్రాథమికమైనవి. కానీ అవే సర్వస్వం  కాదు. రాజకీయ, నైతిక, ధార్మిక, తాత్విక , సాహిత్య, కళా సాంస్కృతిక రంగాలవంటి ఆర్థికేతర సామాజిక కార్యకలాపాలు కూడా మానవుని సామాజిక జీవితంలో ముఖ్యమైనవే. వీటన్నింటినీ ఉపరితలాంశాలుగా పేర్కొంటారు. ఎందువలనంటే ఉత్పత్తి విధానమనే ఆర్థిక పునాదిపైన (economic basis) ఆధారపడే తాత్విక, రాజకీయ, న్యాయ, నైతిక, ధార్మిక, సాహిత్య, కళా  సాంస్కృతిక రంగాలతో కూడిన ఉపరితల నిర్మాణం (super structure) అంతా నిర్మించబడుతుంది. ఉపరితలాంశాలు ఆర్థిక పునాదినుండి పుట్టడమే కాదు. తాము ఏ ఆర్థిక పునాదినుండి పుట్టుకొచ్చాయో ఆ ఆర్థికపునాదిని బలవత్తరం చేయడానికీ, పరిరక్షించడానికీ దోహదం చేస్తాయి. పునాది ఉపరితలాలమధ్య వుండే సంబంధం గతితార్కికమైనదనే విషయన్ని విస్మరించరాదు. ఉపరితలాన్ని నిర్ణయించేది పునాది అంటున్నామంటే ఉపరితలాంశాలు సామాజికాభివృద్ధి క్రమంలో ఎలాంటి పాత్రా నిర్వహించవని ఎంతమాత్రమూ కాదు. ఉపరితలాంశాలు ఒకదానినొకటి ప్రభావితం చేసుకుంటూ పునాదితో నిరంతరమూ చర్యా ప్రతిచర్యలు జరుపుతూ వుంటాయి అనేది దృష్టిలో వుంచుకోవాలి.

మార్క్సిజం కేవలం ఉత్పత్తి విధానమే అన్నిటినీ నిర్ణయిస్తుందని చెబుతుందనీ, ఉపరితలాంశాల క్రియాశీల పాత్రను నిరాకరిస్తుందనీ కొందరు మార్క్సిజానికి వక్రభాష్యం చెబుతుంటారు. మార్క్సిజం ఆర్థిక నిర్ణాయకవాదమని వారు విమర్శిస్తుంటారు. ఆర్థిక నిర్ణాయకవాదానికీ మార్క్సిజానికీ చుక్కెదురు. చారిత్రక భౌతికవాదం పునాది ఉపరితలాల మధ్య గతితార్కిక ఐక్యతనూ, పరస్పర సంబంధాన్నీ గుర్తిస్తుంది. అంతేకాదు అది వివిధ ఉపరితలాంశాల మధ్యవుండే చర్యా ప్రతిచర్యలను కూడా గుర్తిస్తుంది.

పాత ఉత్పత్తి సంబంధాలు సమాజాభివృద్ధికి (ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి) సంకెళ్ళుగా మారినప్పుడు ఆ ఉత్పత్తి సంబంధాలపైన, ఉత్పత్తి విధానంపైన ఆధారపడి నిర్మితమైన ఉపరితల నిర్మాణం అభివృద్ధి నిరోధకపాత్ర  నిర్వహిస్తుంది. కాలంచెల్లిన ఉత్పత్తి సంబంధాలను





కూలదోయడం కోసం జరిగే పోరాటం కాలంచెల్లిన ఉపరితల నిర్మాణానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంగా కూడా వుంటుంది. కొత్త ఉత్పత్తి సంబంధాలతోపాటే కొత్త ఉపరితల నిర్మాణం కూడా అభివృద్ధి చెందుతూ వస్తుంది.

నేడు మనం సాగిస్తున్న రాజకీయ పోరాటం యీ సమాజపు ఆర్థిక పునాదిని మార్చడం కోసం వుద్దేశించినదే. నేడు మనం నిర్మిస్తున్న జి.ఆర్.సి.లు, ప్రజా సంస్కృతి వగైరాలు రానున్న నూతన సమాజపు ఉపరితలానికి సంబంధించిన బీజాలే.

పదవ అధ్యాయం

# సమాజ చారిత్రకాభివృద్ధి దశలు

ద్వారా నూతన ఉత్పత్తి సంబంధాలు అమలులోకి వస్తాయి. అందువల్లనే వర్గ సమాజంలో చరిత్రకు చోదకశక్తిగా వుండేది వర్గ పోరాటమే, ఆదిమ సమాజం విచ్ఛిన్నమైన నాటినుండి నేటివరకూ వర్గ పోరాటం ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతూ వచ్చింది.

వర్గ సమాజం చారిత్రకాభివృద్ధి క్రమంలో మూడు రూపాలు ధరించింది.

1. బానిస సమాజం (మన దేశంలో వర్ణ సమాజం)
2. భూస్వామ్యం
3. పెట్టుబడిదారీ విధానం

## బానిస సమాజం

ఒకమనిషిని మరొక మనిషి దోచుకునే, పీడించే వర్గసమాజపు మొట్టమొదటి రూపం బానిస సమాజం. బానిసలు, బానిస యజమానులు అనే ఉత్పత్తి సంబంధాలు ఈ సామాజిక ఆర్థిక వ్యవస్థకు పునాది. పెద్దెత్తున నిర్బంధంగా సమీకరించబడిన శ్రమశక్తి, ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందడానికి దోహదం చేసింది వ్యవసాయం, లోహపరిశ్రమ అభివృద్ధి చెందాయి. చేతివృత్తులు వృద్ధిచెందాయి. వ్యవసాయం, చేతివృత్తుల మధ్య సామాజిక శ్రమ విభజన జరిగింది. వర్గ ప్రాతిపదికపైన ఏర్పడిన ఈ వ్యవస్థలో సమాజం బహుముఖంగా అభివృద్ధి చెందింది. శ్రమ ఉత్పాదకత బాగా పెరిగింది. సరుకుల ఉత్పత్తి, మారకం, డబ్బు, వృద్ధి చెందాయి.

బానిసలది నిర్బంధ శ్రమ. ఉత్పత్తి సాధనాలపైనా, ఉత్పత్తిపైనా వారికెలాంటి హక్కూ లేనందున బానిసలకు ఉత్పత్తిలో ఎలాంటి ఆసక్తి వుండేది కాదు. స్వాతంత్ర్యాన్ని కోల్పోయిన బానిసలను పశువులకన్నా హీనంగా చూసేవారు. అలాంటి శ్రామికులతో పనిచేయించాలన్నా, వారిని అణచి వుంచాలన్నా ఒక వ్యవస్థీకృతమైన అణచివేత సాధనం, నిర్బంధ సాధనం అవసరమైంది. అలా వర్గపీడనా సాధనమైన రాజ్యాంగయంత్రం అమలులోకి వచ్చింది. అయితే రాజ్యాంగయంత్రం ఒకేసారిగా ఏర్పడిందని అనుకోరాదు. రాజ్యాంగయంత్రం కూడా సమాజాభివృద్ధితో పాటూ పాలకవర్గాల అవసరాల కనుగుణంగా అభివృద్ధి చెందిందని గుర్తుంచుకోవాలి. పాత గణసమాజానికి సంబంధించిన ప్రజాస్వామిక నిర్వహణా వ్యవస్థలోని ఒక్కొక్క అంగాన్నే తొలగిస్తూ రాజ్యాంగయంత్రం అభివృద్ధి చెందింది.

### *వర్గ నియంతృత్వ సాధనంగా రాజ్యం ఏర్పడింది*

రాజ్యం పుట్టుక వర్గాల పుట్టుకతో ముడిపడి వుందని చరిత్ర స్పష్టం చేస్తున్నది. ఆదిమ వర్గరహిత సమాజంలో రాజ్యమనేదే లేదు. సభ్యులందరి ఆమోదంతో సమాజ నిర్వహణ సాగేది. సమాజం వర్గాలుగా విడిపోవడంతో సమాజంలో పరస్పర విరుద్ధ వర్గ ప్రయోజనాల ఘర్షణ ప్రారంభమైంది. ఇలాంటి ఘర్షణకు ఆదిమ సమిష్టి సామాజిక వ్యవస్థలో స్థానం లేదు. పరస్పర విరుద్ధ ప్రయోజనాలు కలిగిన వర్గాలు ఏర్పడడంతో ఒక





ఆనాడు లేవు.

ఆదిమ మానవులు మొదట మొరటు రాతి ఆయుధాలను ఉపయోగించారు. తరువాత మెరుగైన రాతి ఆయుధాలు, పనిముట్లూ, విల్లంబులు, నిప్పును కనిపెట్టడం, చేపలు పట్టడం, పశుపోషణ, ఆదిమ వ్యవసాయం, లోహాలను కనిపెట్టడం యిలా ఆదిమ సమాజంలో ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందుతూ వచ్చాయి. ఇందులో నిప్పును కనిపెట్టడమనేది అత్యంత విప్లవకరమైన ప్రభావాన్ని వేసింది. ఒక ప్రకృతి శక్తిపైన మానవుడు అదుపును సంపాదించగలిగాడు. అది అటు ఉత్పత్తిశక్తుల అభివృద్ధికే గాక, యిటు మానవుని దైహిక, బౌద్ధిక వికాసానికి కూడా తోడ్పడింది.

క్రమంగా ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందుతూ వచ్చాయి. ఉత్పత్తి పెరుగుతూ వచ్చింది. తెగల రూపంలోని ఆనాటి సమాజంలో మొట్టమొదటి శ్రమవిభజన స్త్రీ పురుషుల మధ్య జరిగింది. పునరుత్పత్తి ద్వారానే ఏ జంతు జాతి అస్థిత్వమైనా గానీ కొనసాగుతుంది. మానవ జాతి అనుక్షణమూ మనుగడ కోసం జీవన్మరణ పోరాటం సాగిస్తుండిన ఆనాటి సమాజంలో సంతానోత్పత్తికి చాలా ప్రాముఖ్యత వుండేది. అందువలన యీ శ్రమవిభజన సహజంగానే అమలులోకి వచ్చింది. ఆనాటి సమాజ నిర్వహణ నాయకత్వం తల్లి లేదా స్త్రీ చేతిలో వుండేది. మాతృస్వామ్యం ఆదిమసమాజపు మొదటి సమాజ నిర్వహణా రూపం. అయితే, ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి ఆనాడు ఎంతగానో దోహదం చేసిన స్త్రీ, పురుషుల మధ్య శ్రమ విభజన, తరువాతి కాలంలో స్త్రీ సామాజిక ఉత్పత్తికి దూరమై, బానిస కావడానికి కావలసిన భౌతిక ప్రాతిపదికను సమకూర్చింది. స్త్రీ పురుషుల మధ్య జరిగిన యీ సహజ శ్రమవిభజన తరువాత, ఉత్పత్తిశక్తుల అభివృద్ధికి పురుషుడే ప్రాతినిధ్యం వహించాడు. ఆదిమ సమాజం చివరికల్లా పుట్టుకొచ్చిన స్వంత ఆస్థి తదితర అంశాలు మాతృస్వామ్యం నుండి పితృస్వామ్యానికి దారితీసాయి. ఇదే క్రమంలో స్త్రీ పిల్లలపైన సహజంగా తనకుండిన తల్లిహక్కును కూడా కోల్పోయింది.

మొట్టమొదటి సామాజిక శ్రమవిభజన వ్యవసాయం, పశుపోషణల మధ్య జరిగింది. ఇది ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి దోహదం చేసింది. ఉత్పత్తి కార్యకలాపాలు బహుముఖంగా విస్తరించాయి. మొత్తంగాచూస్తే ఆదిమ సమాజం చివరికల్లా ఉత్పత్తిశక్తులు గణనీయంగా అభివృద్ధి చెందాయి. సమాజం మిగులు ఉత్పత్తిదశకు చేరుకుంది. గణనాయకుడు, పూజరివంటి కొందరు శ్రమనుండి, ఉత్పత్తినుండి దూరమయ్యారు. వారు ఇతరుల శ్రమపై ఆధారపడి జీవించడం ప్రారంభమైంది. సమాజపు మిగులును యిలా శ్రమనుండి దూరమైన నాయకత్వం స్వంతం చేసుకోసాగింది. ఇలా ఆదిమ సమాజం చివరికల్లా ఆ సామాజిక ఆర్థిక నిర్మాణాన్ని విచ్ఛిన్నం చేయగల శక్తులు ఆ సమాజ గర్భంలోనే అభివృద్ధి చెందాయి. అంటే ఆదిమ సమిష్టి ఆస్థి పక్కనే స్వంత ఆస్థి - ఉత్పత్తి సాధనాలపై వ్యక్తిగత యాజమాన్యం, ఆదిమ సమిష్టి ఉత్పత్తి సంబంధాలపక్కనే శ్రమదోపిడీ ప్రాతిపదికపైన ఏర్పడ్డ వర్గసంబంధాలూ బీజరూపంలో పుట్టుకొచ్చాయి. గణనాయకత్వం, వంశపారంపర్యమైనదిగా మారిపోయింది. ఇలా ఆదిమ సమాజ గర్భంలోనే ఆ సామాజిక,

ఆర్థిక నిర్మాణానికి పునాదిగా వుండిన, ఆదిమ సమిష్టి ఉత్పత్తి సంబంధాలను విచ్ఛిన్నంచేసే నూతన సామాజిక శక్తులూ, సంబంధాలూ అభివృద్ధి చెందసాగాయి.

ఆదిమ సమాజం రక్తసంబంధాలపైన ఆధారపడిన, సంకుచిత పరిధిగలిగిన సామాజిక నిర్మాణం. ఈ సామాజిక నిర్మాణపు పరిధిలో ఉత్పత్తిశక్తులు ఏ మేరకు అభివృద్ధి చెందడానికి అవకాశం వుందో అంతవరకూ అవి అభివృద్ధి చెందాయి. ఇక ఆ తరువాత, అంతవరకూ ఉత్పత్తిశక్తుల అభివృద్ధికి దోహదంచేసిన సమిష్టి ఉత్పత్తిసంబంధాలే వాటికి సంకెళ్ళు కాసాగాయి. ఆదిమ సమాజం చివరికల్లా లోహాల వాడకం మొదలైంది. వ్యవసాయం ప్రారంభమైంది. ఇక ఉత్పత్తిశక్తుల తదుపరి అభివృద్ధి అంతా వ్యవసాయం, లోహపరిశ్రమల అభివృద్ధిపైనే ఆధారపడివుంది. పెద్దెత్తున అడవులను నరికి సాగుయోగ్యం చేయడమూ, నదీ ప్రవాహాలను మళ్ళించి సాగునీటి సదుపాయలను కల్పించడమూ, గనులు లోహపరిశ్రమలను అభివృద్ధి చేయడమూ తద్వారా శ్రమపరికరాలన్నింటినీ మెరుగుపరచుకోవడమూ జరగవలసి వుంది. అంటే పెద్ద ఎత్తున శ్రమశక్తి పోగుపడవలసి వుంది. అయితే ఆదిమ సమాజపు సంకుచిత చట్రంలో యిలాంటి ఉత్పత్తిశక్తుల అభివృద్ధి సాధ్యంకాదు. అంటే సమిష్టి ఉత్పత్తి సంబంధాలు రద్దుగావలసిన అవసరం ముందుకొచ్చింది.

ఆదిమ సమాజంలో, మానవుడు మొట్టమొదట ఆవిర్భవించినప్పటి నుండి అమలులోకి వచ్చిన సామాజిక సముదాయం కుదురు (clan). కుదురు అంటే సన్నిహిత రక్తసంబంధీకుల సమూహం. ఉత్పత్తి సాధనాల సమిష్టి యాజమాన్యంతో, ఉత్పత్తిని సమిష్టిగా అనుభవించే ఆర్థిక వ్యవస్థ అమలులో వుండేది. 1) ఒకే మూల పురుషుని (మొదట్లో స్త్రీ) పేరు, 2) ఒకే భాష, 3) ఒకే సాంప్రదాయాలు, కట్టుబాట్లు 4) ఒకే మతవిశ్వాసాలు, కర్మకాండలు కుదురు ముఖ్య లక్షణాలుగా వుంటాయి. ఒక కుదురుకు సంబంధించిన స్త్రీ పురుషుల మధ్య వివాహాలపై నిషేధం వుండేది. కుదురులో స్త్రీ పురుషులంతా కలసి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునేవారు. వారిచే ఎన్నుకోబడిన పెద్దలు రోజువారీ వ్యవహారాల్లో కుదురుకు నాయకత్వం వహించేవారు.

కుదురు అనే యీ జన సముదాయం ఆదిమ సమాజంలో ప్రపంచంలో ప్రతిచోటా వుండిన అత్యంత సాధారణ రూపం.

సన్నిహిత బంధుత్వాలు కలిగిన కొన్ని కుదుళ్ళు కలసి తెగ (Tribe) గా ఏర్పడేవి. తెగ సభ్యుల మధ్య బంధుత్వ సంబంధాలేగాక, ఒకే భాష మాట్లాడడమూ, ఒకే భౌగోళిక ప్రాంతంలో నివశించడం అనే ఉమ్మడి లక్షణాలు కూడా వుండేవి. ఆదిమ కమ్యూనిస్టు సమాజంలో యీ కుదుళ్ళు, తెగలు అనే సామాజిక జన సముదాయాలు సమాజ పరిణామంలో అభివృద్ధిలో ముఖ్య భూమికను నిర్వహించాయి.

స్వంత ఆస్థి ప్రవేశించి ప్రబలమైనదిగా మారడంతో కుదురు, తెగ అనే మౌలిక రూపంలో వుండిన ఆదిమ సమాజం విచ్ఛిన్నం కాసాగింది. ఉత్పత్తి సాధనాలపై వ్యక్తిగత యాజమాన్యం సమాజంలో కొత్త సామాజిక బృందాలు ఏర్పడడానికీ, సమాజం నిలువునా రెండుగా చీలిపోవడానికీ దారితీసింది. ఉత్పత్తి సాధనాలపై యాజమాన్యాన్ని చేజిక్కించుకుని,





యితరుల శ్రమను దోచుకుని విలాసవంతంగా బతికే విశ్రాంతి వర్గమూ, శ్రమదోపిడీకీ పీడనకూ గురయ్యే శ్రామికవర్గమూ అనే రెండు వర్గాలుగా సమాజం విడిపోయింది.

ఇదే సమయంలో మరొక పరిణామం కూడా సంభవించింది. ఆదిమ సమాజం మొదట్లో గణాలమధ్య జరిగే యుద్ధాల్లో ఓడిపోయిన వారినందరినీ హతమార్చేవారు. శ్రామిక ఉత్పాదకత పెరిగి మిగులును సృష్టించ గలుగుతున్నందున, ఓడిపోయిన వారిని బానిసలుగా మార్చడం సాధ్యమైంది, ప్రారంభమైంది. అంటే ఆదిమ సమాజ గర్భంలోనే బానిస-బానిస యజమాని అనే ఉత్పత్తి సంబంధాలు మొలకెత్తసాగాయి. క్రమంగా సొంత ఆస్థి ప్రాతిపదికపై ఏర్పడిన బానిస, బానిస యజమాని అనే వర్గసంబంధాలు విస్తరించే క్రమంలో ఆదిమ కమ్యూనిస్టు సమాజం విచ్ఛిన్నమై పోయింది. దీనితో వర్గసమాజపు చరిత్రగా, వర్గపోరాటాల చరిత్రగా మానవ చరిత్ర ప్రారంభమైంది. బానిస సమాజం అమానుషమైనదే అయినా చారిత్రకంగా ఆవశ్యకమైనదీ, అనివార్యమైనదీ అని గుర్తుంచుకోవాలి.

మనదేశంలో వర్గసమాజం వర్ణవ్యవస్థ రూపంలో పుట్టింది. అది ఈజిప్టు, రోమ్ తదితర ప్రాంతాలలోని బానిస నాగరికతలతో పోలిస్తే విలక్షణమైనది. కానీ వర్ణసమాజపు అంతస్సారమూ, బానిస సమాజపు అంతస్సారమూ ఒకే విధమైనవి. రెండు సామాజిక వ్యవస్థలూ స్వంత ఆస్థి పునాదిపై ఏర్పడిన వర్గసమాజాలే. ఈ రెండు రూపాలలోని మొట్టమొదటి వర్గసమాజాలూ కూడా ఆదిమ గణసమాజపు సమిష్టి ఉత్పత్తి సంబంధాలను ఛేదించుకుంటూ వుద్భవించినవే. క్రమంగా అసమాన వర్గసంబంధాలను అమలులోకి తేవడం ద్వారా పెద్ద ఎత్తున శ్రమశక్తిని పాశవిక బలప్రయోగంతో సమీకరించి వ్యవసాయాన్ని విస్తరింపజేశాయి, లోహాల పరిశ్రమను అభివృద్ధి చేసాయి. భారత దేశంలోని మొట్టమొదటి వర్గసమాజపు విశిష్ట విలక్షణ రూపమైన వర్ణవ్యవస్థ నిర్దిష్ట చారిత్రక పరిస్థితుల సృష్టి. ప్రపంచవ్యాప్తంగా స్వంత ఆస్థి ప్రాతిపదికపైన, వర్గదోపిడీ పీడనల ప్రాతిపదికపైన ఏర్పడిన వర్గసమాజపు నిర్దిష్ట రూపాలలో తేడాలున్నప్పటికీ వాటి అంతస్సారం యించుమించు ఒక్కటే.

## వర్గపోరాటం చోదక శక్తిగా సాగిన వర్గసమాజ చరిత్ర

ఆదిమ సమాజం చివర్లో ఉత్పత్తి సాధనాలపై వ్యక్తిగత యాజమాన్యం ఏర్పడి, స్వంత ఆస్థి పునాదిగా సమాజం భిన్న వర్గాలుగా విడిపోయిందని మనం చూసాం. నాటినుండీ మానవ సమాజం పరస్పర విరుద్ధ ప్రయోజనాలు గలిగిన భిన్న వర్గాలతో కూడినదిగా వుంటున్నది. మానవ సమాజం వర్గాలుగా విడిపోయి వున్నదనే విషయాన్నీ, భిన్నవర్గాల మధ్య వర్గపోరాటాన్నీ మార్క్స్‌కు ముందే చాలామంది సామాజిక శాస్త్రవేత్తలు గుర్తించారు. అయితే, చరిత్రలో సంఘర్షణలూ యుద్ధాల వంటి యాదృచ్ఛిక ఘటనలుగా కనిపించే సామాజిక కల్లోలాల వెనుకవున్న వర్గ సమాజపు వస్తుగత నియమంగా వర్గపోరాటాన్ని గుర్తించింది మాత్రం మార్క్సిజమే. ఉత్పత్తి శక్తులకూ ఉత్పత్తి సంబంధాలకూ మధ్య వైరుధ్యం వర్గ సమాజంలో వర్గ వైరుధ్యంగా ప్రతిఫలిస్తుంది. అందువలన ఉత్పత్తి సంబంధాలలో విప్లవాత్మక మార్పులు ఆవశ్యకమైనప్పుడల్లా తీవ్ర వర్గపోరాటాల ద్వారా సామాజిక విప్లవాల

# పెట్టుబడిదారీ సమాజం

పెట్టుబడిదారీ విధానంలో పెట్టుబడిదారులు ఉత్పత్తి సాధనాలపై యాజమాన్యం కలిగి ఉంటారు. ఉత్పత్తి సాధనాలపై కార్మికులకు హక్కు లేదు. కార్మికులకు వ్యక్తిగత స్వేచ్ఛ ఉంది గనుక వారిని పెట్టుబడిదారుడు అమ్మలేడు, చంపలేడు.కాని వారి శ్రమశక్తిని కొనగలడు. కార్మికునికి వ్యక్తిగత స్వేచ్ఛ లభించింది. ఈ స్వేచ్ఛ కార్మికుడు తన శ్రమశక్తిని అమ్ముకోడానికి మాత్రమే ఉపయోగపడుతున్నది. ఉత్పత్తి సాధనాల నుండి కార్మికుడు దూరం చేయబడ్డాడు. ఇప్పుడతనికి జీవనోపాధి సంపాదించుకోవడానికి తన రెండు చేతులు తప్ప ఇంకేమి లేవు. జీతం అనే ముసుగు క్రింద కార్మికుడు దోపిడీ చేయబడుతున్నాడు. బానిస విధానం, భూస్వామ్య విధానంలలో కూడా అదనపు విలువ దోపిడీ జరిగేది. కాని దానిని బానిస యజమానులు, భూస్వాములు ప్రధానంగా తమ స్వంత వినియోగానికి, విలాసాలకు ఖర్చు చేశారు. పెట్టుబడిదారీ విధానంలో అలా గాక కార్మికుల శ్రమశక్తిని పిండి దోచుకున్న అదనపు విలువను పెట్టుబడిదారులు తమ లాభాలుగా మార్చుకుని పెట్టుబడిని ఇబ్బడిముబ్బడిగా పెంచుకుంటున్నారు.

పెట్టుబడిదారీ విధానంలో రైతుల చేతివృత్తుల వాళ్ల స్వంత ఆస్తి కూడా ఉంటుంది. రైతు ఇప్పుడు అర్థ బానిస కాడు. వ్యవసాయంలో యంత్రాల వాడకం పెరుగుతున్నది. చిన్నచిన్న కమతాలు క్రమంగా అంతరించి పెద్ద వ్యవసాయ క్షేత్రాలుగా ఏర్పడ్డాయి. పేదరైతులు వ్యవసాయ కూలీలుగా మారిపోతున్నారు. చేతివృత్తుల వర్క్‌షాప్‌లకు బదులుగా, కార్ఖానాలకు బదులుగా యంత్రాలతో కూడిన పెద్ద పెద్ద మిల్లులు, పరిశ్రమలు తలెత్తాయి. పెట్టుబడిదారీ విధానం ఉత్పత్తి శక్తులను అద్భుతంగా అభివృద్ధి చేసి, దాని పరస్పర వైరుధ్యాలలో చిక్కుకుంది. వాటినది పరిష్కరించుకోజాలదు. సరుకులను కోకొల్లలుగా తయారుచేసి వాటి ధరలను తగ్గించి పెట్టుబడిదారీ విధానం వ్యాపార పోటీని తీవ్రం చేసింది. చిన్న మధ్యతరహా ఉత్పత్తి దారుల్ని, చేతివృత్తుల వారిని నాశనం చేసింది. వారిని శ్రామికులుగా మార్చింది. ఉత్పత్తిని విస్తరింపజేసి, పెద్ద పెద్ద ఫ్యాక్టరీలలోనూ, మిల్లులలోను లక్షలాది కార్మికులను కేంద్రీకరించి పెట్టుబడిదారీ విధానం ఉత్పత్తి క్రమానికి సామాజిక స్వభావాన్ని పెంచింది. ఉత్పత్తి క్రమంలోని సామాజిక స్వభావం ఉత్పత్తి సాధనాలపై సామాజిక యాజమాన్యాన్ని కోరుతుంది. అయితే, ఉత్పత్తి సాధనాలు పెట్టుబడిదారుని స్వంత ఆస్తిగానే ఉండిపోయాయి. ఉత్పత్తి క్రమం యొక్క సామాజిక స్వభావంతో ఇది పొసగదు. పెట్టుబడిదారీ విధానంలో ఉత్పత్తిశక్తుల స్వభావానికి, ఉత్పత్తి సంబంధాలకు మధ్యనున్న వైరుధ్యం మరల మరల వచ్చే ఆర్థిక సంక్షోభాలలో కనబడుతుంది. పెట్టుబడిదారులు ప్రజలను నానాటికి పేదరికంలోకి నెట్టివేశారు. వారి కొనుగోలుశక్తిని దిగజార్చారు. తత్ఫలితంగా సరుకులు అమ్ముడుపోక, నిల్వలు పేరుకుపోతాయి. ఆర్థిక సంక్షోభం నుండి బయటపడటానికి పెట్టుబడిదారులు సరుకుల్ని నాశనం చేస్తారు. లేదా తక్కువ ధరకు అమ్ముతారు;





వర్గం మరొక వర్గాన్ని అణచివేసే సాధనంగా రాజ్యం అవతరించింది. ఆదిమ కమ్యూనిస్టు సమాజంలో సమాన హక్కులతో జీవిస్తున్న వారిని బానిసలుగా మార్చడానికీ, బానిసల శ్రమశక్తిపై ఆధారపడి ఉత్పత్తి సంబంధాలను నిలిపి వుంచడానికీ బలప్రయోగం తప్పని సరి. అలాంటి బలప్రయోగ సాధనం. ఇలా ఆవిర్భవించిన రాజ్యం భౌగోళిక ప్రాతిపదికపైన ప్రజలపై ఆధిపత్యం వహిస్తుంది. పాత ఆదిమ సమాజంలో రక్తసంబంధాల ప్రాతిపదికపైన సమాజ నిర్వహణ సాగింది. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుంటే, నేడు సహజమైనదిగా కనిపించే, నివాస ప్రదేశం ప్రాతిపదికగా పౌరులను వ్యవస్థీకరించడమనేది వర్గ సమాజంతోపాటే అమల్లోకి వచ్చిందని గుర్తించ గలుగుతాం.

ఒకప్పుడు జనాభా అంతా సాయుధ బలగంగా సంఘటితమై వుండి నిజంగానే ప్రజలందరిదిగా వుండిన ప్రజాధికారం కాస్తా, వర్గాల ఆవిర్భావంతో వర్గపాలనకు ఎంత మాత్రమూ అనువైనది కాకుండా పోయింది. ఫలితంగా ఒక ప్రత్యేకమైన ప్రజాధికారం (పాలకవర్గ అధికారం)గా, తన పౌరులను అదుపులో వుంచే యంత్రాంగం - రక్షణ బలగం ఏర్పడింది. ఇది ప్రతి రాజ్యంలోనూ వుంటుంది - దీన్లో కేవలం సాయుధ బలగాలే గాక, జైళ్ళు, చట్టాల వంటి యితర అంశాలు కూడా వుంటాయి. ఇవేవీ పాత ఆదిమ సమాజం ఎన్నడూ ఎరుగదు. ఇలా ప్రజాధికారం (public power) గా ఆవిర్భవించిన యీ ప్రత్యేక యంత్రాంగపు అంతస్సారం, నిజానికి ఆధిపత్య వర్గపు అధికారం తప్ప వేరేమీ కాదు.

ఇక యీ ప్రజాధికార వ్యవస్థను పోషించడం కోసం పన్నులు విధించడం అమల్లోకి వచ్చింది. ప్రజాధికారాన్ని, పన్నులు విధించే హక్కును కలిగిన అధికారులు ఇక సమాజానికి, వర్గాలకు అతీతంగా వుండేట్టుగా అనిపించే అంగాలుగా రూపొందారు. వర్గ నియంతృత్వ సాధనంగానే రాజ్యం పుట్టింది, నేటికీ అది అలాగే కొనసాగుతున్నది.

స్వంత ఆస్తి పునాదిపై వర్గసమాజం స్థిరపడే క్రమంలో, విస్తరించే క్రమంలో ఒకప్పటి తెగల సమాఖ్యలు అనేకం కలగలసిపోయి జాతులుగా ఏర్పడే క్రమం(బానిస సమాజంలో) ప్రారంభమైంది. ఒకజాతికి చెందిన ప్రజలను ఒకటిగా చేసేది వారిమధ్య రక్తసంబంధాలూ, బంధుత్వాలూ కావు. బానిస, భూస్వామ్య సమాజాలలో రూపొందిన జాతులు నిలకడ కలిగినవి గావు. పెట్టుబడిదారీపూర్వ సమాజాలలోని జాతులు 1) ఒకే భాష 2) ఒకే భౌగోళిక ప్రాంతం 3) ఒకే సంస్కృతి అనే ఉమ్మడి లక్షణాలను కలిగి వుండేవి. ఒకే ఆర్థిక జీవితమనే అంశం వాటికి లేకుండింది. జాతులు సంఘటితమై ఆధునిక అర్థంలో జాతులుగా రూపొందడం పెట్టుబడిదారీ విధానంలోనే జరిగింది.

బానిస సమాజంలోనే మొట్టమొదటిసారిగా శారీరక, మానసిక శ్రమలు వేరుపడిపోయాయి. సమాజపు బౌద్ధికాభివృద్ధిపైన పాలకవర్గాల గుత్తాధిపత్యం ఏర్పడింది. శ్రామిక ప్రజలపైన ఆనాటినుండీ ప్రారంభమైన భావజాలపరమైన బానిసత్వం నేటికీ కొనసాగుతున్నది. బానిసల శ్రమశక్తి సృష్టించిన అపారసంపద ఆధారంగా బౌద్ధిక వికాసం సాధ్యమైంది. తత్వశాస్త్రం, గణిత శాస్త్రం, ఖగోళ శాస్త్రం, వాస్తుశాస్త్రం, యంత్రశాస్త్రం వంటి విజ్ఞాన శాస్త్రాల అభివృద్ధి జరిగింది. సాహిత్యం, కళలు అభివృద్ధి చెందాయి. స్వంత ఆస్తి పునాదిపైన ఏర్పడిన

యీసమాజంలో స్త్రీ సొంత ఆస్థిగా, బానిసగా మార్చబడింది.

ఉత్పత్తిలో ఎలాంటి ఆసక్తీలేని బానిసల శ్రమశక్తిపై ఆధారపడిన యీ సమాజం ఏమేరకు అభివృద్ధి చెందడం సాధ్యమో అంతవరకూ అభివృద్ధి చెందింది. ఇక తదుపరి ఉత్పత్తిశక్తుల అభివృద్ధికి బానిస ఉత్పత్తి సంబంధాలు ప్రతిబంధకం కాసాగాయి. వర్గ సమాజంలో, ఉత్పత్తి శక్తులూ, ఉత్పత్తి సంబంధాల మధ్య వైరుధ్యం వర్గ వైరుధ్యం రూపంలో వ్యక్తమౌతుంది. బానిసలు అతి తరచుగా తిరుగుబాట్లు చేయసాగారు. వారు తరచు శ్రమపరికరాలను నాశనం చేస్తుండేవారు. దీనితో అతి బరువైన, దృఢమైన పరికరాలు ప్రవేశపెట్టబడ్డాయి. ఇది శ్రమ ఉత్పాదకత తగ్గడానికి దారితీసింది. బానిస సమాజం బానిసల శ్రమపై ఆధారపడి వుండడం వలన బానిసలకోసం నిరంతరం యుద్ధాలు చేయవలసి వచ్చేది. బ్రహ్మాండమైన బానిసల తిరుగుబాట్లు బానిస సమాజపు పునాదులను కుళ్ళగించివేసాయి.

## భూస్వామ్య వ్యవస్థ

భూస్వామ్య ఉత్పత్తి సంబంధాలలో బానిస అర్ధబానిసగా మారాడు. భూస్వామి భూఖండంపైన, కొన్ని స్వంత పనిముట్లను కలిగివుండిన అర్ధబానిస-రైతు సొంతంగా కొంత భూమిని సాగుచేసుకుంటాడు. అయితే భూమితోపాటు రైతుకూడా భూస్వామికే చెందుతాడు. రైతును అమ్మడం, కొనడం లేదుగానీ భూమి ఏ భూస్వామికి చెందితే ఆ భూమిపైన బతికే రైతు కుటుంబంకూడ ఆ భూస్వామికే చెందుతుంది. అంటే రైతు భూమికి బంధించబడి వుంటాడు. రైతు  తాను పండించిన పంటలో నిర్ణీత భాగాన్ని భూస్వామికి కౌలుగా చెల్లించవలసి వుంటుంది. అంతేగాక, భూస్వామి పొలంలో వెట్టిచాకిరి చేయవలసి వుంటుంది. భూస్వామ్యం వర్గసమాజపు మరొక రూపంమాత్రమే. శ్రమదోపిడీ కానీ, శ్రామికుల దాస్యంగానీ తొలగిపోలేదు. శ్రమదోపిడి జరిగే పద్ధతిలో మార్పువచ్చిందంతే. బానిస ఉత్పత్తి సంబంధాలకు వలెనే భూస్వామి-రైతు ఉత్పత్తి సంబంధాలకు కూడా స్వంత ఆస్థే పునాది. అయితే ఉత్పత్తి సాధనాల యాజమాన్యం భూస్వామ్య యాజమాన్యంగా మారింది.

బానిసతో పోలిస్తే రైతు కొంత పరిమితమయిన స్వేచ్ఛను కలిగివుంటాడు. మరీ ముఖ్యంగా తనదంటూ సొంత సేద్యం వుండంవలన అతడు ఉత్పత్తిలో ఆసక్తిని కలిగివుంటాడు. అందువలన బానిస సమాజం చివరిలో స్తంభించిపోయిన ఉత్పత్తి శక్తులు తిరిగి అభివృద్ధి చెందసాగాయి. వ్యవసాయంతో పాటే చేతివృత్తులు కూడా అభివృద్ధి చెందాయి. వృత్తులవారీ శ్రమవిభజన అభివృద్ధి చెందింది. వాణిజ్యం విస్తరించింది. డబ్బు చెలామణీ పెరిగింది. బానిస సమాజంలోని రిపబ్లిక్‌రూప వర్గ నియంతృత్వం నిరంకుశ రాచరికరూపం సంతరించుకున్నది. చర్చి స్వయంగా పెద్ద భూస్వామిగా అవతరించింది. భూస్వామ్య వ్యవస్థకింద మతం మొత్తంగా బౌద్ధికరంగాన్ని శాసించింది. ప్రత్యేకించి భూస్వామ్య విధానం స్థిరపడిన తరువాత అది పరమ అభివృద్ధి నిరోధకంగా తయారయింది. విజ్ఞాన





శాస్త్రాల పాలిటి, ప్రగతిశీల భావాలపాలిటి శత్రువుగా మారింది.

భూస్వామ్య సమాజం చివరికల్లా ఉత్పత్తిశక్తుల అభివృద్ధి స్థంభించిపోయింది. ఉత్పత్తిశక్తుల అభివృద్ధికి భూస్వామ్య ఉత్పత్తి సంబంధాలు సంకెళ్ళుగా మారాయి. నిరంతర యుద్ధాలు, చక్రవర్తుల, ప్రభువుల విలాసమయ జీవితం వలన ఖజానా ఖాళీ అయింది. రైతాంగంపైన, చేతివృత్తులపైన విపరీతంగా పన్నులు విధించారు. భూస్వామ్యపీడన ఎంతగా తీవ్రమయిందంటే రైతాంగం గ్రామాలువదలి పారిపోసాగింది. ఇలా పారిపోయి పట్టణాలకు చేరే రైతులను శిక్షించే చట్టాలు వచ్చాయి. రైతాంగం పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిగా  తయారయింది.

ఇక చేతివృత్తుల నుండి మెల్లమెల్లగా పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాలు వృద్ధి చెందుతూ వచ్చాయి. చేతివృత్తుల యజమానులు, గిల్డు నాయకులు కొందరు పెట్టుబడిదారులుగా మారారు. అయితే వేతన శ్రామికులను ఉపయోగించడం అన్న ఒక్క అంశంలో తప్పితే అన్ని విధాలా ఆ ఉత్పత్తి సాధారణ సరుకుల ఉత్పత్తిని పోలివుండేది. మరోవంక వర్తక వాణిజ్యాల విస్తరణవల్ల వర్తక పెట్టుబడిదారీ వర్గం బలపడింది. వర్తక పెట్టుబడిదారుల నుండికూడా కొందరు ఉత్పత్తిని చేపట్టసాగారు. నూతన చారిత్రక శక్తిగా బూర్జువావర్గం ముందుకు వచ్చింది. ఉత్పత్తిశక్తుల అభివృద్ధి యిక పారిశ్రామికాభివృద్ధి పైనే ఆధారపడివుంది. అంటే పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాలు అభివృద్ధి చెందడం చారిత్రక ఆవశ్యకతగా ముందుకు వచ్చింది. కానీ అమలులో వున్న భూస్వామ్య ఉత్పత్తి సంబంధాలు అందుకు ఆటంకంగా మారాయి. ఈ వైరుధ్యం ప్రధానంగా మూడు విధాలుగా వ్యక్తమైంది.

పెట్టుబడిదారీ ఉత్పత్తి అభివృద్ధికి స్వేచ్ఛాయుతులైన (ఉత్పత్తి సాధనాల నుండి విముక్తులైన) శ్రామికులు అవసరం. కానీ శ్రామికులు(రైతాంగం) భూమికి బంధించబడి వున్నారు.

పారిశ్రామికాభివృద్ధికి విజ్ఞనశాస్త్రాల ప్రగతి అత్యావశ్యకం. కాని భూస్వామ్యం మతం విజ్ఞాన శాస్త్రాల అభివృద్ధికి తీవ్ర ప్రతిబంధకంగా వున్నాయి.

చిన్నచిన్న రాజ్యాలుగా విడిపోయి, ఎక్కడికక్కడ భూస్వామ్య ప్రభువుల పాలనకింద తీవ్రమైన ఆంక్షలకు గురవుతున్న బూర్జువావర్గానికి అడ్డంకులులేని విశాలమైన మార్కెట్ అవసరమయింది. ఈ అంశాలే బూర్జువా ప్రజాస్వామిక విప్లవపు ప్రధాన డిమాండ్లు.

భూస్వామ్య సమాజం చివర్లో విపరీతమయిన భూస్వామ్య పీడనకు వ్యతిరేకంగా రైతాంగం పెద్దెత్తున తిరుగుబాట్లు చేసింది. ఫలితంగా భూస్వామ్య సమాజం పునాదులు కదిలిపోసాగాయి. ఈ పరిస్థితులలో బూర్జువా వర్గం భూస్వామ్య వ్యతిరేక వైఖరి చేపట్టింది. ప్రజాస్వామిక విప్లవానికి నాయకత్వం వహించింది. బూర్దువా ప్రజాస్వామిక విప్లవాల విజయంతో పెట్టుబడిదారీ సమాజం అస్థిత్వంలోకి వచ్చింది.

ప్రపంచ వ్యాప్తంగా లేదా ప్రపంచంలోని అత్యధిక భాగంలో సోషలిజం విజయవంతం అయినతరువాతే, వర్గసమాజం నుండి సంక్రమించే వైరుధ్యాలన్నీ పరిష్కారమయిన తరువాతే మానవ సమాజం కమ్యూనిజాన్ని చేరుకుంటుంది.

కమ్యూనిజంలోనే మొట్టమొదటిసారిగా ప్రజలు చైతన్యయుతంగా చరిత్రను నిర్మిస్తారు. అంటే వస్తుగత నియమాలు గుర్తించి తదనుగుణంగా తమ లక్ష్యాల సాధనకోసమై చైతన్యయుతంగా కృషి చేస్తారు. అంటే నిజమైన అర్థం స్వేచ్ఛను పొందుతారు. ఇంతవరకు మానవుని శాసిస్తూ వున్న నియమాలను చైతన్యయుతంగా గుర్తించి అన్వయిస్తాడు. ఒక అర్థంలో చెప్పాలంటే మానవుడు జంతు దశ నుండి అప్పుడే పూర్తిగా వేరై పోతాడు.





ఉత్పత్తిని నిలిపివేస్తారు. తద్వారా ఉత్పత్తి శక్తుల్ని నాశనం చేస్తారు. లక్షలాది కార్మికులు ఆకలి, నిరుద్యోగంతో అనేక కష్టాలకు గురవుతారు. కార్మికుల యొక్క ఈ నిరుద్యోగానికి, ఆకలి బాధకు కారణం తగినన్ని వస్తువులు లేకపోవడం కాదు, వస్తువులు అధికంగా ఉత్పత్తికావడం వల్లనే. మరల మరల వచ్చే ఆర్థిక సంక్షోభాలు పెట్టుబడిదారీ విధానంలోని వైరుధ్యాలను తీవ్రం చేస్తాయి. పెట్టుబడిదారీ విధానపు పునాదిని కదిలించి వేస్తాయి.

పెట్టుబడిదారీ సమాజంలోనే జాతి ఒకే ఆర్థిక జీవితాన్ని గలిగిన జన సముదాయంగా ఆవిర్భవించింది. ఆ అర్థంలో చెప్పాలంటే జాతుల ఆవిర్భావం పెట్టుబడిదారీ విధానంతో ముడిపడి వుంది.

***"ఒకే భాషను మాట్లాడుతూ, సామాన్య ఆర్థిక జీవనాన్ని, మానసికతత్వాన్ని కల్గియుండి, ఒకే భూభాగంలో నివశిస్తూ చారిత్రకంగా (నిర్మితమై) అభివృద్ధి పొందిన ప్రజాసంఘమే జాతి అనబడుతుంది."*** (స్టాలిన్, జాతుల సమస్య, పే.17)

అందువలన మార్క్సిస్టు సాహిత్యంలో జాతి అనే పదానికి ఒకే భాష, భౌగోళిక ప్రాంతం, ఆర్థిక జీవితం, మానసికతత్వం ప్రాతిపదికపై చారిత్రకంగా రూపొందిన సామాజిక జన సముదాయమని అర్థం.

జాతి వర్గం రెండూ కూడా స్వంత ఆస్థి పునాదిపై వర్గసమాజం ఏర్పడే క్రమంలోనే ఉద్భవించాయి. అయితే జాతి అనే జన సముదాయం ఏకశిలా సదృశ్యమైనది కాదు. ప్రతి జాతి వర్గాలుగా విభజించబడి వుంటుంది. సమాజంలో వుండే భిన్నవర్గాల ఉమ్మడి లక్షణంగా వుండే జాతీయత మాటున, జాతి అనే జన సముదాయం మాటున సమాజంలో వుండే వర్గ విభజనను కప్పిపుచ్చాలనీ, పాలకవర్గాల ఆధిపత్యాన్ని కొనసాగించాలనీ బూర్జువావర్గం సకలవిధాలా ప్రయత్నిస్తుంది. వర్గాలు ప్రతి జాతిలోనూ వుంటాయి, జాతుల సరిహద్దులకు అవి పరిమితం కావు. పెట్టుబడిదారీ విధానం అంతర్జాతీయ బూర్జువావర్గాన్నీ, అంతర్జాతీయ కార్మికవర్గాన్నీ కూడా సృష్టించింది. అందువలన నేడు వర్గాలు అంతర్జాతీయ స్వభావాన్ని సంతరించుకున్నాయి. ఏదేమైనా జాతులుగానీ, వర్గాలుగానీ వస్తుగత చారిత్రక పరిణామ క్రమం ఫలితాలు. అందువలన అవి కూడా పరిణామశీలమైనవని గుర్తుంచుకోవాలి. జాతుల, వర్గాల పుట్టుకకు కారణమైన ఉత్పత్తి శక్తుల అభివృద్ధే వాటి పరిణామాన్ని కూడా నిర్ణయిస్తుంది.

ఇరవై శతాబ్దపు ప్రారంభానికి పెట్టుబడిదారీ విధానం స్వేచ్ఛాయుత పోటీ దశ నుండి గుత్తపెట్టుబడిదారీ దశకు అభివృద్ధి చెందింది. అంటే సామ్రాజ్యవాద దశకు చేరింది. సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ విధానం యొక్క అత్యున్నత దశ. సామ్రాజ్యవాదం అంటే పతనోన్ముఖమైన పెట్టుబడిదారీ విధానం. సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ విధానంలోని వైరుధ్యాలను మరింత నిశితము, మరింత తీవ్రం చేస్తుంది. సోషలిజం యొక్క తప్పనిసరి అవతరణకు ప్రధానమైన భౌతిక పునాదిని సమకూరుస్తుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలోనే పుట్టిన కార్మికవర్గం ఇతర పీడిత ప్రజానీకాన్ని కూడగట్టి, వారికి నాయకత్వం వహించి పెట్టుబడిదారీ విధానాన్ని అంతం చేసి సోషలిస్టు విప్లవాన్ని విజయవంతం చేస్తుంది. సోషలిస్టు వ్యవస్థను నిర్మిస్తుంది. 1917 అక్టోబరులో రష్యాలో కార్మికవర్గ నాయకత్వాన

సోషలిస్టు విప్లవం విజయవంతం గావించబడింది. కార్మికవర్గ మహా నాయకులైన లెనిన్, స్టాలిన్‌ల మార్గదర్శకత్వంలో సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం సాగింది. స్టాలిన్ మరణానంతరం అధికారంలోకి వచ్చిన రివిజనిస్టులు రష్యాలో పెట్టుబడిదారీవిధానాన్ని పునరుద్ధరించారు.

1949లో చైనాలో కార్మికవర్గ నాయకత్వాన అశేష పీడిత ప్రజానీకం బడా బూర్జువా భూస్వామ్య దోపిడీని అంతంచేసి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేశారు. అటుపిమ్మట వారు మావో మార్గదర్శకత్వంలో సోషలిస్టు సమాజాన్ని నిర్మించారు.

## సోషలిజం - కమ్యూనిజం

పెట్టుబడిదారీ విధానంలో సొంత ఆస్థి నుండి పుట్టిన వైరుధ్యాలన్నీ తీవ్రస్థాయికి చేరాయి. పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాలు రద్దయి సమిష్టి ఉత్పత్తి సంబంధాలు అమలులోకి వస్తేతప్ప ఉత్పత్తి శక్తులు సమాజము, అభివృద్ధి చెందజాలవు. పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాలు రద్దుకావడంతో పాటు సొంత ఆస్థి, సొంత ఆస్థి పునాదిపై ఏర్పడిన వర్గ వైరుధ్యాలు అంతం కావడం అనివార్యం. అంటే మానవజాతి సమిష్టి సంబంధాల ప్రాతిపదికపై ఏర్పడే కమ్యూనిస్టు సమాజాన్ని చేరుకోవడం అనివార్యం. వర్గరహిత సమాజమైన ఆధునిక కమ్యూనిస్టు సమాజం ఆదిమ కమ్యూనిస్టు సమాజంకన్నా చాలా భిన్నమైనది. సొంత ఆస్థి, వర్గాలు, దోపిడి లేకపోవడమూ, సమిష్టి సహకార ఉత్పత్తి సంబంధాలు వుండడమూ అనేవే యీ రెండు సమాజాల మధ్య సాధారణాంశాలని గుర్తుంచుకోవాలి.

సోషలిజం అంటే కమ్యూనిస్టు సమాజపు తొలిదశ. పెట్టుబడిదారీ విధానం కమ్యూనిజంగా, వర్గసమాజం వర్గరహిత సమాజంగా పరివర్తన చెందే దశ. ఉత్పత్తి సాధనాల సామాజిక యాజమాన్యంపై ఆధారపడిన సోషలిస్టు సంబంధాలు ఈ సమాజానికి ప్రాతిపదిక. ఈ దశలో కార్మికవర్గం రాజకీయాధికారం చేపడుతుంది. కార్మికవర్గ నియంతృత్వాన్ని ప్రయోగిస్తుంది. అంటే సోషలిజంలో వర్గాలుంటాయి. అయితే దోపిడివర్గాలు చరిత్రలో మొట్టమొదటిసారిగా శ్రమజీవుల నియంతృత్వాన్ని చవిచూస్తాయి.

* ప్రధానంగా ఉత్పత్తి సాధనాలు సమాజ పరమైనప్పటికీ, చిన్న ఉత్పత్తి యింకా కొనసాగుతుంది. చిన్న ఉత్పత్తిదారులు పెద్దసంఖ్యలో వుంటారు. వీరందరినీ సమిష్టి ఉత్పత్తి సంబంధాలలోకి తేవడమనే క్రమం సుదీర్ఘమైనది. మొత్తంగా ఉత్పత్తి సాధనాలన్నీ సమాజ యాజమాన్యం క్రిందకు వచ్చిన తరువాతనే సొంత ఆస్థి రద్దవుతుందని గుర్తుంచుకోవాలి.

* ఒక ఉత్పత్తి విధానంగా పెట్టుబడిదారీ విధానం అంతరించిపోయిన సోషలిస్టు సమాజంలో పలురూపాలలో పెట్టుబడిదారీ అంశాలు కొనసాగుతాయి. "శక్తికొలదీ శ్రమ, శ్రమనుబట్టి ప్రతిఫలం" అనే సూత్రం అమలులో వుంటుంది. అంటే పెట్టుబడిదారీ దోపిడి అంతమైపోయినప్పటికీ, పెట్టుబడిదారీ రూపమైన వేతనాలు కొనసాగుతాయి. అయితే వేతన వ్యత్యాసాలు అంతరించే దిశగా, "శక్తికొలదీ శ్రమ అవసరాలనుబట్టి వినియోగం" అనే కమ్యూనిస్టు సూత్రాన్ని చేరుకోవడానికి చైతన్యయుతమైన కృషి జరుగుతుంది. ఉత్పత్తి శక్తులు ఏ ఆటంకమూ లేకుండా అభివృద్ధి చెంది, వస్తు సంపద పుష్కలంగా పెరిగి





నప్పుడే యీ సూత్రం అమలులోకి వస్తుందని గుర్తుంచుకోవాలి.

* శారీరక శ్రమ, మానసిక శ్రమల మధ్య వైరుధ్యం సోషలిస్టు సమాజానికి వారసత్వంగా సంక్రమిస్తుంది. పెట్టుబడిదారీ ఉత్పత్తి నుండి సంక్రమించిన శ్రమ నిర్వహణా పద్ధతులు తదితర అంశాలను చైతన్యయుతంగా వదుల్చుకోవడానికి కృషిచేయవలసి వుంటుంది. ఇది సోషలిస్టు సమాజంలో జరిగే వర్గపోరాటంగా కూడా వ్యక్తం కావచ్చు. ఏదేమైనా ఈ వైరుధ్యాన్ని పరిష్కరించడం కోసం సోషలిస్టు సమాజం సాంస్కృతిక విప్లవాలు జరపవలసి వుంటుంది.

* గ్రామాలకు, పట్టణాలకూ, వ్యవసాయానికి, పరిశ్రమలకూ మధ్య వైరుధ్యాలు కొనసాగుతాయి. వీటి పరిష్కారం కోసం సోషలిస్టు ప్రభుత్వం ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని చేపడుతుంది.

* సోషలిజంలో విలువ, ధర, డబ్బు కొనసాగుతాయి. అయితే విలువ ఉత్పత్తిని శాసించే మౌలిక నియమంగా వుండదు. కొలమానంగా వుంటుంది. ధరను విలువగానీ, సప్లయి డిమాండ్లుగానీ శాసించవు. సమాజ అవసరాలను దృష్టిలో పెట్టుకుని కార్మికవర్గ ప్రభుత్వమే ధరలను నిర్ణయిస్తుంది. ద్రవ్యోల్బణం, సంక్షోభాలకు ఎంతమాత్రమూ అవకాశము వుండదు. డబ్బు మారకపు సాధనంగా వుంటుంది. అయితే కమ్యూనిజాన్ని చేరుకునేసరికి డబ్బుకూడా అంతరించి పోతుంది.

* సొంత ఆస్థి పునాదిపైన పుట్టి పెరిగిన స్త్రీ పురుష వైరుధ్యం సోషలిజంలో కూడా కొనసాగుతుంది. అయితే స్త్రీ వంటింటినుండి బయటపడి సామాజిక ఉత్పత్తిలో భాగస్వామి అవుతుంది. స్త్రీ సకల విధాలా అభివృద్ధి చెందడానికి అవకాశాలు కల్పించ బడతాయి. సకల రంగాలలోనూ స్త్రీ పురుష సమానత్వం నెలకొనడానికి భౌతిక ప్రాతిపదిక సృష్టించడానికి చైతన్యయుతమైన కృషి జరుగుతుంది.

* సోషలిస్టు ఉత్పత్తి సంబంధాలు పరిపూర్ణంగా రూపొందక పోవడంవలన, చిన్న ఉత్పత్తిదారులు పెద్దసంఖ్యలో వుండడంవలన, వర్గ సమాజంనుంచి సంక్రమించిన వైరుధ్యాల వలన సోషలిస్టు సమాజంలోకూడా ఏదోఒక మేరకు ఉత్పత్తిశక్తులు ఉత్పత్తి సంబంధాల మధ్య వైరుధ్యం కొనసాగుతుంది.

మానవులు చైతన్యయుతంగా చరిత్రను నిర్మించే కమ్యూనిజంలో యీ వైరుధ్యంపైమ్య రహితమైనదిగా మాయితుంది. కమ్యూనిజంలో ప్రకృతికి మానవునికి మధ్యవున్న వైరుధ్యమే సమాజాభివృద్ధికి చోదకశక్తిగా వుంటుంది.

సోషలిజంనుండి కమ్యూనిజానికి చేరేక్రమం వర్గపోరాటంతో కూడి వుంటుందని గుర్తుంచుకోవాలి. రెండు పంథాలమధ్య పోరాటం, సాంస్కృతిక విప్లవం వర్గపోరాటపు ప్రధానరూపాలుగా వుంటాయి. అందువలన సోషలిజంలో కూడా వర్గపోరాటమే చరిత్ర చోదకశక్తిగా వుంటుంది. వర్గపోరాటమే వర్గసమాజం నుండి సంక్రమించిన (పైన చెప్పిన) వైరుధ్యాల పరిష్కారానికి మార్గమని గుర్తుంచుకోవాలి.

గుత్తకాదని గుర్తుంచుకోవాలి. అవకాశాలు లభిస్తే సాధారణ ప్రజలనుండి గొప్ప ప్రతిభావంతులు ఉద్భవించగలరనడానికి న్యూటన్, లింకన్, గోర్కీ, స్టాలిన్‌ల వంటి ఉదాహరణలను ఎన్నయినా చూపవచ్చును. అయితే భౌతిక వస్తూత్పత్తిపై గుత్తాధిపత్యం వహిస్తున్న ఆస్తిపర వర్గాలే సమాజ బౌద్ధిక జీవితంపైన కూడా గుత్తాధిపత్యం నెరపుతున్న కారణంగా, ప్రజారాశులలోని గొప్ప ప్రతిభాపాటవాలు గొంతునులిమి వేయబడుతున్నాయి. అద్భుత మేథాశక్తికీ, ప్రతిభా పాటవాలకూ పట్టంగట్టెదిగా చెప్పబడే పెట్టుబడిదారీ వ్యవస్థ నిజానికి అశేష ప్రజానీకంలోని సృజనాత్మక శక్తులనూ, ప్రతిభాపాటవాలనూ నిరంతరమూ కాలరాస్తున్నది.

సమాజం యొక్క అత్యంత విలువైన యీ సంపదను యిలా వృథాచేయడం వర్గ సమాజావిర్భావంతో ప్రారంభమైన మానసిక శారీరక శ్రమలమధ్య విభజనతో ప్రారంభమైంది. స్వంతాస్థిని రద్దుచేసే సోషలిస్టు సమాజం, యీ వైరుధ్యం అంతిమంగా పరిష్కారం కావడానికి భౌతిక ప్రాతిపదికను సృష్టిస్తుంది. అసలు, ప్రజలలోని గొప్ప ప్రతిభాపాటవాలను వెలికి తీయడం ద్వారానే, వాటిని పూర్తిగా వినియోగించుకునే క్రమంలోనే సమాజం కమ్యూనిజాన్ని చేరుకోగలుగుతుంది. కమ్యూనిస్టు సమాజంలో ప్రజల సర్వతోముఖవికాసం ఉచ్చస్థాయి నందుకుంటుంది. బౌద్ధిక రంగంపై కొందరి గుత్తాధిపత్యం పూర్తిగా అంతరించి పోతుంది.

చరిత్ర నిర్మాణంలో ప్రజల నిర్ణయాత్మక శక్తినీ, ప్రజల సృజనాత్మకతనూ గుర్తించడం ద్వారా చారిత్రక భౌతికవాదం ప్రజలు తమనుతామే విముక్తం చేసుకుంటారని నిర్ధారిస్తుంది. కొందరు మహనీయులెవరో వచ్చి తమను ఉద్ధరిస్తారన్న భ్రమలను ప్రజలు వదులుచ్చుకుని, తమ స్వంత శక్తియుక్తులను గుర్తించేలా చేస్తుంది. తద్వారా ప్రజలు చైతన్యయుతంగా చరిత్రను నిర్మించే క్రమానికి నాంది పలుకుతుంది.

## చరిత్రలో గొప్ప వ్యక్తుల పాత్ర

ప్రజలే చరిత్ర నిర్మాతలు అని చెప్పడమంటే చరిత్ర నిర్మాణంలో గొప్ప వ్యక్తుల పాత్ర ఏమీలేదనే అర్ధంకాదా? కాదు. చారిత్రక భౌతికవాదం చారిత్రక అభివృద్ధి క్రమంలో గొప్ప వ్యక్తుల పాత్రను నిరాకరించదు.

***"ఉద్యమాన్ని సంఘటితపరచి, దానికి నాయకత్వం వహించగల తన స్వంత రాజకీయ నాయకులను, తన స్వంత పురోగామి ప్రతినిధులను సృష్టించుకోకుండా చరిత్రలో ఏ వర్గమూ ఆధిక్యతను సాధించలేదు."*** (లెనిన్, కలెక్టెడ్ వర్క్స్, సం. 4, పే. 370)

***"ఆలోచనాపరులూ, అనుభవజ్ఞులూ, విషయ పరిజ్ఞానం కలిగినవారూ అయిన రాజకీయ నాయకులు"*** విప్లవ విజయానికి తప్పనిసరిగా అవసరం. అంటే గొప్పనాయకుల కార్యకలాపాలు చారిత్రకంగా ఆవశ్యకమైనవేనని గుర్తించాలి.

అయితే యింతకూ చారిత్రక వ్యక్తులుగా సమాజాభివృద్ధికి దోహదంచేసిన గొప్ప వ్యక్తుల బలానికి మూలం ఏమిటి? ఎంత గొప్ప శక్తియుక్తులను కలిగిన నాయకుడైనా





పదకొండవ అధ్యాయం

# ప్రజలే చరిత్ర నిర్మాతలు

## వర్గ పోరాటం సమాజాభివృద్ధికి చోదకశక్తి

శ్రామిక ప్రజలు దోపిడీకి వ్యతిరేకంగా చేసే ప్రతిఘటననూ, పోరాటాన్ని చూసి బెంబేలెత్తిపోయే ప్రతీఘాతుక మేథావులు వర్గ పోరాటం ప్రగతికి ఆటంకమనీ, సహజ సామాజికాభివృద్ధి క్రమం నుండి వైదొలగి పోవడమనీ నమ్మించాలని చూస్తుంటారు.

అయితే వర్గ పోరాటం సామాజికాభివృద్ధిని అడ్డుకునేదికాదు సరికదా, సమాజాభివృద్ధికి చోదకశక్తిగా పనిచేస్తుంది. వర్గ పోరాటం యొక్క తీవ్ర వ్యక్తీకరణ అయిన సామాజిక విప్లవం ద్వారానే వర్గ సమాజం అభివృద్ధి చెందుతూ వచ్చింది. బానిస సమాజం నుండి భూస్వామ్య సమాజానికీ, భూస్వామ్య సమాజం నుండి పెట్టుబడిదారీ సమాజానికీ జరిగిన అభివృద్ధి సాఫీగా జరిగినది కాదు. తీవ్ర వర్గపోరాటాల ద్వారానే ఆ పరివర్తనలు సాధ్యమయ్యాయి. సామాజిక విప్లవం ద్వారా మాత్రమే కాలంచెల్లిన ఉత్పత్తి సంబంధాల స్థానే నూతన ఉత్పత్తి సంబంధాలు అమలులోకి వచ్చాయి ఉత్పత్తి శక్తులు అభివృద్ధి చెందాయి.

కాలంచెల్లిన పాత ఉత్పత్తి సంబంధాలను నిలిపి వుంచాలని ప్రయత్నించే పాత పాలకవర్గాల చేతుల్లో బ్రహ్మాండమయిన రాజ్య యంత్రాంగం వుంటుంది. ఆ శక్తితో పాత పాలకవర్గాలెప్పుడూ పాత ఉత్పత్తి సంబంధాలను కాపాడాలనే ప్రయత్నిస్తాయి. కాబట్టి సామాజిక విప్లవమెప్పుడూ సాయుధ బలప్రయోగం ద్వారా ఒక వర్గం మరొక వర్గాన్ని కూలదోయడంగా తప్ప మరొక విధంగా వుండదు. శాంతియుత పరివర్తనా సిద్ధాంతాలన్నీ వర్గ పోరాటాన్ని నిరాకరించి కాలంచెల్లిన పాలకవర్గాల పాలనను కాపాడాలనే వుద్దేశంతో కూడినవే.

చరిత్రలో మనకు పలు విధాలైన విప్లవాలు కనబడతాయి. 17-18 శతాబ్దాలలోని బూర్జువా ప్రజాస్వామిక విప్లవాలూ, 1917 అక్టోబర్ సోషలిస్టు విప్లవం, 1949లో విజయవంతమైన చైనా నూతన ప్రజాస్వామిక విప్లవం విభిన్న సామాజిక విప్లవాలు. ఇవన్నీ భిన్న చారిత్రకాభివృద్ధి దశలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఒక సామాజిక విప్లవపు స్వభావాన్ని నిర్ణయించేది ఆ సమాజపు చారిత్రకాభివృద్ధి దశే. బూర్జువా ప్రజాస్వామిక విప్లవం వలన పెట్టుబడిదారీ

విధానం అమల్లోకి వచ్చింది, సోషలిస్టు విప్లవం వలన సోషలిజం అమల్లోకి వచ్చింది.

ఈ భిన్న సామాజిక విప్లవాలలోనూ భిన్నవర్గాలు చోదకశక్తులుగా వుండడం కనబడుతుంది. 17-18 శతాబ్దాలలోని బూర్జువా ప్రజాస్వామిక విప్లవాలలో బూర్జువా వర్గమూ, రైతాంగం, పట్టణ ప్రజానీకం, పెట్టీ బూర్జువావర్గం చోదకశక్తులు. 1917 అక్టోబర్ విప్లవంలో కార్మికవర్గం, రైతాంగం చోదకశక్తులు. సామ్రాజ్యవాద దశలో బూర్జువావర్గం తన విప్లవానికి తానే ద్రోహం చేసుకుంటున్నది. అందువలన చైనా నూతన ప్రజాస్వామిక విప్లవంలో కార్మికవర్గం, రైతాంగం, పెట్టీబూర్జువా వర్గాలు చోదకశక్తులు. మన విప్లవంలో కూడా అవే చోదకశక్తులుగా వుంటాయి.

ఏ సామాజిక విప్లవమైనా అత్యంత కష్టభూయిష్టమైనదిగా, త్యాగాలను కోరేదిగానే వుంటుంది అనే విషయాన్ని విస్మరించరాదు. సామ్రాజ్యవాద దశలో మరణావస్థలోవున్న పెట్టుబడిదారీ విధానాన్ని కూలదోయక పోవడంవలన, అది సృష్టిస్తున్న యుద్ధాలు, కరువుకాటకాలు, ఆకలి చావులు, జాతి మత విద్వేషాలు, పర్యావరణ నాశనం తదితర సమస్యల వలన ప్రజల ధనమాన ప్రాణాలకు వాటిల్లుతున్న అపారమైన నష్టాన్ని మనం చూస్తూనే వున్నాం. విప్లవ పరిస్థితులు పరిపక్వమైనప్పటికీ విప్లవం విజయవంతం కాకపోవడంవలన ప్రజలు అనుభవించవలసిన కడగండ్లతో పోలిస్తే, విప్లవంలో ప్రజలు చేయాల్సిన త్యాగాలు నిస్సందేహంగా అల్పమైనవే. అందువలన శ్రామిక ప్రజానీకం ఎన్ని కష్టనష్టాలకైనా, ఎంతటి త్యాగాలకైనా వెరవక వర్గ పోరాటాన్నీ, సామాజిక విప్లవాలనూ సాగిస్తూనే వుంది. అంతిమంగా వర్గ రహిత సమాజం ఏర్పడేవరకు వర్గ పోరాటం, సామాజిక విప్లవం చరిత్ర చోదకశక్తిగా వుంటాయి.

## ప్రజలే చరిత్ర నిర్మాతలు

చరిత్రలో ప్రజారాశులు నిస్తబ్దమైన పాత్రను మాత్రమే నిర్వహిస్తారనీ, మానవ సమాజ ప్రగతికి గొప్ప గొప్ప వ్యక్తులే కారణమౌతారనీ పాలకవర్గాలూ వారి మేథావులూ ప్రచారం చేస్తూవచ్చారు. ప్రజలు మొద్దావతారాలనీ, అన్యాయాలు అక్రమాలు, దోపిడీ పీడనలతో సహా వారు దేనినయినా గానీ నిశ్శబ్దంగా భరించడమనేదే ప్రజల స్వాభావిక లక్షణమనీ వారు చెబుతూ వచ్చారు. చరిత్ర పట్ల స్వీయాత్మక, విధివాద ధోరణులన్నింటినీ చారిత్రక భౌతికవాదం తిరస్కరిస్తుంది. చారిత్రక ఆవశ్యకత ప్రజారాశుల ద్వారానే ప్రధానంగా వ్యక్తమౌతుందనీ, సామాజిక అభివృద్ధి క్రమంలో నిర్ణయాత్మక అంశంగా వుండేది ప్రజారాశులేననీ అది నొక్కి చెబుతుంది. అంటే చారిత్రక భౌతికవాదం ప్రజలను చరిత్ర చోదకశక్తులుగా చరిత్ర నిర్మాతలుగా పరిగణిస్తుంది.

ప్రజలు అంటే ప్రధానంగా సామాజిక ఉత్పత్తిని చలనంలో వుంచేటటువంటి విశాల శ్రామిక జనరాశులే. అంటే సమాజంలోని సకల వస్తు సంపదను సృష్టిస్తున్నదీ, సమాజ అస్తిత్వానికే మూలకారణంగా వుంటున్నదీ ప్రజలే. కోట్లాదిమంది సాధారణ ప్రజలు అనుదినమూ సామాజిక ఉత్పత్తిని సాగిస్తుండడమూ, ఉత్పత్తి శక్తులను అభివృద్ధి పరుస్తుండడమూ వల్లనే సమాజం మనగలుగుతున్నది, అంతేకాదు మానవ సమాజం పురోగమించ గలుగుతున్నది, అభివృద్ధి చెందగలుగుతున్నది. అందువలన చరిత్ర నిర్మాణంలో ప్రజల పాత్రను విస్మరించడమంటే చరిత్రను విస్మరించడమనే అర్థం.

చరిత్ర నిర్మాణంలో ప్రజల పాత్ర కేవలం ఉత్పత్తి రంగానికి మాత్రమే పరిమితమైనది కాదు. సమాజ రాజకీయ జీవితంలో ప్రజలు కీలకపాత్ర నిర్వహిస్తారు. సమాజాభివృద్ధికి సంబంధించి రాజకీయాలలో నిర్ణయాత్మకాంశం ప్రజలే. ఇంతవరకూ జరిగిన సామాజిక విప్లవాలన్నింటిలోనూ ప్రధాన చోదకశక్తులుగా వున్నది, ప్రజలే. విప్లవాలకు ఎవరు నాయకత్వం వహించినప్పటికీ, విప్లవానంతరం ఎవరు అధికారంలోకి వచ్చినప్పటికీ కూడా ప్రజలు ప్రధాన చోదకశక్తులుగా లేని ఏ విప్లవ పోరాటమూ విజయవంతం కాలేదని గుర్తుంచుకోవాలి.

విప్లవ కాలాలలో ప్రజల సృజనాత్మక పాత్ర మరింత సుస్పష్టంగా వెల్లడి అవుతుంది. వారు స్వయంగా కొత్త పోరాట రూపాలనూ, పద్ధతులనూ, నిర్మాణ రూపాలనూ సృష్టిస్తారు. ***"విప్లవాలు, దోపిడీకి గురయ్యే, అణచివేయబడే ప్రజలు జరుపుకునే పండుగలు"*** అని లెనిన్ పేర్కొన్నాడు. ఆయన యింకా యిలా అన్నాడు:

***"నూతన సామాజిక వ్యవస్థ సృష్టి కర్తలుగా ప్రజలు విప్లవ కాలాలలో ఎంతో చురుగ్గా ముందుకు వస్తారు. మరెన్నడూ వారు అలాంటి స్థితిలో వుండరు. అటువంటి కాలాలలో వారు అద్భుతాలు సృష్టించ గలుగుతారు."***

విప్లవ కాలాలలోనే కాదు, జాతీయ విముక్తి పోరాటాలలో, విదేశీ దురాక్రమణకు వ్యతిరేకంగా జరిగే న్యాయమైన యుద్ధాలలో ప్రజలు అంతే ఘనమైన పాత్రను నిర్వహిస్తారు. "శాంతికాలం" లో సైతం ప్రజలు పాలకవర్గ విధానాలకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడుతారు, పాలకవర్గాల దోపిడీ పీడనలు అడ్డూ అదుపూ లేకుండా విస్తరించడానికి ప్రతిబంధకంగా నిలుస్తారు. పాలకవర్గాల మెడలువంచి మరీ తమ హక్కులను పరిరక్షించుకుంటారు. నేడు ప్రజాస్వామిక హక్కులుగా చెప్పబడుతున్న హక్కులన్నీ ప్రజారాశుల వీరోచిత పోరాటాల ఫలితమేననీ, వాటిని అనుక్షణం పరిరక్షించుకోవడం కొసం ప్రజానీకం పోరాడుతూనే వున్నారనీ గుర్తుంచుకోవాలి.

విజ్ఞాన శాస్త్రావిష్కరణలు, సాహిత్య కళాసృజన గొప్ప వ్యక్తులకే పరిమితం కాదా? అలాంటి సృజన సాధారణ ప్రజలంతా చేయగలరా? విజ్ఞానశాస్త్ర, సాంస్కృతిక రంగాలలో గొప్పవ్యక్తుల కృషిని మార్క్సిజం నిరాకరించదు. అయితే మానవుని బౌద్ధిక జీవితానికి సంబంధించిన భౌతిక ప్రాతిపదికను నిర్మించేది ప్రజలేనన్న విషయాన్ని అది నొక్కి చెబుతుంది. అంతేకాదు, నేటి గొప్ప సాహిత్యకళా సృజన ఒకప్పటి ప్రజల జానపద కళారూపాలపై ఆధారపడి అభివృద్ధి చెందిందనే విషయాన్నీ, నేటి విజ్ఞాన శాస్త్రావిష్కరణలు వేల సంవత్సరాల ప్రజల సామాజిక కార్యాచరణ, ప్రజల అనుభవం పునాది నుండే అభివృద్ధి చెందాయనే విషయాన్నీ చారిత్రక భౌతికవాదం నొక్కి చెబుతుంది.

గొప్ప కళాకారులుగా, గొప్ప శాస్త్రవేత్తలుగా సాధారణ ప్రజానీకం రూపొందలేక పోవడానికి కారణం అవకాశాలు కొరవడడమే తప్ప, అవి కొందరి (ఆస్థిపర వర్గాల)

తల్లకిందులు చేస్తూ సమిష్టి వ్యవసాయ క్షేత్రాల్లో చేరారు. ప్రజలు తమదిగా గుర్తించని ఏ డిమాండుగాని, పోరాటంగాని విజయంతం కాదని గుర్తించుకోవాలి. ఓపికగా ప్రజలకు నచ్చ చెప్పడం ద్వారా అర్థం చేయించడం ద్వారా చైతన్యాన్ని పెంపొందింపజేయడం ద్వారా పార్టీ విధానాన్ని ప్రజల విధానంగా మారేట్టుగా చేయాలి. అప్పుడు మాత్రమే మన విధానాలు, ఎత్తుగడలు, పోరాటాలు ఆశించిన లక్ష్యాలను యివ్వగలుగుతాయి. అందువలన ప్రజలు, ప్రజలు మాత్రమే చరిత్ర నిర్మాతలని గుర్తిద్దాం. తదనుగుణంగా మన ఆచరణను తీర్చిదిద్దుకుందాం. అలా చేసినప్పుడే ప్రజలు అనే ఉక్కుకోట రక్షణ మనకు లభిస్తుంది.

దోపిడీ పాలకవర్గాలు శ్రమను చిన్నచూపు చూస్తాయి. శ్రామిక ప్రజానీకాన్ని ఎందుకూ కొరగానివారుగా తమ అదుపాజ్ఞలకు అణగిమణిగా పడివుండాల్సిన వారుగా చూస్తాయి. తమకు ఎదురుచెప్పడమంటే సహించరాని నేరంగా పరిగణిస్తాయి. ప్రజలకు నాయకులుగా చెలామణీ అయ్యే గ్రామ పెద్దలు మొదలుకొని ప్రభుత్వాధికారులు మంత్రుల వరకు ప్రజలకు నాయకత్వం వహించడమంటే ప్రజలు తమకు గుడ్డి విధేయులుగా వుండడమని, తమకు ఎదురు చెప్పకుండా వుండడమని భావిస్తారు. అలాగే ప్రవర్తిస్తారు. ఇవే నాయకత్వ లక్షణాలుగా సమాజంలో చలామణీ అవుతుంటాయి. దోపిడీ సమాజంలో పుట్టి పెరిగిన మనలో కూడా యిలాంటి అభిప్రాయాలు చోటుచేసుకోవడానికి అవకాశం వుంటుంది. అందువల్లనే ప్రజలే చరిత్ర నిర్మాతలుగా భావించే కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు కొన్ని సందర్భాలలో ప్రజలపైన పెత్తనం చేసే పద్ధతులు అవలంభిస్తుంటారు. ఇది దోపిడీవర్గాల ప్రభావం నుండి సంక్రమించిందే. దీనికి తాత్విక పునాది చరిత్ర నిర్మాతలుగా ప్రజల పాత్రను నిరాకరించే భావవాదమే. ఇది, పార్టీ నాయకత్వం కేడర్లపై పెత్తనం వహించే ధోరణిగా కూడా వ్యక్తమవుతుంది. ప్రజలపైన యిలాంటి కామ్రేడ్స్ చేసే పెత్తందారీతనం వారిలో పోరాట చొరవను చైతన్యాన్ని దెబ్బ తీస్తుంది. పార్టీ నాయకత్వం దిగువ కేడర్లపైన చూపే పెత్తందారీతనం కూడా యిలాంటి ఫలితాలనే కలిగిస్తుంది. ఇలా వ్యక్తమయ్యే పెత్తందారీతనాన్ని గుర్తించి దానికి వ్యతిరేకంగా తగు పద్ధతులలో పోరాడకపోయినట్లయితే యీ పెత్తందారీతనం చివరకు క్రమశిక్షణారాహిత్యంగా అరాచకత్వంగా కూడా దిగజారిపోతుంది. అందువలన మన ప్రజా పునాదిని, ప్రజల, కేడర్ల చొరవను శక్తి సామర్థ్యాలను, సృజనాత్మకతను దెబ్బతీసే యీ పెత్తందారీతనానికి వ్యతిరేకంగా మనం పోరాడవలసి వుంది. చరిత్ర పట్ల భౌతికవాద దృక్పథాన్ని దృఢంగా అనుసరించడం ద్వారానే, ప్రజలే చరిత్ర నిర్మాతలని గుర్తించడం ద్వారానే మనం నిజమైన ప్రజా నాయకులంగా ఎదగగలుగుతాం. కమ్యూనిస్టు పార్టీ పీడిత ప్రజల ప్రియతమ నాయకునిగా ఎదగగలుగుతుంది.



విశాల ప్రజారాశుల మద్దతులేనిదే ఎలాంటి విజయాన్నీ సాధించజాలడు, ఎలాంటి ప్రభావాన్ని నెరపజాలడు అని గుర్తుంచుకోవాలి.

అంతేకాదు ఎలాంటి గొప్ప ప్రతిభాపాటవాలు శక్తియుక్తులు కలిగిన వ్యక్తయినాగానీ వస్తుగత అభివృద్ధి నియమాలకు విరుద్ధంగా వ్యవహరించి విజయం సాధించజాలడు. నిజానికి చారిత్రకంగా గొప్ప వ్యక్తులుగా ప్రసిద్ధి చెందినవారంతా ఆ వస్తుగత అభివృద్ధి నియమాలను మిగతావారికన్నా ముందుగా గుర్తించినవారే. అంటే వ్యక్తుల ఆకాంక్షలూ, పోరాట లక్ష్యమూ వస్తుగత అభివృద్ధి నియమాలతో, ఆనాటి చారిత్రక ఆవశ్యకతతో ఏకీభవించినప్పుడు, వారు మొత్తంగా ప్రజారాశుల మద్దతును సమీకరించు కోగలుగుతారు. ఆ విధంగా ప్రజలు తమ నాయకులను తామే తయారు చేసుకుంటారు.

అయితే చారిత్రక సంధి దశలలో, నిర్దిష్ట చారిత్రక ఆవశ్యకతను ప్రతిబింబించే వ్యక్తిగా ఎవరు నిలుస్తారు అనేది పూర్తిగా యాదృచ్ఛికమైనది.

***"ఫలానా ఫలానా మనిషి, ఖచ్చితంగా ఫలానామనిషే ఒక నిర్దిష్ట కాలంలో ఒక నిర్దిష్ట దేశంలో ఉద్భవించడమనేది పూర్తిగా యాదృచ్ఛికమైనది. అయితే అతడే లేకపోయినట్లయితే, అతడికి ప్రత్యామ్నాయం అవసరమౌతుంది, ప్రత్యామ్నాయంగా నిలిచేవ్యక్తి దొరుకుతాడు కూడా, మంచో లేదా చెడో మొత్తానికి దీర్ఘకాలంలో అతడు దొరకుతాడు."*** (ఎంగెల్స్, సెలెక్టెడ్ కరస్పాండెన్స్, పే.526)

అలాఅని ఏవ్యక్తి అయినాసరే ఒక గొప్పవ్యక్తి స్థానాన్ని పూరించగలడని అనుకోనవసరం లేదు. ఒక నిర్దిష్ట చారిత్రక కర్తవ్యాన్ని నెరవేర్చడానికి ఎప్పుడైనాగానీ తగిన శక్తిసామర్ధ్యాలు అవసరమౌతాయి. అలాంటి శక్తి సామర్ధ్యాలు కలిగిన వ్యక్తులు దొరుకుతారనే ఎంగెల్స్ చెబుతున్నాడు. అంటే చారిత్రక భౌతికవాదం గొప్ప చారిత్రక వ్యక్తులు మానవ సమాజాభివృద్ధికి చేసే దోహదాన్ని గుర్తిస్తూనే, మరోవంక వారి ఆశయాలనూ ఆచరణనూ నిర్దేశించే చారిత్రక యుగలక్షణాలనూ, వారి ప్రతిభాపాటవాలూ శక్తి సామర్ధ్యాలూ రాణించడానికీ వారిని శక్తివంతులుగా చేయడానికీ దోహదం చేసిన ప్రజల శక్తినీ గుర్తిస్తుంది. అంటే మొత్తంగా చూస్తే గొప్ప చారిత్రక వ్యక్తులు చారిత్రక పరిస్థితుల, ప్రజల సృష్టేనని చెప్పుకోవాలి. అందువల్లనే చారిత్రక భౌతికవాదం ప్రజలే చరిత్ర నిర్మాతలని నొక్కి చెబుతుంది. ఇది రాజకీయాల విషయంలోనే కాదు, సాంస్కృతిక కళారంగాలకు కూడా వర్తిస్తుంది.

## పన్నెండవ అధ్యాయం

# చరిత్రపట్ల భావవాద వైఖరికి వ్యతిరేకంగా పోరాడుదాం !

మార్క్సిజానికి ముందు వరకు చరిత్ర పట్ల భావవాద వైఖరే రాజ్యం చేసిందని చెప్పుకున్నాం. చరిత్ర పట్ల, సమాజం పట్ల భావవాద వైఖరి 1. సామాజిక అస్థిత్వం సామాజిక చైతన్యాన్ని నిర్ణయిస్తుందని గుర్తించ నిరాకరించడం. 2. ప్రజలే చరిత్ర నిర్మాతలని విస్మరించడం అనే రూపాలలో ప్రధానంగా వ్యక్తమవుతుంది.

మానవ స్వభావాలుగా చెప్పే మంచి చెడు లక్షణాలు స్వార్ధం, త్యాగం వగైరా లక్షణాలను వ్యక్తిగతమైనవిగా బూర్జువా మేధావులు వర్ణిస్తుంటారు. మానవుల సహజ ప్రవృత్తులంటూ వీటిని సమాజానికి, సామాజిక పరిస్థితులకు, చరిత్రకు అతీతమైనవిగా వర్ణిస్తుంటారు. ఇలా చేయడం ద్వారా నేటి సమాజంలోని క్రూరత్వాన్ని, నీచత్వాన్ని, అల్పత్వాన్ని వ్యక్తిగతమైనవిగా వీరు చిత్రిస్తారు. వ్యక్తిగత ఆస్థి ప్రాతిపదికపైన వర్గాలేర్పడిన నాటినుండి ఏర్పడిన అమానుష లక్షణాలను మానవ సహజ ప్రవృత్తులుగా చెప్పడం ద్వారా దోపిడీ వ్యవస్థ అమానుష స్వభావాన్ని వీరు కప్పి పుచ్చుతారు. నేటి సమాజంలో సర్వత్రా వ్యాపించి వున్న స్వార్ధం, లోభితనం, సంకుచితత్వం, క్రౌర్యం వంటి చెడు లక్షణాలు రానున్న వర్గరహిత సమాజంలో అంతరించిపోతాయని వీరు కప్పి పుచ్చుతారు.

కొందరు మహానుభావులు, ప్రతిభావంతులు, మహాపురుషులు చరిత్ర గతిని నిర్ణయిస్తారని భావవాదులు వాదిస్తారు. గాంధీ మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చాడని జరుగుతున్న ప్రచారం మనం చూస్తున్నదే. జరిగిన అధికార మార్పిడి సైతం బ్రహ్మాండమైన ప్రజాపోరాటాల కారణంగా జరిగిందనే వాస్తవాన్ని బూర్జువా చరిత్రకారులు వుద్దేశపూర్వకంగానే విస్మరిస్తారు. ప్రజలు పాల్గొనకుండా, అనన్య సామాన్యమైన త్యాగాలుచెయ్యకుండా, వీరోచితంగా పోరాడకుండా విజయం సాధించిన విప్లవం, విముక్తి పోరాటం ప్రపంచంలో ఒక్కటి కూడా లేదనేది నిర్వివాదాంశం. అయినాగానీ పాలకవర్గాలు చరిత్ర నిర్మాణంలోని ప్రజల





పాత్రను నిరాకరిస్తూనే వుంటాయి. వారు అజ్ఞానులని, వారిని ఎవరో వుద్ధరించాల్సిందే తప్ప ఎందుకూ కొరగారని ప్రచారం చేస్తుంటాయి.

ఈ ప్రచారం వూరికే పోదు. ప్రజలు సైతం తమ బలాన్ని విస్మరించి ఎవరో తమను విముక్తి చేయాలని ఆశిస్తుంటారు. అటు పరలోకంవైపో లేదా ఇటు ఎవరో మహానుభావునివైపో చూస్తుంటారు.

స్వాతంత్రోద్యమ కాలంలో దేశభక్తితో ప్రేరేపితులైన జాతీయ విప్లవకారులు ప్రజల పట్ల ప్రేమాభిమానాలు కలిగినవారే. కానీ ప్రజల పాత్రను వారు అర్ధం చేసుకోవడంలో విఫలమయ్యారు. ఫలితంగా ప్రజలను మేల్కొలిపి పోరాట పథంలోకి నడపడానికి బదులుగా కొద్దిమంది వ్యక్తులుగా వారే ప్రజలను విముక్తి చేయడం కోసం పూనుకున్నారు. కాంగ్రెస్, గాంధీలవలే వారిది కుహనా దేశభక్తి కాదు. వారి దేశభక్తి త్యాగనిరతి కొనియాడదగినవే. కానీ చరిత్ర నిర్మాతలైన ప్రజలను  కొద్దిమంది విప్లవకారులు విముక్తిచేయ పూనుకోవడం నేలవిడిచి సాముచేయడమేనని రుజువైంది. వారి ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. మార్క్సిజం మాత్రమే మొట్టమొదటిసారిగా చరిత్ర నిర్మాణంలోని ప్రజల నిర్ణయాత్మక, క్రియాత్మక పాత్రను గుర్తించింది. అందువల్లనే మార్క్స్ కమ్యూనిస్టు పార్టీని విప్లవానికి మంత్రసానిగా పేర్కొన్నాడు. అంటే చరిత్ర నిర్మాణంలో పార్టీ పాత్ర ప్రజలను చైతన్యవంతులను చేసి విజయం దిశగా నడిపే నాయకత్వ పాత్ర మాత్రమే. మావో ప్రజలే చరిత్ర నిర్మాతలని, ప్రజల నుండి నేర్చుకోవడం ద్వారానే ప్రజాశక్తిపై దృఢ విశ్వాసం కలిగి వుండడం ద్వారానే కమ్యూనిస్టు పార్టీ ప్రజలకు నాకత్వం వహించగలుగుతుందని స్పష్టం చేసాడు.

విప్లవంలోని ప్రజల పాత్రను తక్కువ చేసేటటువంటి ధోరణి మన ఉద్యమంలో కొంతవరకు వ్యక్తమవుతున్నది. త్వరత్వరగా విప్లవోద్యమాన్ని పురోగమింపజేయాలన్న ఆకాంక్షతో కొన్ని సందర్భాలలో మనం మంత్రసాని పాత్రను విస్మరిస్తున్నాం. మనమే బిడ్డను కనేయాలని ఆదుర్దా  పడిపోతున్నాం.ప్రజలను చైతన్యవంతులను చేసి వారి పోరాటచేవను పెంపొందింపజేయడం ద్వారా విజయాలను సాధించడానికి బదులుగా, మనమే స్వయంగా ఆ ఫలితాలను సాధించడం కోసం వుపక్రమిస్తున్నాం. ఇది ప్రజలలో యిప్పటికే వున్న తమను ఎవరో విముక్తి చేస్తారన్న భావవాదపూరితమైన పరాధీనతను పెంచుతుంది. అంతేకాదు ప్రజల పాత్ర పరిమితమైన ఏ పోరాటమైనాగానీ పురోగమించజాలదు. ఒకప్పుడురష్యాలో సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేయాలని స్టాలిన్ నాయకత్వంలోని పార్టీ పిలుపునిచ్చింది. ఓపికగా ప్రజలను చైతన్యవంతులను చేసే కృషిని చేపట్టడానికి సిద్ధపడని కొందరు కార్యకర్తలు, నాయకులు బలవంతంగా సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను చేయబూనుకున్నారు. నిజానికి అది రైతాంగం మేలు కోసం చేపట్టిన చర్యే. కానీ రైతాంగం అది తమకు మేలు చేస్తుందని గుర్తించలేదు. కాబట్టి వ్యతిరేకించారు. అటుపిమ్మట యీ తప్పును సరిదిద్దుకుని ఆ పార్టీ కార్యకర్తలుస్వచ్ఛందంగా సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేసారు. ఆచరణలో సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు రైతాంగానికి చాలా మేలు చేసేవని గుర్తింపజేయడం ద్వారా రైతాంగం పెద్ద ఎత్తున పార్టీ, ప్రభుత్వపు ప్రణాళికలను